ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
27-11-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 299 పేజీలు: 16 వెల: 6.50

**బంగ్లాలో ఇస్కాన్ చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టు** 5లో

**ఉక్రయిన్‌పై డ్రోన్లతో పేట్రేగిన రష్యా**



మంగళవారం న్యూఢిల్లీలో పాతపార్లమెంటు భవనంలో జరిగిన రాజ్యాంగ వేడుకలో ప్రసంగిస్తున్న రాష్ట్రపతి ముర్ము. చిత్రంలో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, స్పీకర్ ఓంబిర్లా, ప్రధాని మోడీ, విపక్షనేత రాహుల్ తదితరులు

## స్వతంత్ర భారత్‌కు మూలస్తంభం రాజ్యాంగం

**రాజ్యాంగం ఆమోదంపొంది 75యేళ్లు గడిచిన సందర్భంగా ప్రత్యేకవేడుక**

**పాతపార్లమెంటు సెంట్రల్‌హాలులో జరిగిన సభలో రాష్ట్రపతి ముర్ము**

**హాజరైన ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, స్పీకర్ ఓంబిర్లా, ప్రధాని మోడీ, ఎంపిలు**

**సమావేశంలో రాజ్యాంగ పీఠిక సామూహిక పఠనం, స్మారక తపాలా బిళ్ల విడుదల**

**న్యూఢిల్లీ, నవంబరు 26:** దేశ రాజ్యాంగం ఆమోదం పొంది 75యేళ్లు పూర్తయిన సందర్భంగా పాత పార్లమెంట్‌ప్రాంగణంలోని సెంట్రల్‌హాలులో ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌ఖడ్, ప్రధానిమోడీ, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా సహా ఉభయసభల సభ్యులంతా పాల్గొన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ సమాజానికి రాజ్యాంగం మూలస్తంభం వంటిదని అన్నారు. దేశప్రజలందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు అని అన్నారు. 75యేళ్ల క్రితం ఇదేరోజున రాజ్యాంగం ఆమోదం పొందింది. ఇది మన పవిత్ర గ్రంథం. ప్రజాస్వామ్య గణతంత్ర సూత్రాల ఆధారంగా రాజ్యాంగరూపకల్పన జరిగింది. రాజ్యాంగానికి రాజేంద్రప్రసాద్, అంబేద్కర్ మార్గనిర్దేశం చేసారు. ప్రగతిశీల సూత్రాల గురించి రాజ్యాంగంలో పొందుపరిచారు. రాజ్యాంగ రచనలో భాగస్వాములను స్మరించుకోవాలి. మన రాజ్యాంగం సజీవ, ప్రగతి శీలపత్రం.దీన్ని ఆధారంగాచేసుకుని సామాజికన్యాయం సమ్మిళిత అభివృద్ధి లక్ష్యాలను >>2

## అమరావతికి మరో భారీ రుణం

**రాజధాని అభివృద్ధికి హడ్కో 11,000కోట్లు, కెఎఫ్‌డబ్ల్యు బ్యాంక్‌నుంచి రూ.5వేల కోట్లు**

**ప్రపంచబ్యాంక్, ఎడిబి ఇచ్చే రుణంలో 25 శాతం వచ్చే నెల అందుబాటులోకి**

**పనుల్లో నాణ్యత లోపిస్తే గుత్తేదారులు బ్లాక్ లిస్ట్‌లోకి: సిఎం చంద్రబాబు**



**విజయవాడ,నవంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధాని నిర్మాణానికి త్వరలోనే మరో 16,000 కోట్ల రుణం రాబోతోందని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సీఆర్‌డీఏ అథారిటీ సమావేశంలో పలు అంశాలపై సమీక్షలు,చర్చలు జరిగాయి.తదనుగుణంగా నిర్ణయాలు తీసుకున్నారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ హడ్కో, జర్మనీకి చెందిన కేఎఫ్‌డబ్ల్యూ డెవలప్‌మెంట్ బ్యాంకులు కన్సార్షియంగా ఏర్పడి, ఈ రుణం ఇవ్వనున్నాయని వివరించారు. ఇందులో హడ్కో 11 వేల కోట్లు, కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంకు రూ.5 వేల కోట్లు రుణం ఇచ్చేందుకు సూత్రప్రాయంగా అంగీకరించాయి. వాటితో సంప్రదింపుల ప్రక్రియ మరో 15నుంచి 20 రోజుల్లోనే కొలిక్కి వస్తుందని భావిస్తున్నారు. రుణం మంజూరుకు సంబంధించిన అంశాలపై హడ్కో, కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంకులతో సంప్రదింపులు జరిపేందుకు సీఆర్‌డీఏ కమిషనర్ కాటమనేని భాస్కర్‌కు ప్రభుత్వం పూర్తి అధికారాలిచ్చింది. హడ్కో, కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంకులిచ్చే రుణం రాష్ట్ర రుణ పరిమితి పరిధిలోకి రాదని అధికార వర్గాలు తెలిపాయి. ప్రపంచబ్యాంకు, ఏడీబీ కలసి రాజధానికి 15 వేల కోట్లు రుణం ఇచ్చేందుకు ఇప్పటికే అంతా సిద్ధమైంది. ప్రపంచ బ్యాంకు, ఏడీబీ, సీఆర్‌డీఏల మధ్య ఇటీవలే ఢిల్లీలో ఒప్పందం ఖరారైంది. వచ్చే నెల 17 జరిగే ప్రపంచ బ్యాంకు బోర్డు సమావేశంలో ఒప్పందానికి తుది ఆమోదం లభించనుంది. ప్రపంచ బ్యాంకు, ఏడీబీ ఇచ్చే రుణంలో 25శాతం వచ్చే నెలాఖరులోగా సీఆర్‌డీఏకి అందనున్నాయి. హడ్కో, కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంకుల నుంచి కూడా నిధులు వస్తే రాజధాని పనులు పరుగులు పెడతాయి.

**పనుల్లో నాణ్యత లేకపోతే గుత్తేదారులను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టండి సీఎం చంద్రబాబు ఆదేశం:** రాజధానిలో ఐకానిక్ భవనాలుగా నిర్మించనున్న హైకోర్టు, శాసనసభతో పాటు, సచివాలయం, విభాగాధిపతుల కార్యా లయ టవర్లకు డిజైన్ల రూపకల్పన బాధ్యతను లండన్‌కు చెందిన ప్రఖ్యాత ఆర్కిటెక్ట్ సంస్థ నార్మన్ ఫోస్టర్ అండ్ పార్ట్‌నర్స్ కే తిరిగి అప్పగించేందుకు సీఆర్‌డీఏ అథారిటీ ఆమోదం తెలిపింది. 201419 మధ్య రాజధానిలో పరిపాలనా నగర ప్రణాళికతో పాటు, హైకోర్టు, శాసనసభ, సచివాలయం, హెచ్‌ఓడీ కార్యాలయ టవర్ల ఆకృతులను నార్మన్ ఫోస్టర్ సంస్థే రూపొందించింది. జగన్ ప్రభుత్వం రాజధాని పనుల్ని నిలిపివేయడం ద్వారా, నార్మన్ ఫోస్టర్ సంస్థను అర్ధంతరంగా పంపించేసిందిజ. ఆ భవనాల ఆకృతులకు సంబంధించి ఇంకా పూర్తి చేయాల్సిన పని, ఇంటీరియర్ డిజైన్ల రూపకల్పనతోపాటు, మొత్తం భవనాల నిర్మాణం పూర్తయ్యే వరకు పర్యవేక్షణ బాధ్యతను కూడా అప్పగించేందుకు సీఆర్‌డీఏ ఇటీవల టెండర్లు పిలిచింది. నార్మన్ ఫోస్టర్ సంస్థ ఎల్1గా >>2

## పర్యాటక వర్సిటీ ఇవ్వండి

**విజయవాడ,నవంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పర్యటక అభివృద్ధికి కేంద్ర సహకారం అత్యవసరమని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు.జాతీయ పర్యటక విశ్వవిద్యాలయాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేయాలన్నారు. సాద్ స్కీమ్ ద్వారా అరసవల్లి, మంగళగిరి క్షేత్రాలు అభివృద్ధికి సహకరించాలన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో పర్యటిస్తున్న పవన్ కళ్యాణ్ మంగళవారం ఉదయం షెకావత్‌తో భేటీ అయ్యారు. ఢిల్లీలోకలిసి రాష్ట్ర పర్యటక ప్రాజెక్టులపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చర్చించారు. మకుటాయమానంగా నిలిచే పర్యటక ప్రాజెక్టులకు కేంద్రం తగిన విధంగా సహకరించి, వాటి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు విజ్ఞప్తి చేశారు రాష్ట్రాభివృద్ధిలో కీలకమైన పర్యటక రంగ ప్రాజెక్టుల గురించి చర్చించారు. కేంద్ర పథకాల సహాయంతో రాష్ట్ర పర్యటక రంగ అభివృద్ధికి సంబంధించి అంశాలను కేంద్ర మంత్రి ఎదుట ఉంచారు. ఈ సందర్భంగా షెకావత్ పవన్ కళ్యాణ్ రాష్ట్రానికి సంబంధించిన వివిధ రకాల పర్యటక ప్రాజెక్టులు, సర్క్యూట్‌ల గురించి వివరించారు. వాటికి సంబంధించిన నిధుల విడుదల, భవిష్యత్తులో సహకారంపై కూలంకషంగా చర్చించారు. షెకావత్ సానుకూలంగా స్పందించారు. కేంద్రం నుంచి తగిన మద్దతు, ప్రోత్సాహం, సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పవన్ కళ్యాణ్‌కు హామీ ఇచ్చారు. పవన్ కళ్యాణ్ కేంద్ర మంత్రి షెకావత్‌తో చర్చించిన వివిధ ప్రాజెక్టులు గండికోట, అఖండ గోదావరి, సూర్యలంక బీచ్‌లకు ప్రత్యేక నిధులు. అక్టోబరులో కేంద్ర పర్యటకశాఖ స్పెషల్ అసిస్టెన్స్ టూ స్టేట్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ (సాస్కి) ప్యాకేజీ కింద రాష్ట్రం ప్రతిపాదించిన గండికోట, అఖండ గోదావరి, సూర్యలంక బీచ్ లకు రూ.250 కోట్లను వెంటనే విడుదల చేయగలరు. ఈ నిధుల ద్వారా ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతులు, సౌకర్యాల కల్పనతో పాటు పర్యాట కులను ఆకర్షించే ఏర్పాట్లు వెనువెంటనే ప్రారంభం అవుతాయి. రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో కీలకమైన ప్రాజెక్టులను తగిన విధంగా అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్రంలోని పర్యటకులనే కాకుండా, జాతీయ, అంతర్జాతీయ పర్యటకులను ఆకర్షించవచ్చు. ప్రస్తుతం పర్యటకం మీద దేశవ్యాప్తంగా ప్రజల్లో ఆసక్తి పెరిగిన దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యటక ప్రాంతాలను అభివృద్ధి ఎంతైనా అవసరం.స్వదేశ్ దర్శన్ 2.0 ప్రోగాం కింద రాష్ట్రం నుంచి 4 ప్రాజెక్టులను ప్రతిపాదించగా దానిలో మూడు ప్రాజెక్టులకు కేంద్రం మంజూరు చేసింది. **స్వదేశ్ దర్శన్ 2.0 ద్వారా ఈ మూడు ప్రాజెక్టుల ప్రాధాన్యాన్ని వివరించారు.రకు - లంబసింగి :** ఈ ప్రాజెక్టును ఎకో టూరిజం, అడ్వెంచర్ కేటగిరిలోకి వచ్చే పర్యటకప్రాజెక్ట్. ప్రకృతి సోయగాల >>2



మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి షెకావత్‌ను కలిసిన ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కోరిన డి.సిఎం పవన్**

**రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో కీలక ప్రాజెక్టులు**

## 3 రాజ్యసభ సీట్లకు ఉప ఎన్నికల షెడ్యూలు

**డిసెంబరు 20న పోలింగ్, అదేరోజు ఓట్ల లెక్కింపు**

**విజయవాడ,నవంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఖాళీగా ఉన్న 3 రాజ్యసభ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. రాజ్యసభ ఉపఎన్నికలకు డిసెంబర్ 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్ల స్వీకరణకు డిసెంబర్ 10వ తేదీ తుదిగడువుగా ఎలక్షన్ కమిషన్ నిర్దేశించింది. డిసెంబర్ 11న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబర్ 13 తుదిగడువుగా తెలిపారు. డిసెంబర్ 20వ తేదీన ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, అదేరోజు ఓట్లను లెక్కిస్తారు. వైకాంగ్రెస్ పార్టీ తరపున రాజ్యసభకు ఎన్నికైన మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్‌రావు, ఆర్.కృష్ణయ్య రాజీనామాతో ఆ స్థానాలు ఖాళీఅయ్యాయి. ఇక మొత్తం 4రాష్ట్రాల్లోని 6ఖాళీలకు ఉపఎన్నిక నిర్వహణకు ఇసి తాజాగా షెడ్యూల్ విడుదల చేసింది. ఏపీ, ఒడిశా, బెంగాల్, హర్యానా రాష్ట్రాల్లో రాజ్యసభ ఉపఎన్నికలు జరగనున్నాయి. రాజ్యసభ ఉపఎన్ని కల కు డిసెంబర్ 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్ల స్వీకరణకు డిసెంబర్ 10వ తేదీ తుది గడువుగా ఎలక్షన్ కమిషన్ నిర్దేశించింది.

## రాష్ట్రంలో కొత్త టెక్స్‌టైల్ పాలసీ

**విజయవాడ,నవంబరు 26,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సమృద్ధిగా పెట్టుబడుల సాధించడం ద్వారా పారిశ్రామిక అభివృద్ధిని సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన పాలసీలు ప్రకటిస్తోంది. ఇప్పటికే 10కిపైగా పాలసీలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ క్రమంలో కొత్తగా టెక్స్‌టైల్‌పాలసీని తీసుకువచ్చేందుకు నిర్ణయించింది. దీనిలో భాగంగా నూతన టెక్స్‌టైల్ పాలసీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. రూ.10వేల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా నూతన టెక్స్‌టైల్ పాలసీ రూపకల్పన చేశారు. దీనిద్వారా 2 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చు. కొత్త పాలసీలో ప్రోత్సాహకాలు ఇచ్చి వీవింగ్, ప్రాసెసింగ్, గార్మెంట్స్ అండ్ ఇంటిగ్రేటెడ్ యూనిట్స్‌కు ప్రోత్సాహం ఇవ్వాలని నిర్ణయించారు. కొత్తపాలసీలో భాగంగా కేపిటల్ సబ్సిడీ పెంచనున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలతో పాటు మహిళలకు అదనంగా ప్రోత్సాహకాలు ఇచ్చే అంశంపై ప్రతిపాదించారు. 201823 పాలసీ కంటే మరింత మెరుగ్గా ఈ పాలసీ ఉండాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఈ రంగంలో వచ్చే పెట్టుబడుల ద్వారా గ్రామస్థాయిలో పెద్ద ఎత్తున మహిళలకు ఉపాధి కల్పించవచ్చని సిఎం అన్నారు. కొత్త పాలసీ ద్వారా వస్త్ర >>2



## మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డిపై పోక్సో కేసు

**యర్రావారిపాలెం,నవంబరు 26, ప్రభాతవార్త:** యర్రావారిపాలెం మండలం యల్లమంద పంచాయతీలో ఇటీవల ఓ బాలికపై అత్యాచారయత్నం జరిగిందని దుష్ప్రచారం చేశారని బాలిక భవిష్యత్‌ను దెబ్బతీసేలా, తమ పరువు ప్రతిష్టలకు భంగం కలిగించారని బాలిక తండ్రి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిపై యర్రావారిపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. భాస్కర్ రెడ్డిపై పోక్సో, అట్రాసిటి చట్టాల కింద యర్రావారిపాలెం పోలీసులు 352, 351/2, 196, 61/2, 353 తదితర సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. బాధిత కుటుంబం దళిత కుటుంబం కావడంతో ఈ సెక్షన్లు నమోదు చేయాల్సి వచ్చింది.ఈ నెల 4న తిరుపతి జిల్లా యర్రావారిపాలెం మండలానికి చెందిన బాలిక సాయంత్రం స్కూల్ నుంచి ఇంటికి వెళుతుండగా దాడికి పాల్పడిన ఘటన కలకలం రేపింది. ఆ వెంటనే బాలికను ఆస్పత్రికి తరలించగా ఇంతలో బాలికపై అత్యాచారం జరిగిందని సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది వెంటనే రంగంలోకి దిగిన తిరుపతి జిల్లాఎస్పీ సుబ్బారాయుడు బాలికను పరామర్శించి ఈ ఘటనపై ఆరా తీశారు. అయితే ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వచ్చి >>2

## రాజ్యాంగమే ప్రజలకు రక్ష

**అక్రమార్కులకు ఓటుతో ప్రజలు జవాబిస్తారు**

**సమానత్వం వైపు దేశం అడుగులు: సిఎం చంద్రబాబు**

**విజయవాడ,నవంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఎందరో విశిష్ట వ్యక్తులు రూపకల్పన చేసిన రాజ్యాంగం దేశ ప్రజల హక్కుల్ని కాపాడుతోందని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం, విశ్వాసం, ధర్మం, భావప్రకటన స్వేచ్ఛను అంతస్తులోనూ, అవకాశాల్లోనూ సమానత్వం కల్పించాలని చెబుతోందని చెప్పారు. ఎంత మంచి రాజ్యాంగం ఉన్నా అమలు చేస్తున్నవారు మంచివారు కాకపోతే చెడుగా మారుతుందని అంబేద్కర్ ఆనాడే చెప్పారని పేర్కొన్నారు. ఓటు ద్వారా రాజ్యాంగాన్ని కాపాడుకోగలుగుతున్నాం. ఎవరైనా రాజ్యాంగాన్ని దుర్వినియోగం చేస్తే ఓటుతో ప్రజలు సమాధానం చెబుతారని హెచ్చరించారు. ప్రజాస్వామ్యానికి రాజ్యాంగమే రక్ష అని, మన రాజ్యాంగం ఎంతో ధృడమైనదని.. దానికి ఎవరూ ఏమి చేయలేరని ముఖ్యమంత్రి అన్నారు. అరాచకశక్తులు అధికారంలోకి వచ్చి రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తే ప్రజలు రాజ్యాంగం ఇచ్చిన ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెబుతారని ముఖ్యమంత్రి హెచ్చరించారు. తమ ప్రభుత్వం రాకతో రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి పునర్జీవం వచ్చిందన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం ఎన్నో అసమానతల నుంచి సమానత్వం దిశగా భారతదేశం అడుగులు వేస్తోందంటే దానికి రాజ్యాంగం నిర్దేశించిన మార్గం తోనే సాధ్యమవుతోందని చెప్పారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగ స్ఫూర్తితో నడచుకోవాల్సి ఉందన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవ వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో >>2



మంగళవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి నివాళిని అర్పిస్తున్న సీఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రులు, అధికారులు తదితరులు

## కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో ఉప ముఖ్యమంత్రి పవన్ భేటీ

**విజయవాడ,నవంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ హామీ పథకంలో భాగంగా పనులు చేస్తున్న సీసీ రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణం,అంగన్వాడీ, వ్యవసాయ >>2

## రఘురామరాజు టార్చర్ కేసు సిఐడి మాజీ ఎఎస్పీ విజయపాల్ అరెస్టు



**ఒంగోలు, ప్రభాతవార్త :**డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణమరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. సీఐడీ మాజీ అదనపు ఎస్పీ విజయపాల్‌ను పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. విజయపాల్ రిమాండ్ రిపోర్టును పోలీసులు సిద్ధం చేస్తున్నారు. గుంటూరుకు విజయపాల్‌ను పోలీసులు తరలించనున్నారు. సోమవారం సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ నిరాకరించిన విషయం తెలిసిందే. బెయిల్ రాకపోవడంతో ప్రకాశం ఎస్పీ ఎదుట విచారణకు విజయపాల్ మంగళవారం హాజరయ్యారు. విచారణ తరువాత విజయపాల్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఆయనను ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రశ్నించారు. రఘురామరాజును గత వైసీపీ ప్రభుత్వంలో అక్రమంగా అరెస్టు చేయడంతో పాటు ఆయనపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన కేసులో అప్పటి సీఐడీ ఏఎస్పీ విజయపాల్ విచారణ ఎదుర్కొంటున్నారు. ఆయన మంగళవారం విచారణకు హాజరయ్యారు. ఈ నెల 13న కూడా విజయపాల్‌ను ఒంగోలులో విచారణ జరిపారు. 50 ప్రశ్నలకు ఆయన ముక్తసరిగా సమాధానాలు ఇచ్చారు. ఏమి తెలియదు గుర్తు లేదు, మర్చిపోయా అంటూ సమాధానాలు ఇచ్చినట్లు సమాచారం. ఈ కేసుకు సంబంధించి మరొక సారి నోటీసులు జారీ చేసి విచారించారు. ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘు రామకృష్ణ మ రాజు కస్టోడియల్ ట్రాచర్ కేసులో సీఐడీ మాజీ అదనపు ఎస్పీ విజయపాల్‌కు సుప్రీం కోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. తనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన నేపథ్యంలో బెయిల్ మంజూరు చేయాలని సుప్రీంకోర్టును ఆయన ఆశ్రయించారు. అయితే దీనిపై ధర్మాసనం విచారణ చేపట్టింది. ఎమ్మెల్యే రఘురామకృష్ణమరాజు, విజయపాల్ తరుపున న్యాయవాదులు సుదీర్ఘ వాదనలు వినిపించారు. వారి వానదలు విన్న అనంతరం జస్టిస్ విక్రమనాథ్, జస్టిస్ ప్రసన్న బివర్లే ధర్మాసనం విజయపాల్ ఫిటిషన్‌ను కొట్టివేసింది. అసలు కస్టోడియల్ ట్రాచర్ జరగలేదని, అరెస్టు వ్యవహారంలో విజయపాల్‌కు ఎలాంటి సంబంధం లేదని ఆయన తరుపున సీనియర్ న్యాయవాది వాదనలు వినిపించారు. 2021లో ఘటన జరిగితే మూడేళ్ల తరువాత ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ జరుపుతున్నారని సుప్రీం కోర్టు ధర్మాసనానికి అభిషేక్ సింఘ్వీ తెలిపారు. ఇప్పటి వరకు రఘురామకృష్ణమరాజును ట్రాచర్ చేసినట్లు నిరూపించలేదని తెలిపారు. కృష్ణమరాజును అరెస్టు చేసి సుప్రీంకోర్టు బెయిల్ ఇచ్చి అతనిని ఆర్మీ ఆసుపత్రికి పంపించిన తీరును ధర్మాసనానికి ఏపీ ప్రభుత్వం తరుపు న్యాయవాది సిద్ధార్థలూథ్ర వివరించారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సికింద్రాబాద్ ఆర్మీ >>2

27-11pg2exHMNWJQEB.qxd:27-11pg2exHMNWJQEB.qxd 1/1/02 7:51 AM Page 1





మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామ్‌కు జ్ఞాపికను అందజేస్తున్న డి.సిఎం పవన్

## కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో పవన్ కళ్యాణ్ భేటీ

**విజయవాడ,నవంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ రోజు ఢిల్లీలో భారత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంత రహదారుల అభివృద్ధికి ఏఐబీ రుణంలో వెసులుబాట్లు కోరారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ రోడ్ల ప్రాజెక్ట్ (ఏపీఆర్ఆర్‌పీ) కోసం ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ (ఏఐఐబీ) నుంచి తీసుకొన్న రుణానికి సంబంధించి ప్రాజెక్టును 31 డిసెంబర్ 2026 వరకు పొడిగింపు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏపీ గ్రామీణ రహదారి ప్రాజెక్ట్‌లో మార్పుల కోసం విన్నవించారు.ప్రాజెక్టు పూర్తి చేసేందుకు 31 డిసెంబర్, 2024 వరకు ఇచ్చిన ప్రస్తుత గడువు సరిపోదు. రుణ ఒప్పందంలో పేర్కొన్న ప్రకారం రీయింబర్స్‌మెంట్ పద్ధతిలో కాకుండా ముందస్తు చెల్లింపు పద్ధతిలో కొనసాగించాలని కోరుచున్నాము.

# పర్యాటక వర్సిటీ ఇవ్వండి

>> ఆస్వాదన, సాహసాలతో కూడిన ట్రెక్కింగ్, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ప్రత్యక్షంగా తిలకించేలా ఏర్పాట్లు చేయవచ్చు. కోనసీమ : కేరళ తరహాలో గోదావరి బ్యాక్ వాటర్ ను ఉపయోగించుకొని ఇక్కడ పర్యటకుల్ని ఆకర్షించే ప్రాజెక్టు ఇది. కోనసీమ సంస్కృతి, సంప్రదాయం తెలుసుకొంటూ, ప్రజలతో ప్రత్యక్ష మమేకవుతూ వారి ఆతిథ్యం స్వీకరించేలా ఏర్పాట్లు చేయనున్నారు. కేరళలో కనిపించే హౌస్ బోట్లు, నది తీరంలో చక్కటి వసతి ఏర్పాట్లు చేయనున్నారు. దీంతో పాటు కోనసీమ వాసుల ఆతిథ్యం ప్రత్యేకతగా ప్రాజెక్టును అందంగా తీర్చిదిద్దనున్నారు. శ్రీశైలం : ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యటక సెక్టార్ లో శ్రీశైలం అభివృద్ధి చేయనున్నారు. స్వామి వారి ఆలయానికి అనుసంధానంగా నల్లమల అడవుల్లో అందమైన కాటేజీలు, సఫారీ, ట్రెక్కింగ్ లతో పాటు ఇతర ఆధ్యాత్మిక ప్రాంతాలను దీనిలో ఉంచనున్నారుకేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రసాద్ (ప్రిలిగ్రిమేజ్ రెజువెనేషన్ అండ్ స్పిరిట్యువల్, హెరిటేజ్, ఆగ్మెంటేషన్ డ్రైవ్) స్కీంను రాష్ట్రంలోని అరసవల్లి, మంగళగిరి ఆలయాలకు అమలు చేయాలని కోరారు. వీటిని ప్రసాద్ స్కీంలో చేర్చడం ద్వారా ఉత్తరాంధ్ర, అమరావతి రీజియన్లలో కీలకమైన ఆలయాలకు కొత్త కళ వస్తుంది. సౌకర్యాలు పెరుగుతాయి. భక్తులు, పర్యటకులు పెరుగుతారు. దీంతో పాటు స్థానికులకు ఉపాధి పెరగడం, వారి జీవనశైలి మెరుగవుతుంది. రాష్ట్ర రాజధాని ప్రాంతం అమరావతిలో నిర్మించ తలపెట్టిన అత్యాధునిక పర్యటక భవన్ కు కేంద్ర పర్యటక శాఖ ఎంవోటీగా రూ.80 కోట్లు విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో లోక్ సభ సభ్యులు వల్లభనేని బాలశౌరి తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నేడు పెంగాల్ తుఫాన్ తీరం దాటే అవకాశం

**విజయవాడ నవంబర్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** పెంగాల్ తుఫాన్ బుధవారం తీరం దాటే అవకాశం ఉందని మేనేజింగ్ డైరెక్టర్ విపత్తుల నిర్వహణ సంస్థ.రోణంగ్ కూర్మనాథ్ తెలిపారు. గడిచిన 6 గంటల్లో గంటకు 12 కి.మీ వేగంతో కదులుతూ తీవ్రవాయుగుండంగా రూపాంతరం. ప్రస్తుతానికి ట్రింకోమలికి ఆగ్నేయంగా 310 కిమీ దూరంలో నాగపట్నానికి దక్షిణ-అగ్నేయంగా 590 కిమీ పుదుచ్చేరికి దక్షిణ ఆగ్నేయంగా 710 కి.మీ చెన్నైకి దక్షిణ ఆగ్నేయంగా 800కి.మీ దూరంలో కేంద్రీకృతం. ఇది ఉత్తర వాయువ్య దిశగా కదులుతూ నవంబర్ 27న తుపానుగా మారే అవకాశం. ఆ తదుపరి 2 రోజులలో శ్రీలంక తీరు దాటి ఉత్తర -వాయువ్య దిశగా కదులుతూ తమిళనాడు తీరంవైపు వెళ్ళేందుకు అవకాశం. దీని ప్రభావంతో దక్షిణ కోస్తాలో నవంబర్ 26 నుండి 29 వరకు అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు. చాలాచోట్ల తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం .వరి కోతలు, ఇతర వ్యవసాయ పనుల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. నవంబర్ 27 నుండి 29 వరకు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదు.

# అమరావతికి మరో భారీ రుణం

>> నిలిచి, మళ్లీ టెండర్ దక్కించుకుంది. ఈ క్రమంలో నవ రాజధానికి రూ.3,445 కోట్లు, హైకోర్టు, శాసనసభ భవనాలకు 138 కోట్లు, సచివాలయం, హెచ్‌ఓడీ కార్యాలయాలకు సంబంధించిన ఐదు టవర్లకు కలిపి మరో 138 కోట్లు చెల్లించేలా టెండరు ఖరారు చేయనున్నారు. గతంలో సచివాలయంతో పాటు, వివిధ విభాగాధిపతుల కార్యాలయాల్ని మాత్రమే ఆ ఐదు టవర్లలో ఏర్పాటు చేయాలని అనుకున్నారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల రాష్ట్ర స్థాయి కార్యాలయాల్నీ ఆ ఐదు టవర్లలోనే ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆ మేరకు టవర్ల నిర్మిత ప్రాంతం కూడా కొన్ని లక్షల చదరపు అడుగులు పెరుగుతుందని సమాచారం. హైకోర్టు, శాసనసభ, సచివాలయం భవనాల నిర్మాణానికి రెండు నెలల్లోపే టెండర్లు పిలవనున్నారు. రెండున్నరేళ్లలో నిర్మాణం పూర్తి చేయాలన్నదే టార్గెట్‌గా పెట్టుకున్నారు. ఈ భవనాల డిజైన్ల రూపకల్పనకు సంబంధించి నార్మన్ ఫోస్టర్ సంస్థకు స్థానిక భాగస్వాములుగా హఫీజ్ కాంట్రాక్టర్, జెనెసిస్ సంస్థలు వ్యవహరించనున్నాయి. జగన్ ప్రభుత్వం ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా నార్మన్ ఫోస్టర్ సంస్థతో కాంట్రాక్ట్‌ను అర్ధంతరంగా రద్దు చేయడంతో, ఆ సంస్థ ఆర్బిట్రేషన్‌కు వెళ్లిందన్నారు. వారికి 9 కోట్లు పరిహారం చెల్లించాల్సి వచ్చిందని తెలిపారు. రాజధాని పరిధిలోని గ్రామాల్లో భూమిలేని పేదలకు నెలకు 2,500 చొప్పున పింఛను ఇచ్చే పథకాన్ని గతంలో తమ ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. దాన్ని ఏటా 10 శాతం చొప్పున పెంచుతూ వచ్చింది. ప్రస్తుతం అది నెలకు 5వేలకు చేరింది. 2019 వరకు సుమారు 21 వేల మంది పేదలకు ప్రతి నెలా పింఛను అందేది. జగన్ ప్రభుత్వం ఆరు అంచెల తనిఖీ పేరుతో సుమారు 4వేల మందికి నిర్దాక్షిణ్యంగా పింఛను రద్దుచేసింది. ఇక వారికి కుడా పెన్షన్ వస్తుందన్నారు,

# రాజ్యాంగమే ప్రజలకు రక్ష

>> పాల్గొన్న ముఖ్యమంత్రి ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సం దర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజును కూడా మనం జరుపుకుంటున్నాం. అన్ని మతాల వారి మత పూజలు, ప్రార్థనలు చేస్తారు. అలాగే మన రాజ్యాంగం అన్ని మతాలకు పవిత్ర గ్రంథం అని స్పష్టం చేశారు. వినూత్న భావనతో ఆలోచించడం మానేశాం. చాలా దశాబ్దాలు మనం ఆధారపడే వారుగానే ఆలోచించాం. రాజ్యాంగం రాసుకోవడం చేతనవుతుందా అని అవహేళన చేసిన రోజు నుంచీ రాజ్యాంగం రచించుకున్నాం. ప్రపంచ దేశాల రాజ్యాంగాలు చదివారు భవిష్యత్తులో వచ్చే సవాళ్లను కూడా ఊహించి రచించారు. 299మంది విశిష్ట వ్యక్తులు ఒక సభగా ఏర్పడి రచించిన రాజ్యాంగం మనది అన్నారు సీఎం చంద్రబాబు. పదకొండు మంది ఏపీ నుంచి రాజ్యాంగ రచనా సభలో ఉండటం విశేషం అన్నారు సీఎం చంద్రబాబు ఏపీలో పుట్టి రాజ్యాంగ రచన చేసిన వారికి కూడా నివాళులర్పించాలి. 1949 నవంబరు 26న భారత రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ఆమోదించి నేటికి 75 సంవత్సరాలు పూర్తయ్యిందని, ఇంతటి శుభదినం మనందరికీ ఎంతో విశిష్టమైందని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ దేశాల్లో భారత దేశ రాజ్యాంగం అతిపెద్ద లిఖిత రాజ్యాంగమని దీని రచనకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సారథ్యంలోని 299 మంది సభ్యులతో కూడిన రాజ్యాంగ రచనా సంఘం 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల పాటు శ్రమించి ఒక గొప్ప రాజ్యాంగాన్ని మనకు అందించిందని గుర్తు చేశారు. అమెరికా, బ్రిటన్, రష్యా, కెనడా, జపాన్ వంటి పలు దేశాల రాజ్యాంగాలను పరిశీలించి వాటిలో ఉత్తమమైన అంశాలను తీసుకుని ఒక గొప్ప రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు. రాజ్యాంగ రచనలో నీలం సంజీవరెడ్డి, టంగుటూరి ప్రకాశం పంతులు, ఆచార్య ఎన్జీ రంగా, దుర్గాభాయ్ దేశ్ ముఖ్ వంటి 11 మంది తెలుగువారు కీలకపాత్ర పోషించారన్నారు. అంతేగాక దేశం గర్వించేలా పింగళి వెంకయ్య జాతీయ జెండాను రూపొందించారని చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తు చేశారు.2047 నాటికి మన దేశానికి స్వాతంత్రం వచ్చి 100 ఏళ్ళు పూర్తవుతాయని, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్‌లో భాగంగా ఏపీలో స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్రణాళికను రూపొందించామని ముఖ్యమంత్రి అన్నారు. ఆనాటికి తెలుగువారు దేశంలోనూ, ప్రపంచంలోనూ మొదటి స్థానంలో ఉండాలన్నదే తమ లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. అంతేగాక తలసరి ఆదాయంలో ఆంధ్రప్రదేశ్ ని దేశంలోనే మొదటి స్థానంలో నిలుపుతామని చెప్పారు. అదే విధంగా 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను సంపన్న, ఆరోగ్య, సంతోషకర రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే ముఖ్య ఆశయమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో చివరిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశంలో పాల్గొన్న అందరితో రాజ్యాంగ పీఠిక పఠనం చేయించారు.ఈ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేష్ పొంగూరు నారాయణ,సవిత,నారా లోకేష్,గొట్టిపాటి రవికుమార్,డోలా వీరాంజనూయులు.బిసీ జనార్దన్‌రెడ్డి,కందుల దుర్గేష్, కొల్లు రివీంద్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్,ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు కృష్ణబాబు, అనంతరాము, ముఖ్య కార్యదర్శులు ముకేష్ కుమార్ మీనా, శశి భూషణ్ కుమార్, హోం శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ ఇతర అధికార,,అనాధికార ప్రముఖులు పాల్గొన్నారు.




గోవాలో జరుగుతున్న ఇఫి చలనచిత్రోత్సవంలో పాల్గొన్న డైరెక్టర్ నందితారాయ్ డాక్టర్‌రాఖీ గుల్‌జార్

# కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో ఉప ముఖ్యమంత్రి పవన్ భేటీ

>>ఉత్పత్తుల గిడ్డంగులు, మహిళా స్వయం సహాయక సంఘాల భవనాల నిర్మాణాలకు సంబంధించి అంచనా వ్యయం నిధులను పెంచాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా వరుసగా కేంద్ర మంత్రులతో భేటీ పవన్ కళ్యాణ్ శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సమావేశమయ్యారు.,పలు కీలకమైన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రతిపాదిత అంశాలను పవన్ కళ్యాణ్ కేంద్ర మంత్రి ముందు ఉంచారు.ఉపాధి పథకంలో కూలీల బడ్జెట్ ను పెంచడం ఎంతో ప్రయోజనకరం. రూ.2081 కోట్ల కూలీల వేతన సొమ్ములను వెంటనే విడుదల చేసినందుకు ధన్యవాదాలు. అధునాతన వాటర్ షెడ్ల నిర్మాణ పథకం కింద రాష్ట్రానికి 59 ప్రాజెక్టులను కేటాయించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నాం. గిరిజనులకు ఆర్థిక శక్తి పెపొందించేలా కాఫీ తోటల పెంపకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఉపాధి పనుల్లో భాగంగా పిఎమ్ ఆవాస్ యోజన ద్వారా ఇళ్లు కట్టుకోవడానికి 90 రోజులు పని దినాలు ఉంటాయి. అలాంటి వారికి అదనంగా 100 రోజుల పని దినాలు కల్పించాలనేది మా ఆలోచన. దీనిపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాము. దీంతో పాటు ఉపాధి నిధులతో శ్మశానవాటికలు, పంచాయతీ భవనాలకు ప్రహరీల నిర్మాణం, దోబిఘాట్ లు, ఆరోగ్య సబ్ సెంటర్లు, గ్రామాల్లో తాగునీటికి అవసరమైన పనులు చేసేందుకు ఉపాధి పథకంలో అవకాశం ఇస్తే గ్రామీణులకు మరింత ఉపయోగపడుతుంది. అలాగే వాటర్ షెడ్ పథకం రాష్ట్రానికి ఎంతో ప్రయోజనకరం. ముఖ్యంగా కరవు ప్రాంతాల్లో ఎంతో ఉపయోగపడే ఈ పథకానికి రాష్ట్ర వాటా నిధులను తగ్గించి 90 : 10 దామాషా ప్రకారం నిధుల కేటాయింపులు జరపాలని కోరుతున్నామన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంటు పథకంపై వస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దు

## మంత్రి డోలా బాలవీరాంజనేయులు



**విజయవాడ,నవంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యార్థులకు ఫీజు రీఎంబర్సుమెంటు పథకంపై వస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి తెలిపారు.ప్రతి విద్యాసంవత్సరానికి విద్యార్థులకు చెల్లిస్తున్న ఫీజు రీఎంబర్స్‌మెంట్ పథకాన్ని కూటమి ప్రభుత్వం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. గతంలో విద్యార్థుల తల్లి ఖాతాకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులు చేసేవారని, ఇకపై కాలేజీల యాజమాన్యాల ఖాతాలకే నేరుగా జమ చేస్తామని తెలిపారు. ఈ మేరకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలుపై మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి మీడియాకు తెలిపిన సమాచారంలో గత ప్రభుత్వం తల్లుల ఖాతాలో నగదు జమచేసే విధానం తీసుకొచ్చినా.. ఫీజులు చెల్లించకుండా ఎగ్గొట్టిందని ఆయన ఆరోపించారు.తొలుత తల్లి ఖాతాలో, ఆ తర్వాత తల్లి ,విద్యార్థికు కలిపి జాయింట్ ఖాతాలో నగదు జమ చేయడం వల్ల పలు ఇబ్బందులు ఎదుర్కోవల్సి వచ్చిందని చెప్పారు. ఇకపై ఈ విధానానికి స్వస్తి పలికనున్నామని, గతంలో మాదిరిగానే ఈ ఏడాది నుంచి విడతల వారీగా విద్యార్థుల ఫీజుల బకాయిలు నేరుగా కాలేజీల యాజమన్యం ఖాతాలకు మళ్లిస్తామని అన్నారు.మరోవైపు పీజీచదివే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడంపై ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. అయితే గత ప్రభుత్వం మాత్రం మెస్ ఛార్జీలు, ట్యూషన్ ఫీజులను సగం కూడా చెల్లించలేదని, వారి చర్యల వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవల్సి వచ్చిందని ఆయనఅన్నారు. ఇకపై ఈ విధానాలన్నింటికీ స్వస్తి పలికి విద్యార్థులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి అన్నారు.

**దివ్యాంగుల రిజర్వేషన్‌ల అమలుపై కేంద్రం నూతన మార్గదర్శకాలు:** జారీ చేసిందని తెలిపారు.కనీసం 40 శాతం అంగవైకల్యం ఉన్నవారికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించేందుకు.. ఖాళీలను ఎప్పటికప్పుడు గుర్తించేందుకు వీలుగా వీటిని రూపొందించింది. ఖాళీలను బట్టి వారికి పోస్టులను గుర్తించడం, రిజర్వేషన్ కల్పించడంతో పాటు ఈ ప్రక్రియను మదింపు చేయడానికి కమిటీలను ఏర్పాటు చేయడం తప్పనిసరి చేసిందన్నారు. ప్రత్యక్ష నియామకాల్లో దివ్యాంగులకు 4 రిజర్వేషన్‌ను తప్పనిసరిగా అమలు చేయడాన్ని తీసుకువచ్చింది. బ్యాక్‌ల్యాగ్ పోస్టులను ఎప్పటికప్పుడు భర్తీ చేయాలని పేర్కొంది. ఈ ఆదేశాలు తక్షణం అమల్లోకి వస్తాయని.. ఏదైనా పోస్టు దివ్యాంగులకు సరిపోతుందని భావిస్తే.. వెంటనే ఆ పోస్టులో ఉన్న వ్యక్తి పదోన్నతి కల్పించాలని, తద్వారా అన్ని పోస్టులనూ రిజర్వ్ చేయాలని మార్గదర్శకాల్లో పేర్కొందని మంత్రి స్పష్టం చేసారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 26/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:22
1st Prize Rs.100000/- 896437
2nd Prize Rs.7000/- 47497
3rd Prize Rs.3500/-
08688 10033 27494 35255 42907
58899 65547 67103 68377 87163
4th Prize Rs.200/-
0961 1244 1474 2621 3143
4117 4357 5210 8309 8589
5th Prize Rs.100/-
0313 3625 3713 4926 5097
5698 6684 6812 8612 9916
6th Prize Rs.50/-
0009 1625 3267 4558 6427 8196
0066 1645 3305 5314 6498 8275
0236 1669 3462 5315 6559 8533
0239 1727 3482 5378 6736 8739
0447 1835 3611 5498 6748 8803
0565 2254 3704 5553 6899 8861
0653 2277 3744 5568 7148 9055
0761 2424 3872 5661 7176 9056
0798 2471 3897 5680 7378 9220
0897 2639 3992 5760 7388 9239
1009 2726 4087 5966 7464 9273
1073 2773 4171 6001 7484 9303
1171 2821 4210 6027 7636 9479
1176 2849 4292 6029 7644 9885
1185 2872 4368 6257 7728 9936
1297 3027 4410 6293 7831
1563 3259 4532 6341 8111

SINGAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 981428
2nd Prize Rs.7000/- 03337
3rd Prize Rs.3500/-
03475 15435 16150 19245 22176
29255 46222 49631 84832 92123
4th Prize Rs.200/-
0352 2240 3076 3117 4581
6108 6722 7219 8084 9463
5th Prize Rs.100/-
1227 2169 2285 2873 4623
6969 7132 7966 9579 9990
6th Prize Rs.50/-
0045 1416 3630 5397 6665 8212
0070 1647 3789 5549 6732 8301
0234 2074 3987 5722 6946 8448
0377 2130 4049 5755 7031 8517
0411 2335 4113 5758 7238 8556
0438 2434 4126 5900 7501 8824
0444 2450 4277 5934 7504 8919
0538 2466 4286 5978 7610 9121
0696 2530 4494 6135 7624 9285
0717 2684 4639 6236 7791 9578
0722 2686 4784 6237 7806 9719
1011 2863 4873 6279 7867 9783
1055 2954 4909 6330 7890 9800
1150 2964 5209 6348 7999 9884
1167 3114 5265 6402 8174 9999
1293 3366 5323 6427 8195
1387 3583 5327 6457 8200

KUIL SERIES Dr No:22
1st Prize Rs.100000/- 612415
2nd Prize Rs.7000/- 70472
3rd Prize Rs.3500/-
02665 03514 22555 46285 46674
58218 72180 84913 86543 91905
4th Prize Rs.200/-
0541 1089 2001 5796 6501
6870 7072 8826 9797 9934
5th Prize Rs.100/-
[illegible]
6th Prize Rs.50/-
[illegible]

ROSA SERIES Dr No:22
1st Prize Rs.100000/- 645845
2nd Prize Rs.7000/- 97075
3rd Prize Rs.3500/-
09383 12017 45356 46435 65060
75451 76587 83847 96777 98946
4th Prize Rs.200/-
0438 1289 1386 1445 1978
4013 5736 6550 7073 9013
5th Prize Rs.100/-
[illegible]
6th Prize Rs.50/-
[illegible]

DEAR SERIES Dr No:22
1st Prize Rs.100000/- 189302
2nd Prize Rs.7000/- 42240
[illegible]

THANGAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 475483
2nd Prize Rs.7000/- 50863
[illegible]

THE GOVERNMENT OF BODOLAND
Results of 26/11/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:22
1st Prize Rs.100000/- 512184
2nd Prize Rs.7000/- 52348
3rd Prize Rs.3500/-
21638 24229 26313 27726 38479
47099 54950 83144 86798 98872
4th Prize Rs.200/-
2261 3214 4907 5310 5383
5838 6588 8431 8909 9087
5th Prize Rs.100/-
0388 1457 2046 2152 3141
3205 3721 6524 6572 9248
6th Prize Rs.50/-
0001 2497 3609 5187 6735 8620
0074 2607 3729 5369 6783 8642
0078 2656 3776 5404 6790 8659
0444 2687 3819 5471 6978 8670
0521 2725 3887 5476 6997 8842
0528 2953 3977 5571 7316 8845
0553 2957 3980 5580 7391 8945
0702 3022 4037 5581 7437 9008
0742 3068 4125 5912 7502 9146
0786 3080 4133 5939 7586 9175
0838 3124 4169 6048 7746 9406
1483 3171 4176 6080 7850 9661
1643 3223 4248 6141 7977 9705
1742 3269 4397 6266 7988 9710
1863 3311 4647 6315 8126 9791
2039 3438 4866 6516 8323
2226 3540 5032 6603 8417

NALLANERAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 361306
2nd Prize Rs.7000/- 59501
3rd Prize Rs.3500/-
01770 10320 28092 29126 30493
31506 41759 58063 62794 76367
4th Prize Rs.200/-
0461 2965 3460 3475 5675
6567 7374 7688 9371 9408
5th Prize Rs.100/-
0830 1026 1153 1790 3007
5022 5874 6936 7592 8209
6th Prize Rs.50/-
0099 1841 3190 5067 6924 8629
0208 1883 3191 5169 7224 8639
0340 1905 3214 5216 7235 8901
0367 1911 3376 5277 7239 9006
0394 2065 3484 5378 7260 9057
0474 2082 3819 5455 7350 9101
0506 2141 3982 5648 7364 9139
0603 2228 4069 5750 7381 9148
0627 2402 4383 5896 7394 9159
0726 2473 4474 5939 7707 9195
0994 2505 4531 5993 7783 9204
1046 2617 4564 6049 7862 9456
1120 2731 4705 6584 7961 9507
1409 2792 4880 6615 8022 9608
1572 2793 4886 6723 8405 9997
1584 3091 4991 6843 8418
1605 3180 5051 6844 8425

KUMARAN SERIES Dr No:22
1st Prize Rs.100000/- 447617
2nd Prize Rs.7000/- 25749
3rd Prize Rs.3500/-
05679 07673 21074 38109 55643
58513 63192 76989 83379 90550
4th Prize Rs.200/-
0326 2811 5373 5681 6249
6486 6781 7926 8282 9168
5th Prize Rs.100/-
[illegible]
6th Prize Rs.50/-
[illegible]

VISHNU SERIES Dr No:22
1st Prize Rs.100000/- 334587
2nd Prize Rs.7000/- 57820
3rd Prize Rs.3500/-
15371 18318 19960 23895 36541
37678 48664 50777 64157 80621
4th Prize Rs.200/-
0303 1063 2646 3443 4688
4791 5443 5460 7397 9698
5th Prize Rs.100/-
[illegible]
6th Prize Rs.50/-
[illegible]

SWARNALAXMI SERIES Dr No:22
1st Prize Rs.100000/- 742800
2nd Prize Rs.7000/- 86583
[illegible]

LION SERIES Dr No:22
1st Prize Rs.100000/- 952737
2nd Prize Rs.7000/- 85342
[illegible]

## జగన్‌కు అదానీ ముడుపుల వ్యవహారంపై ఏసీబీకి ఫిర్యాదు

**విజయవాడ నవంబర్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ హయాంలో అప్పటి సీఎం జగన్‌కు అదానీ సంస్థ లంచం ఇచ్చిన వ్యవహారంపై ఏసీబీకి ఫిర్యాదు అందింది. సెంటర్ ఫర్ లిబర్టీ సంస్థ వ్యవస్థాపకుడు నల్లమోతు చక్రవర్తి ఫిర్యాదు చేశారు. జగన్‌కు అదానీ సంస్థ రూ.1750 కోట్ల లంచం ఇచ్చినట్లు అమెరికా ఏజెన్సీ విచారణలో తేలిందని అందులో ఆయన పేర్కొన్నారు. సెకితో అదానీ కంపెనీ ఒప్పందంపై విచారణ జరపాలని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# సిఐడి మాజీ ఎఎస్పీ విజయపాల్ అరెస్టు

>> ఆసుపత్రి వైద్యనివేదిక ఇచ్చిందని,దానిలో స్పష్టంగా అన్ని అంశాలు ఉన్నాయని లూద్ర తెలిపారు. **రఘురామ న్యాయపోరాటం:** 2021 నుంచి ఇప్పటి వరకు ఒక్క రోజు రఘురామకృష్ణమరాజు ఖాళీగా కూర్చోలేదని, న్యాయపోరాటం చేస్తూనే ఉన్నారని సుప్రీం కోర్టుకుఆయన తరుపు న్యాయవాది సీయోదన్ తెలిపారు. రఘురామకృష్ణమరాజును మెజిస్ట్రేట్ ఎదుట ప్రవేశపెట్టిన ఆయన కాళ్ళపైన గాయాలను న్యాయవాధికారికి చూపగా ఆ వివరాలను అధికారికంగా నమోదు చేశారని ధర్మాసనానికి సియోధన్ చెప్పారు. సుప్రీంకోర్టు సూచనలతో స్వతంత్ర దర్యాప్తు చేయాలని ఏపీ హైకోర్టులో రెట్‌పిటిషన్ దాఖలు చేసినట్లు ఆయన సుప్రీంకోర్టుకు వెల్లడించారు. ఇంకా ఆ పిటిషన్ హైకోర్టులో పెండింగ్‌లో ఉందని రఘురామకృష్ణ న్యాయవాది తెలిపారు. మరోసారి వాదనలు వినిపించేందుకు సిద్ధం కాగా మెజిస్ట్రేట్ నమోదు చేసిన వివరాలపై సమాధానం ఉందా అంటూ విజయపాల్ న్యాయవాది అభిషేక్ సింఘ్విని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. ఎలాంటి సమాధానం చెప్పకపోవడంతో కేసు విచారణను సుప్రీంకోర్టు ముగించింది. విజయపాల్ పిటిషన్ కొట్టివేస్తూ జస్టిస్ విక్రమనాథ్, ప్రసన్న బి వర్లే ధర్మాసనం తీర్పు వెలువరించింది.

## స్వతంత్ర భారత్‌కు మూలస్తంభం రాజ్యాంగం

>> సాధించగలిగామని ముర్ము చెప్పారు. మహిళా రిజర్వేషన్లను ప్రస్తావించిన రాష్ట్రపతి ప్రజాస్వామ్యంలో మహిళా సాధికారత నవశకాన్ని ప్రారంభించుకున్నామని అన్నారు. రాజ్యాంగ నిర్మాణంలో ముఖ్యపాత్రపోషించి 15మంది నారీమణుల సేవలను గుర్తుచేసుకున్నారు. ఆ తర్వాత సభ్యులందరితో కలిసి రాజ్యాంగ పీఠికను సామూహిక పఠనం చేసారు. తొలుత రాజ్యాంగానికి సంబంధించిన రెండు పుస్తకాలు, 75వసంతాలకు గుర్తుగా స్మారక పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేసారు. ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ మాట్లాడుతూ దేశం కంటే వ్యక్తిగత విశ్వాసాలకు ప్రాధాన్యం ఇస్తే సాధించుకున్న స్వాతంత్ర్యం ప్రమాదంలో పడుతుందన్నారు. గందరగోళం సృష్టించడాన్ని ఒక వ్యూహంగా అమలుచేస్తే ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లుతుందన్నారు. నిర్మాణాత్మక చర్చలు ప్రజాస్వామ్య దేశాలయాల పవిత్రతను పెంపొందిస్తాయని అన్నారు. అంతకుముందు లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ప్రారంభోపన్యాసం చేసారు. నాడు రాజ్యాంగసభలో సభ్యులు గౌరవంగా అభిప్రాయాలు పంచుకున్నారని అదే సాంప్రదాయం మనమంతా కొనసాగించాలని బిర్లా సూచించారు.

# రాష్ట్రంలో కొత్త టెక్స్‌టైల్ పాలసీ

>> తయారీలో పెట్టుబడులకు రాష్ట్రం ఉత్తమమైన వేదిక అవుతుందని సిఎం అన్నారు. పాలసీపై డ్రాఫ్ట్ పై సంతృప్తి వ్యక్తం చేసిన సిఎం దీనికి ఆమోదం తలిపారు. రానున్న రోజుల్లో దీన్ని క్యాబినెట్ ముందుకు తీసుకురానున్నారు. టెక్స్ టైల్ పాలసీతో పాటు లెదర్ పాలసీపైనా సీఎం సమీక్ష చేశారు. మరింత కసరత్తు తరువాత లెదర్ పాలసీపై ముందుకు వెళ్లాలని సిఎం సూచించారు.

# మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డిపై పోక్సో కేసు

>> బాలికను అడ్డుకుని ప్రేమించాలంటూ వేధించారని, వారిని అడ్డుకునే క్రమంలో బాలికకు గాయాలయ్యాయని ఎస్పీ తెలిపారు. ఈలోపే కొందరు బాలికపై అత్యాచారం జరిగిందని ప్రచారం చేశారన్నారు రాజకీయ పార్టీలు, మీడియా అత్యాచారం జరిగిందని దుష్ప్రచారం చేయడం సరికాదని.. డాక్టర్లు, పోలీసులు, పాప తండ్రి ఏం చెప్పకుండానే ఇష్టం వచ్చినట్లు ప్రచారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలికపై దాడి చేసిన వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు. ఆమె తండ్రి కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. రాజకీయ నేతలు అత్యాచారం జరిగిందని తప్పుడు ప్రచారాలు చేస్తూ పరువు తీస్తున్నారని ఆయన అప్పుడే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి తప్పుడు ప్రచారంతో తన బిడ్డ భవిష్యత్తును నాశనం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో బాలిక తండ్రి ఫిర్యాదుతో తాజాగా పోలీసులు కేసు నమోదు చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 27-11-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
ద్వాదశి పూర్తి
చిత్త పూర్తి
వర్జ్యం : 1.34-3.22
దు.11.41-12.26
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

- **మేషం :** దూరప్రాంత విషయాలు అనుకూలంగా ఉంటాయి. చేపట్టిన కార్యక్రమాలు సకాలంలో పూర్తిచేస్తారు.
- **వృషభం:** ఇంటా, బయటా అనుకూలంగా ఉంటుంది. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.
- **మిథునం:** ఆప్తుల నుండి కీలక విషయాలు తెలుసుకొంటారు. వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి.
- **కర్కాటకం :** ఉద్యోగులకు హోదాలు దక్కుతాయి. రాజకీయ, కళారంగాల వారికి సన్మానాలు.
- **సింహం:** ధన, వస్తు లాభాలు పొందుతారు. చర్చల్లో పురోగతి. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.
- **కన్య :** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. నూతన వస్త్ర కొనుగోలు.
- **తుల :** సోదరులను కలుసుకొని ఆనందంగా గడుపుతారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది.
- **వృశ్చికం:** పలుకుబడి కలిగిన వ్యక్తులను కలుసుకుంటారు. సంఘంలో విశేష గౌరవం లభిస్తుంది.
- **ధనుస్సు:** సన్నిహితుల నుండి ముఖ్యమైన విషయాలు తెలుసుకుంటారు. విలువైన వస్తువులు కొనుగోలు.
- **మకరం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. భూసంబంధ విషయాలలో నూతన ఒప్పందాలు చేసుకుంటాయి.
- **కుంభం:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగులకు బదిలీల సూచన, ధనలాభం.
- **మీనం :** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి యోగదాయకమైన కాలం. శుభకార్యాలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

27-11Pg3exHMNWJQEKPC.qxdo:p:27-11Pg3exHMNWJQEKPC.qxd 1/1/02 7:59 AM Page 1





భారత రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని రైల్వే సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయిస్తున్న డిఆర్ఎం విజయకుమార్

# రాజ్యాంగం భారతీయ జీవన గమనాన్ని ప్రతిబింబించే సాధనం!

## రైల్వేలో ఘనంగా రాజ్యాంగ వజ్రోత్సవం..

**గుంతకల్లు రైల్వే,నవంబరు 26,ప్రభాతవార్త** భారత జీవన గమనాన్ని ప్రతిభింబించే గొప్ప సాధనం మన భారత రాజ్యాంగం అని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్ ఎం విజయ కుమార్ పేర్కొన్నారు. భారతదేశ రాజ్యాంగ వజ్రోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక డిఆర్ఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో డిఆర్ఎం విజయ కుమార్ భారతదేశ ప్రజలమగు తాము భారతదేశ సార్వభౌమత్వాన్ని,సామ్యవాద,లౌకిక,ప్రజాతంత్ర ,రాజ్యాంగానికి లోబడి పనిచేస్తామని రైల్వే సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగం మేరకు పౌరులందరికి సామాజిక, ఆర్థిక, రాజకీయ, స్వాతంత్ర్యాలను, అంతస్తులను, అవకాశములను, సమానత్వాన్ని చేకూర్చుటకై అందరితో వ్యక్తిగత గౌరవం,జాతీయ సమైక్యత అఖండతలను సౌభ్రాతృత్వాన్ని పెంపొం దించుటకై సత్యనిష్ట పూర్వకంగా తీర్మాణించినట్లు ప్రతిజ్ఞ చేయించారు. 1949 నవంబరు 26న సంవిధాన భారత రాజ్యాంగ సభ ఆమోదించిందని పేర్కొంటూ 1950 జనవరి 26నుంచి భారతదేశం సర్వసత్తాక సామ్యవాద, లౌకిక,ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగంగా అవతరించిందన్నారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి ప్రాథమిక,పౌర హక్కులను,బాధ్యతలను కల్పించిందని రాజ్యాంగ ఆవిర్భావం,విశిష్టతలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్ఎం సుధాకర్,సిఎంఎస్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ డిపిఓ జయశంకర్ చౌహాన్,క్యాప్రిల్ అరోరా,కీలక విభాగాల ఉన్నతాధికారులు టి మురళీక్రిష్ణ,మనోజ్,శ్రావణ్ కుమార్,శ్రీకాంత్ రెడ్డి,వీరయ్య,సుదర్శన్ రెడ్డి, యల్లయ్య, పగడాల వి. రామిరెడ్డి, శ్రీనివాస్, తేజ్ దీప్,మంగాచార్యులు,ముఖేష్ కుమార్‌సింగ్, మణికుమార్,చంద్రశేఖర్,మధుసూధన్ రావు,ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు, సీనియర్ సబార్డినేట్లు,రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రికార్డుస్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు

**శ్రీకాళహస్తి,నవంబర్ 26 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం కూడా భక్తుల రద్దీ తగ్గలేదు.రాహుకాల సమయంలో రద్దీ బాగా కనబడింది.మంగళవారం 20వేలకు మించి భక్తులు దర్శనం చేసుకున్నట్లు అధికారులు ప్రకటించారు.కాగా రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలోనే జరిగాయి. ఉదయం నుంచి ఆలయంలోని అలంకార మండపంలో లక్ష బిల్వార్చన,లక్ష కుంకుమార్చనలు జరుగుతుండగా,చెంగల్వరాయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా తేరువీధిలోని షణ్ముఖ స్వామి ఆలయంలోనూ, కుమారస్వామి తిప్పపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి వర్షం ముసార పట్టుకున్నా పట్టించుకోలేదు. ఉదయం నుంచి ఆలయంలో భక్తుల సమస్యలను పరిశీలించుకుంటూ పరిష్కరిస్తూ ఇఓ టి.బాపిరెడ్డి పర్యవేక్షించారు. ఓ వైపు సామాన్య భక్తులు మరో వైపు అతిథులతో ఆలయం కిట కిట లాడింది.ఇటీవల శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సూచనలతో ఇఓ బాపిరెడ్డి ఎవ్వరైనా టిక్కెట్లు కొనుగోలు చేసియే ప్రవేశించాలని నిర్ణయించారు.దాంతో రోజుకు కనీసం రూ.70 నుంచి 80 వేలు పెరిగినట్లు రికార్డులు చెబుతున్నాయి.అంతేకాక ప్రత్యేక దర్శన టిక్కెట్లు ద్వారా ప్రతి రోజూ వేల రూపాయలు ఆదాయాలు వస్తున్నాయి. మంగళ వారం ప్రత్యేక టిక్కెట్లు విక్రయాలను పరిశీలిస్తే రూ.200ల ప్రత్యేక దర్శనం టిక్కెట్లు ద్వారా 1407 మంది ప్రవేశించగా రూ.50ల టిక్కె ట్లును కొనుగోలు చేసి 1905 మంది దక్షిణ గోపురం గుండా ప్రవేశించారు. కాగా రాహుకేతుదోష నివారణ పూజల వివరాలు పరిశీలిస్తే రూ.500ల టిక్కెట్లు కొనుగోలు చేసి 2283 మంది, రూ.750ల టటిక్కెట్లు కొనుగోలు చేసి 835 మంది, రూ.1500ల టిక్కెట్లు కొనుగోలు చేసి 273,రూ.2500టిక్కెట్లు కొనుగోలు చేసి 242 మంది విఐపిల టిక్కెట్లు రూ.5వేల వి కొనుగోలు చేసి 82 మంది పూజలు చేయించుకున్నారు. కాగా అభిషేకాలకు కూడా విశేషంగా భక్తులు పాల్గొన్నారు. 73 అభిషేకాలు జరిపించుకున్నారు. మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 31 జరిగాయి. శనీశ్వరాభిషేకాలు 9 హోమాలు 7 మృత్యుంజయస్వామి అభిషేకాలు 5,కేశ ఖండన 14, ప్రసాదాలు 20వేలు అమ్ముడు అయినట్లు తెలిపారు.



రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న భక్తులు

# విద్యార్థులు చదువుతోపాటు ఆటలు ఆడేలా ప్రోత్సహించాలి : మంత్రి మండిపల్లి రాంప్రసాద్

**వీరబల్లి, నవంబర్ 26, ప్రభాత వార్త :** ఉపాధ్యాయులు విద్యార్థుల కు చదువుతోపాటు క్రీడలను కూడా ప్రోత్స హించాలని రాష్ట్ర క్రీడ, రవాణా, యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని వంగిమల్ల పంచాయతీ ఉప్పరపల్లె లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 9 వ తరగతి చదువుతున్న రెడ్డి కావ్య శ్రీ అనే అమ్మాయి ఇటీవల మధ్యప్రదేశ్ లో 68వ జాతీయ కబడ్డీ పోటీలలో మంచి ప్రతిభ కనబరిచినందుకు మధ్య ప్రదేశ్ విద్యా శాఖా మంత్రి, సెంట్రల్ కేంద్ర క్రీడా శాఖ మంత్రి చేత అభినందనలు పొందింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పరపల్లిలో విద్యార్థినికి అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడ యువజన రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా విద్యార్థులు పాఠశాలకు 500 మీటర్ల వరకు అటు ఇటు నిలబడి పూలు చేత బట్టి ఘనంగా స్వాగతం పలికారు అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ. పల్లెల్లోనే రత్నాలు లాంటి విద్యార్థులు ఉంటారని వారిని కాస్త మెరుగు పెడితే ఆణి ముత్యంల మెరుస్తారని అన్నారు. ముఖ్యంగా రాయచోటి పరిసర ప్రాంతాలలో నీ విద్యార్థులకు ఎక్కువ ర్యాంకులు వస్తాయని తెలిపారు. కష్టపడడం పోటీలో విజయం సాధిం చడం రాయచోటి పరిసర ప్రాంతాల విద్యార్థులకే చెల్లునని ఆయన ప్రశం సించారు. అలాగే చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణిస్తున్న ఇలాంటి విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం తరపున అభినందించారు. వీరికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఎలాంటి సహాయ సహకారాలైన అందిస్తామని తెలిపారు. ఒక విద్యార్థి ఇంతటి ఘనవిజయం సాధించిందంటే దానికి ముఖ్యంగా విద్యార్థి తల్లిదండ్రులు ఉపాధ్యాయులే కారణమని పాఠశాల ఉపాధ్యా యులను విద్యార్థిని తల్లిదండ్రులను అభినం దించారు. ప్రతి విద్యార్థికి ఎల్కేజీ నుండి ఇంజనీరింగ్ మెడిసిన్ ల వరకు విద్యుత్ తో పాటు క్రీడలను కూడా ప్రోత్స హించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించినట్లు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు తెలిపిన పాఠశాల సమస్యలైన కాంపౌండ్ వాల్, బాత్రూం, ఆర్వో వాటర్ ప్లాంట్‌లను ఆరు నెలల్లోనే నిర్మించి విద్యార్థులకు వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థిని విద్యార్థి తల్లిదండ్రులైన రజిత చిన్న రెడ్డప్ప రెడ్డిలను అభినందించారు అనంతరం కబడ్డీలో గణిత సాధించిన విద్యార్థి ఆయన సన్మానించారు.



# చిన్నకేసుకే వణికిపోతున్న డేరింగ్ వర్మ

**ఒంగోలు, ప్రభాతవార్త** 'ఆర్జీవీ' ఈ పేరే ఒక సంచలనం. ఒక రకంగా కాంట్రవర్సికి కేరాఫ్. ఆయన మాట్లాడే తీరు నచ్చని వాళ్ళు ఎందరుంటారో ఆయన స్పీచ్‌లను, ఫిలాషఫీని ఫాలో అయ్యే యూత్ అంతకంటే ఎక్కువ ఉంటారు. ప్రతి విషయంపై డీప్ సబ్జెక్ట్ కలిగి ఉన్న వర్మకు ఉన్న ఫాలోలింగ్ అంతా ఇంతా కాదు. తెలుగు సినిమాతో మొదలైన ఆయన ప్రయాణం బాలివుడ్ వరకు సాగింది. సంచలన దర్శకుడిగా మంచి పేరు తెచ్చుకున్నారు. ఎన్నో హిట్, మరెన్నో కాంట్రవర్సీలకు కేరాఫ్‌గా ఉన్న ఆర్జీవీ ఎన్ని విమర్శలు వచ్చినా తగ్గరు. ముంబైలో అండర్ వరల్డ్ రాజ్యమేలుతున్న వేళ డాన్‌లను కూడా గెలికి వెనక్కు తగ్గలేదు వర్మ. రాయలసీమ ఫ్యాక్షనిస్టుల విషయంలో సినిమాలు తీసి కూడా డేర్‌గా ఫేస్ చేశారు. తరువాత అండర్ కంటెంట్ మూవీలు, వెబ్ సిరీస్‌లు తీసి మహిళల నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు. అలా ఎన్నో విషయాలలో కార్నర్ అయిపోయి పరిస్థితి వచ్చినా తన చాకచక్యంతో ఎక్స్‌ప్ అవుతూ ఎక్కడా దొరక్కుండా తప్పించుకుంటూ వచ్చారు. కానీ ఇప్పుడు ఒకే ఒక్క కేసు డేరింగ్ వర్మను భయపెడుతుంది. సినిమా పరంగా ఎన్నో ప్రయాగాలు చేసిన ఆర్జీవీ వైసీపీకి సపోర్టుగా చంద్రబాబు, లోకేష్, పవన్ లను టార్గెట్‌గా సినిమాలు తీయడం, వారిపై సోషల్ మీడియాలో మార్ఫింగ్ ఫోటోలు పోస్టులు పెట్టడంతో ఇర కాటంలో పడిపోయారు. 2019 ఎన్నికల ముందు లక్ష్మీస్ ఎన్టీఆర్ అనే సినిమా తీశారు. అందులో చంద్రబాబుతో పాటు నందమూరి కుటుంబ సభ్యులను తప్పుగా చూపించారన్న కారణంతోనే ప్రమోషన్‌ను అప్పుడు ఎన్టీఆర్ టీడీపీ అభిమానులు అడ్డుకున్నారు. నాటి నుండి టీడీపీ, చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ అన్నట్లుగా సోషల్ మీడియాలో రెచ్చిపోయారు. ఆర్జీవీ 2019 ఎన్నికల్లో ఓడిపోయిన జనసేన పార్టీపైన సైటారికల్ సినిమా తీశాడు. ఇక చంద్రబాబు లోకేష్, పవన్ కళ్యాణ్‌పై కూడా పోస్టులు పెట్టేవాడు వర్మ. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పాత చిట్టా మొత్తం బయటకు తీశారు. అందులో భాగంగానే ప్రకాశం జిల్లా మద్దిపాడు పోలీసు స్టేషన్‌లో వర్మపై కేసు నమోదైంది. వ్యూహం సినిమా ప్రమోషన్ టైంలో చంద్రబాబు, లోకేష్ మార్ఫింగ్ ఫొటోలతో కేసులు పెట్టారంటూ ఫైల్ అయిన కేసులో విచారణకు రావాలని పోలీసులు ఆర్జీవికి నోటీసులు ఇచ్చారు. అప్పటి వరకు సోషల్ మీడియాలో పులి లాగా రెచ్చిపోయిన వర్మ ఒక్క సారిగా సైలెంట్ అయిపోయారు. నన్ను కాపాడండి అంటై హైకోర్టు మెట్లు ఎక్కేశాడు. తప్పుడు కేసులు పెట్టారంటూ పిటిషన్ పెట్టాడు. తనను అరెస్టు చేసి థర్డ్ డిగ్రీ ప్రయోగించే అవకాశం ఉన్నట్లు మొరపెట్టుకున్నారు. అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని ఆర్జీవీ ఏపీ కోర్టును ఆశ్రయించగా కోర్టు అందుకు ఒప్పుకోలేదు. ఈ నెల 19 విచారణకు హాజరు కావాల్సి ఉండగా తనకు నాలుగు రోజులు సమయం కావాలంటే ఆర్జీవీ అదే రోజు పోలీసులకు సమాచారం ఇచ్చారు. తరువాత 25 న విచారణకు హాజరు కావాలంటూ మరో సారి నోటీసులు పంపారు. గడువు ముగిసిన విచారణకు హాజరు కాకపోవడంతో అరెస్టు చేసేందుకు హైదరబాద్ లోని ఆయన నివాసానికి పోలీసులు వెళ్లారు.

# నకిలీ అఘోరీలు, స్వామీజీలను జైల్లో పెట్టాలి : గోవిందానంద సరస్వతిస్వామి

**గన్నవరం(కృష్ణా), నవంబర్ 26, ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్రంలో స్వాములు, పీఠాధిపతులు, అఘోరీలు, నాగసాధువులుగా చెలామణి అవుతున్న నకిలీలపై సెక్షన్ 420 ప్రకారం కేసులు పెట్టి జైల్లో పెట్టాలని కర్నాటక పంపాక్షేత్రసాధకులు గోవిందానంద సరస్వతి స్వామిజీ ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో జరిగే ఐదురోజుల యాత్రలో పాల్గొనేందుకు మంగళవారం న్యూఢిల్లీ నుండి విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న స్వామీజీ విమానాశ్రయంలో మీడియాతో మాట్లాడుతూ మన రాష్ట్రంలో భక్తిముసుగులో స్వామిజీలు, అఘోరీలు నకిలీలు ఎక్కువయిపోయారని ఆవేదన వ్యక్తం చేసారు. ఉత్తర భారతంలో జ్యోతిర్మఠంకు చెందిన అఘోరీలు, నాగసాధువులు హిమాలయాల పర్వతశ్రేణుల్లో ఎక్కడ ఉంటారో తమకు తెలుసన్నారు. వచ్చే ఏడాది జరిగే మహాకుంభమేళాకు జగద్గురు శంకరాచార్యుల వారి సైన్యం అసలైన అఘోరీలు, అఖాడాలు, నాగసాధువులు అక్కడకు వస్తారని చెప్పారు. కొంతమంది సన్యాసులు తమకు తాము పీఠాధిపతులుగా ప్రకటించుకుంటున్నారని, నకిలీ స్వాములను ప్రజలు ఎదిరించి నిలదీయాలని పిలుపునిచ్చారు. విశాఖపట్నంలోని స్వరూపానందేంద్రస్వామి నకిలీ పీఠాధిపతి అని స్పష్టం చేసారు. శృంగేరి నుండి విధుశేఖరభారతి ఆం ధ్రాలో తిరుగుతున్నారని ఆయన కూడా కేవలం భారతీతీర్థస్వామి వారి శిష్యులు, సన్యాసి మాత్రమేనని పీఠాధిపతి కాదని ఆయన తేల్చిచెప్పారు. నాలుగేళ్ళ అనంతరం తాను ఆంధ్రాకు వచ్చానని చెప్పిన ఆయన ఆంధ్రా అంటే సాంప్రదాయానికి, ధర్మానికి, భక్తికి, సంస్కృతికి పెద్దపేరని వివరించారు. ఆదిశంకర భగవత్పాదుల వారు 2500 సంవత్సరాల క్రితం ఆంధ్రాకు వచ్చినప్పుడు రాష్ట్రప్రజల్లో నైతికి విలువలను చూసారని కాని ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయిందని ఆందోళన వ్యక్తం చేసారు. గత కొని రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో హల్‌చల్ చేస్తున్న అఘోరిని నకిలీ అఘోరి అని సరస్వతి స్వామి తేల్చిచెప్పారు. రాష్ట్రంలో తిరుగుతున్న నకిలీ పీఠధిపతులను ప్రశ్నించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.



ఆలయంలో మంత్రి వంగలపూడి అనిత

# శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న హోం మంత్రి అనిత

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్26,ప్రభాతవార్త** కార్తికమాసం పర్వదినంను పురస్కరించుకోని మంగళవారంనాడు ఉదయం ఏపి హోంశాఖ మంత్రి వంగలపుడి అనిత కుటుంబ సమేతంగా శ్రీశైల మల్లన్న దర్శనార్థమై చేరుకోవడం జరిగింది.ఆలయం రాజగోపురం వద్ద అదికారులు,అర్చకస్వాములు సంప్రదాయ బద్దంగా సాదర స్వాగతం పలికారు. తదనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేదపండింతులు వేధాశీర్వచనములు వల్లించగా అర్చకస్వాములు తీర్థప్రసాదాలను అందించారు.అనంతరం దేవస్థానం అధికారులు శేషవస్త్రములతో సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేసారు. తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు.

# దేశంలోనే తొలిసారిగా వర్చువల్ ఇంటరాక్టివ్ ఏరియా డిజిటల్ సిస్టం

**- కుప్పంలో 10లక్షలతో ఏర్పాటు.. గూగుల్ మీట్ ద్వారా పర్యవేక్షణ!**



కుప్పం ఎంపిడిఓ సాయిలహరి

**కుప్పం, నవంబర్ 26 ప్రభాతవార్త** దేశంలోనే తొలిసారిగా వర్చువల్ ఇంటరాక్టివ్ ఏరియా (వయా) డిజిటల్ సిస్టం సిఎం చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో అందుబాటులో తీసు కు వచ్చారు. కుప్పం మండల పరిషత్ కార్యాలయంలో సుమారు 10లక్షల వ్యయంతో ఈ డిజిటల్ వర్చువల్ విధానాన్ని ఏర్పాటుచేశారు. ఈ విధానం ద్వారా నేరుగా వర్చువల్ విధానంలో సభలు, సమావేశాలు నిర్వహించడం, గ్రామ సచివాలయ వ్యవస్థ, ఉపాధిహామీ పనులను పర్యవేక్షించడం చేయవచ్చు. ప్రజలు కూడా నేరుగా పాల్గొనే అవకాశం కల్పించారు. బుధవారం కుప్పం మండల కార్యాలయంలో ఈ వయా డిజిటల్ టెక్నాలజీ సిస్టమ్‌ను శాసనమండలి విప్, ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఎపిఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం ప్రారంభిస్తారు. తొలిసారి దేశంలో వయా టెక్నాలజీని వినియోగించనున్న కుప్పం ఎంపిడిఓ సాయిలహరి ఈసందర్భంగా ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశాల గురించి పాత్రికేయులకు వివరించారు. కుప్పం మండలంలో ఇప ్పటికే 21 గ్రామ పంచాయతీల్లో సిసి టివిలు, కెమెరాలు ఏర్పాటుచేయించామన్నారు. వీటిని జిపిఎస్ విధానం, బార్‌కోడింగ్ విధానంతో వర్చువల్ విధానంలోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. సభలు, సమావేశాలు, ఉపాధిహామీ పనులను గూగుట్ మీట్ ద్వారా పర్యవేక్షణకు అవకాశం ఉందన్నారు. ఇ వయా టెక్నాలజీ ద్వారా ఆన్‌లైన్‌లో నేరుగా ఇంటరాక్ట్ అయ్యే అవకాశం ఉంటుందన్నారు. ఈ టెకా ్నలజీ వాడకం ద్వారా సచివాలయాల్లో ఉద్యోగుల పనితీరు, క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను సైతం ఆన్‌లైన్‌లో పర్యవేక్షించే అవకాశం కలుగుతుందన్నారు.

# తిరుమల సమాచారం

## పిఎసి భవన నిర్మాణాల పురోగతిపై అధికారులతో సమీక్ష

**తిరుమల, నవంబర్ 26 (ప్రభాతవార్త ప్రతినిధి)** తిరుమలలో యాత్రికుల సౌకర్యార్థం టిటిడి నిర్మిస్తున్న నూతన యాత్రికుల వసతి సముదాయం (పిఎసి-5) నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని టిటిడి అదనపు ఇ.ఒ. హెచ్. వెంకయ్య చౌదరి ఆదేశించారు. మంగళవారం అన్నమయ్య భవన్‌లో నిర్మాణ పనులపై అధికారులతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఇంజనీరింగ్ అధికారులు వసతి సముదాయ నిర్మాణ పనుల స్థితిగతులపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఎఇఒకు వివరించారు. ఇందులో భాగంగా 16 హాళ్లలో 8 హాళ్లలో ఫ్లోరింగ్ పనులు పూర్తయ్యాయని మిగతా పనులు చేయాల్సి ఉందని పేర్కొన్నారు. అనంతరం ఎఇఒ మాట్లాడుతూ వసతి సముదాయం నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతి ఒక్క పనికి నిర్దేశిత గడువు నిర్ణయించుకుని పనులు వేగవంతంగా చేసేందుకు కృషి చేయాలన్నారు. భవనంలో భక్తులకు అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు నాణ్యతలో ఎలాంటి రాజీ పడరాదని సూచించారు.

అలాగే పిఎసి -5లో భక్తుల కోసం ఏర్పాటుచేస్తున్న అన్న ప్రసాదం డైనింగ్ హాల్, కళ్యాణ కట్ట, డిస్పెన్సరీ సౌకర్యాలపై అధ్యయనం చేశారు. సమావేశంలో డిప్యూటీ ఇఒలు రాజేంద్ర, భాస్కర్, వెంకటయ్య, ఆశాజ్యోతి, ఎస్టేట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఇఇలు వేణుగోపాల్, సుధాకర్, ఎలక్ట్రికల్ డిఇ చంద్రశేఖర్, హెల్త్ ఆఫీసర్ మధుసూధన్ ప్రసాద్, అశ్విని ఆస్పత్రి సివిల్ సర్జన్ డా॥ కుసుమ, కేటరింగ్ ప్రత్యేకాధికారి శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి హుండీలో పట్టపగలే దొంగతనం

**తిరుమల, నవంబర్ 26 ( ప్రభాతవార్త ప్రతినిధి )** తిరుమలలో అనూహ్య సంఘటన జరిగింది. భక్తుల కోర్కెలు తీర్చే శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలోని హుండీలో చోరీ జరిగింది. ఈసంఘటన కొంత ఆలస్యంగా వెలుగు చూసింది. ఈనెల 23వతేది మధ్యాహ్నం 2గంటల ప్రాంతంలో శ్రీవారి ఆలయంలోని స్టీల్ హుండీలోని కొంత నగదును గుర్తు తెలియని వ్యక్తి దొంగిలించాడు. అనంతరం అక్కడనుంచి పరారయ్యాడు. చోరీకి సంబంధించిన దృశ్యాలు దగ్గరలోని సిసి కెమెరాలో రికార్డు అయ్యాయి. దీంతో రంగంలో దిగిన భద్రతా సిబ్బంది సిసి టివి పుటేజ్ పరిశీలించి దొంగతనానికి పాల్పడిన యువకుడ్ని గుర్తించారు. యువకుడ్ని పట్టుకునేందుకు రంగంలో దిగిన పోలీసులు అదే రోజు అతన్ని అదుపులో తీసుకున్నారు. భద్రతా సిబ్బంది అతన్ని విచారించగా నిందితుడు నేరాన్ని అంగీకరించాడు.

అతని నుంచి 15వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు భద్రతాసిబ్బంది తెలిపారు.

కాగా చోరీకి పాల్పడిన నిఆందితుడు తమిళనాడులోని శంకరన్ కోవిల్‌కు చెందిన వేణులింగం అని పోలీసులు వెల్లడించారు. కేసు నమోదు చేసి పోలీసులు తదుపరి దర్యాప్తు చేస్తున్నారు.

# నదీ హారతుల్లో స్కై లేజర్స్

## వివిధ శాఖల అధికారులతో ఇఓ సమీక్ష

**శ్రీకాళహస్తి,నవంబర్ 26 ప్రభాతవార్త** సాధారణంగా నదులకు 12 సంవత్సరాలకు ఒక మారు పుష్కరాలు నిర్వహించటం ఆనవాయితి. అయితే దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయం కార్తీక మాసం లో జీవనది స్వర్ణముఖి నదిలో 'నదీ హారతులను' నిర్వహిస్తున్నారు.ఈ నేపధ్యంలో ఈ ఏడాది నదీ హారతుల్లో కొత్తదనం ఉండాలని స్థానిక శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించాలని మంగళవారం దేవస్థానం సమావేశం భవనంలో ఇఓ టి.బాపిరెడ్డి అధ్యక్షతన వివిధ శాఖల అధికారులకు సమీక్షించారు. శనివారం 'స్వర్ణమ్మ నదీహారతులను' నిర్వహించుటకు తుఫాను హెచ్చరికలు వెలువడటంతో ఏం చేయాలన్న అంశంపై సమీక్షించారు. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో ప్రతి ఏడాది నిర్వహించే నదీ హారతులలో కొత్త అందాలను కల్పించాలని, కొత్త అనుభూతిని కల్గించే విధంగా తీర్చి దిద్దాలని ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి సూచించటంతో ఇఓ టి.బాపిరెడ్డి ఏర్పాట్లు చేయాలని సూచించారు. ముఖ్యంగా కొత్త ఎంఎల్ఏ,కొత్త ఇఓ మహాద్భుతంగా నిర్వహించారనే మంచిపేరు రావాలని ఇఓ బాపిరెడ్డి సూచించారు.ఈ ఏడాది స్కై లేజర్స్‌ను ఏర్పాటు చేయాలని అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేయాలని సూచించారు.ప్రతి ఏడాది నిర్వహించే రీతిలో కాకుండా కొత్తదనంతో నిర్వహించాలని తన సిబ్బందికి ముఖ్యంగా ఇంజనీరింగ్ అదికారులు చర్యలు తీసుకోవాలన్నారు.నదీ హారతులకు సంబంధించి వచ్చిన భక్తులకు కూర్చొని తిలకించటానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ఎంఎల్ఏ సూచనలను సిబ్బంది దృష్టికి తెచ్చారు.వర్షం వచ్చినా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని వచ్చిన భక్తుల లగేజి భద్రపరచుకొనుటకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాలని ఇక వచ్చిన వారి దాహం తీర్చటానికి నీళ్ళు, మజ్జిగను ఏర్పాటు చేయాలని సూచించారు. నదీ హారతుల సందర్భంగా గత కొంత కాలంగా ఆర్చకులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించారు. హారతులిచ్చే అర్చకులు ఎదురుగా లైటింగ్ ఏర్పాటు చేయటంతో ఇబ్బందిగా ఉందని ఇఓ దృష్టికి తెచ్చారు.అంతేకాక గొడుగులు ముందు ఏర్పాటు చేస్తున్నారని కానీ తాము గొడుగుల కింద నిలబడి హారతులిచ్చే విధంగా ఏర్పాటు చేయాలని కోరారు. అందుకు తగ్గట్లు ఏర్పాటు చేయాలని ఇఓ బాపిరెడ్డి ఇంజనీరింగ్ ఇఇ మురళీధర్‌రెడ్డికి ఆదేశించారు.

ఈ సమావేశంలో డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఇఇ మురళీధర్‌రెడ్డి,డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఇరిగేషన్ ఎస్ఇ మదనగోపాల్, వేదపండితులు శివప్రసాద్ శర్మ, పౌరోహితులు అర్ధగిరి ఎఇఓ లోకేష్‌రెడ్డి,సిఐ గోపి,యుగంధర్, కస్తూరి, హేమమాలిని, విద్యాసాగర్‌రెడ్డి, రవి, నాగభూషణం నాయక్ తదితరులు పాల్గొన్నారు.



నదీ హారతులకు సంబంధించి ఇఓ బాపిరెడ్డి సమీక్ష

# చర్లపల్లి రైల్వేస్టేషన్ త్వరలో ప్రారంభం

## మల్కాజిగిరి-సీతాఫల్ మండి రైల్వే సెక్షన్‌ను తనిఖీల నిర్వహణ

**గుంతకల్లు రైల్వే,నవంబరు 26,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన చర్లపల్లి రైల్వే స్టేషన్‌ను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ త్వరలో ప్రారంభించనున్నట్లు సంబంధిత ఉన్నతాధికారులు తెలిపారు. ఇందులో భాగంగా జీఎం అరుణ్‌కుమార్ జైన్ ఆయా విభాగాలకు చెందిన సంబంధిత జోనల్ ప్రధాన అధికారులు సికింద్రాబాద్, హైదరాబాద్ డివిజన్‌లో డిఆర్ఎంలు, ఆయా డివిజన్‌లకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు ఈ తనిఖీలలో పాల్గొన్నారు. మల్కాజిగిరి-సీతాఫల్ నుండి సెక్షన్‌లో భద్రతా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో సికింద్రాబాద్ డివిజన్ డిఆర్ఎం భరతేష్ కుమార్ జైన్,హైదరాబాద్ డిఆర్ఎం లోకేష్ విష్ణోయ్ ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. సెక్షన్‌లోని రైలు మార్గాల పటిష్టను,భద్రతను మరింతగా పటిష్టం చేయాలని ప్రణాళిక ప్రకారం సెక్షన్‌లో ప్లాన్ చేసిన భద్రతా పనులను త్వరగా పూర్తి చేయాలని జీఎం జైన్ అధికారులకు సూచించారు. మల్కాజిగిరి నుండి కాచిగూడకు అనుసంధానించే సీతాఫల్‌మండి కార్డ్ లైన్ జంట నగర ప్రాంతంలోని ముఖ్యమైన మార్గాలలో ఒకటి ఇది ప్యాసింజర్ ఎక్స్‌ప్రెస్ సూపర్‌ఫాస్ట్ రైళ్లతో సహా ఉత్తర,దక్షిణ ప్రాంతాల మధ్య రైళ్ల రాకపోకలకు దోహద పడుతుంది.



కీలకమైన ఈ సెక్షన్ ఖాజీపేట-మల్కాజిగిరి(సికింద్రాబాద్ స్టేషన్‌లోకి వెళ్లకుండానే),నేరుగా కాచిగూడ వైపు వెళ్లే ఉత్తరు-దక్షిణ వైపు వెళ్లే రైళ్లను నేరుగా నడపడంలో ఈ మార్గం దోహద పడుతుంది. ఇటీవల చేపట్టిన ఆలుగడ్డ బావి జంక్షన్ సమీపంలో రోడ్డు అండర్ బ్రిడ్జి నిర్మాణంతో సహా డబ్లింగ్ పనుల వలన రోడ్డు వినియోగదారులకు సౌకర్యం లేకుండా విజయవంతంగా పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
మత్స్య శాఖ
నిట్ నెం.530/బి/2022, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన తేది: 02.09.2024
మత్స్య శాఖ, శ్రీకాకుళం మరియు పార్వతీపురం మన్యం జిల్లాల నందు గిరిజన ఉప ప్రణాళిక స్పెషల్ కాంపోనెంట్ సహాయం పథకం ద్వారా మంచినీటి రొయ్య పిల్లలు సరఫరా కొరకు టెండర్లు పిలువబడుచున్నవి. టెండర్లు తేది: 28.11.2024. తదుపరి 17.12.2024 వరకు https://tender.apeprocurement.gov.in నందు చూడగలరు.
సం/- మత్స్య శాఖ ఉపసంచాలకులు, శ్రీకాకుళం
DIPR.No.14682/CL/Advt/1/1/2022-23, తేది: 26.11.2024

27-11Pg6exHMNWJQE.qxdo/p:27-11Pg6exHMNWJQE.qxd 1/1/02 7:54 AM Page 1



# ప్రజల హక్కుల గురించి రాజ్యాంగం ఏం చెప్పిందో తెలుసుకోవాలి

## - బిజెపి రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి చిత్రపటం ముందు రాజ్యాంగ పుస్తకాన్ని ఉంచి నివాళిని అర్పిస్తున్న మధుకర్‌జీ

**విజయవాడ,నవంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల హక్కుల గురించి రాజ్యాంగం ఏం చెప్పిందో తెలుసుకోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ అన్నారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో "సంవిధాన్ దివస్" (రాజ్యాంగ దినోత్సవం) జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి శ్రీ మధుకర్ జి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు..భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి చిత్రపటం ముందు భారత రాజ్యాంగ పుస్తకాన్ని ఉంచి "సంవిధాన్ గౌరవ్ దివస్".. నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు దేశం ఈ స్థితిలో ఉందంటే మన రాజ్యాంగ వ్యవస్థ కారణంఅటువంటి రాజ్యాంగం అందించిన అంబేద్కర్ ను ప్రత్యక్ష రాజకీయాల్లోకి రాకుండా అంబేద్కర్ ని ఓడించి న కాంగ్రెస్ అంటూ తీవ్ర స్వరంతో మధుకర్ జీ విరుచుకుపడ్డారుప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగ ప్రతీక కలిగిన దేశం భారతదేశంనేడు దేశాన్ని విచ్చిన్నం చేసేలా కొంతమంది మాట్లాడుతున్నారుప్రతి పక్షాలు బిజెపి మత తత్వ పార్టీ అని ముద్ర వేసేలా కుట్ర చేస్తున్నారుఈ దేశంలో తెలిసీ తెలియని ఒక నాయకుడు ఎర్ర డైరీ పట్టుకుని ఇదే రాజ్యాంగం అని ప్రచారం చేస్తున్నారు అంటూ పరోక్షంగా రాహుల్ పై తనదైన శైలిలో వాగ్బాణాలు విసిరారు నాజ్యాంగం అంటే తెలియని వ్యక్తులు ఏదో మాట్లాడుతున్నారు/ కాంగ్రెస్ 66 యేళ్ల పాలించినా రాజ్యాంగం అంటే సుప్రీం కోర్టు, హైకోర్టు అని భావించారు.సామాన్య ప్రజలు రాజ్యాంగం గురించి తెలుసుకునే అవకాశం లేకుండా చేశారు2015 లో అంబేద్కర్ 125 వ జయంతి సందర్భంగా రాజ్యాంగ దినోత్సవాన్ని న్యాయ దినోత్సవంగా పాటించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ఆదేశించారురాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ ఇంట్లో పెట్టుకోవాలి అన్ని వర్గాల వారికోసం అంబేద్కర్ రాజ్యాంగం రూపొందించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ సమావేశానికి అధ్యక్షత వహించారు.తీరిశ రాష్ట్ర లీగ్ మోర్చా మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనుముల వంశీ కృష్ణ ,తీరిశ రాష్ట్ర లీది మోర్చా ఉపాధ్యక్షులు యలశిల శ్రీనివాసరావు,విగిళి జిల్లా తీరిశ మాజి లీది మోర్చా ప్రధాన కార్యదర్శి సర్వసిద్ధి రాజు తదితరులు మాట్లాడారుబిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర శివన్నారాయణ,ఏలూరు మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ, బిజెపి మీడియా రాష్ట్ర ఇంఛార్జి పాతూరి నాగభూషణం, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి యామినీ శర్మ, ఉప్పలపాటి శ్రీ నివాస్ రాజు, ముచ్చల వెంకట సుబ్బయ్య, రత్న కుమారి తదితరులు పాల్గొన్నారు

# పిల్లలకు రాజ్యాంగం అర్థమయ్యేలా పాఠ్యాంశాల రూప కల్పన

## విద్యాశాఖ మంత్రి నారా లోకేష్



**విజయవాడ నవంబర్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యా శాఖలో వచ్చే ఏడాది నుంచి ప్రతి విద్యార్థికి భారత రాజ్యాంగం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని ఏపీ మానవ వనరులు.విద్యామంత్రిత్వశాఖల మంత్రి నారాలోకేష్ అన్నారు.జపాఠ్యంశం మాదిరిగా పిల్లలకు అర్థమయ్యేలా రాజ్యాంగం గురించి ఇందులో వివరిస్తాం. రాజ్యాంగ ప్రతిని పిల్లలకు అర్థమయ్యేలా అందుబాటులోకి తేవాలని సూచించారు మంత్రినారా లోకేశ్. ఏపీ సెక్రెటేరియట్ లో 75 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇతర మంత్రులతో కలిసి పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు నిజమైన స్వాతంత్ర్య 26 నవంబర్ 1949 న వచ్చిందన్నారు. రాజ్యాంగ పూరకర్తలను మనం స్మరించుకోవాలి హోం సెక్రటరీ తప్ప మిగతా ఐపీఎస్ లు ఎవరూ లేరు ఈ సమావేశంలో రాజ్యాంగ ప్రతిని పిల్లలకు అర్థమయ్యేలా అందుబాటులోకి తేవాలి పిల్లలకి పెద్దవాళ్లకి కూడా రాజ్యాంగ ప్రతిని అర్థమయ్యేలా అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఉంది. ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అనేది తేవాలన్నారు. పిల్లలే భారత భవిష్యత్తు అని పేర్కొన్నారు మంత్రి నారా లోకేశ్. ఇక ఈ సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సర్వసత్తాక ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా ప్రపంచంలో నిలబెట్టింది మన రాజ్యాంగమే సమాన పనికి వేతనం, మహిళల పట్ల ప్రత్యేకత చూస్తే తెలుస్తుంది. రాసే వారు ఎలా రాసినా అమలు చేసే వారు సరిగా ఉండాలన్నారు. మరోవైపు సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ మాట్లాడుతూ 26 నవంబర్ 1949న రాజ్యాంగాన్ని ఆమోదించారు. 1946 లో బీఆర్ అంబేద్కర్ ఛైర్మన్ గా రాజ్యాంగం అని గుర్తుచేశారు. మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ 75వ రాజ్యాంగ దినోత్సవం నిర్వహించుకుంటున్నాం. సమగ్ర పరిష్కారంగా పనిచేసేలా రాజ్యాంగ రచన జరగడం విశేషంగా వెల్లడించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రభుత్వం నడిపే విధానాలు ఇందులో ఉన్నాయన్నారు. సున్నితమైన సునిశిత అంశాలు రాజ్యాంగంలో ఉన్నాయి అని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి.వెల్లడించారు.

# భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య దేశాలకు దిక్సూచి

## - సమాచార పౌరసంబంధాల శాఖ అదనపు సంచాలకులు ఎల్. స్వర్ణలత



భారత రాజ్యాంగంపై ప్రమాణం చేస్తున్న సమాచార పౌరసంబంధాల శాఖ అదనపు సంచాలకులు ఎల్. స్వర్ణలత ఇతర ఐఅండ్‌పీఆర్ అధికారులు,సిబ్బంది

**విజయవాడ,నవంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** మన రాజ్యాంగం సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, సమానత్వ, సౌభ్రాతృత్వాలకు ప్రతీకని సమాచార పౌరసంబంధాల శాఖ అదనపు సంచాలకులు ఎల్. స్వర్ణ లత తెలిపారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత రాజ్యాంగం అమల్లో ఉండి నేటికి 75 సంవత్సరాల అయ్యిందన్నారు. ఈ సందర్భంగా సమాచార పౌరసంబంధాల శాఖ అదనపు సంచాలకులు ఎల్. స్వర్ణ లత సమాచార పౌరసంబంధాల శాఖ కార్యాలయంలో మంగళవారం ఉద్యోగులతో ఆఫీస్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అదనపు సంచాలకులు మాట్లాడుతూ సర్వమానవ సమానత్వాన్ని సహేతుకంగా నిరూపించిన సమతావాది అంబేద్కర్ అని అన్నారు. ప్రపంచంలోని అనేక రాజ్యాంగాలకు మన రాజ్యాంగం దిక్సూచి గా నిలుస్తుందన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాల పునాదులపై రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. ఈ చారిత్రాత్మక ఘటనలో ఉద్యోగులుగా మనం ఇందులో భాగస్వామ్యం కావడం మనందరికీ గర్వకారణమన్నారు.

రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సారథ్యంలో రాజ్యాంగానికి రూపకల్పన జరిగిందన్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడటంలో రాజ్యాంగందే కీలక పాత్ర అని అన్నారు. ప్రాముఖ్యత గల రాజ్యాంగ దినోత్సవాన్ని భావితరాలకు అందించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ బి. పూర్ణ చంద్రరావు, అసిస్టెంట్ డైరెక్టర్లు ఎం. భాస్కర నారాయణ, వెంకట్రాజ్ గౌడ్, జీవీ ప్రసాద్, ఎకౌంట్స్ ఆఫీసర్ జీ. రమణయ్య, అధికారులు, ఆఫీసు సిబ్బంది, పాల్గొన్నారు.

# రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖలో సంస్కరణలు : మంత్రి పయ్యావుల



**విజయవాడ.నవంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వాణిజ్య పన్నుల శాఖలో సంస్కరణలను అమలు చేస్తామని ఆర్థిక శాఖ మరియు వాణిజ్య పన్నుల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు.రాష్ట్ర స్థాయి వాణిజ్య పన్నుల శాఖ సమీక్షా సమావేశం ఆ శాఖ ముఖ్య అధినేత .ఎ బాబు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి పయ్యావుల, విచ్చేశారు.ఈ సమావేశానికి ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ పీయూష్ కుమార్ ı.తి.ీ. గారు హాజరయ్యారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంత్రి వర్యులు "రాజ్యాంగ ప్రవేశిక" సామూహిక పఠనం చేయించడంతో సమీక్షా సమావేశం ఆరంభ మయింది. సమీక్ష లో భాగంగా ముఖ్యమంత్రి గారి ఆశయాలకు ఆకాంక్ష లకు అనుగుణంగా రాష్ట్రాన్ని అప్పుల ఊబి నుండి అభివృద్ధి బాటలోకి తీసుకు రావడం లో భాగంగా టార్గెట్‌ల ను ఛేదించడానికి శాఖాపరమైన మార్గదర్శకాలను నిర్దేశించారు. రాష్ట్రం లో వస్తు రవాణా రూపం లో జరుగుతున్న లీకేజీ లను అరికట్టడానికి తగిన చర్యలను తీసుకోవడానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి చురుకుగా వ్యవహరించాలని తద్వారా రాష్ట్రం లోని నిజాయితీ గా పన్నులు చెల్లించే వ్యాపారస్తులు నష్టపోకుండా చూడాలని సూచించారు.గౌరవ ముఖ్యమంత్రి నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి వాణిజ్య పన్నుల శాఖ శాయ శక్తులా కృషి చేస్తుందని చీఫ్ కమీషనర్ గారు హామీ ఇచ్చారు. సమావేశానికి రాష్ట్ర స్థాయి అధికారులు, డివిజన్ స్థాయి జాయింట్ కమిషనర్లు, డిప్యూటీ కమిషర్ లు హాజరయ్యారు. రాష్ట్ర ఆర్థిక స్థితి పునరుద్ధరణకు శాఖ లోని ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని రాష్ట్ర రెవెన్యూ రాబడి లో సింహ భాగాన్ని వాణిజ్య

పన్నుల శాఖ నుండే వస్తుందని, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఆ శాఖ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వినూత్న విధానాలను అవలంబించి ముందుకు సాగాలని ఉద్యోగులను చైతన్య పరిచారు.

# వైద్య కళాశాలల్లో 75 మెడికల్ సీట్ల కౌన్సెలింగ్‌లో అందరికీ అవకాశమివ్వాలి: హైకోర్టు

**విజయవాడ నవంబర్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** రెండు వైద్య కళాశాలల్లో పెంచిన 75 అదనపు సీట్లను రెగ్యులర్ కౌన్సెలింగ్‌లోనే భర్తీ చేయాల్సి ఉంటుందని హైకోర్టు ధర్మాసనం ప్రాథమికంగా అభిప్రాయపడింది. అమలాపురంలోని కోనసీమ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ రీసెర్చ్ ఫౌండేషన్ వైద్య కళాశాల, కర్నూలులోని విశ్వభారతీ మెడికల్ కళాశాలలో పెరిగన 75 ఎంబీబీఎస్ సీట్లు, తమ దేశాలతో కర్నూలు ప్రభుత్వ వైద్య కళాశాలలో భర్తీ చేయాల్సిన ఒక్క సీటును నీట్ పరీక్షలో ప్రతిభ ఆధారంగా అభ్యర్థులందరికీ కౌన్సెలింగ్‌లో పాల్గొనే అవకాశమిస్తూ భర్తీ చేయడం సబబని పేర్కొంది. రెగ్యులర్ కౌన్సెలింగ్ ప్రక్రియ ముగిశాక ఆ రెండు కళాశాలల్లో 75 సీట్లను పెంచడంతో ప్రత్యేక పరిస్థితులు ఏర్పడ్డాయని గుర్తుచేసింది. ప్రతిభ ఉన్నవారిని ఆ 76 సీట్ల భర్తీలో పాల్గొనే అవకాశం ఇవ్వకపోతే తక్కుత ప్రతిభావంతులకు అవి దక్కుతాయంది. ఈ ఉత్తర్వుల కాపీని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి జాతీయ వైద్య కమిషన్ డైరెక్టర్ డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌కు పంపాలని హైకోర్టు రిజిస్ట్రీని ఆదేశించింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జి.నరేందర్, జస్టిస్ ఎం.కిరణ్మయితో కూడిని ధర్మాసనం సోమవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది.

సేంద్రీయ వ్యవసాయానికి ప్రోత్సాహం ఇవ్వాలన్న

# కేంద్ర నిర్ణయం సంతోషదాయకం

## వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ ,నవంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** సేంద్రీయ వ్యవసాయానికి ప్రోత్సాహం ఇవ్వాలని కేంద్రం నిర్ణయం తీసుకోవడం పట్ల రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు హర్షం వ్యక్తం చేసారు."ఎక్స్ వేదికగా అచ్చెన్ననాయుడు కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషమని వ్యాఖ్యా నించారు.. సేంద్రియ సాగులో దేశానికే ఆదర్శంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయంతో సేంద్రియ వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఆస్కారం ఏర్పడుతుంది. నేషనల్ మిషన్ ఆఫ్ నేచురల్ ఫార్మింగ్ కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అవకాశాలను అందిపుచ్చుకుని సేంద్రియ వ్యవసాయం గణనీయంగా పెంచేందుకు కృషి చేస్తాము. తద్వారా ప్రజలకు స్వచ్ఛమైన వ్యవసాయ ఉత్పత్తులను అందించడంతో పాటు ఎగుమతులను వృద్ధి చేసేందుకు కృషి చేస్తాము.

# 'నేవా'లోకి రాష్ట్ర శాసన వ్యవస్థ

## - కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో ఒప్పందం

## - కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ సభాపతి, ఉప సభావతి, కౌన్సిల్ ఛైర్మన్‌లు



నేవాలోకి ఏపీ శాసన వ్యవస్థను తీసుకుని వచ్చేందుకు ఒప్పందం చేసుకున్న శాసనసభ స్పీకరు అచ్చెన్ననాయుడు,శాసనమండలి ఛైర్మన్ మోషెన్‌రాజు,డిప్యూటీ స్పీకరు రఘురామా

**విజయవాడ,నవంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:**కాగిత రహిత విధానంలో అసెంబ్లీ కార్యకలాపాలను డిజిటల్ రూపంలో నిర్వహించేందుకు వీలుగా పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ రూపొందించిన నేషనల్ ఈ విధాన్ అప్లికేషన్ (నేవా)లో ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసనమండలి చేరాయి.ం ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో ఏపీ శాసనమండలి ఛైర్మన్ మోసేన్ రాజు, శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ కార్యదర్శి ఉమంగ్‌నరులా సమక్షంలో అసెంబ్లీ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ అదనపు కార్యదర్శి సత్యప్రకాశ్‌లు అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. పార్లమెంట్‌తో పాటు దేశంలోని 31 శాసనసభలు, 6 శాసనమండళ్లను ఒకే డిజిటల్ వేదికపైకి తీసుకువచ్చేందుకు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ నేవాను ప్రారంభించింది. ఇందులో భాగంగా పార్లమెంట్ తరహాలోనే అసెంబ్లీ, కౌన్సిల్ సభ్యులకు కూడా ట్యాబ్‌లు అందిస్తారు. అప్లికేషన్ అమలు ప్రారంభమైతే సభా కార్యకలాపాలు అన్నీ డిజిటల్‌గా నిర్వహించడానికి వీలవుతుంది. ఈ యాప్‌లో ప్రతి సభ్యుడికీ ప్రత్యేక డ్యాష్ బోర్డు ఉంటుంది.

# గుంతల రహిత రోడ్లే లక్ష్యంగా త్వరితగతిన మరమ్మతులు

## రోడ్లు భవనాల మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి

**సచివాలయం,నవంబర్ 26,ప్రభాతవార్త :** సంక్రాంతి నాటికి గుంతల రహిత రోడ్లే లక్ష్యంగా పనులు పూర్తిచేయాలని మంత్రి ఆదేశించారు.మంగళవారం సచివాలయంలో ఆర్ అండ్ బి శాఖాధికారులు,రాష్ట్రరోడ్లు మరియు భవనాలు,పెట్టుబడులు,మౌలిక సదుపాయాల శాఖమంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి ఆదేశించారు.సచివాలయంలోని మంత్రి కార్యాలయంలో ఆయా శాఖ ఉన్నతాధికారులతో వీడియో కాన ్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోడ్ల మరమ్మత్తులకు సంబంధించిన పనులను రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత ్మకంగా తీసుకుందని, కాబట్టి యుద్ధప్రాతిపదికన పనులుపూర్తి చేయడానికి నిర్థిష్ట కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని అధికారులకు మంత్రి పిలుపునిచ్చారు.రోడ్ల మరమ్మతుల పనులకు సంబంధించి డివిజన్లవారీగా క్షేత్రస్థాయిలో అందుతున్న రోజువారి ప్రగతి వివరాలపై మంత్రి ఆరా తీశారు.రాష్ట్రంలోని మొత్తం 45,378కిమీ మేర రాష్ట్ర మరియు జిల్లాప్రధాన రోడ్లుఉండగా,అందులో 22,299కిమీ రోడ్లు దెబ్బతిన్నాయనా ్నరు. మొత్తంగా రూ.861కోట్లతో చేపట్టిన రోడ్ల మరమ్మత్తులకు సంబంధించి 1991కిమీ మేర రోడ్లు మరమ ్మత్తులను ఇప్పటికే పూర్తిచేయడం జరిగిందన్నారు.సంక్రాంతి నాటికి గుంతల రహిత రోడ్లే లక్ష్యంగా మిషన్ మోడ్‌లో ఈ ప్రభుత్వం పనిచేసు ్తందని,అదే సమయలో రోడ్ల నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు.రోడ్ల నాణ్యత విషయంలో ముఖ్యమంత్రి చాలా సీరియస్‌ఉన్నారని, కొని ్న ప్రత్యేక సందర్భాల్లో ఒక వారం ఆలస్యంగా పనులు పూర్తిచేసినా ఇబ్బంది లేదు కానీ,నాణ్యతలో మాత్రం అలసు రాజీపడొద్దని అధికారులకు మంత్రి సూచించారు.

గుంతలు రహిత సర్టిఫికేట్ లను క్షేత్రస్థాయి సిబ్బంది ఉన్నతాధికారులకు సమరి ్పంచాలన్నారు.అదే సమయంలో రోజు వారీ రోడ్ల పనుల ప్రగతికి సంబంధించి అప్‌డేట్స్ అందిస్తూ...ఎక్కడైనా లోపాలుంటే ఆయా ఉన్నతాధికారులు దృష్టికి తీస్కొచ్చి తక్షణమే సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు.ఈ విసిలో ఆర్ అండ్ బి శాఖముఖ్యకార్యదర్శి కాంతిలాల్ ్దండే ఈఎన్‌సీ నయిముల్లా,ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



సచివాలయంలో అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి

# న్యాయవాదులు రాజ్యాంగంపై జరుగుతున్న దాడిని ఎదుర్కోవాలి : సుంకరరాజేంద్రప్రసాద్

**విజయవాడ,నవంబరు 26,ప్రభాతవార్త** సామాజిక భాధ్యత కల్గిన న్యాయవాదులు,రాజ్యాంగంపై జరుగుతున్న దాడిని ఎదుర్కోడానికి సమాయత్తం కావాలని బార్ కౌన్సిల్ మెంబర్,ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు సుంకర రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. 75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం బెజవాడ బార్ అసోసియేషన్ హాలులో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు బార్ ప్రధాన కార్యదర్శి అరిగల శివరామప్రసాద్(రాజా) అధ్యక్షతన జరిగాయి. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి ప్రస్తుతం పెనుసవాళ్ళు ఎదురవుతున్నాయని, సుప్రీం కోర్టులో మహిళా న్యాయమూర్తుల,షెడ్యూల్ కులాలకు సంబంధించిన న్యాయమూర్తుల ప్రాధాన్యత నామమాత్రంగా ఉంటోందని, స్వతంత్ర భారత దేశంలో షెడ్యూల్ తెగలకు చెందిన ఒక వ్యక్తి కూడ సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా నియామక ం కాకపోవడం విచారించదగ్గ విషయమన్నారు. రాజ్యాంగం నిర్థేశించిన సామాజిక,న్యాయస్ఫూర్తికి విరుద్ధమన్నారు. నేడు దేశంలో మహిళలు,దళితులు అనేక అసమానలతలను తట్టుకుని ఈ మాత్రమైన ఎదుగుతున్నారంటే భారత రాజ్యాంగం నుండి లభించిన మద్దతు మాత్రమేననానరు. అమెరికా వంటి దేశాల్లో నల్ల జాతీయుల ప్రాధాన్యత సుప్రీం కోర్టులో లేకపోవడంపై నిరసన వ్యక్తం కాగా, అగ్ర రాజ్యం కూడ దిగి వచ్చి నల్ల జాతికి చెందిన మహిళను సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా నియమించడాన్ని ఆయన ఈ సందర్భంగా ఉటంకించారు. ప్రభుత్వాలు,కార్పొరేట్ శక్తులకు ఇటీవల కాలంలో దాదాపు పన్నెండు లక్షల కోట్ల రూపాయల రుణ మాఫీ చేశారని, రైతులు తమ పంటకు జరిగిన నష్టానికి పరిహారం కోరితే వారిని తీవ్ర నిర్బంధానికి గురి చేస్తున్నారని,ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. పాలకులు భారత ఉన్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పులకు విరుద్ధంగా, భారత రాజ్యాంగ మౌలిక స్వభావాన్ని మార్చివేసే కుట్రలు చేస్తున్నారని,ఆ కుట్రలో భాగంగా సుప్రీం కోర్టులో సోషలిస్ట్,సెక్యులర్ పదాలను రాజ్యాంగం నుండి తొలగించాలని దాఖలు చేసిన పిటీషన్లను త్రోసిపుచ్చడం శుభపరిణామమని చెప్పారు. సామాజిక భాధ్యత కలిగిన న్యాయవాదులు,



రాజ్యాంగంపై జరుగుతున్న దాడిని ఎదుర్కోడానికి సమాయత ్తం కావాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బార్ సంయుక్త కార్యదర్శి కలతోటి క్రాంతికుమార్,

మహిళా కార్యదర్శి సిద్ధాబత్తిని రాజ్యలక్ష్మి, లైబ్రరీ కార్యదర్శి చావ రవికుమార్,సీనియర్ న్యాయవాదులు వి.గురునాథం, నరహరిశెట్టి నర్సింహారావు, జ్ఞానాంబ,సంపర శ్రీనివాసరావు ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

# సంక్రాంతి నాటికి పూర్తి1307 కి.మీ పొడవైన 18 స్టేట్ హైవేలను పిపిపి పద్ధతిలో నిర్మిస్తాం :బాబు

## - నరేగా నిధులతో గ్రామాల్లో 13 వేల కి.మీ అంతర్గత రోడ్లు నిర్మాణం..ఆర్ అండ్ బి శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష..

## - పిపిపి పద్ధతిలో స్టేట్ హైవేలు నిర్మిస్తాం, రూ.861 కోట్లతో చేపట్టిన పాత్ హోల్ ఫ్రీ రోడ్ల నిర్మాణం

**విజయవాడ,నవంబరు 26,ప్రభాత వార్తప్రతినిధి:** రాష్ట్రంలో రూ.861 కోట్లతో చేపట్టిన గుంతలు లేని రోడ్ల కార్యక్రమంపై ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు సమీక్ష చేశారు. నవంబర్ 2వ తేదీన అనకాపల్లి జిల్లాలో ముఖ్యమంత్రి ఈ పనులను ప్రారంభించారు. ఈ పనులు సంక్రాంతి నాటికి పూర్తి కావాలని సిఎం ఆదేశించారు. మొక్కుబడిగా పనులు చేస్తే సహించేది లేదని....పూర్తి నాణ్యతతో రోడ్ల మరమ్మతులు జరగాలని సీఎం సూచించారు. నాణ్యత లేకపోతే కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆదేశించారు. ప్రైవేటు సంస్థల ద్వారా రోడ్ల నాణ్యతపై నివేదికలు తెప్పించాలని సూచించారు. ప్రజల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చేలా రోడ్ల మరమ్మతులు సమగ్రంగా జరగాలని సిఎం అన్నారు. 20 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లపై గుంతలు పూడ్చి బాగు చేసే పనులు జరుగుతున్నాయి. సచివాలయంలో సోమవారం జరిగిన సమీక్షలో ఈ పనుల పురోగతిని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రంలో మొత్తం 45,378 కి.మీ ఆర్ అండ్ బి రోడ్ నెట్ వర్క్ ఉండగా...అందులో 22,299 వేల కి.మీ మేర మరమ్మతులు చేయాల్సి ఉందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.861 కోట్లతో ముమ్మరంగా మరమ్మతులు చేస్తున్నామని అధికారులు వివరించారు. ఇప్పటి వరకు 1,991 కి.మీ మేర రోడ్లపై గుంతలు పూడ్చినట్లు అధికారులు వివరించారు. మరోవైపు 1,447 కి.మీ మేర రోడ్లు రిపేర్ చేయలేని స్థితిలో ఉన్నాయని అధికారులు తెలిపారు. వీటి స్థానంలో పూర్తిగా కొత్త రోడ్లు నిర్మించాల్సి ఉందని.....వీటికి రూ.581 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు తెలపగా...ఆ నిధులు కూడా రానున్న రోజుల్లో మంజూరు చేస్తామని సిఎం తెలిపారు. 23,521 కి.మీ లో జంగిల్ క్లియరెన్స్ చేయాల్సి ఉందని....వీటికి రూ.33 కోట్లు ఖర్చు అవుతుందని....ఈ పనులు కూడా రానున్న రోజుల్లో చేపడతాం అని అధికారులు తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 12,653 రాష్ట్ర హైవేలు ఉన్నాయని...వీటిలో 10,200 కి.మీ మేర పీపీపీ పద్ధతిలో నిర్మాణం చేపట్టవచ్చని అంచనాకు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వం ప్రతిపాదించిన విధంగా పీపీపీ పద్ధతిలో రోడ్ల నిర్మాణం కోసం ప్రణాళికలు సిద్ధం చేసినట్ల అధికారులు వివరించారు. రాష్ట్రంలో మొదటి ఫేజ్ కింద 18 రోడ్లను 1,307 కి.మీ మేర పిపిపి పద్ధతిలో నిర్మించేందుకు నిర్ణయించారు. వీటికి డిపిఆర్ లు తయారు చేసి సాధ్యమైనంత త్వరగా పనులు ప్రారంభించాలని సీఎం అన్నారు. పిపిపి మోడల్ విధానాల ద్వారా ఈ రోడ్ల నిర్మాణం చేపట నున్నారు. ఆ విధానంలో చిలకలపాలెం రామభద్రపురంరాయగడ, విజయనగరం పాలకొండ, కళింగపట్నంశ్రీకాకుళంపార్వతీపురం, భీమునిపట్నం నర్సీపట్నం, కాకినాడజొన్నాడ, కాకినాడరాజమహేంద్రవరం కెనాల్, ఏలూరు మేడిశెట్టివారిపాలెం, నర్సాపురంఅశ్వారావుపేట, ఏలూరుజంగారెడ్డిగూడెం, గుంటూరుపర్చూరు, గుంటూరుబాపట్ల, మంగళగిరితెనాలినారా కోడూరు, బేస్తవారిపేటఒంగోలు, రాజంపేట గూడూరు, ప్యాపిలిబనగానపల్లి, దామాజీ పల్లి తాడిపత్రి, జమ్మలమడుగు కొలిమిగుండ్ల, సోమందేపల్లిహిందూపురంతూముకుంట మధ్య మొత్తం 1,307 కి.మీ మేర పిపిపి విధానంలో రోడ్లు నిర్మించనున్నారు.



27-11Pg5exN.qxd:27-11Pg5exN.qxd 1/1/02 5:49 AM Page 1



# ఉద్రిక్తతలకు దారితీసిన మేవాడ్ మహారాజు పట్టాభిషేకం



**జైపూర్, నవంబరు 26:** రాజస్థాన్‌లో ఉదయ్‌పూర్ రాజవంశంలో కొత్త మహారాజు పట్టాభిషేకం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. మేవాడ్ 77వ రాజుగా పట్టాభిషిక్తుడైన విశ్వరాజ్‌సింగ్ ఆయన సహచరులను ఉదయ్‌పూర్ ప్యాలస్‌లోకి ప్రవేశించకుండా రాజకుటుంబంలోని దాయాదులు అడ్డుకున్నారు. దీనితో ఇరు వర్గాలమధ్య తీవ్రస్థాయి ఘర్షణలు చెలరేగాయి. రాజ్‌పుత్ రాజు మహారాణాప్రతాప్ వారసులయిన మహేంద్రసింగ్ మేవాడ్, అరవింద్‌సింగ్ మేవాడ్‌లమధ్య కొంతకాలంగా విభేదాలు కొనసాగుతున్నాయి. ఈక్రమంలో మేవాడ్ రాజ్య 76వ మహారాజుగా ఉన్న మహేంద్రసింగ్ ఇటీవలే కన్నుమూసారు. ఆయన కుమారుడు బిజెపి ఎమ్మెల్యే విశ్వరాజ్ సింగ్ మేవాడ్ 77వ రాజుగా సోమవారం పట్టాభిషేకం చేసారు. చితోర్‌ఘడ్‌కోటలో సోమవారం ఉదయం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆ తర్వాత సాంప్రదాయం ప్రకారం కులదైవం ఏకలింగనాథ్ ఆలయం, ఉదయ్‌పూర్‌లోని సిటీప్యాలెస్‌లో కొత్త మహారాజు అడుగుపెట్టాలి. పట్టాభిషేకంపై ఆగ్రహించిన అరవింద్‌సింగ్ కొత్తరాజుకు వ్యతిరేకంగా ప్రకటన చేసారు. ఉదయ్‌పూర్‌లోని రాజకుటుంబానికి చెందిన ట్రస్ట్‌కు ఛైర్మన్, మేనేజింగ్‌ట్రస్టీగా ఉన్నారు. ప్యాలెస్, ఏకలింగనాథ్ ఆలయం ఆయన నియంత్రణలోనే ఉండటంతో మహారాజు విశ్వరాజ్‌సింగ్‌ను కోటలోకి రానీయమని ఆదేశాలు ఇచ్చారు. ముందుజాగ్రత్త చర్యగా ప్యాలెస్ వద్ద భారీ ఎత్తున పోలీసులు మొహరించారు. ఈక్రమంలోనే రాత్రి నూతన మహారాజు విశ్వరాజ్‌సింగ్ తన మద్దతుదారులతో కలిసి కోట వద్దకువెళ్లారు. చకానీ అరవింద్‌సింగ్ కుమారుడు ఆయన వర్గం వీరిని లోనికి రాకుండా అడ్డుకుంది. దీనితో విశ్వరాజ్‌మద్దతుదారులు బారికేడ్లను దాటుకుని బలవంతంగా లోనికి వెళ్లేందుకుప్రయత్నించగా ఉద్రిక్తతలుచోటు చేసుకున్నాయి. ఇరువర్గాలు రాళ్లతదాడికి దిగడంతో అనేకమంది గాయపడటంతో పోలీసులు వారిని చెదరగొట్టారు.



# బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టు

**ఢాకా, నవంబరు 26:** బంగ్లాదేశ్‌లోని ఢాకా విమానాశ్రయంలో ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్ ప్రభును అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై భారత కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని, ఆయనను విడిపించాలని ఇస్కాన్ ఆలయ అధికారులు కోరారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. 'ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్‌ను బంగ్లాదేశ్‌లోని ఢాకా పోలీసులు అరెస్టు చేశారనే వార్తలను మేము చూశాం. అక్కడి అధికారులు ఇస్కాన్‌పై తప్పుడు ఆరోపణలు చేశారు. దీనిపై భారత ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. బంగ్లాదేశ్ ప్రభుత్వంతో మాట్లాడి మాది శాంతి, ప్రేమ గల భక్తి ఉద్యమం అని తెలియజేయాలి. కృష్ణదాస్‌ను వెంటనే విడుదల చేయాలని బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని కోరుతున్నాం' అని రాసుకొచ్చారు. బంగ్లాదేశ్ మీడియా కథనాల ప్రకారం ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్ గత నెలలో అక్కడ జరిగిన ఓ ర్యాలీలో పాల్గొన్నారు.

ఈ క్రమంలో బంగ్లాదేశ్ జెండాను ఉద్దేశించి పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీంతో ఢాకా విమానాశ్రయంలో ఆయనను పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు కృష్ణదాస్ అరెస్టును వ్యతిరేకిస్తూ పలు సంఘాలు ఆందోళనలకు దిగాయి.



## దేశంలో ఐక్యత కావాలంటే

# విద్వేషాలను మానుకోవాలి

## బిజెపిపై మండిపడ్డ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

**న్యూఢిల్లీ, నవంబరు 26:** కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల నిర్వహణకు ఇవిఎంలు వద్దని, బ్యాలెట్ పేపర్లే తాము కోరుకుంటున్నామన్నారు. మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన నేపథ్యంలో ఆయన ఈ తరహా వ్యాఖ్యలు చేయడం గమనార్హం. దేశంలో ఐక్యత కావాలంటే విద్వేషాలను విస్తరించడం మానుకోవాలని బిజెపిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఢిల్లీలోని తల్కటోరా స్టేడియంలో నిర్వహించిన సంవిధాన్ రక్షక్ అభియాన్ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. బ్యాలెట్ పేపర్‌కు తిరిగి వచ్చేందుకు భారత్ జోడో యాత్ర తరహాలో ప్రచారం చేయాలని ఖర్గే ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కొందరు రాజ్యాంగాన్ని పొగిడి, దానికి నమస్కరించి భక్తిని ప్రదర్శిస్తుంటారన్నారు. ఈ యాత్రలో ఆయనతో పాటు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు కదిలి వచ్చారని తెలిపారు.

# డిజిటల్ అరెస్టు పేరుతో దోపిడి

# ఓ మహిళ నుంచి రూ.4కోట్లు కాజేసిన సైబర్ నేరగాళ్లు



**ముంబయి, నవంబరు 26:** అమాయకులను భయపెట్టి ఆన్‌లైన్లో డబ్బు కాజేసేందుకు సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్టు పేరిట కొత్త మోసానికి తెరతీస్తున్నారు. 77 ఏళ్ల మహిళను సైబర్ నేరగాళ్లు కొన్ని రోజుల పాటు డిజిటల్ అరెస్టు చేసి ఏకంగా రూ.4 కోట్లు కాజేసిన ఘటన ముంబయిలో ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముంబయి నగరంలో ఓ వృద్ధ జంట నివాసముంటోంది. కొన్ని రోజుల క్రితం ఆమెకు వాట్సాప్‌లో గుర్తు తెలియని వ్యక్తుల నుంచి కాల్ వచ్చింది. అతడు పోలీస్ ఉన్నతాధికారిగా పరిచయం చేసుకున్నాడు. తైవాల్‌కు మీరు పంపిన పార్సిల్‌ను అడ్డుకున్నాం. అందులో అయిదు పాస్‌పోర్టులు, బ్యాంక్‌కు సంబంధించిన కార్డులు, ఇతర వస్తువులు సహా ఎండిఎంఎ డ్రగ్స్‌లను స్వాధీనం చేసుకున్నాం అని అన్నాడు. తాను ఎలాంటి పార్సిల్ పంపలేదని, తనకు ఎలాంటి సంబంధం లేదంటూ ఆమె అన్నారు. అయినప్పటికీ ఆ వ్యక్తి మాత్రం తమ వద్ద ఆధార్ కార్డు సహా కొన్ని వివరాలు ఉన్నాయని తాము విచారిస్తున్న మనీలాండరింగ్ కేసుతో మీ వివరాలు ముడిపడి ఉన్నాయంటూ బెదిరించాడు. దీనిపై మీకు స్పష్టత రావాలంటే తాము చెప్పిన యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడొచ్చంటూ నమ్మించాడు. మీరు డిజిటల్ అరెస్టు అయ్యారని మేం చెప్పేదాకా స్క్రీన్ ముందు నుంచి కదలొద్దు అని చెప్పాడు. అంతేకాకుండా ఈ విచారణ గురించి ఇతరులకు చెప్పకూడదంటూ బెదిరించాడు. ఈ క్రమంలోనే మరో వ్యక్తి ఐపిఎస్ ఆఫీసర్ ముసుగులో ఆమెతో మాట్లాడి బ్యాంకు వివరాలు సేకించాడు. కొంత డబ్బును పంపాలని కేసులో మీరు నిర్దోషి అని తేలితే తిరిగి ఇస్తామన్నారు. అలా కొన్ని రోజుల పాటు డిజిటల్‌అరెస్టు చేసిన సైబర్ నేరగాళ్లు కొంచెం కొంచెంగా ఆమె నుంచి ఏకంగా రూ. 4 కోట్ల వరకు కాజేశారు. ఎంతకీ డబ్బు తిరిగి రాకపోవడంతో తన కుమార్తెకు విషయాన్ని వివరించింది. దీంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది.

# రాహుల్ ద్వంద్వపౌరసత్వంపై పిటిషన్



**న్యూఢిల్లీ, నవంబరు 26:** కాంగ్రెస్ నాయకుడు రాయ్‌బరేలి ఎంపి రాహుల్‌గాంధీ పౌరసత్వం పరిశీలనచేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. రాహుల్ బ్రిటన్ పౌరుడని, ఈనేపథ్యంలో ఆయన భారత పౌరసత్వాన్ని రద్దుచేయాలంటూ దాఖలయిన పిటిషన్‌పై స్పందించాలని అలహాబాద్ హైకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. న్యాయవాది బిజెపినేత విఘ్నేశ్ శిశిర్ ఈ పిటిషన్ వేసారు. అలాగే కాంగ్రెస్‌నేత పౌరసత్వంపైనా సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేసారు. బిజెపి సీనియర్ నాయకుడు సుబ్రహ్మణ్యస్వామి గడచిన కొంతకాలంగా రాహుల్ గాంధీ బ్రిటన్‌పౌరుడని ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. ఆ దేశంలో నమోదయిన ఒక కంపెనీకి రాహుల్ డైరెక్టర్, సెక్రటరీగా ఉన్నారని ఆరోపిస్తున్నారు. ఆ కంపెనీ వార్షిక నివేదికలో తనను తాను బ్రిటిష్ పౌరుడిగా గాంధీ పేర్కొన్నట్లు స్వామి చెప్పారు. ఇదే విషయమై 2019లో కేంద్రహోంమంత్రిత్వశాఖకు ఆయన లేఖ రాసారు. వేరేదేశంలో పౌరుడిగా ఉన్న వ్యక్తి దేశ పౌరసత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకోవాల్సి ఉంటుందని తన లేఖలో ప్రస్తావించారు. అలా కలిగి ఉంటే రాజ్యాంగంలోని 9వ అధికరణం, భారతీయ పౌరసత్వ చట్టం 1955ని ఉల్లంఘించడమే అవుతుందన్నారు. ఈ వ్యవహారంలో తదుపరి విచారణ డిసెంబరు 19వ తేదీ జరుగుతుంది.

# 29న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం

## మహారాష్ట్ర, హర్యానా ఓటములపై సమీక్ష



**న్యూఢిల్లీ, నవంబరు 26:** మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఘోరపరాజయాలను మూటగట్టుకున్న నేపథ్యంలో ఆపార్టీ వర్కింగ్‌కమిటీ సమావేశం నిర్వహించి విశ్లేషించాలని నిర్ణయించింది. ఈనెల 29న కేంద్ర వర్కింగ్‌కమిటీ సమావేశం నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలోని అగ్రనేతలందరూ ఈసమావేశంలో పాల్గొనాల్సి ఉంది. ఈ రెండురాష్ట్రాల్లో గెలిచేందుకు మంచి అవకాశాలున్నా కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలవడానికి కారణాలేమిటని లోపాలు ఎక్కడున్నాయనే అంశాలు సిడబ్ల్యుసి సమావేశంలో చర్చకు రానున్నాయి. అదేవిధంగా దేశంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై కూడా సమావేశంలో చర్చించనున్నారు. ఈమధ్యకాలంలో జరిగిన హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లోను మహారాష్ట్ర ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయాలను చవిచూసింది. ఆ రెండు రాష్ట్రాల్లోనూ గెలుపు తమదేనన్న ధీమాతో కాంగ్రెస్ పార్టీ ఉంది. కానీ ఫలితాలు భిన్నంగా వచ్చాయి. హర్యానాలో పూర్తిగా అధికార బిజెపికి వ్యతిరేక పవనాలు వీచినా ఆపరిస్థితిని కాంగ్రెస్ పార్టీ తనకు అనుకూలంగా మార్చుకోలేక పోయిందని మహారాష్ట్రలో కూడా మహాయుతి కూటమిపై ప్రజల్లో వ్యతిరేకత మెండుగా ఉన్నా ప్రతిపక్షంలోని మహావికాస్ అఘాడి తనకు అను కూలంగా మలుచుకోలేకపోయిందన్న విమర్శలు కూటమిలోనే వ్యక్తం అవుతున్నాయి. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్న తరుణంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలోనే ఈ అంశాల న్నింటినీ విశ్లేషించాలని నిర్ణయించారు.


## ఛత్తీస్‌గఢ్‌లో పట్టాలు తప్పిన గూడ్సురైలు

# రైళ్ల రాకపోకలపై తీవ్ర ప్రభావం



**రాయ్‌పూర్, నవంబరు 26:** ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్‌లో రైల్వే డివిజన్‌లో బొగ్గు లోడ్‌తో వెళ్తున్న గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. మంగళవారం ఉదయం పదకొండు గంటలకు ఈ ఘటన చోటుచేసుకుంది. దీంతో ఆ మార్గంలో రైళ్ల రాకపోకలపై తీవ్ర ప్రభావం పడినట్లు రైల్వే అధికారులు తెలిపారు. బొగ్గు లోడ్‌తో కూడిన గూడ్స్ రైలు బిలాస్‌పూర్ నుంచి కట్నీకి వెళుతోంది. ఈ క్రమంలో ఖోంగ్‌సార్ మధ్య రైలు పట్టాలు తప్పింది. ఏకంగా రైలులోని 20 బోగీలు పట్టాలు తప్పాయి. సమాచారం అందుకున్న రైల్వే అధికారులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ట్రాక్‌ను క్లియర్ చేసిన రైళ్ల రాకపోకలను పునరుద్ధరించే పనులు మొదలు పెట్టారు. రైలు పట్టాలు తప్పడానికి గల కచ్చితమైన కారణాలు విచారణ తర్వాత తెలుస్తాయని అధికారులు తెలిపారు. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని తెలిపారు. ఈ ఘటనలో ఆ మార్గంలో నడిచే పూరీ యోగ్నాగ్రి రిషికేష్ ఉత్కల్ ఎక్స్‌ప్రెస్, దుర్గ్–ఎంసిటిఎం (ఉధంపూర్) ఎక్స్‌ప్రెస్ సహా పలు ప్యాసింజర్ రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఆయా రైళ్లను దారి మళ్లించినట్లు అధికారులు తెలిపారు.

# జీమెయిల్, వాట్సాప్‌లపై జమ్ముకాశ్మీర్ బ్యాన్




**శ్రీనగర్, నవంబరు 26:** ప్రభుత్వంలోని సున్నితమైన అధికారిక దస్త్రాలను వాట్సాప్ జీమెయిల్ వంటి థర్డ్‌పార్టీ ప్లాట్‌ఫారాలను ఉపయోగించకుండా జమ్ముకాశ్మీర్ ప్రభుత్వం నిషేధం విధించింది. సాధారణపరిపాలనశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్లాట్‌ఫారమ్‌లపై డేటా లీక్,భద్రతా ఉల్లంఘనలు పెరిగే ప్రమాదం ఉందని ఉత్తర్వుల్లో వివరించింది. వాట్సాప్, జీమెయిల్‌వంటి యాక్స్ సున్నితమైన రహస్య డేటాను నిర్వహించేందుకు వీలుగా రూపొందించలేదని స్పష్టం చేసింది. అన్ని వ్యవస్థలు ప్రభుత్వ కమ్యూనికేషన్‌కు అవసరమైన కఠినమైన ప్రమాణాలకు అనుగుణంగా లేవని వెల్లడించింది. అధికారులు, ఉద్యోగులు థర్డ్‌పార్టీ ప్లాట్‌ఫారమ్‌లను వినియోగిస్తున్న తీరు పాలనా యంత్రాంగం దృష్టికి వచ్చిందని ఉత్తర్వుల్లో పేర్కొంది. కీలకమైన సమాచారం బయటపడితే భద్రత సమగ్రతకు తీవ్రమైన ముప్పు కలిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. థర్డ్‌పార్టీ టూల్స్‌తో సున్నితమైన గోప్యంగా ఉంచాల్సిన సమాచారాన్ని పంపిన సందర్భంలో అనధికారిక యాక్సెస్, డేటా లీక్‌భద్రతా ఉల్లంఘనలు తదితర అనేక సమస్యలకు దారితీయవచ్చని వెల్లడించింది. సున్నితమైన సమాచారం నాలుగు కేటగిరీలుగా విభజించారు. టాప్‌సీక్రెట్, సీక్రెట్, కాన్ఫిడెన్షియల్; రిస్ట్రిక్టెడ్‌కేటగిరీలుగా చేర్చింది. టాప్‌సీక్రెట్, సీక్రెట్ డాక్యుమెంట్స్ ఇంటర్నెట్ ద్వారా షేర్‌చేయరు. కేవలం ఎస్ఎజి గ్రేడ్ ఎన్‌క్రిప్షన్‌తో క్లోజ్డ్ నెట్‌వర్క్‌ద్వారా మాత్రమే సంబంధిత సమాచారాన్ని పంపనున్నారు. ప్రభుత్వ ఈమెయిల్స్, ప్రభుత్వ ఇన్‌స్టంట్‌మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌లో కాన్ఫిడెన్షియల్, పరిమితమైన సమాచారాన్ని పంపేందుకు ఉపయోగపడాలని ప్రభుత్వం సూచించింది. ఈ ఆఫీస్ వ్యవస్థలో సరైన ఫైర్‌వాల్ వైట్‌లిస్ట్ చేయబడిన ఐపి అడ్రస్‌లను ఉపయోగించాలని ఆదేశించింది. రహస్య డేటాపై చర్చిస్తున్న సమయంలో అమెజాన్ ఎకో, యాపిల్‌హోంపాడ్, గూగుల్‌హోమ్ మొదలయిన డిజిటల్ అసిసెంట్ డివైజ్‌లకు దూరంగా ఉండాలని ఆదేశించింది.

# ఉక్రెయిన్‌పై డ్రోన్లతో పేట్రేగిపోయిన రష్యా



**మాస్కో, నవంబరు 25:** ఉక్రెయిన్‌పై రష్యామరోసారి డ్రోన్లతో రెచ్చిపోయింది. ఒకేసారి 188 డ్రోన్లుప్రయోగించి అతలాకుతలంచేసింది. ఈ సారి రికార్డుస్థాయిలో డ్రోన్లుప్రయోగించినట్లు రష్యా రక్షణశాఖ ప్రకటించింది. అయితే వీటిలో చాలాడ్రోన్లను అడ్డుకున్నట్లు తేలింది. ఈ దాడ కారణంగా భవనాలు, జాతీయ పవర్‌గ్రిడ్‌తో సహా కీలక మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. 17 ప్రాంతాల్లోజరిగిన దాడుల్లో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు. సరిహద్దుప్రాంతంలో ఉక్రెయిన్ ఉంచిన 39 డ్రోన్లను తమ సైన్యం ధ్వంసం చేసినట్లు వెల్లడించింది. ఇటీవలే వందలకొద్దీ గ్లైడ్ బాంబులను రష్యా తమ దేశంపై ప్రయోగించినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వెల్లడించారు. 800 కెబి శ్రేణికి చెందిన 1500 కిలోల బరువున్న బాంబులతో దాడులుచేసినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే మరోసారి రష్యా భారీగా డ్రోన్లుప్రయోగించింది. ఇదిలా ఉండగా ఉక్రెయిన్‌పై ఆక్రమణకు పాల్పడిన రోజే తమ వద్ద ఉన్న అణ్వాయుధాలను యుద్ధంలో వాడేందుకు రష్యా సిద్ధంగా ఉన్నట్లు రష్యా నుంచి పారిపోయిన ఒక సైనికుడు తెలిపాడు. రష్యా అణుస్థావరాల్లో పరిస్థితులు వివరించాడు. ఈ నేపథ్యంలోనే పుతిన్ అణ్వాయుధాలు వాడే అవకాశం ఉందన్న ఆందోళనలు పెరిగాయి.

# ఉక్రెయిన్‌తో పోరాటం మొదలైనప్పుడే రష్యాలో అణ్వస్త్రాలు సిద్ధం

**మాస్కో, నవంబరు 26:** ఉక్రెయిన్‌పై ఆక్రమణకు పాల్పడిన రోజే రష్యాలోని అణ్వాయుధాలను యుద్ధంలో వాడేందుకు సిద్ధంగా ఉంచారు. ఈ విషయాన్ని ఆ దేశం నుంచి పారిపోయిన ఆంటోన్ అనే సైనికుడు వెల్లడించాడు. అతడు రష్యాలో ఓ అణుస్థావరానికి రక్షణ బృందంలో ఆఫీసర్‌గా పని చేశాడు. ఇటీవల అతడిని ఓ రహస్య ప్రదేశంలో బిబిసి ఇంటర్వ్యూ చేసింది. ఈ సందర్భంగా రష్యా అణు స్థావరాల్లో పరిస్థితులను ఆయన వివరించాడు. ఉక్రెయిన్‌తో యుద్ధానికి ముందు తాము కేవలం యుద్ధ విన్యాసాల



సమయంలో మాత్రమే సాధన చేసే వాళ్లమని, కానీ, కీవ్‌పై దండయాత్ర మొదలైన నాడే పూర్తిస్థాయి అణు దాడికి సిద్ధమైనట్లు వెల్లడించాడు. ఉక్రెయిన్‌తో యుద్ధం మొదలైన మూడు రోజుల తర్వాత రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్పందిస్తూ అణుదళాలు సిద్ధంగా ఉండాలని ఆదేశించినట్లు ప్రకటించారు. దీంతో తాము పూర్తిగా అణుస్థావరాల్లోనే ఉండిపోవాల్సి వచ్చిందని ఆంటోన్ వెల్లడిం చాడు. అక్కడ రష్యా టివి తప్ప మరే ప్రసారాలు ఉండవని పేర్కొన్నాడు. దాదాపు మూడు వారాల తర్వాత అణు స్థావరాల్లో పరిస్థితులు మళ్లీ సాధారణ స్థితికి తీసుకొస్తూ ఆదేశాలు జారీ అయ్యాయని తెలిపాడు. రష్యా అణు స్థావరాల్లో పనిచేసే వారి ఎంపికకు అత్యంత కఠిన పరీక్షలు నిర్వహిస్తారని ఆంటోన్ వెల్లడించాడు. దీనిలో నిర్బంధ సైనికులకు అసలు చోటే లేదని తెలిపాడు. తరచూ ఇక్కడి ఉద్యోగులందరికీ లైడిటెక్టర్ పరీక్షలు నిర్వహిస్తారని.. జీతాలు కూడా భారీగానే ఉంటాయని చెప్పాడు. వీరిని యుద్ధ క్షేత్రంలోకి పంపరు.

కేవలం అణు దాడులు చేయడం లేదా, వాటిని తిప్పికొట్టడం కోసమే వినియోగిస్తారు. ఇక్కడి ఉద్యోగులను వారి తల్లిదండ్రులు కలవాలన్నా కొన్ని నెలల ముందే దేశంలోని అత్యున్నత భద్రతా సంస్థల అనుమతి పొందాలి. తాను అణ్వాయుధాలకు కాపలా కాజే ర్యాపిడ్ రీయాక్షన్ ఫోర్స్‌లో పనిచేసేవాడినని ఆంటోనీ చెప్పాడు. రష్యా వద్ద మొత్తం 4,380 అణ్వాయుధాలు ఉన్నాయి. వీటిల్లో 1,700 వినియోగానికి సిద్ధంగా ఉంచారు. ఉక్రెయిన్‌తో యుద్ధం నేపథ్యంలో పుతిన్ నాన్ స్ట్రాటజిక్ అణ్వాయుధాలను వాడే అవకాశం ఉందన్న ఆందోళనలు నెలకొన్నాయి.

# పాకిస్థాన్‌లో పిటిఐ ఆందోళనపై అణిచివేత షురూ

## కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు జారీ

**ఇస్లామాబాద్, నవంబరు 26:** పాకిస్థాన్‌రాజధాని ఇస్లామాబాద్‌లో పిటిఐ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఉద్యమించడంతో ఉద్రిక్తతలు చోటుచేసుకు న్నాయి. మాజీ ప్రధాని ఇమ్రాన్‌ను వెంటనే విడు దలచేయాలని డిమాండ్‌చేస్తూ భారీ సంఖ్యలో కేడర్ వీధుల్లోకి రావడంతో ఆర్మీ జోక్యం అని వార్యం అవుతున్నది. పోలీసులతో వాగ్వాదానికి దిగిన సంఘటనలు అనేకం చోటుచేసుకున్నాయి. నలుగురు భద్రతాసిబ్బంది, ఒకపౌరుడు ఈ ఘర్షణల్లో చనిపోయారు. పాకిస్థాన్ ఆర్మీ వెంటనే రంగంలోకి దిగింది. సెక్షన్ 245 కింద షూట్ ఎట్ సైట్ ఆర్డర్లు ఇచ్చారు. బయటిశక్తుల ప్రమేయం ఉన్నట్లయినా, యుద్ధవాతావరణాలను రెచ్చగొట్టినా వెంటనే కాల్పులుజరిపి నియంత్రణలోకి తీసుకురావాలని ఆర్మీ ఆదేశాలు జారీచేసింది. ఎవ్వరినీ ఉపేక్షించవద్దని ఆర్మీ హెచ్చరికలుజారీచేసింది. కర్రలు, రాళ్లు, ఇతర ఆయుధాలతో భారీ సంఖ్యలో వీధుల్లోకి వచ్చిన పిటిఐ మద్దతుదారులపైప్రభుత్వం కఠిన అణిచివేత కార్యాచరణ చేపట్టింది. 2018 నుంచి 2022 వరకూ ప్రధానిగా ఉన్న క్రికెటర్ ఇమ్రాన్‌ఖాన్ పాకిస్తానీ ప్రస్తుత ప్రభుత్వం ఆధ్వర్యంలో వివిధ కేసుల విచారణలో జైలుశిక్ష ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. అంతేకా కుండా ఎన్నికల్లో పోటీకికూడా అనర్హత వేటు పడింది. డజన్లకొద్దీ లీగల్ కేసులు ఆయనపై నమోదయ్యాయి. ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేసినవారిపై దేశద్రోహం, దేశ భద్రతకు ముప్పువాటిల్లే చర్యలకు పాల్పడినతరహాలోకేసులు నమోదయ్యాయి. రాజకీయంగా మళ్లీ రాకుండా ఉండేందుకే ఇమ్రాన్‌ను జైలులోనే ఉంచేటట్లు విద్రోహం కేసులునమోదు చేసిందని పిటిఐ నేతలు ఆరోపిస్తున్నారు. అయితే ఎన్నికల్లో ఇమ్రాన్ ఖాన్‌పార్టీ ఎక్కువ సీట్లు గెలిచింది. సంకీర్ణ పార్టీలు కూటమి ఏర్పడే అవకాశం ఉన్నా మిలిటరీ ప్రభావం ఎక్కువ పనిచేసి వారిని అధికారంలోకి రాకుండాచేసిందని వారి వాదన. ఇమ్రాన్‌ను వెంటనే విడుదల చేయాలని, ఎన్నికల రిగ్గింగ్ జరిగినందున వెంటనే రద్దుచేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఎన్నికల ప్రక్రియ మళ్లీ జరగా లని కోరుతున్నారు. ప్రభుత్వచర్యలకు నిరసనగా ఎప్పటికప్పుడు పిటిఐ కేడర్ నిరసనలు చేస్తూనే వచ్చింది. గత ఏడాది ఆగస్టులో ఇమ్రాన్‌ఖాన్ మళ్లీ జైలుకువెళ్లారు. పాక్‌ప్రధాని షెహబాజ్ షరీఫ్ మాట్లాడుతూ విధ్వంసక శక్తులు ప్రవేశం చాయని, విప్లవం తెస్తున్నాయని, రక్తపాతం ఉండకూడదన్న లక్ష్యంతో సహనంతో ఉన్నట్లు తెలిపారు. ఇదేమీ శాంతియుత నిరసన కాదని, ఉగ్రవాద ప్రదర్శన అని ఆయన ఆరోపించారు. ఇప్పటికే వీధుల్లోకి 20వేల మంది పోలీసులు, అనేక మంది సైనికులు వచ్చారు. లాఠీలు, తుపా కులు, రైఫిళ్లు, టియర్‌గ్యాస్ గోళాలు, దాడులు అరికట్టే ప్రత్యేక దళాలు రంగంలోకి దిగాయి.



# ముంబై మారణహోమానికి 16యేళ్లు



**ముంబయి,నవంబరు 26:** దేశంలో పాకిస్థాన్ ఉగ్రవాదులు మారణహోమం సృష్టించి నేటికి సరిగ్గా 16 ఏళ్లు అవుతోంది. ఆరోజు నగరంలో అనుభవించిన పౌరుల నరకయాతన, ఆర్తనాదాలు ఇప్పటికీ ప్రజల్లో కళ్లల్లో మెదులుతూనే ఉంటాయి. 2008వ సంవత్సరంలో నవంబరు 26వ తేదీ ముంబైలో మారణకాండ .. నరమేధం బరితెగించిన ఉగ్రమూక దేశ ఆర్థిక రాజధానిని తూటాలతో తూట్లు పడేలా చేసింది. ఎన్నో కుటుంబాలను ఛిద్రం చేసింది. నేటికీ మానని గాయాలతో నాటి చేదు జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటున్నారు నాడు అమరులైన వారి కుటుంబాలు. 2008వ సంవత్సరంలో ఇదేరోజు జరిగిన ఉగ్రదాడితో భారతదేశం చిగురుటాకులా వణికిపోయింది. ప్రపంచ దేశాలు కూడా ఈ ఉగ్రదాడి ని తీవ్రంగా ఖండించాయి. రాత్రి 9గంటల 30 నిమిషాలకు ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ రద్దీగా ఉన్న రైల్వే స్టేషన్ లో చొరబడి ఉగ్రవాదులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఛత్రపతి శివాజీ టెర్మినస్ తో పాటు 12 చోట్ల ముష్కరుల దాడి 166 మంది బలి ఛత్రపతి శివాజీ టెర్మినస్ తో పాటు 12 చోట్ల ముష్కరుల దాడి .166 మంది బలి ఏకే 47 తుపాకులని ఎక్కుపెట్టి జరిపిన కాల్పుల్లో 58 మంది ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఊహించని దాడికి ప్రజలు అక్కడి నుంచి భయంతో పరుగులు తీశారు. అక్కడి నుండి వీధుల్లోకి వెళ్లి న ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. నారీమన్ లైట్ హౌస్ ,ఒబెరాయ్ ట్రైడెంట్, కామా హాస్పిటల్ ,తాజ్ హోటల్, లియోపోల్డ్ కేఫ్, ఇలా వరుసగా 12 చోట్ల ఏకధాటిగా కాల్పులు, బాంబుల దాడులతో ముంబై నగరం భీతిల్లి పోయింది. దాదాపు అరవై గంటల పాటు సాగిన మారణహోమంలో 166 మంది ప్రాణాలు కోల్పోగా వేల సంఖ్యలో ప్రజలు క్షతగాత్రులయ్యారు.మరణించిన వారిలో 18 మంది భద్రతా సిబ్బంది ఉన్నారు. ఉగ్రవాదులను అడ్డుకునే క్రమంలో అప్పటి యాంటీ టెర్రరిజం స్క్వాడ్ చీఫ్ హేమంత్ కర్కరే, నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ లోని మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్, ముంబై అదనపు పోలీసు కమిషనర్ అశోక్ ఖాన్ తదితరులు అమరులయ్యారు. ఛిద్రమైన మృతదేహాల తో, క్షతగాత్రుల ఆర్తనాదాలతో, మిన్నంటిన బంధువుల రోదనలతో ముంబై నగరం నాటి మారణకాండను నేటికీ మరచిపోలేకపోతుంది. లష్కరే తోయిబా కు చెందిన పది మందిలో తొమ్మిది మందిని భద్రతా సిబ్బంది మట్టుబెట్టారు. ఇక ఈ ఉగ్రదాడిలో కీలకంగా వ్యవహరించిన ఉగ్రవాది అజ్మల్ కసబ్ ను ప్రాణాలతో పట్టుకున్నారు.ఈ కేసులో కసబ్‌కు ఉరి శిక్ష విధిం చడంతో అతన్ని ఉరి తీశారు.నాటి మారణకాండలో మృతి చెందిన వారి కుటుంబాలు నేటికీ తమ వారి కోసం రోదిస్తున్నాయి. అలాంటి నరమేధం మరోసారి పునరావృతం కాకుండా గడచిన పదేళ్లలో కేంద్రం అనేక చర్యలుచేపట్టింది. మెరుపుదాడులతో ఉగ్రవాదుల వెన్నులో వణుకుపుట్టించింది. సరిహద్దుప్రాంతాలు మినహా దేశంలో మరెక్కడా వీరికి ప్రవేశం లేకుండా కట్టుదిట్టమైన ఏజెన్సీలను ఏర్పాటుచేయడంవల్లనే కొంతమేర శాంతియుత జీవనం కొనసాగుతోంది.

## సత్య డిగ్రీ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహణ




మాధవదార, నవంబర్, 26, ప్రభాతవార్త

సత్య డిగ్రీ , పీజీ కళాశాలలో మంగళవారం నాడు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కళాశాల లో విద్యార్థులకు క్విజ్ పోటీలు మరియు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. అనంతరం కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ 1950 జనవరి 26వ తేదీన రాజ్యాంగం అమలులోనికి వచ్చింది అని, ఆ రాజ్యాంగం బాబాసాహెబ్ అంబేత్కర్ సారథ్యం లో డ్రాఫ్టింగ్ కమిటీ దాదాపు మూడేళ్లు అవిశ్రాంతంగా శ్రమించి రూపొందించింది. భారత్ రాజ్యాంగ పరిషత్ దాన్ని కూలంకషంగా పరిశీలించి 1949 నవంబర్ 26న ఆమోదించింది. అదే మన రాజ్యాంగ దినోత్సవం గా జరుపుకుంటున్నాము అని విద్యార్థులకు తెలియ జేశారు. కళాశాల పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు శ్రీ. ఎస్. మహేష్ రాజ్యాంగం గురించి విద్యార్థులకు వివరంగా చెప్పారు. తదనంతరం క్విజ్ మరియు వక్తృత్వ పోటీలలో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి, ఎన్ సి సి ఆఫీసర్లు కెప్టెన్ ఎం సత్య వేణి, లెఫ్టినెంట్ ఎం. ఉదయ్ కిరణ్, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ శ్రీ బి సూరపు నాయుడు, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకురాలు కుమారి. సి. కేతన మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి ఖో- ఖో పోటీలకు శిర్లపాలెం విద్యార్థిని

ఆనందపురం, నవంబర్, 26, ప్రభాతవార్త



ఆనందపురం మండలంలోని శిర్లపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థి జాతీయ స్థాయి ఖో–ఖో పోటీలకు ఎంపికైంది. ఈ నెల 22 నుంచి 25 వరకు గుంటూరు జిల్లా కారంపూడి లో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ –14 విభాగం స్కూల్ గేమ్స్ ఖో–ఖో పోటీలలో శిర్లపాలెం ఉన్నత పాఠశాల కు చెందిన నలుగురు విద్యార్థులు పాల్గొన్నారు. అందులో 8వ తరగతి చదువుతున్న రేగాని శృతిక ఉత్తమ ప్రతిభ కనబరిచింది. ఆమె వచ్చే నెలలో మధ్యప్రదేశ్ లో జరగబోవు జాతీయ స్థాయి పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున ఆడనుంది. ఈ మేరకు పాఠశాల పీడి బుత్తల సత్యం, హెచ్ ఎం శారద, సర్పంచ్ శిర్ల అప్పలనాయుడు, పాఠశాల విద్యాకమిటి చైర్మన్ కోరడ గౌరి ఆమెను అభినందించారు.

## రాజ్యాంగం భారతీయులకు కన్నతల్లి వంటిది




ఆనందపురం, నవంబర్, 26, ప్రభాతవార్త

మేధావులు అందించిన రాజ్యాంగం భారతీయులకు కన్న తల్లి వంటిదని గంభీరం పంచాయితి కార్యదర్శి చలపతిరావు చెప్పారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం భారత రాజ్యాంగం ఏర్పడి 75 ఏళ్ళు అయిన సందర్భంగా వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి చలపతి రావు మాట్లాడుతూ రాజ్యాంగం భారతీయులకు ఊపిరి పోసే కన్నతల్లి లాంటిదని, ప్రతి ఒక్కరు రాజ్యాంగానికి లోబడే నడుచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులకు రాజ్యాంగంపై క్విజ్ పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం యు.వి.వి.ప్రసాద్, వరలక్ష్మి సచివాలయ సిబ్బంది హర్ష, దిలీప్ పాల్గొన్నారు.

## ప్రపంచానికి ఆదర్శం మన రాజ్యాంగం

ఆనందపురం, నవంబర్, 26, ప్రభాతవార్త



భారత దేశ రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శమని ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జంగం జోషి చెప్పారు. వేములవలలో రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం బడుగు, బలహీన వర్గాల వారి సామాజిక విలువలను పెంచిందన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కు నివాళులర్పించి రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కడగళ్ల నారాయణరావు, మండల అధ్యక్షుడు పోతిరెడ్డి సుధాకర్ రెడ్డి, జోనల్ నాయకులు పచ్చిపులుసు కనకారావు, రఘు, వాసు శంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అందం-ఆరోగ్యంపై విద్యార్థులకు శిక్షణ



ఆనందపురం, నవంబర్, 26, ప్రభాతవార్త

ఆనందపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం వృత్తి విద్యలో భాగంగా విద్యార్థులకు పారిశ్రామిక సందర్శన కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా అందం – ఆరోగ్యం అనే అంశం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వృత్తివిద్య వలన భవిష్యత్తులో మంచి ఉపాధి అవకాశాలు కలుగుతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ పట్నాయ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో వృత్తి విద్య ఉపాధ్యాయురాలు అమ్మాజీ, పాఠశాల కార్యదర్శి శంకర్ రావు, విద్యార్థులు పాల్గొన్నారు

## ఉప రవాణా కమీషనర్ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

మాధవదార, నవంబర్, 26, ప్రభాతవార్త




విశాఖలో ఉప రవాణా కమీషనర్ కార్యాలయంలో 75 వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఉప రవాణా కమీషనర్ ఆదినారాయణ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యాక్రమంలో ఆర్.టి.ఓలు, మోటారు వాహన తనేఖీదారులు, సహాయక మోటారు వాహన తనిఖీదారులు, కార్యాలయ సిబ్బంది, హెూం గార్డులు, డ్రైవింగ్ లైసెన్స్ కొరకు వచ్చిన అభ్యర్థులు పాల్గొన్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణం



జగదాంబ, నవంబర్, 26, ప్రభాతవార్త

అస్సాంగార్డెన్స్ టూటౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా గల దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ శివరామకృష్ణ దేవాలయంలో డిసెంబర్ 7వ తేదీన సాయంత్రం 6 గంటలకు సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి ఘనంగా కళ్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో జీవి రమాభాయి తెలిపారు . దీనికి ముందుగా 6వ తేదీ సాయంత్రం 4 గంటలకు ఆలయ పరిసర ప్రాంతాల్లో ఉత్సవ మూర్తులతో తిరువీధి మహెూత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు . విశ్వ శ్రేయస్సును ఆకాంక్షిస్తూ చేస్తున్న స్వామి వారి కళ్యాణ మహెూత్సవంలో మరియు తిరువీధి మహెూత్సవంలో పాల్గొన్న దలచిన వారు నేరుగా ఆలయంలో సిబ్బందిని సంప్రదించి మీ పేరు గోత్రనామాలను నమోదు చేసుకోవాలని కోరారు .

# న్యాయం కోసం ఐదేళ్లుగా నిరీక్షణ

- నిజాయితీకి బహుమానం గుడ్డితనం
- ఏళ్లు గడుస్తున్నా దక్కని న్యాయం

గోపాలపట్నం, నవంబర్, 26, ప్రభాతవార్త

**నిబద్ధత, నిజాయితీతో విధులు నిర్వహించిన ఆ వ్యక్తికి జరిగిన అన్యాయానికి నేటికి ఐదేళ్లు. చీకటి వేళ జరిగిన మూకుమ్మడి దాడిలో కన్ను కోల్పోయి అంధకారానికి గురైన చిరుద్యోగి ఆవేదనను ఆదుకునే నాథుడే కానరాకుండా పోయాడు. ఎన్ని మార్లు దరఖాస్తు చేసుకున్న, మరెన్నో మార్లు ప్రత్యక్షంగా వేడుకున్న ఫలితం కాన రాకపోవడం, ఉన్నతాధికారుల అనుగ్రహం అందకపోవడం తో ఆవేదన చెందుతున్న వైనిమిది.**





జీవీఎంసీ 92 వ వార్డు పరిధిలో దమ్ము శ్రీనివాసరావు సానిటరీ సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. విధి నిర్వహణలో ఎప్పుడు నిబద్ధతతో వ్యవహరించే దమ్ము శ్రీను హుదూద్, కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో విరామం తీసుకోకుండా అహర్నిశలు పనిచేసి ప్రజల మన్ననలతో పాటు అనేక అధికారిక ప్రశంసలను కూడా అందుకున్నాడు. మృతి చెందిన మూగజీవాలను, అనాథ మృతదేహాలకు సొంత నిధులతో దహన సంస్కారాలు జరిపిన సందర్భాలు అనేకం. సూపర్వైజర్ అయినప్పటికీ కూడా ప్రత్యక్షంగా కాలువలు గెడ్డలలో దిగి పూడికలు తీసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా విధులు నిర్వహించేవాడు. అయితే ఐదేళ్ల క్రితం సాటి ఉద్యోగుల అంతులేని అవినీతిపై ప్రశ్నించడం, ఉన్నతాధికారులకు నేరుగా ఫిర్యాదు చేయడంతో శ్రీను పై కక్షలు పెంచుకున్నట్టుగా తెలుస్తుంది. ఇదే నేపథ్యంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు వెంకటాపురంలోని తన స్వగృహానికి వెళ్తున్న శ్రీనుని అటకాయించి ముకుమ్మడిగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. దాదాపుగా హత్యాయత్నం జరిగిందన్న అనుమానాలు వ్యక్తమైన సంఘటనలో స్థానికులు రావడం కారణంగా శ్రీను మృతి బారి నుంచి తప్పించుకున్నాడని వినికిడి. అయితే ఈ దాడిలో శ్రీను కుడి కన్ను పూర్తిగా దెబ్బ తగిలింది. చూపు కూడా కోల్పోవడం జరిగింది. ఈ వ్యవహారంపై పోలీస్ స్టేషన్లో కూడా కేసు నమోదు అయి దర్యాప్తు చేపట్టడం జరిగింది. అయితే విధులలో బాధ్యతాయుతంగా వ్యవహరించే శ్రీనుకు మాత్రం ఎటువంటి న్యాయం జరగకపోవడం శోచనీయం. పలుమార్లు ప్రజా ప్రతినిధులు కలిసిన, జీవీఎంసీ ఉన్నతాధికారులకు మొరపెట్టుకున్న ఎటువంటి ఫలితం దక్కలేదని శ్రీను వాపోతున్నాడు. అవినీతి పై ప్రశ్నించడమే తను చేసిన తప్పు అని మదన పడుతున్నాడు. ఇప్పటికైనా జీవీఎంసీ ఉన్నతాధికారులు స్పందించి తనకు తగిన న్యాయం చేయాలని వేడుకుంటున్నాడు.

## గిరిజన సంతను సందర్శించిన గంటా



రుషికొండ, నవంబర్, 26, ప్రభాతవార్త

గిరిజన స్వాభిమాన ఉత్సవాల్లో భాగంగా రుషికొండలోని గిరిజన పరిశోధన కేంద్రంలో గిరిజన సంతను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సందర్శించారు. ఈనెల 23 వ తేదీన ప్రారంభమైన ఉత్సవాలు మంగళవారం ముగిశాయి. సంతలో గిరిజన ఉత్పత్తులు విక్రయిస్తున్న వారితో గంటా కొంత సేపు ముచ్చటించారు. గిరిజన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన చెప్పారు.

## రాజ్యాంగ ఆశయాలను అమలు చేయడానికి అంతా కృషి చేయాలి




గాజువాక, నవంబర్, 26, ప్రభాతవార్త

రాజ్యాంగ ఆశయాలైన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావం, ప్రజాస్వామ్యం తదితర లక్ష్యాలను సాధించడానికి ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో కృషి చేయాలని ప్రముఖ రచయిత కె.సత్తిరాజు అన్నారు. మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో మంగళవారం జరిగిన జాతీయ రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడుతూ– రాజ్యాంగ రచనకు ఎంతోమంది ప్రముఖులు తమ శక్తిని ధారపోసారని, వారి స్ఫూర్తితో ఈ దేశాన్ని అన్ని రంగాల్లో యువత ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. కార్యక్రమానికి గ్రంథాలయాధికారి వి. అజయ్ కుమార్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ– రాజ్యాంగ దినోత్సవం ఇంత ఘనంగా జరుపుకోవడం సంతోషదాయకమని అన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులచే, అతిథులచే ఆయన ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై. అనసూయదేవి రాజ్యాంగ లక్ష్యాలపై, ప్రాథమిక హక్కుల పై ప్రసంగించారు. అంతకుముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంతా నివాళి అర్పించారు.

## రాజ్యాంగ రూపకర్త భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కు ఘన నివాళులు

గాజువాక, నవంబర్, 26, ప్రభాతవార్త



భారత రాజ్యాంగ రూపకర్త భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనాలకు కృషి చేసినప్పుడే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళులని వైఎస్ఆర్సిపి పార్టీ సీనియర్ నాయకులు తిప్పల దేవాన్ రెడ్డి, గుడివాడ లతీష్ లన్నారు. భారత రాజ్యాంగం దేశానికి అంకితం చేసి 75 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు జరుపుకున్నారు. వైఎస్ఆర్సిపి పార్టీ అధిష్టానం ఇచ్చిన ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్ సూచనలతో బీసీ రోడ్డు కాకతీయ కూడలి లో ఉన్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న దేవన్ రెడ్డి, గుడివాడ లతీష్ లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్పర్సన్ పల్లా చిన్న తల్లి, ధర్మాల శ్రీనివాసరావు, కోమటి శీను, మద్దాల అప్పారావు, నగిశెట్టి శీను, చిత్రాడ వెంకటరమణ, బొడ్డ గోవింద్, ఉమాదేవి, భోగాది సన్నీ, పల్లా పెంటారావు, ఇరోతి గణేష్, లోకనాథం, వాసు తదితరులు పాల్గొన్నారు.

## రజిత కవచధారిగా శ్రీయోగ సిద్ధాంజనేయ స్వామి

జగదాంబ, నవంబర్, 26, ప్రభాతవార్త



జాతీయ రహదారి సూర్య నగర్ 2 లో వేంచేసియున్న శ్రీ యోగ సిద్ధాంజనేయ స్వామి వారికి మరియు ఉత్సవ మూర్తికి శ్రీ పాంచరాత్ర ఆగమ సాంప్రదాయంలో ఆలయ అర్చకులు ఆరవెల్లి శ్రీకాంత్ ఆచార్యులు సింధూర అర్చన , ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు . కార్తీక మాసం 4వ మంగళవారం సందర్భంగా ఈరోజు శ్రీ యోగ సిద్ధాంజనేయ స్వామి వారిని రజిత కవచంతొ సర్వాంగ సుందరంగా అలంకరించారు . సన్నిధిలో మహిళలచే సామూహికంగా సుందరాకాండ పారాయణం జరిగింది . వేడుకగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు యశోద దంపతులు , ఆలయ కమిటీ సభ్యులు , ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ , స్థానికులు , పరిసర ప్రాంత వాసులు , అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు .

## 12వ వార్డులో డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన

ఆరిలోవ, నవంబర్, 26, ప్రభాతవార్త



స్థానిక 12వ వార్డు లీలా సుందరయ్య నగర్ లో మంగళవారం డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు హాజరయ్యారు అనంతరం ఆయన చేతుల మీదగా పూజా కార్యక్రమాలతో శంకుస్థాపన చేశారు. సుమారు 57 లక్షల జీవీఎంసీ నిధులతో కాలువలు, రోడ్లు నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్ అక్కరమాని రోహిణి రామన్, విశాఖ పార్లమెంట్ కమిటీ జిల్లా కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు, వార్డు అధ్యక్షులు గాడి సత్యం, 13వ వార్డు అధ్యక్షులు పాత్రికొండ ధర్మారావు, యల్లమిల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెదగదిలిలో ఘనంగా 75వ రాజ్యాంగ దినోత్సవం

ఆరిలోవ, నవంబర్, 26, ప్రభాతవార్త



స్థానిక 12 వ వార్డు పెదగదిలి జంక్షన్లో 75వ రాజ్యాంగ దినోత్సవం వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగం ఆమోదం జరిగిన రోజు పురస్కరించుకొని దేశమంతా రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నారని సమాజంలో అన్ని వర్గాలకు సమానత్వం స్వేచ్ఛ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా అందించారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సన్యాసిరావు, ఎస్సీ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు బు దుమూరి గోవింద్, మద్దిల రాజశేఖర్ , పాత్రికొండ ధర్మారావు, తురకపూడి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ‘బార్ అండ్ రెస్టారెంట్’ను తలపిస్తున్న ‘వైన్ షాప్’

- రిటైల్ షాప్ వద్ద పరదాలు చాటున మద్యం సేవించి సిందులు
- అబ్కారి శాఖ నిబంధనలకు తూట్లు
- రాకపోకలకు అంతరాయం
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మహిళలు
- మద్యం షాప్ ను తొలగించాలని స్థానికులు డిమాండ్




గాజువాక, నవంబర్, 25, ప్రభాతవార్త

ప్రైవేట్ మద్యం విక్రయ కేంద్రాలు(వైన్ షాపులు) బార్ అండ్ రెస్టారెంట్ లను తలపిస్తున్నాయి. ఎక్కడ బడితే అక్కడ ఏర్పాటు చేసి మద్యం విక్రయాలు జరుపుతున్నారు. ఏపీ మద్యం పాలసీ కి తూట్లు పొడుస్తూ పరదాల చాటున అమ్మకాల వద్దే త్రాగడానికి అవకాశం కల్పిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉన్న “ప్రభుత్వ మద్యం విక్రయ” కేంద్రాలను తొలగించి వాటి స్థానంలో ఏపీ అబ్కారి శాఖ నూతన పాలసీని ప్రవేశ పెట్టింది. తద్వారా ప్రైవేట్ వ్యక్తులు మద్యం అమ్మకాలు జరిపే విధంగా విక్రయ కేంద్రాలు (వైన్ షాప్ లు )ఏర్పాటుకు అనుమతులు జారీ చేసింది. దింతో మద్యం షాపులు దక్కించుకున్నవారు నిబంధనలు తుంగలో తొక్కి ఎక్కడిబడితే అక్కడ ఏర్పాటు మద్యం విక్రయాలు విచ్చలవిడిగా చేస్తున్నారని పలువురు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. పారిశ్రామిక ప్రాంతంలో శ్రీహరిపురం ప్రధాన రహదారికి ఆనుకొని శ్రీనివాస్ నగర్ బ్రిడ్జ్ ప్రక్కన కొరోమాండల్ వైన్ షాప్ ఉంది. దాన్ని నిర్వాహకులు మద్యాన్ని రిటైల్ గా అమ్మకాలు కొనసాగిస్తున్నారు. అయితే వైన్ షాప్ నిర్వాహకులు ఏకంగా పరదాల మాటున విక్రయాలు సాగించడం,అక్కడే మద్యం త్రాగడానికి అవకాశం కల్పించడం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారి కి అనుకోని ఉండడం వలన మద్యం సేవించిన మందుబాబులు రోడ్డు మీదే తిష్ట వేయడం వలన రద్దీ ఏర్పడడంతో అటుగా రాకపోకలు సాగించాలంటే భయందోళనకు గురికావలసి వస్తుందని మహిళలు వాపోతున్నారు. వాహనాలు సైతం రాకపోకలు సాగించలేని పరిస్థితి నెలకొంది. అక్కడకు సమీపంలో ప్రధాన మార్కెట్ ఉండడం గుల్లలపాలెం,శ్రీనివాస్ నగర్, రాంనగర్, శ్రీహరి పురం తదితర వాసులు కొనుగోళ్ళు కు వచ్చేందుకు రాకపోకలు చేయవలసి ఉంది. కార్తీక మాసం కారణంగా మహిళలు పెద్ద ఎత్తున పూజ సామాగ్రి కొనుకునేందుకు అటువైపు తప్ప మరో మార్గం లేకపోవడంతో పలు ఇబ్బందులకు గురవుతున్నామని వాపోతున్నారు. అసలు విక్రయ కేంద్రాల వద్ద మద్యం ఎట్టి పరిస్థితిలలో త్రాగ కూడదనే ప్రభుత్వ నిబంధనలు ఉన్నా మద్యం షాప్ నిర్వాహకులు మాత్రం పట్టించుకోవడం లేదని,ధనార్జనే ప్రధాన ధ్యేయంగా నిర్వాహకులు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇంత పబ్లిక్ గా మద్యం గుటకేస్తున్న ఎక్సయిజ్ అధికారులు తనిఖీ లు చేయకపోవడం వెనుక అంతర్యం ఏమిటో అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు చర్యలు తీసుకుకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే షాప్ ను మరొక చోటుకు తరలించాలని మహిళలు కోరుతున్నారు. లేని యెడల ఆందోళనకు సిద్ధపడతామని హెచ్చ రిస్తున్నారు.






ఆంధ్ర నుంచి మొదటిసారి ఐపీఎల్‌లో ఐదుగురికి అవకాశం

వివరాలు 8లో..




28 నుంచి వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై
గీతంలో అంతర్జాతీయ సదస్సు

వివరాలు 8లో..



# ఫార్మా కంపెనీలకు.. ఇంకా తప్పని నీటి కష్టాలు



- ఒక్క మోటార్‌తోనే నీటి సరఫరా
- ఇంకా వినియోగంలోకి రాని మొరాయించిన మోటార్లు
- సంక్షోభానికి కారకులపై చర్యలు ఏవీ ?
- ఏపీఐఐసీ నిర్వాకంపై ఫార్మా కంపెనీల ఆగ్రహం

అనకాపల్లి, నవంబర్, 26, ప్రభాతవార్త

**జిల్లాలో ఉన్న ఫార్మా కంపెనీలకు ఇంకా నీటి కష్టాలు తప్పలేదు. సుమారు పదిరోజులుగా ఫార్మా కంపెనీలు నీటి ఎద్దడితో సతమతమౌతున్నాయి. ఎట్టకేలకు శనివారం తెల్లవారుజామున ఒక మోటార్ వినియోగంలోకి వచ్చింది. మిగిలిన రెండు మోటార్లు వినియోగంలోకి వచ్చిన వరకూ ఫార్మా కంపెనీలకు నీటి కష్టాలు తప్పవు. ఒక కంపెనీకి ఒకరోజు నీటి సరఫరా నిలిచిపోతే ఆ ప్రభావం ప్రొడక్షన్ పై పడుతుంది. ఉత్పత్తి పడిపోతుంది. అటువంటిది పదిరోజులు నీటి సరఫరా లేకపోవడం ఏపీఐఐసీ పని తీరుకు అద్దం పడుతుంది.**

నీటి సరఫరా బంద్ అవడంతో పరవాడ, అచ్యుతాపురం ఫార్మా కంపెనీలు ప్రైవేటు వాటర్ ట్యాంకుల ద్వారా నీటిని తెచ్చుకుంటున్నా అది ఏ మూలకూ సరిపోదు. నీటి సరఫరా లేకపోవడంతో అన్ని ఫార్మా కంపెనీలలో ఇంతవరకూ ఉత్పత్తి నిలిచిపోయింది. పదిరోజుల పాటు నీటి సరఫరా బంద్ అయిందంటే ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఫార్మా కంపెనీలకు 750 హార్స్ పవర్ తో పని చేసే మూడు మోటార్ల ద్వారా నీటి సరఫరా జరుగుతోంది. ఇందులో రెండు మోటార్లు మరమ్మతులకు గురై ఆరు నెలలు అవుతోంది. ఒక్క మోటార్ తోనె ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతోంది. ఈ ఒక్క మోటార్ కూడా మొరాయించి ఫార్మా కంపెనీలు ఇబ్బందులు పడుతున్నా ఏపీఐఐసీ అధికారులలో చలనం లేకపోవడం విశేషం. మోటార్లు మరమ్మతులు గురైనపుడు వెంటనే ఎందుకు వాటిని సిద్ధం చేయలేదు ? ఉన్న ఒక్క మోటార్ మరమ్మతులకు గురి అయినంతవరకూ ఏపీఐఐసీ ఇంజనీరింగ్ విభాగం ఏం చేస్తున్నట్లు ? యుద్ధ ప్రాతిపదికన చర్యలు ఎందుకు చేపట్టలేదు ? నీటి సరఫరా నిలిచిపోయిందని ఫార్మా కంపెనీలు గగ్గోలు పెట్టిన వరకూ ఎందుకు స్పందించలేదు ? ఫార్మా కంపెనీల ద్వారా గణనీయమైన ఆదాయం పొందుతున్న ఏపీఐఐసీ వారికి అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని చెప్పడంలో ఎటువంటి సందేహమూ లేదు. కంపెనీలకు నీటిని

మిగిలింది 8లో..



# జూలు విదిల్చిన కార్మికశాఖ

- 33 బాలకార్మిక కేసులు నమోదు
- నిబంధనలు ఉల్లంఘించిన యజమానులకు జరిమానాలు
- ప్రత్యేక చొరవ తీసుకున్న జిల్లా కలెక్టర్



8 లో..

## జీవీఎంసీ జోనల్ -2

### కమిషనర్ అవినీతిపై

# ఏసీబీ పంజా



- అక్రమ,అవినీతి ఆస్తులపై చిక్కిన జోన్-2 కమిషనర్ సింహాచలం
- అడ్డగోలుగా ఆదాయానికి మించిన ఆస్తుల సంపాదనపై ఫిర్యాదులు..
- ఏసీబీ న్యాయస్థానం ఆదేశాలతో దాడులు
- మధురవాడ మిథిలపూరి వుడా కాలనీ తన నివాసంలో
- తెల్లవారు జామున నుండి సోదాలు
- ఏకకాలంలో జోన్- 2 కార్యాలయం,
- హైదరాబాద్ శ్రీకాకుళం బంధువులు ఇళ్లలో తనిఖీలు చేపట్టిన ఏసీబీ
- ఏసీబీ డిఎస్పీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో
- దాడుల్లో పాల్గొన్న సిఐ కిశోర్ కుమార్, సిబ్బంది
- ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయని
- కమిషనర్ సింహాచలంపై కేసు


8 లో..

## దూసుకొస్తున్న ఫెంగల్

29న తీరం దాటనున్న తుఫాను

ఆ రాష్ట్రాలకు రెడ్ అలర్ట్..!!

8 లో..



## సినీ తరహాలో సముద్రంలో దారుణ హత్య

**కాలికి రాయి కట్టి.. గోనెసంచిలో పెట్టేసి సముద్రంలోకి పడేశారు.**

విశాఖపట్నం, నవంబర్, 26, ప్రభాతవార్త



సినీ తరహాలో సముద్రంలో దారుణ హత్యకుపాలు పడ్డారు. కాలికి రాయి కట్టి సముద్రంలో పడేసి ఎవరికి అనుమానం రాకుండా చేతులు దులుపుకుందామని అనుకున్నారు. కుళ్లిపోయే పరిస్థితుల్లో మృతదేహం రావడంతో అక్కడ ఉన్న నీటిలో కొంతమేర తేడా రావడంతో అక్కడ వారు పోలీసుల కు సమాచారం అందించారు. వివరాల్లోకెళ్తే సుమారు 37 ఏళ్ళ వయసుగల ఒక పురుషుని మృతదేహం సిలికాన్ తాడుతో కట్టేసి ఓ గోని సంచిలో మృతదేహాన్ని పెట్టి సముద్రంలో పడేశారు. ఆ మృతదేహం విశాఖ ఫిషింగ్ హార్బర్ లోని పదవ నెంబర్ జట్టికి వైపు కొట్టుకొని రావడం తో అక్కడ ఉన్న వారు చూసి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో అక్కడికి పోలీసులు చేరుకొని ఇది హత్యగా కుళ్లిపోయిన స్థితిలో మృతదేహం ఉండడంతో తీవ్ర దుర్వాసన కూడా వచ్చింది. పోలీసులు మృతదేహాన్ని కేజీహెచ్ మార్చురీ తరలించి అనుమానాస్పద కేసు గా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## 8వ జోన్ టౌన్ ప్లానింగ్ లో ఇద్దరికి షోకాజ్ నోటీసులు, ఒకరు సస్పెన్షన్

8లో



8 లో..

## ఈపీడీసీఎల్‌లో 75వ రాజ్యాంగ దినోత్సవం

## ఏపీ ఛాంబర్స్ బిజినెస్ ఎక్స్‌పో 2024

ఈనెల 29 నుండి డిసెంబర్ 01 వరకు

విజయవాడలో జరగనుంది

- మిగతా 8 లో..




## మహా లింగ రుద్రాభిషేక పూజలో అవంతి

- వార్త 8లో..





## క్రీడలతో ఆరోగ్యం

ఇంటర్ కాలేజీ వాలీబాల్ పోటీల్లో గంటా

- వార్త 8లో..

## ప్రతి గింజా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

రైతులకు గంటా భరోసా

- వార్త 8లో..



## 28 నుంచి వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై గీతంలో అంతర్జాతీయ సదస్సు

### 27న స్కూల్ చిల్డ్రన్ కాంగ్రెస్, హ్యాక్‌థాన్

విశాఖపట్నం, నవంబర్, 26, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ మరియు ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ఎయిర్ అండ్ వాటర్ సంస్థ సంయుక్తంగా నవంబర్ 28 నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు వ్యర్థాల నిర్వహణ%-%సర్క్యులర్ ఎకానమి పై 14వ అంతర్జాతీయ సదస్సును నిర్వహించనున్నాయని సదస్సు ఛైర్మన్ ప్రొఫెసర్ సాధన్ కె ఘోష్ తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ సదస్సు కన్వీనర్లు ప్రొఫెసర్ సాయి సుధాకర్, డాక్టర్ సౌదామినిలతో కలసి మంగళవారం తేది: 26%-11-%2024న జరిగిన విలేకర్ల సమావేశంలో వారు వివరాలను వెల్లడిరచారు. వివిధ రకాల పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలు, పట్టణాలు, రోజువారి జీవితంలో వినియోగించే ప్లాస్టిక్, ఎలక్ట్రానిక్ వ్యర్థాలు, ఆసుపత్రి వ్యర్థాలు వంటివి తిరిగి వినియోగించే రీసైకిలింగ్ పద్దతులతో కొత్త ఆర్థిక వ్యవస్థను సృష్టించడాన్ని సర్క్యులర్ ఎకానమి అంటారని వారు తెలిపారు. సస్టైనబుల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ %-%సర్క్యులర్ ఎకానమి మరియు ఐపిఎల్ఎ గ్లోబల్ ఫోరమ్ %-%2024 పేరిట జరిగే ఈ సదస్సులో 60 దేశాల నుంచి 600 మంది ప్రతినిధులు హజరు కానున్నారని అలాగే 580 పరిశోధన పత్రాలను వివిధ రంగాల నిపుణులు సమర్పించనున్నారని తెలిపారు. ఈజిప్ట్, నార్వే, జపాన్, అమెరికా దేశాలకు చెందిన ప్రముఖ శాస్త్రవేత్తలు హజరై కీలక ఉపాన్యాశాలు చేస్తారని తెలిపారు. సదస్సులో భాగంగా నవంబర్ 27వ తేదీన స్కూల్ చిల్డ్రన్ కాంగ్రేస్ నిర్వహిస్తున్నామని దీనికి దేశంలోని 25 పాఠశాలల నుంచి 200 మంది విద్యార్థులు హజరు కానున్నారని వెల్లడిరచారు. వ్యర్థ పదార్థాల నిర్వహణలో సరికొత్త పద్దతులను, వాణిజ్య సమూనాలను ఉపయోగిస్తున్న పరిశ్రమలకు, స్వచ్ఛంద సంస్థలకు అవార్డులను అందజేస్తామన్నారు. సదస్సులో భాగంగా పారిశ్రామిక ఉత్పత్తుల ప్రదర్శన ఉంటుందని తెలిపారు. సదస్సులో భాగంగా వ్యర్థాలను సమర్ధంగా శుద్ధి చేసి ఉత్పత్తులుగా మార్చిన ప్రపంచంలోని 52 సంస్థలకు అవార్డులు అందించనున్నామని సదస్సు ఛైర్మన్ ప్రొఫెసర్ సాధన్ కె ఘోష్ తెలిపారు. అలాగే వ్యర్థాల నిర్వహణపై పరిశోధనలు జరుపుతున్న, కృషి చేస్తున్న వ్యక్తులను గుర్తిస్తూ లైఫ్‌టైమ్ ఎఛీవ్‌మెంట్ అవార్డులను అందజేస్తామని తెలిపారు. గతంలో జరిగిన సదస్సుల ద్వారా ఉప్పునీటి నుంచి మంచి నీటి తయారీ, భవన నిర్మాణాల వ్యర్థాల నుంచి ఉపయుక్తమైన ప్రాజెక్టులను వెలుగులోకి తెచ్చామన్నారు. ఈ ఏడాది జరిగే సదస్సులో తీర్మానాలను ప్రభుత్వానికి అందజేస్తామని ఆయన తెలిపారు.

## జూలు విదిల్చిన కార్మికశాఖ

### 33 బాలకార్మిక కేసులు నమోదు

విశాఖపట్నం, నవంబర్, 26, ప్రభాతవార్త

కార్మిక శాఖ...ఉందో లేదో తెలియని ఈ శాఖ విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధీర ప్రసాద్ చొరవతో జూలు విదిల్చింది. విశాఖ జిల్లాలో బాల కార్మికుల నిర్మూలన కోసం జిల్లా కలెక్టర్ అక్టోబర్ 21 నుంచి నవంబరు 20 వరకూ ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించారు. కార్మిక శాఖ తో పాటు చైల్డ్ లేబర్ టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేసారు. వీటితో పాటు విద్య, శిశు సంక్షేమం, ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ సర్వీసెస్ (ఐసీడీఎస్), ఎన్జీవో స్ లను కలుపుకుని బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలకు డిప్యూటీ కమిషనర్ లేబర్ సునీత నేతృత్వంలో దాడులు నిర్వహించారు. ఒక బృందానికి అసిస్టెంట్ లేబర్ కమిషనర్ - 1 నేతృత్వంలోని మొదటి బృందం సర్కిల్ 1, 2, 6, 7, 9, పాటు భీమునిపట్నం పై దృష్టి సారించింది. అలాగే అసిస్టెంట్ లేబర్ కమిషనర్ - 2 నేతృత్వంలో 3, 4, 5, 8, 10 సర్కిళ్ల పై దృష్టి సారించారు. ఈ బృందాలు విశాఖ జిల్లాలో 33 బాల కార్మిక కేసులను గుర్తించారు. అలాగే కార్మికులకు చెల్లించే వేతనాలలో తేడాలను కూడా గుర్తించారు. ఆయా యాజమాన్యాలపై 1, 26, 345 రూపాయలు జరిమానా గా విధించారు. అలాగే బాల కార్మిక చట్టం ప్రకారం ఉల్లంఘనలకు పాల్పడిన ఐదు దుఖానాలపై కేసులు నమోదు చేసి విశాఖ రెండవ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ కోర్టు ద్వారా 20 వేల చొప్పున జరిమానా విధించారు.

## 28న నక్కపల్లిలో హోంమంత్రి 'అనితమ్మ' ప్రజాదర్బార్

నక్కపల్లి, నవంబర్, 26, ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గం ప్రజా సమస్యలు పూర్తిస్థాయిలో తెలుసుకొని వాటికి పరిష్కారం చూపే విధంగా ఒక అడుగు ముందుకేసేందుకు నక్కపల్లి తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఈ నెల 28 గురువారం రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ప్రజా దర్బార్ కార్యక్రమం లో పాల్గొంటున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు అధికారులు, ప్రజాప్రతినిధులు చేస్తున్నారు. నియోజవర్గ స్థాయిలో నాలుగు మండలాలకు చెందిన అధికారులు ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో హెూం మంత్రి అనిత పాటు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పాల్గొంటారని తెలిసింది ఈ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని విజయవంతం చేసే విషయంలో అధికారులు ప్రజాప్రతినిధులు పార్టీ బాధ్యులు కూటమి నాయకులు కృషి చేయాలని టిడిపి మండల అధ్యక్షులు కొప్పిసెట్టి వెంకటేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగావివిధ శాఖల అధికారులు హాజరవుతారని అన్నారు.

## ఆంధ్ర నుంచి మొదటిసారి ఐపీఎల్‌లో ఐదుగురికి అవకాశం

### వారి స్ఫూర్తితో యువ క్రికెటర్లు కష్టపడి జాతీయస్థాయిలో రాణించాలి

### ఏసీఏ కార్యదర్శి సానా సతీష్ బాబు, అపెక్స్ కౌన్సిల్ సభ్యులు

విశాఖపట్నం, నవంబర్, 26, ప్రభాతవార్త

ఆంధ్ర నుంచి గతంలో ఎప్పుడూ లేనివిధంగా మొట్ట మొదటి సారిగా ఐదుగురి ఆటగాళ్లు ఐపీఎల్‌లో అవకాశం దక్కించుకున్నారు. ఐదుగురిలో ఒకరు గత ఏడాది సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఆడిన వైజాగ్‌కు చెందిన నితీష్ కుమార్‌రెడ్డిని ఈసారి తిరిగి రిటైన్ చేసుకుంది. అదేవిధంగా ప్రస్తుతం జరిగిన వేలంలో గుంటూరుకు చెందిన ఎస్.కె.రషీద్‌ను చెన్నై సూపర్ కింగ్స్ తిరిగి ఎంపిక చేసుకుంది. ఈ ఏడాది కొత్తగా ఎంపికైన విశాఖపట్నంకు చెందిన కుర్రాడు పైల అవినాష్ (పంజాబ్ కింగ్స్), కాకినాడకు చెందిన పి.వెంకట సత్యనారాయణ రాజు (ముంబై ఇండియన్స్) శ్రీకాకుళంకు చెందిన ఆటగాడు త్రిపురాన విజయ్ (ఢిల్లీ క్యాపిటల్స్)లను ఆయా ఫ్రాంచైజీలు ఎంపిక చేసుకున్నాయి. ఎంపికైన వారందరికీ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) కార్యదర్శి సానా సతీష్ బాబు, అపెక్స్ కౌన్సిల్ సభ్యులు అభినందనలు తెలియజేశారు. ఐపీఎల్‌కు ఎంపికైన వారి స్ఫూర్తితో యువ క్రికెటర్లు కష్టపడి జాతీయ స్థాయిలో రాణించాలని వారు ఆకాంక్షించారు.

## ఈపీడీసీఎల్‌లో 75వ రాజ్యాంగ దినోత్సవం



విశాఖపట్నం, నవంబర్, 26, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో 75వ రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం సంస్థ కార్పొరేట్ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమములో సంస్థ సిబ్బంది అందరితో సంస్థ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టరు పృథ్వీతేజ్ ఇమ్మడి భారత రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు వి.విజయలలిత, బి.రమణంద్రప్రసాద్, ఎస్.వి.రమణమూర్తి, సిజిఎమ్ లు డి.సుమన్ కళ్యాణి, జి.శ్రీనివాసరావు, అచ్చి రవికుమార్, టి.వి.ఎస్.ఎన్.మూర్తి, బి.అశోక్ కుమార్, జనరల్ మేనేజర్లు మరియు కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహా లింగ రుద్రాభిషేక పూజలో అవంతి

విశాఖపట్నం, నవంబర్, 26, ప్రభాతవార్త

విశాఖ స్వర్ణపూలంలో కార్తీక మాసం సందర్భంగా ఆది సంభూతమైన మహేశ్వరుని సన్నిధానం లో వేద పండితులు మంత్రోచ్చారణ తో భక్తి శ్రద్ధలతో మంగళవారం మహా లింగా రుద్రాభిషేక పూజ లు చేసి పార్వతి పరమేశ్వరుల మెండైన ఆశీర్వాదాలు తీసుకున్న మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు

## మల్కాపురం శ్రీ శ్రీ శ్రీ మరిడిమాంబ ఆలయంలో చోరీ

### అమ్మవారి మంగళసూత్రాలను తస్కరించిన దుండగుడు

గాజువాక, నవంబర్, 26, ప్రభాతవార్త



విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం మల్కాపురం శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ ఆలయంలో మంగళవారం దొంగతనం జరిగింది. మల్కాపురం పోలీస్టేషన్ పరిధిలో మల్కాపురం వద్ద జరిగిన ఈ సంఘటనలో భక్తుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెల్ల చొక్కా నల్ల ప్యాంటు వేసుకొని నుదిటన విభూది రాసుకొని ఉన్న గుర్తు తెలియని వ్యక్తి ఉదయం 9:30కి ఆలయానికి వచ్చాడు. ఎవరూ లేని సమయం చూసి అమ్మవారి మెడలో శతమానాలు దొంగిలించి జారుకున్నాడు. సీసీ ఫుటేజీ ఆధారంగా ఆలయంలో దొంగతనం జరిగినట్లు గుర్తించిన ఆలయ సిబ్బంది మల్కాపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న మల్కాపురం పోలీసులు చోరీ జరిగిన తీరు పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

## జీవీఎంసీ జోన్-2 కమిషనర్ అవినీతిపై ఏసీబీ పంజా

విశాఖపట్నం, నవంబర్, 26, ప్రభాతవార్త

ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) వలలో మరో భారీ చేప చిక్కింది. జీవీఎంసీ జోన్ 2 జోనల్ కమిషనర్ పొందూరు సింహాచలం పై మంగళవారం ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు అయింది. తెల్లవారుజాము నుంచి విశాఖలోనే ఏసీబీ అధికారులు ఆయన ఇల్లు మధురవాడలో గల ఆయన కార్యాలయం తో పాటు బంధువుల ఇళ్లల్లో కూడా సోదాలు జరిపారు. సింహాచలం అవినీతి అక్రమాలపై పలువురు ఫిర్యాదులు రావడంతో అధికారులు తనిఖీలు నిర్వహించారు. అక్రమ మార్గంలో ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించినట్లు వచ్చిన ఆరోపణపై సోదాల అనంతరం కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఏసీబీ డీజీ అతుల్ సింగ్ ఆదేశాల మేరకు విశాఖ అధికారులు స్థానిక స్పెషల్ వర్క్ అనుమతితో ఈ మొత్తం ఆరు ప్రాంతాల్లో ఏకకాలంలో ఈ సోదాలు చేపట్టారు. ఈ సోదాల్లో ఏసీబీ జెడి ఎం. రజిని, అదనపు ఎస్పీ ఎన్. విష్ణు, డీఎస్పీ బివి ఎస్ నాగేశ్వరరావు, డి.ఎస్.పి రమ్య, పర్యవేక్షణలో విశాఖ తో పాటు శ్రీకాకుళం , కర్నూలు, ప్రాంతాల ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. జరిగిన విచారణలో సింహాచలం ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నట్లు గుర్తించారు. త్వరలోనే సింహాచలాన్ని అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెడతామని దర్యాప్తు అధికారి విశాఖ ఏసీబీ ఇన్స్పెక్టర్ వైకె కిషోర్ కుమార్ తెలిపారు.

## ప్రతి గింజా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

### రైతులకు గంటా భరోసా

ఆనందపురం, నవంబర్, 26, ప్రభాతవార్త

రైతు పండించిన ప్రతి గింజ కొనుగోలు చెయ్యడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఆనందపురం మండలం బోని గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ రైతు అంటే అప్పుల్లో పుట్టి, అప్పుల్లో పెరిగి, అప్పుల్లో చనిపోయే వాడనే నానుడిని మార్చడానికి రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి అండగా నిలుస్తుందని చెప్పారు. రైతు కుటుంబంలో పుట్టిన తనకు వారి కష్టాలు తెలుసన్నారు. టన్నుకి రూ. 2,300 మద్దతు ధర ఇస్తున్నప్పటికీ, రైతు నిర్ణయించుకున్న మిల్లుకు ధాన్యం తరలించుకోవాలని భావిస్తే గన్నీలు, రవాణా, హమాలీల ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని పేర్కొన్నారు. రైతు బాగు కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నాయని చెప్పారు. జాతీయ స్థాయిలో ఆదర్శ గ్రామంగా గుర్తింపు పొందిన బోని అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలోని 3 మండలాల్లో 8 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సేవలను వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. బోని ఇనాం భూముల సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళ్లానని, త్వరలోనే దానికి పరిష్కారం లభిస్తుందని హామీ ఇచ్చారు. జాయింట్ కలెక్టర్ మాయూర్ అశోక్ మాట్లాడుతూ రైతుల ధాన్యం తరలించడానికి 50 వేల గన్నీలు, 100 వాహనాలు సిద్ధం చేశామని, ప్రభుత్వం ప్రకటించిన రూ. 2,300 మద్దతు ధర కంటే తక్కువకు రైతులెవరూ బయట అమ్ముకోవద్దని సూచించారు, ఆర్డీఓ సంగీత్ మాధుర్, వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## క్రీడలతో ఆరోగ్యం

### ఇంటర్ కాలేజీ వాలీబాల్ పోటీల్లో గంటా

భీమిలి, నవంబర్, 26, ప్రభాతవార్త

క్రీడల వల్ల ఆరోగ్యంతో పాటు ఆలోచన శక్తి పెంపొందుతుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. భీమిలి కాలేజీలో ఇంటర్ కాలేజీ వాలీబాల్ పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గెలవాలనే పట్టుదలతో పాటు ఓటమిని తట్టుకునే మనో ధైర్యాన్ని కూడా క్రీడలు అందిస్తాయని చెప్పారు. కెరీర్ ప్లాన్ చేసుకోవడానికి కాలేజీ దశ కీలకమైందని, భవిష్యత్ గురించి పెద్ద కలలు కని వాటిని నెరవేర్చుకోవడానికి కష్టపడాలని సూచించారు. తల్లిదండ్రులు, దేశం గర్వ పడేలా ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. విద్యతో పాటు క్రీడా వ్యవస్థను కూడా వైసీపీ ప్రభుత్వం అస్తవ్యస్తం చేసిందని విమర్శించారు. నాణ్యమైన విద్యా బోధన కావాలంటే శక్తిమంతమైన టీచింగ్ వ్యవస్థ ఉండాలనే ఉద్దేశంతో మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టులను భర్తీ చేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ రోణంకి మంజుల, కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, నొడగల అప్పారావు, కూటమి నాయకులు డి.ఎ.ఎన్.రాజు, గాడు అప్పలనాయుడు, గంటా నూకరాజు, నరేంద్ర, రామానాయుడు, శాఖారి శ్రీనివాస్, ఎమ్మార్వో రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మా కంపెనీలకు.. ఇంకా తప్పని నీటి కష్టాలు

(మొదటి పేజీ నుంచి)

కూడా సరఫరా చేయలేకపోతున్న చేతకాని ప్రభుత్వం అనే అపవాదు ఏపీఐఐసీ కారణంగా చెడ్డపేరు వచ్చింది. ప్రభుత్వ వ్యవస్థ లు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటే కూటమి ప్రభుత్వానికి మంచి పేరు ఏ విధంగా వస్తుంది. మరోవైపు జిల్లా కలెక్టర్ కంపెనీ యాజమాన్యాలతో సమావేశం నిర్వహించి చేతులు దులుపుకున్నారని, పర్యవేక్షణ బాధ్యతలు గాలికి వదిలేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పది రోజుల నుంచి ఫార్మా కంపెనీలు నీటి ఎద్దడి తో కోట్లాది రూపాయలు నష్టాన్ని చవిచూసాయి. ఎవరు ఈ నష్టాన్ని భర్తీ చేస్తారు ? దీనికి కారకులైన వారిపై ఏపీఐఐసీ ఉన్నతాధికారులు ఎందుకు చర్యలు చేపట్టలేదు ?

**ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ హరిప్రసాద్...**

శనివారం తెల్లవారుజామునుంచి మోటార్ వినియోగంలోకి వచ్చింది. మరో మోటార్ కు మరమ్మతులు జరుగుతున్నాయి. రెండు, మూడు రోజులలో ఇది వినియోగంలోకి వస్తుంది. డిసెంబర్ మొదటివారంలో కొత్త మోటార్ వస్తుంది. ఫార్మా కంపెనీలకు ప్రస్తుతం నీటిని అందిస్తున్నాం.

## ఏపీ ఛాంబర్స్ బిజినెస్ ఎక్స్‌పో 2024

### ఈనెల 29 నుండి డిసెంబర్ 01 వరకు విజయవాడలో జరగనుంది

విశాఖపట్నం, నవంబర్, 26, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ (ఏపీ ఛాంబర్స్) ఈనెల 29 నుండి 01 డిసెంబర్ 2024 వరకు విజయవాడలోని ఎస్ ఎస్ కన్వెన్షన్‌లో నిర్వహిస్తున్నట్లు పైడా కృష్ణ ప్రసాద్ తెలిపారు. మేఘాలయ హెూటల్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఎక్స్ పో ఎక్స్‌పో ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. ఎక్స్‌పోను ప్రారంభించేందుకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనుకూలంగా స్పందించారని. ఐటీ కమ్యూనికేషన్స్ , ఎలక్ట్రానిక్స్ కోసం మంత్రి శ్రీ నారా లోకేష్ 1 డిసెంబర్ న జరిగే వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరు అవుతారని వీరితో పాటు వివిధ మంత్రులు , ప్రధాన కార్యదర్శులు ఈ సెమినార్ సెషన్లలో పాల్గొంటారని వారు చెప్పారు. ఈ బిజినెస్ ఎక్స్పో ఉద్దేశ్యం దాని ప్రత్యేక బహుళ-రంగాల ఎక్సపోకు విశేష స్పందన లభించిందని. అన్ని స్టాల్స్ ఖరారు పూర్తిగా బుక్ చేసారని, ఇది పాల్గొనేవారి నుండి అమైన ఉత్సాహాన్ని సూచిస్తుందని చెప్పారు. ప్రముఖ కంపెనీలు లతోపాటు 10-12 ఈ ఈవెంట్‌కు మద్దతునిచ్చేందుకు స్పాన్సర్ చేయడానికి ముందుకు వచ్చాయని అన్నారు. ఇతర 12 ప్రముఖ సంస్థలు బిజినెస్ ఎక్స్ పోకు తమ మద్దతును అందిస్తుందని పేర్కొన్నారు. ఎక్స్‌పో 3 రోజుల పాటు షెడ్యూల్ చేయబడిందని దాదాపు 20,000 ఫుట్‌ఫాల్స్‌ను లక్ష్యంగా చేసుకున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. వినూత్న స్థానిక వస్తువులను హైలైట్ చేస్తూ ఆంధ్రప్రదేశ్‌ను ప్రదర్శించడం ఎక్స్‌పో యొక్క లక్ష్యం అన్నారు. ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, ఏపీ గిరిజన సహకార సంస్థ, ఏ పి టి బి సి, సిడ్బి మరియు నా బోర్డ్ సహా వివిధ రాష్ట్ర కంపెనీలు కూడా ఇందులో పాల్గొంటారని తెలిపారు.

## దూసుకొస్తున్న ఫెంగల్

విశాఖపట్నం, నవంబర్, 26, ప్రభాతవార్త

బంగాళాఖాతంలోని వాయుగుండం తుఫాన్ గా మారుతుంది. బుధవారం సాయంత్రం 5 గంటలకు వాయుగుండం.. తుఫాన్ గా మారుతుంది. ప్రస్తుతం శ్రీలంక తీరం దగ్గరలో ఉన్న తుఫాన్ ఫెంగల్.. అత్యంత వేగంగా.. భారతదేశం వైపు దూసుకొస్తుంది. ఈ తుఫాన్ తమిళనాడు రాష్ట్రంలో.. నవంబర్ 29వ తేదీన తీరం దాటనున్నట్లు భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ క్రమంలోనే.. తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రానికి రెడ్ అలర్ట్ జారీ చేయగా.. ఏపీకి ఎల్లో అలర్ట్ ఇచ్చింది వాతావరణ శాఖ. నవంబర్ 26వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 2 గంటల సమయానికి.. తుఫాన్ ఫెంగల్ గంటకు 12 కిలోమీటర్ల వేగంతో కదులుతుంది. నాగపట్నంకు 590 కిలోమీటర్ల దూరంలో.. పుదుచ్చేరికి 700 కిలోమీటర్ల దూరంలో.. చెన్నై సిటీకి 800 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతం అయ్యింది. ప్రస్తుతం తీవ్ర వాయుగుండంగా ఉన్న ఇది.. 27వ తేదీ సాయంత్రానికి తుఫాన్ గా మారుతుంది. చెన్నై సిటీకి ఈ తుఫాన్ 800 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో.. మధ్యలో దిశ మార్చుకునే అవకాశాలు కూడా లేకపోలేదు. ఇప్పటికి అయితే ఇది తమిళనాడు వైపు వస్తున్నట్లు ప్రకటించిన అధికారులు.. హై అలర్ట్ జారీ చేశారు. తుఫాన్ ఫెంగల్ ప్రభావంతో నవంబర్ 30వ తేదీ వరకు తమిళనాడులో భారీ వర్షాలు పడనున్నాయి. ఆంధ్రప్రదేశ్ లోని కోస్తా జిల్లాలు అయిన నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడనున్నాయి. కొన్ని చోట్ల తేలికపాటి వానలు పడనున్నాయి. రైతులు అందరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని.. కోతలు ఉంటే వెంటనే పనులు చేసుకోవాలని.. కల్లాల్లోని పంటను సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవాలని సూచిస్తున్నారు వాతావరణ శాఖ అధికారులు. నవంబర్ 29వ తేదీ వరకు ఏపీ, తమిళనాడు రాష్ట్రాల్లోని మత్స్యకారులు.. సముద్రంలో వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేశారు అధికారులు. తీరం వెంట 50 నుంచి 85 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని.. తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు అధికారులు. తుఫాన్ ఫెంగల్ ప్రభావం తెలంగాణపై ఉండదని.. అక్కడక్కడ.. కొన్ని చోట్ల మోస్తరు వానలు పడే సూచనలు మాత్రమే ఉన్నాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.

### లంకెలపాలెం పిఎసిఎస్ ఎన్నికలో పోటీ చేయడానికి సభ్యులు

## ఆధార్‌కార్డును అనుసంధానం చేసుకోవాలి

### సొసైటీ కార్యదర్శి పి సత్యనారాయణ

అగనంపూడి, నవంబర్, 26, ప్రభాతవార్త



అగనంపూడి సిడబ్ల్యూసిలో లంకెలపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంగం ఆధార్ లింకు క్యాంపును పి సత్యనారాయణ ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ సొసైటీలో 6806మంది సభ్యులు ఉన్నారని 3వేల మంది సభ్యులు ఆధార్ కార్డు అనుసంధానం చేసుకోవాలని అగనంపూడి దువ్వాడ ప్రాంతంలో350 మంది సభ్యులు ఉన్నారని వారు కూడా ఆధార్‌కార్డు అనుసంధానం చేసుకోవాలని అన్నారు. ఇద్దరూ నూతన సభ్యులు అప్లికేషన్ దరఖాస్తు చేశారు. ఎవరైనా చనిపోయిన సభ్యులు ఉంటే వారి కుటుంబ సభ్యులు చనిపోయిన వ్యక్తి ఆధార్‌కార్డు డెత్ సర్టిఫికెట్ లీగల్ హైర్ జిరాక్స్ కాపీలు కార్యాలయానికి ఇచ్చిన వారి మూలధనము ఇవ్వడం జరుగుతుందని అన్నారు. విశేష స్పందన వచ్చింది ఇంకా ఎవరైనా సమావేశమునకు హాజరు కాకపోతే వారు మెఉబ్కెల్ నెంబర్ 906335581 కి వారి ఆదార్ కార్డు నామిని పేరు వాట్సాప్ చేయాలని అన్నారు. ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ గతంలో అగనంపూడి దువ్వాడ ప్రాంతం వారిని భూమిలేకపోయిన నివాసముంటే వారికి సొసైటీలో మెంబర్షిప్ ఇచ్చారు. ఋణాలు కూడా ఇవ్వడం జరిగిందని ఇప్పుడు కేవలం పంట భూములు ఉన్నవారికి ఋణాలు ఇస్తామని చెప్పుచున్నారు. నిర్వాసితులు సభ్యులుగా ఉన్నారని వారికి సభ్యులు ఆందోళన చెందుతున్నారు. కావున పాత పద్ధతిలోనే ఋణాలు ఇవ్వడం కొత్తవారికి నివాసం ఉన్న దానిపై సొసైటీ సభ్యత్వం ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో సొసైటీ సభ్యులు సాలాపు అచ్చిబాబు గంతకోరు అప్పారావు, చందక చిన్నారావు గల్లా సూర్యనారాయణ పడాల సత్యనారాయణ వడ్డాది శ్రీను ఎలమంచిలి వీర అప్పారావు మెఉల్లి కోటేశ్వరరావు ఉండబోయిన అప్పారావు సభ్యులు పాల్గొన్నారు.

## రాంకీ రెండవ ల్యాండ్ ఫీల్ నిర్మాణాన్ని ముక్తకంఠంతో ఖండించిన తాడి ప్రజలు



అగనంపూడి, నవంబర్, 26, ప్రభాతవార్త

తాడి సమీపంలోనేఇ 116సర్వే నెంబర్‌లో రాంకీ యాజమాన్యం నిర్మించ తలపెట్టిన రెండవ ల్యాండ్ ఫీల్ నిర్మాణానికి తాడి ప్రజలు పార్టీలకతీతంగా వ్యతిరేకమని ప్రభుత్వం నిర్వహించిన గ్రామసభలోనే స్పష్టం చేశామని తాడి అఖిలపక్ష నాయకులు తెలిపారు. మంగళవారం తాడి కాలనీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీపీ మాదంశెట్టి నీలబాబు మాట్లాడుతూ రెండవ ల్యాండ్ ఫిల్‌కు వ్యతిరేకంగా కోర్టులో వేసిన కేసును కూడా పక్కనపెట్టి రాంకీ యాజమాన్యం కోర్టు దిక్కారానికి పాల్పడుతుందని ఆయన విమర్శించారు. అనంతరం మాజీ సర్పంచ్ బొడ్డపల్లి అప్పారావు మాట్లాడుతూ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు తాడి తరలించే వరకు రెండవ ల్యాండ్ ఫిల్ నిర్మాణం చేపట్టడానికి తానున ఒప్పుకోనని తప్పకుండా తాడి తరలింపు చేస్తానని హామీ ఇచ్చారు. తమకు పంచకర్ల రమేష్‌బాబు పై అపారమైన నమ్మకం వుందని త్వరలో తాడి తరలింపు ప్రక్రియ మెఉదలు అవుతుందనే ఆశ వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు కోమటి సూరిబాబు గనిరెడ్డి కనకరాజు జుత్తక మాధవరావు దానబోయిన నీలకంఠరావు, గొల్లవిల్లి నాగరాజు గుర్రం నాయుడు, పైలా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 8వ జోన్‌టౌన్ ప్లానింగ్‌లో ఇద్దరికి షోకాజ్ నోటీసులు, ఒకరు సస్పెన్షన్.

విశాఖపట్నం, నవంబర్, 26, ప్రభాతవార్త



మహా విశాఖపట్నం జోన్ -8 టౌన్ ప్లానింగ్ లో విధుల్లో నిర్లక్ష్యం వహించి బాధ్యతను విస్మరించిన వార్డ్ ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ సెక్రటరీ సుబ్బలక్ష్మిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులను, అదే జోన్ లో పర్యవేక్షణ లోపంలో నిర్లక్ష్య ధోరణిని కనబరిచిన అప్పటి టీపీవో తేజేశ్వరరావు మరియు అప్పటి ఏసీపీ రఘునాథరావులకు షోకాజ్ నోటీస్ లను జారీ చేయడమైనదని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జోన్-8. వార్డు-97, సుజాతానగర్‌లో ఒక నివాస భవనానికి ఆ ఇంటి యజమాని తన నివాస భవనం నకు స్టిల్ట్ ఫ్లోర్ పార్కింగు గా ఉపయోగించుటకు, గ్రౌండు ఫ్లోరు మరియు ఆపై రెండు అంతస్తులు నిర్మించుటకు జివిఎంసి అనుమతులను ఇచ్చిందన్నారు. సదరు ఇంటి యజమాని అనుమతులు లేకుండా అదనంగా 3 అంతస్తులు అక్రమంగా నిర్మించియున్నందున సంబంధిత వార్డు ప్లానింగు సెక్రటరీ ని వివరణ కోరగా తగిన వివరణ ఇవ్వనందున విధులు పట్ల భాధ్యతలను విస్మరించి నిర్లక్ష్య ధోరణిని వహించినందునకు గాను తక్షణమే ఆమెను సస్పెండు చేస్తూ ఉత్తర్వులు జారీచేయడమైనదని మరియు అదే జోన్ లో గతం లో విధులు నిర్వహించిన టౌన్ ప్లానింగు అధికారి డి.తేజేశ్వరరావు కు మరియు అసిస్టెంట్ సిటీ ప్లానరు ఇన్ చార్జ్ సి.హెచ్.రఘునాథరావు లకు విధులు పట్ల పర్యవేక్షణా లోపం కనబరిచి నిర్లక్ష్యం వహించినందుకు గాను షోకాజ్ నోటీసులు జారీ చేసి నిర్ణీత గడువులోపల తగిన వివరణ ఇవ్వవలసిందిగా ఆదేశించడమైనదని కమీషనరు తెలియజేసారు. టౌన్ ప్లానింగు విభాగం లో అక్రమ, అనధికార నిర్మాణాలపై నిర్లక్ష్యం వహించినా, భాధ్యతలను విస్మరించినా అధికారులు, ఉద్యోగులు మరియు వార్డు ప్లానింగు సెక్రటరీలపై కఠిన చర్యలు తీసుకొబడుతాయని కమీషనరు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

## స్కూల్ బస్సు ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లా



అగనంపూడి, నవంబర్, 26, ప్రభాతవార్త

గాజువాక శాసనసభ్యులు ఆంధ్ర రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస& స్కూల్ బస్సు ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఈ బస్సు ఎంతో ఉపయెఆగపడుతుందని అందరు సద్వినియెఆగం చేసుకోవాలని కోరారు. లంకెలపాలెం నుంచి అగనంపూడి స్టీల్‌ప్లాంట్ రోడ్డు వేపచెట్టు జంక్షన్ జనరల్ హస్పిటల్ మీదుగా స్టీల్ ప్లాంట్ లో గల చైతన్యపబ్లిక్ స్కూల్ డిపాల్ స్కూల్ విమల విద్యాలయం తదితర ప్రాంతాల మీదుగా ఆర్టీసీ కాంప్లెక్స్ లో మధ్యాహ్నం బయలుదేరి పైన తెలిపిన షెడ్యూల్ ప్రకారం నాలుగు గంటలకు లంకెలపాలెం చేరును అని అన్నారు. 79వ వార్డ కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ఆర్టీసి రీజినల్ మేనేజర్ బి అప్పలనాయుడు, డిపో మేనేజర్ చటర్జీ విశాఖ డిపో మేనేజర్ కె గంగాధర్ ఉమ్మడి పార్టీ నాయకులు ఆర్టీసీ యూనియన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బాంబే కాలనీలో టిడిపి సభ్యత్వం నమోదు

మధురవాడ, నవంబర్, 26, ప్రభాతవార్త



బాంబే కాలనీలో భీమిలి నియెఆజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశం మేరకు ఏడో వార్డు కార్పొరేటర్ పిల్ల మంగమ్మ పిల్ల వెంకట్రావు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్యక్రమం బూత్ కార్యక్రమం బూత్ నంబర్ 295 బూత్ కన్వీనర్ మల్లువలస రాము ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమం టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు నాగోతి సూర్యప్రకాష్ పిల్లా వెంకటకృష్ణ ఏడవ వార్డు మహిళా అధ్యక్షురాలు భవాని పాపారావు, నాయుడు, కొండబాబు వెంకటలక్ష్మి డోలా లక్ష్మి ఉప్పు లక్ష్మి సింహాచలం సన్యాసిరావు దేముడు రామారావు తదతరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో ద్వితీయ బహుమతికి ఎంపికైన విజనరీ ఇన్సైట్స్

మధురవాడ, నవంబర్, 26, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల్లో నాణ్యమైన కంటి వైద్య సేవల్లో పేరుగాంచిన శంకర్‌ఫౌండేషన్ ఐ హస్పిటల్ నాయుడుతోట విశాఖ నెలవారీ వార్తాలేఖ విజనరీ ఇన్సైట్ కు పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా జాతీయ అవార్డు ద్వితీయ బహుమతిని కైవసం చేసకోంది రామయ్యార్లో డిసెంబర్ 20నుంచి 22, 2024 వరకు జరగనున్న 46వ ఆల్ ఇండియా పబ్లిక్ రిలేషన్స్ కాన్ఫరెన్స్ ఈ అవార్డును శంకర్ ఫౌండేషన్ కు బహుకరిస్తారు. పిఆర్‌స్ఐ జాతీయ అధ్యక్షుడు డా. అజిత్ పాఠక్ పిఆర్‌స్ ఐ సెక్రటరీ జనరల్ డా.పిఎల్‌కె మూర్తి ప్రకటించారు. నేత్ర వైద్యరంగంలో తాజా పోకడలు ఆవిష్కరణలు కృత్రిమ మేధోసంపత్తి పాత్రపై ప్రధానంగా దృష్టి సారించి వార్తాలేఖను ప్రచురించి నందుకు శంకర్ ఫౌండేషన్క్ ఈ అవార్డు లభించింది. శంకర్‌ఫౌండేషన్ ఐ హస్పిటల్ కుపేరు కీర్తిని తీసుకొచ్చినందుకు ట్రస్ట్ బోర్డు రాధాకృష్ణన్ జనరల్ మేనేజర్ శంకర్‌ఫౌండేషన్ న్యూస్ లెటర్ విజనరీ ఇన్సైట్స్ సంపాదకీయ బృందాన్ని ఎడిటర్ కె బంగార్‌రాజు డిప్యూటీ జనరల్ మేనేజర్ ని అభినందించారు. ఈ మైలురాయిని సాదించినందుకు జాతీయ స్థాయిలో ప్రతిష్ట ఉన్న ఈ అవార్డుకు ను సాధించినందుకు సంపాదకీయ భృందానిన కొనియాడారు. ఈ అవార్డు శంకర్‌ఫౌండేషన్ జాతీయ స్థాయిలో మంచి గుర్తింపుని తీసుకొని వచ్చింది.

## దేశ్‌కా ప్రకృతి పరీక్షణ్ అబియాన్ అనే ఆయుర్వేద యాప్ ప్రారంభం

మధురవాడ, నవంబర్, 26, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం రూపొందించిన దేశ్‌కా ప్రకృతి పరీక్షణ్ అభియాన& అనే ఆయుర్వేద యాప్‌ను దేశ వ్యాప్తంగా ఈ రోజు ప్రారంభించడమైంది. జిల్లాలో మదురవాడ ఆయుర్వేద వైద్యశాల యందు ఆయుర్వేద వైద్యురాలు డా.సుమ ఈ ప్రత్యేక ఆయుర్వేద యాప్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ యాప్ ప్రతివ్యక్తి శరీర ధర్మసభావాన్ని గుర్తించి ఆ విరాల ఆధారంగా ఆరోగ్య స్థితిగతులను జీవనశ్కెలి విధానాన్ని పొందుపరుస్తుంది. ప్రధాన మంత్రి నరేంద్రమెఆడీ ఆసక్తి ప్రోత్సహంతో రూపొందించబడిరది ఆయుర్వేద ద్వారా ప్రజల ఆరోగ్య సంరక్షణకు ఇది మరింత ఆసక్తి కలిగించేలా ప్రాధాన్యతను పొందింది. యాప్ ముఖ్య ప్రయెఆజనాలు ప్రతి వ్యక్తి శరీర ధార్మిక స్వభావం అంచనా వేయడం, ఆయా ధార్మిక స్వభావాలకు అనుగుణంగా ఆయుర్వేద ఆరోగ్య సూచనలు ఇవ్వడం వ్యక్తి గత ఆరోగ్యానికి అనుకూల ఆహారపు అలవాట్లు జీవనశ్కెలి మార్గదర్శకాలను అందించడం ఆరోగ్య సంరక్షణ కోసం వైద్య ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచే ఈ యాప్ ప్రాధాన్యతను వివరించారు.ప్రజలు యాప్ ఉపయెఆగించు విధంగా సూచనలు చేశారు. యాప్ ను డౌన్‌లోడ్ చేసుకోవడం నిర్దశిత ఆరోగ్య సమాచారాన్ని అందించడం ఆయుర్వేద ఆరోగ్య సూచనలను అనుసరించడం. ఈ యాప్ పై పరిశోధన కార్యక్రమం నవంబర్ 26 నుంచి డిసెంబర్ 25వరకు ఒక నెలపాటు దేశవ్యాప్తంగా ప్రతి ఆయుర్వేద కళాశాల ఆసుపత్రి డిస్పెన్సరీలలో నిర్వహించబడుతోందన్నారు. ప్రజలు సేవలను వినియెఆగించుకుని తమ శరీర ధర్మస్వభావాన్ని అంచనా వేయించుకోవచ్చు ఆయుర్వేద సూచలను పొందవచ్చు. ప్రతి ఒక్కరు ఈ యాప్‌ను ఉపయెఆగించి ఆయుర్వదపద్ధతులను తమ ఆరోగ్య సంరక్షణలో భాగం చేసుకోవాలని కోరారు.

## యువ సంగం కోసం యూపీ కి ప్రయాణమైన ఏపీ విద్యార్థులు

విశాఖపట్నం, నవంబర్, 26, ప్రభాతవార్త





యువసంగం 2024 కార్యక్రమంలో భాగంగా ఏపీ నలుమూలల నుంచిఎంపికైన 42మంది విద్యార్థుల బృందం ఏపీలోని విజయవాడలోని స్కూల్ ఆఫ్‌ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ నుంచి ఉత్తరాంధ్రప్రదేశ్ కు 10రోజుల సాంస్కృతిక మార్పిడి యాత్రను ప్రారంభించింది. ఈ కార్యక్రమం ఏక్‌భారత్ శ్రేష్ట భారత్ లక్ష్యంకు అనుగుణంగా భారతదేశ యువతలో సాంస్కృతిక ఐక్యత సహకారాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. యువ సంగం అనేది భారతదేశంలోని వివిధ రాష్ట్రాల మధ్య సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేయడానికి ఉద్దేశించిన ఏక్ భారత్ శ్రేష్ట భారత్, కార్యక్రమం క్రింద చేపట్టిన ఒక కార్యక్రమం జాతీయ ఐక్యత అవగాహన భావాన్ని పెంపొందించడం ద్వారా యువకులు పరస్పర సంభాషించడానికి నేర్చుకోవడానికి అవకాశాలను అందిస్తుందని ఈసందర్భంగా నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమం ఏపీ ఉత్తరప్రదేశ్ మధ్య ప్రత్యేకమైన సాంస్కృతిక మార్పిడిని ఏకత్వాన్ని పెంపొందిచడానికి విద్యార్థులు తమ స్దానిక సంస్కృతులను ఎగుమతి చేయమని ప్రోత్సహించబడతారన్నారు. ఈకార్యక్రమంలో ప్రొఫెసర్ డా. రమేష్ కొండ కె వి ఉమామహేశ్వరరావు డా. వెంకటకృష్ణ కుమార్, సాదు డీన్ స్టూడెంట్స్ అఫైర్స్ డా. భగవత్ జయేష్‌కుమార్, మహేశ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రభాత వార్త
రిపోర్టర్లు కావలెను
విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖ జిల్లా గాజువాక రూరల్, అక్కిరెడ్డిపాలెం, స్టీల్‌ప్లాంట్, లంకెలపాలెం విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.
అభ్యర్థులకు కావలసిన అర్హతలు
35 ఏళ్ళ లోపు వయస్సు
స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజా జీవన స్థితిగతులపై అవగాహన
అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో 27-11-2024 బుధవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.
'వార్త' కార్యాలయము
వీఎంసీ ఎలిమెంటరీ స్కూలు ఎదురుగా, దుర్గా గణపతి గుడి వెనుక రోడ్డు, సీతమ్మపేట విశాఖపట్నం, ఫోన్ నెం. 98483 06312

## ప్రశాంతంగా సామాజిక తనిఖీల ప్రజా వేదిక..



**నక్కపల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన సామాజిక తనిఖీల ప్రజావేదిక కార్యక్రమం సోమవారం ఆ కార్యాలయ ఆవరణలో ప్రశాంతంగా జరిగింది. పది రోజులు పాటు 33 పంచాయతీల పరిధిలో 24 ప్రాంతాలలో చేపట్టిన 1608 పనులకు సంబంధించి 23 కోట్ల 47 లక్షల 43 వేల ఐదు వందల ఎనభై మూడు రూపాయలు ఖర్చు చేసిన 2023 ఏప్రిల్ నుంచి 2024 మార్చి వరకు ఖర్చు చేసిన నిధులకు సంబంధించి పది రోజులు పాటు ఎండిఓ దెందుకూరి సీతారామరాజు పర్యవేక్షణలో ఏపీవో భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో రాష్ట్ర పరిశీలకులు నాగరాజు సారధ్యంలో సామాజిక తనిఖీల కార్యక్రమం నిర్వహించిన విషయం పాఠకులకు తెలిసినదే..! ఈ మేరకు పిడి పూర్ణిమదేవి సమక్షంలో సామాజిక తనిఖీల ప్రజా వేదికను నిర్వహించారు. ఈ తనిఖీలు నిర్వహించిన మేరకు ఆయా పంచాయతీలు వారికి జరిగిన పనులు వివరాలను డీఆర్పీలు వేదిక ముందు ఉంచగా నెల్లిపూడితో పాటు పలు ప్రాంతాల్లో కొంత మేరకు పని ఒకచోట జరిగితే మరొకచోట జరిగినట్లు చూపించడం మస్తరు ఒకరికి వేసి మరొకరికి పేమెంట్ ఇవ్వడం ఈ విధంగా కొన్నిచోట్ల చిన్నచిన్న పొరపాట్లు కనిపించడంతో వాటిని సరి చేయమని అవసరమైన చోట రికవరీ చేయమని చెబుతూ 80,000 వరకు రికవరీ చేయమని పిడి ఆదేశించారు. పెద్ద తీనార్ల గ్రామ పరిధిలో జరిగిన పనులు విషయమై సామాజిక తనిఖీల్లో ఎటువంటి పొరపాట్లు జరగలేదని ఆరు నెలల తర్వాత తవ్విన గుంతలు కొలమానాలు కష్టమని, అందుచేతన అక్కడ జరిగినది పూర్తిస్థాయిలో పరిశీలన చేస్తామని చెప్పగా సర్పంచ్ మైలపల్లి శ్రీను తో పాటు గ్రామానికి చెందిన పలువురు పనులు జరగకుండా పేమెంట్లు చేశారంటూ దీనిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కొంతసేపు ఈ విషయంపై వాగ్వాదం చోటుచేసుకుంది. న్యాయం పూడి ఎంపిటీసీ ఆకేటి గోవిందరావు తో పాటు టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, డిఎల్ పురం మాజీ సర్పంచ్ గింజల లక్ష్మణరావు, మాజీ ఎంపిటిసి దార్ల కృష్ణ ,తదితరులు పిడి దృష్టికి ఖాళీగా ఉన్న వీఆర్పీలను తక్షణమే నియమించాలని కోరారు నిబంధనల మేరకు పూర్తి చేయమని పిడి ఎండిఓ దెందుకూరు సీతారామరాజుకు ఆదేశించారు. ఈ సందర్భంగా పిడి పూర్ణిమ దేవి మాట్లాడుతూ తనిఖీలకు వెళ్లే డిఆర్పిలు సమగ్రంగా విచారణ చేయాలి తప్ప అవగాహన లేకుండా వ్యవహరించడం సరైనది కాదని ప్రతి దానికి పక్కా వివరాలు ఉండాలని భవిష్యత్తులో ఇది తెలుసుకునే వ్యవహరించాలని హెచ్చరించారు. రాష్ట్ర సామాజిక తనిఖీలు విభాగం పరిశీలకులు నాగరాజు పంచాయతీల వారీగా నివేదికలను సభ మందు ముందుగా డీఆర్పీలతో వివరించారు .ఈ ప్రజా వేదికలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, ఏడి నిర్మలాదేవి ఏపిడి ఎరకయ్య, ఏపీవో ఈశ్వరరావు తోపాటు టెక్నికల్ అసిస్టెంట్లు పలువురు ఉన్నారు.

## దాతలకు సత్కారం...



**నక్కపల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త**

కార్తిక మాసం సందర్భంగా ఆఖరి సోమవారం అన్నదానానికి సహకరించిన భక్తులకు శివాలయం ఉపమాక గ్రామ పెద్దలు ఆఖరి సోమవారం అన్నదానం కార్యక్రమం సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఇందులో భాగంగా 15 మంది దాతలను సత్కరించడంతోపాటు టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాలుగు వారాలపాటు కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సహకరించిన నవర నూకరాజు శర్మ తోపాటు దాతల 15 మందిని ఆలయ కమిటీ తరపున సివిల్ సప్లై కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బోడపాటి శివ దత్తు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, జనసేన పార్టీ నాయకులు గెద్దం బుజ్జి, ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, మాజీ జడ్పిటిసిలు కొప్పిశెట్టి కొండబాబు, కురందాసు నూకరాజు, బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరు శ్రీనివాసరావు తో పాటు పలువురు వారిని ఘనంగా సత్కరించారు. ఆలయ కమిటీ నిర్వాహకులను అభినందించారు. ముందుగా వీరు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆఖరి సోమవారం కాపు కార్పొరేషన్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ తోపాటు పలువురు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**నక్కపల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నక్కపల్లి లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు మంగళవారం నిర్వహించారు. నక్కపల్లి తోపాటు మండలంలోని ఉన్నత పాఠశాలల్లోని కస్తూరిబా గాంధీ పాఠశాలలోని ఎంఈఓలు నరేష్, వీ.నూకరాజు నాతోపాటు ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల ద్వారా విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గా నక్కపల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ సన్నిబాబు, గవర్నమెంట్ జూనియర్ కళాశాల లెక్చరర్ డాక్టర్ వై.బీమసేన్ పాల్గొన్నారు.ముందుగా అంబేద్కర్ చిత్ర పటానికి నివాళులు అర్పించి, విద్యార్థులకు రాజ్యాంగం ఆవశ్యకత ను తెలియజేశారు. పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ సన్నీ బాబు మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణను అలవరుచుకోవాలని చదువులో బాగా రానించాలని, సంఘ వ్యతిరేక కార్యకలాపాలు కు దూరంగా ఉండాలని, తను ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని ఈ స్థాయి కి వచ్చానని తెలియజేశారు .లెక్చరర్ బీమ్ సేన్ మాట్లాడుతూ విద్యార్థులు రాజ్యాంగం కల్పించిన సౌకర్యాలును వినియోగించుకుంటూ, రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, దాని ప్రకారం నడుచుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలు కు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాజ్యాంగం పై విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాస రచన, డిబేట్ పోటీలను నిర్వహించి బహుమతులు ను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు టి. సుందరరావు , ఎస్. వి. ఎస్.లక్ష్మి, టి. వి. రమణ సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులు ఎ. సత్యవతి, సి. హెచ్. భవాని, ఇతర ఉపాధ్యాయులు చౌదరి,శ్రీదేవి, కళ్యాణి, వనజ, యూన్సీ, నోబుల్, ఫరీద, పద్మావతి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**నక్కపల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త**

మండలంలో పెదబోదుగల్లం హైస్కూలులో మంగళవారం హెచ్.ఎమ్. చోడిశెట్టి సత్య నారాయణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఎ.వి.ఎల్.ఎన్.కుమారి, ఎన్.వి.ఎస్.ఆచార్యులు తదితరులు రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు.భారత రాజ్యాంగ ఆవశ్యకతను ఆమె విద్యార్థుల కు వివరించారు. తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు మాట్లాడుతూ ప్రపంచంలోకెల్లా భారత రాజ్యాంగము అతి పెద్ద రాజ్యాంగ మని పేర్కొన్నారు. పూర్ణ స్వరాజ్య తీర్మానానికి గుర్తుగా నవంబరు 26న ఆమోదించబడిన రాజ్యాంగాన్ని జనవరి 26 అమలులోకి తీసుకుని రావడం జరిగిందన్నారు. భారతరాజ్యాంగ రచనకు 8 కమిటీలు ప్రధాన పాత్ర పోషించాయన్నారు.వారిలో అంబేద్కర్ ప్రధాన పాత్ర పోషించారన్నారు. అనంతరం విద్యార్థులచే భారతరాజ్యాంగ ప్రవేశిక, ప్రతిజ్ఞ ఉపాధ్యాయులు చేయించారు.ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్ ఆచార్యులు,ఎస్.ఫాల్గుణ రావు, చిన్నారావు, రమేష్ బాబు, శ్రీదేవి తదితర ఉపాధ్యాయులు భారతరాజ్యాంగ ప్రాముఖ్యత ను విద్యార్థుల కు వివరించారు.

## రెల్ల రాల్చు పురుగులకు వేపనూనె పిచికారి చేయాలి

**కసింకోట, నవంబర్ 26, ప్రభాతవార్త:**



వరికొంకులలో రెల్ల రాల్చు పురుగులకు వేపనూనె పిచికారి చేయాలని కసింకోట వ్యవసాయ అధికారిని స్వప్న తెలిపారు. మంగళవారం మండలంలోని చింతలపాలెం, జెడ్ తుని గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎటనో మొలజీ ప్రిన్సిపాల్ ఆర్. సరిత, ఏవో పి విజేత, ఏ ఈ ఓ నూక శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ వరి పొలాల్లో వరి కంకులకు రెళ్ళు రాల్చు పురుగుల వలన పంట నష్టం కలుగుతుందని తెలిపారు. అందుకు ఐదు మిల్లీ లీటర్ల వేప నూనెలో లీటర్ నీళ్ల పోసి వరి పొలాల్లో పిచికారి చేయాలన్నారు. పంట కోతకు ముందు15 రోజు నుండి 20 రోజులు మధ్య వేప నూనె పిచికారి చేయాలని రైతులకు సూచించారు. పిచికారీ చేసేటప్పుడు పొలంలో పగుళ్ల వద్ద వరి దుబ్బు మొదల్లో పిచికారి చేయాలన్నారు. రసం కోటి వ్యవసాయ అధికారిని స్వప్న మాట్లాడుతూ వరి పంటకు 630 రూపాయలు, మినుములకు 300 రూపాయలు పంట బీమా పథకం కింద సిఎస్సి కేంద్రంలో రైతుల నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## అందరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి..



**కసింకోట, నవంబర్ 26, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని కసింకోట సీఐ అల్లుస్వామి నాయుడు తెలిపారు. మంగళవారం సాయంత్రం మండలంలోని బయ్యవరం జాతీయ రహదారికూ వాహనాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనాలను ఆపి హెల్మెట్లు, సీట్ బెల్టులు ధరించాలని వాహనదారులకు చెప్పారు. అలాగే మద్యం తాగి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలకు గురవుతారని, కుటుంబంలో సభ్యులు కోల్పోతారని వాహనదారులకు చెప్పారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించకపోతే ప్రాణనష్టం జరిగి కుటుంబంలో పెద్దదిక్కు కోల్పోతారని వాహనదారులను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కే మనోజ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



## మహాత్ములకు ఘన నివాళులు

**నక్కపల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా మండల పరిషత్ కాంప్లెక్స్ ఆవరణలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి సీతారామరాజు ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు మండలంలో మండల పరిషత్ కాంప్లెక్స్ తో పాటు నక్కపల్లి జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలలో ఆయా ప్రిన్సిపల్ కే శ్రీదేవి, శివయ్య పలువురు అధ్యాపకులు ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. భారత రాజ్యాంగ ఆవశ్యకత ను ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం తోపాటు ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ లు వివరించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచంలోకెల్లా భారత రాజ్యాంగ ము అతి పెద్ద రాజ్యాంగ మని పేర్కొన్నారు. పూర్ణ స్వరాజ్య తీర్మానానికి గుర్తుగా నవంబరు 26 న ఆమోదించబడిన రాజ్యాంగాన్ని జనవరి 26 అమలులోకి తీసుకుని రావడం జరిగిందన్నారు.భారతరాజ్యాంగ రచనకు 8 కమిటీలు ప్రధాన పాత్ర పోషించాయన్నారు. వారిలో అంబేద్కర్ ప్రధాన పాత్ర పోషించారన్నారు. అనంతరం పలువురు ప్రజా ప్రతినిధులు భారతరాజ్యాంగ ప్రవేశిక, ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేతల జయ రత్నకుమారితో పాటు మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ, సర్పంచులు శంకర్రావు, టిడిపి నాయకులు నానేపల్లి రాఘవులు, అయినంపూడి అప్పలరాజు, ఈవో పి ఆర్ డి మజ్జి శ్రీనివాసరావు, జ్యోతి, మూర్తి, నక్కపల్లి ఈవో మూర్తి తో పాటు పలువురు ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం..

**ఎలమంచిలి నవంబర్ 26 ప్రభాతవార్త:**



మండలంలోని పేట బయ్యవరం ప్రాథమిక ఉన్నత పాఠశాల, జంపపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం 75వ రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జంపపాలెం పాఠశాల ఆవరణలో భారత రాజ్యాంగంపై క్విజ్ పోటీలు, బాల కార్మిక బాల్యవివాహాలపై విద్యార్థులకు స్క్రిప్ట్ రూపంలో తెలియజేశారు. ప్రముఖ న్యాయవాదులు భీమర శెట్టి శివ సత్యనారాయణ, కూనిశెట్టి శ్రీనివాస్, పాల్గొని భారత రాజ్యాంగం న్యాయ చట్టాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. జంపపాలం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏవిహెచ్ శాస్త్రి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. పేట బయ్యవరంపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.ధనలక్ష్మి మాట్లాడుతూ 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగం ఆమోదించబడినదిని. 1956లో రాజ్యాంగం అమల్లోకి వచ్చిందన్నారు దీనిలో పొందుపరిచిన చట్టాలను అనుసరిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాలన కొనసాగిస్తున్నాయన్నారు. భారత రాజ్యాంగ సూత్రాలను విదేశీయులు కూడా అనుసరిస్తున్నారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి రాజ్యాంగాన్ని గౌరవిస్తూ విద్యార్థులచే ప్రమాణం చేయించారు. ఉపాధ్యాయులు రవీంద్ర, క్రిష్ణవేణి, మహితా రెడ్డి, సూర్య శ్రీ, విద్యార్థులు పాల్గొన్నారు

## అన్నదానానికి పోటెత్తిన భక్తులు..

**నక్కపల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త**



కార్తీక మాసం సందర్భంగా ఉపమాక శివాలయంలో ఆఖరి సోమవారం పెద్ద ఎత్తున ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి పలువురు రాజకీయ ప్రముఖులతో పాటు వేలాది మంది భక్తులు పాల్గొని ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ఎన్డిఆర్ఎఫ్ అవగాహన కార్యక్రమం

**నక్కపల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త**



ప్రకృతి విపత్తులు, ప్రమాదాల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై కెపాసిటీ బిల్డింగ్ అనే కార్యక్రమంలో భాగంగా మండలంలోని రాజయ్యపేట తుఫాన్ సెంటర్ వద్ద ఎన్డీఆర్ఎఫ్ ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రకృతి విపత్తులు, ప్రమాదాలు సంభవించినపుడు తీసుకోవలసిన జాగత్తలపై ప్రజలను అప్రమత్తం చేయుటకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జాతీయ విపత్తు స్పందన దళం(ఎన్. డి.ఆర్.ఎఫ్) 10వ బెటాలియన్ టీం కమాండరు వై.సత్య నారాయణ మంగళవారం తెలిపారు. పదవ ఎన్డిఆర్ఎఫ్ బెటాలియన్ కమాండెంట్ వివిఎన్ ప్రసన్న కుమార్లు కలసి జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు నవంబరు 11వ తేదీ నుండి 27వ తేదీ వరకు షెడ్యూలు ప్రకారం కోస్తా తీర మండలాలలో గల గ్రామాలు, పాఠశాలలు పరిశ్రమలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలి పారు. కమ్యూనిటీ అవేర్నెస్ కార్యక్రమం ద్వారా ప్రమాదాలు జరిగినపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, విపత్తు నివారణ నిర్వహణపై చేయకూడనివి, ఉరుములు, మెరుపు, దుమ్ము, వడగండ్ల వాన, కుంభ వృష్టి బలమైన గాలులు వీచునపుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ శిక్షణ శిక్షణ ద్వారా పలు ప్రయోగాలను ఇచ్చారు.ఈ మేరకు ఆర్డిఓ వివి రమణ, ఆధ్వర్యంలో తాసిల్దార్ ఆర్. నర సింహమూర్తి, ఉపతాహసిల్దార్ అన్నాజీరావు, ఆర్ఐ కన్నబాబు, వీఆర్వో కామరాజు తదితరులు పర్య వేక్షణలో ఈఎన్డిఆర్ ఎఫ్ బృందాలు పలు లోతైన విషయాలు విపత్కరమైన పరిస్థితులు జరిగినప్పుడు ఈ విధంగా వాటిని జయించవచ్చు మన చుట్టూ ఉన్న వాటిని ఏ విధంగా ఉపయోగించుకోవచ్చు అనేది ప్రయోగం ద్వారా చేస్తూ వివరించారు. ఈ మాక్ డ్రిల్ ప్రత్యేకంగా విద్యార్థులను ఆకట్టుకుంది. ఎంపిటిసి పిక్కి సత్తియ్య, సత్యారావు తదితరులు ఉన్నారు.

## భారత పౌరులందరికి రాజ్యాంగం సమాన హక్కులు కల్పించింది

**అనకాపల్లి, నవంబరు 26, ప్రభాతవార్త**



భారత రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిందని జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ తెలిపారు. భారత రాజ్యాంగం అమలులోనికివచ్చిన నవంబరు 26 తేదీని పురస్కరించుకొని మంగళవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా భారతరత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం సాధనకు, నేటి భారతదేశ రూపకల్పనకు ఎందరో మహానుభావులు తమ జీవితాలను త్యాగం చేసారని తెలిపారు. భారతదేశం అనేక మతాలు, సంస్కృతుల సమ్మేళనమని, ఇక్కడి ప్రజలు పరమత సహనం, శాంతి సౌభ్రాతృత్వాలతో జీవిస్తారన్నారు. ప్రతి వ్యక్తి స్వేచ్ఛగా బ్రతికేలా జీవించుటకు వీలుకల్పిస్తూ భారత దేశంలో రాజ్యాంగాన్ని రూపొందించి, 1949 సంవత్సరం నవంబరు 26వ తేదీన అమలులోనికి తీసు కున్నట్లు తెలిపారు. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం మూల అంశాలుగా తీసుకొని రాజ్యాంగం రూపొందిం చినట్లు తెలిపారు. జాయింటు కలెక్టరు ఎం.జాహ్నవి మాట్లాడుతూ స్వాతంత్ర్యానంతరం భారత రాజ్యాంగ నిర్మాణానికి డా.బి.ఆర్. అంబేద్కర్ అధ్యక్షతన ఏర్పడిన కమిటీ ప్రపంచంలో వివిధ దేశాలలో గల రాజ్యాంగాల న్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి, ప్రతి రాజ్యాంగంలోని మంచివిషయాలను సంగ్రహించి మనదేశానికి తగినట్లుగా రాజ్యాంగాన్ని రచించినట్లు తెలిపారు. ప్రతి వ్యక్తికి న్యాయం, సామాజిక, ఆర్థిక, రాజకీయ, సంక్షేమ ఫలాలు అందేలా రాజ్యాంగ నిర్మాణం చేసినట్లు తెలిపారు. జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి, కె.కె.ఆర్.సి.స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఎస్.వి.ఎస్. సుబ్బలక్ష్మి, కలెక్టరు కార్యాలయ పరిపాలనాధికారి బి.వి.రాణి, జిల్లా పౌర సరఫరాల అధికారి కె.వి.ఎల్.ఎన్. మూర్తి, కలెక్టరు కార్యాలయ సెక్షను సూపరింటెండెంట్లు, పాల్గొన్నారు.

## చినదొడ్డిగల్లులో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**నక్కపల్లి, నవంబరు 26, ప్రభాతవార్త**

75వ రాజ్యాంగ దినోత్సవం చినదొడ్డిగల్లు శాఖా గ్రంధాలయంలో కె.జనార్ధన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. పాఠశాల విద్యార్థుల కు రాజ్యాంగ దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేసి స్వీట్లు పంచారు.

## సమానత్వమే... రాజ్యాంగ సిద్ధాంతం



**గొలుగొండ నవంబర్ 26, ప్రభాతవార్త**

సమాజంలో అన్ని వర్గాల వారికి సమానత్వం చూపడమే రాజ్యాంగం యొక్క ముఖ్య ఉద్దేశమని ఎంఈఓ మూర్తి అన్నారు. మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో అంబే ద్కర్ విగ్రహానికి పూలమాలవేసి రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. మండలంలో అన్ని గ్రామ పంచాయతీలు, ఉన్నత,ప్రాథమిక పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా జరిపించారు. ఎంతో మంది మేధావులు రాజ్యాంగాన్ని రూపొందించి భారతదేశ భవిష్యత్తుకు బాటలు వేశారని పలువురు అన్నారు. దేశంలో వారికి సమానత్వమే రాజ్యాంగంసిద్ధాంతంగా ప్రతి ఒక్కరూ ఆచరించాలన్నారు. ఉపాధ్యాయులు, సహాయక సిబ్బంది, సర్పంచులు లోచుల సుజాత, పందిరి సత్యం నాయుడు, రఘురామచంద్రరావు, టిడిపి నాయకులు కొలగాన రామారావు, బొప్పన ప్రసాద్తో పాటు ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## ట్రాఫిక్ నిబంధనలు పేరిట సామాన్యులను ఇబ్బంది పెట్టకండి

**అనకాపల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త**



ట్రాఫిక్ నిబంధనలు పేరిట సామాన్యులను ఇబ్బంది పెట్టరాదని వివిధ ప్రజాసంఘాల నాయకులు ఈ మేరకు ట్రాఫిక్ సీఐ ని కలిసి కోరారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ పార్కింగ్ పేరుతో సామాన్యులపై కేసులు పెట్టవద్దని, వాహనాలకు పార్కింగ్ ప్లేస్ చూపించాలని అన్నారు. సెల్లార్లు లేని షాపింగ్ కాంప్లెక్సుపై చర్యలు తీసుకోవడం లేదని, షాప్ ముందు బండి పెడితే ఫోటో తీసి కేసులు పెట్టడం సరికాదని అన్నారు. ప్రజాసంఘాల నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ విల్లూరి పైడారావు, నుకాంబికా దేవస్థానం మాజీ చైర్మన్ బొడ్డేడ అప్పారావు, ప్రజాసంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు డా.చిన్ని యాదవ్, ప్రధాన కార్యదర్శి ఆళ్ల ప్రవీణ్ కుమార్, కార్య నిర్వాహక అధ్యక్షులు సుదికొండ మాణిక్యాలరావు, ఆర్యవైశ్యుల సంఘం నాయకులు బొడ్డు సోమరాజు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బొబ్బిలి గోవిందరాజు, దళిత సంఘాల జిల్లా నాయకుడు కొల్లు సత్యారావు, బ్రాహ్మణ సంఘం నాయకులు సత్యసాయిబాబా అనకాపల్లి పట్టణ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ దృష్టికి సమస్యలను తీసుకువెళ్లారు. అనకాపల్లి పట్టణంలో వాహనాలు టూ వీలర్సు పార్కింగుకు పూర్తిస్థాయిలో పార్కింగ్ ప్లేస్ చూపించాలని, అనకాపల్లి పట్టణం మెయిన్ రోడ్ లో 25 మాత్రమే పార్కింగ్ పెట్టుకోవడానికి అవకాశం ఉందని 75 వాహనాలకి ఎక్కడ పెట్టుకోవాలో తెలియని పరిస్థితి ఉందని, పోలీసు ఉన్నతాధికారులు గమనించాలని కోరారు. దీనిపై సిఐ మాట్లాడుతూ తప్పకుండా సమావేశం ఏర్పాటు చేస్తామని ట్రాఫిక్ సమస్యలు పరిష్కారానికి సూచనలు తీసుకుని వాటిని అమలు అయ్యేటట్టు చేస్తామని హామీ ఇచ్చారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పేట తుళ్ళి ఉత్సవం..



**ఎలమంచిలి నవంబర్ 26 ప్రభాతవార్త**

పట్టణములోని అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవం మంగళవారం స్వాములు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు కొత్తపేట అయ్యప్ప స్వామి ఆలయం నుంచి మెయిన్ రోడ్డు పట్టణములోని పలు వీధుల్లో పేట తుళ్ళి ఉత్సవాన్ని నిర్వహించారు. స్వాములు పేట తుళ్ళి నృత్యం చేసుకుంటూ భక్తి పరవశ్యంలో మునిగిపోయారు. స్వామియే శరణమయ్యప్ప అంటూ వీధుల్లో ఊరేగించారు. స్వాములు ఒకరిపై ఒకరు రంగులు పూసుకుని స్వామి శరణు ఘోష చెప్పుకున్నారు. మధ్యాహ్నం ఆలయంలో బిక్ష నిర్వహించారు. సాయంత్రం పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి గణేష్ స్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం పౌరులకు పవిత్ర గ్రంథం లాంటిది..

**మాకవరపాలెం నవంబర్ 26 ప్రభాతవార్త**




భారత రాజ్యాంగం దేశంలోనే ప్రతి పౌరులకు విలువైన పవిత్ర గ్రంథంలా భావించాలని అవంతి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ సి మోహన్ రావు అన్నారు. ఈ మేరకు మంగళవారం భారత రాజ్యాంగం లిఖించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అవంతి కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అవంతి ఎన్ఎస్ విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సువిశాల భారత రాజ్యాంగం రచించే ముందు వివిధ దేశాలకు చెందిన చట్టాలను పౌరుల యొక్క ప్రాథమిక హక్కులు బాధ్యతలను క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతే భారత రాజ్యాంగం రూపొందింది అన్నారు. భారత రాజ్యాంగంలోని ప్రత్యేకత పౌరులందరికీ సమన్యాయం,స్వేచ్ఛ కల్పించడమే ప్రధాన ఉద్దేశం ఉన్నారు. ఇప్పటికీ చాలా దేశాలలో రాచరిక పాలన కొనసాగుతుందని అక్కడ ప్రజలు సమానత్వం స్వేచ్ఛ లేకుండా కష్టాలు అనుభవించాల్సి వస్తుంది అన్నారు. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన నియమ నిబంధనలు పాటించవలసిన బాధ్యత ప్రతి పౌరుడుపై ఉందన్నారు. భారతీయులలో రాజ్యాంగ స్ఫూర్తిని నింపడంలో భాగంగానే భారత రాజ్యాంగ దినోత్సవానికి పిలుపునివ్వడం జరిగిందన్నారు. విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించి విజేతలకు ప్రిన్సిపాల్ మోహన్ రావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అవంతి ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ ఎన్,సి.సి వాలంటీర్లు విద్యార్థులు అవంతి సిబ్బందిలతో కలిసి భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు.

## మాజీ ఎమ్మెల్యే గణేష్ వేగంగా కోలు కోవాలి

**మాకవరపాలెం నవంబర్ 26 ప్రభాతవార్త**



నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ను మాకవరపాలెం వైసీపీ నాయకులు కలిసి పరామర్శించారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాదులోని ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న గణేష్ ను మండల నాయకులు కలిశారు. మాజీ ఎమ్మెల్యే గణేష్ మోకాలు నొప్పితో బాధపడుతూ హైదరాబాదులో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేరారు. రోబో టెక్ విధానంలో మోకాళ్ళకు హైదరాబాద్ వైద్యులు శస్త్ర చికిత్స నిర్వహించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పెట్ల ఉమాశంకర్ గణేష్ ను మాకవరపాలెం వైఎస్ఆర్సిపి నాయకులు కలిశారు. వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ ఆపరేషన్ విజయవంతంగా జరిగిందని త్వరలో ఆయన పూర్తిస్థాయిలో కోలుకుంటారని తెలిపారు. గణేష్ ని కలిసిన వారిలో వైయస్సార్సిపి మండల శాఖ అధ్యక్షులు రుత్తల శ్రీనివాస్ పెట్ల భద్రాచలం రుత్తల సర్వం చిటికెల వెంకటరమణ రుత్తల రాజు తదితరులుఉన్నారు.

## కార్తీక మాసంలో చేసే దీపారాధన యోగ సాధనకు గుర్తు

**చోడవరం, నవంబర్ 26, ప్రభాతవార్త**



కార్తీకమాసంను పురస్కరించుకుని త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక విజయ రాంపురం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మంగళ వారం అనకాపల్లి జిల్లా చోడవరం ఆర్టీసి కంప్లెక్, వినాయక గుడి ప్రాంతాలలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం ఇంటింటికీ నిర్వహించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కార్తీక మాసంలో దీపాలు, వెలిగించడం అందులోని జ్ఞానం ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి అన్నారు.సోమవారం అనేది ఆత్మ జ్ఞానంకు గుర్తు అని మంగళవారం మోక్షం కు గుర్తు అని తెలుసుకోవడం మంచిదన్నారు. దీపం వివరణ: ప్రమిద మనిషి శరీరం మట్టితో సమానం అని మట్టి ప్రమిదలను వాడే వారు..రెండు వత్తులు.. జీవాత్మ ఆత్మల కలయికకు గుర్తు వత్తులు వెలిగించే నిప్పు గురువు ఇచ్చే జ్ఞానాగ్నికి గుర్తు.. నూనె: మనిషి జీవితంకు,జన్మకు కారణమైన కర్మ ను ఇక్కడ నూనెగా భావించాలన్నారు. దీపం వెలుగుట : గురువు ఇచ్చిన జ్ఞానాగ్ని ఆరిపోకుండా వెలిగేలా ఉండాలి అంటే జీవుడు ఆత్మతో యోగం అవ్వాలి... అందుకే రెండు వత్తులను పెన వేసి ఉంచుతారన్నారు. రెండు వత్తులు కాలిపోవుట ప్రమిదలో నూనె అయిపోయి రెండు వత్తులు కాలి పోయినప్పుడు మట్టి ప్రమిదలను పారవేయ్యాలటే మనిషికి కర్మ అయిపోతే చనిపోతాడు.అలాగే యోగ సాధన వలన యోగాగ్నిలో కర్మ కాలిపోతే జీవాత్మ మోక్షం పొందును మనిషి తలలో కర్మ అనే నూనె అయిపోతే ఇక జీవుడు ఆ శరీరం విడిచి పెట్టవలసిందే.. విడిచి పెట్టాలి. అపుడు ఆ దేహంలో ఇక జీవం లేదు అని మట్టి ప్రమిద లను మట్టిలో కలిపివేసేవారని తెలిపారు.త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞానవేదిక విజయరాంపురం కమిటీ అధ్యక్షుడు, సభ్యులు కే.త్రినాధరావు, వి.భవాని, బి.అంకమ్మ, కే.లక్ష్మి, కే.సత్యం, శ్యామ్, కుసుమలు పాల్గొన్నారు.

## ఘనంగా పసుపు కుంకుమల పండగ



పాడేరు,నవంబర్26, ప్రభాతవార్త:

పాడేరు జూనియర్ కళాశాల మైదానం సమీపంలో ఏర్పాటు చేసిన గౌరీ పరమేశ్వరుల మండపం వద్ద ఘనంగా అమ్మవారి పసుపు కుంకుమలు భక్తులకు ప్రసాదంగా ఇచ్చారు. గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పాడేరు మేజర్ పంచాయతీ ప్రెసిడెంట్ కొట్టగుల్లి ఉషారాణి ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో పాడేరు నలుమూలల నుండి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని గౌరీ పరమేశ్వరుల కు అభిషేకం చేసిన పసుపు కుంకములు, గాజులు, తాంబూలంతో ప్రసాదంగా పొందారు. అదేవిధంగా ఈనెల 27వ తేదీన బుధవారం భారీ అన్నసంతర్పణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈ కార్యక్రమం కి భక్తులందరూ హాజరు కావాల్సిందిగా గౌరీ సేవా సంస్థ సభ్యులు కొణతాల సతీష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు, వర్తన పిన్నయ్య దొర, బొడ్డేటి వరలక్ష్మి, అధిక సంఖ్యలో గౌరీ సేవా సంఘం సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## గిరిజన గురుకుల ఔట్సోర్సింగ్ టీచర్స్ సమస్యలు పరిష్కరించాలి

పాడేరు,నవంబర్26, ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన గురుకుల ఔట్సోర్సింగ్ టీచర్స్ రాష్ట్ర నాయకత్వం యొక్క పిలుపుమేరకు ఈనెల 16 వ తేదీ నుంచి పాడేరు ఐటీడీఏ వద్ద శాంతియుత నిరసన కార్యక్రమం లో పాల్గొంతున్నారు. ఈ కార్యక్రమము రాష్ట్రంలోని ఉన్నటువంటి అన్ని ఐటీడీఏల ముందు ఈ రోజు నుండి నిరసన నిర్వహిస్తున్నారు. గిరిజన గురుకులాల్లో పనిచేస్తున్నటువంటి 1633 మంది అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయులను తక్షణమే మినిమం టైమ్స్ స్కేల్ అమలు చేసి 2022 పిఆర్సి ప్రకారం జీతాలు పెంచాలని రాష్ట్ర అధ్యక్షులు కాత్రవత్ లక్ష్మీ నాయక్ పిలుపుమేరకు, జిల్లా అధ్యక్షులు లోచల కొండబాబు ఆధ్వర్యంలోనూ రాష్ట్ర నాయకులు రామకృష్ణ ఆధ్వర్యంలోనూ ఈ కార్యక్రమము ఈరోజు పాడేరు ఐటిడిఏ ముందు జరుగుతుంది. గత ఐదు నెలల కిందట గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఉద్యోగ భద్రత మరియు జీతాలు పెంచుతామని హామీ ఇవ్వడం వల్ల విజయవాడ వద్ద తలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని నిర్వహింప చేసుకున్నాము అయితే ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల మేము ఈ కార్యక్రమానికి పాల్గొంటున్నామని తెలియజేస్తున్నాను, మా ప్రధానమైనటువంటి డిమాండ్లు పరిష్కారం అయ్యేంతవరకు ఈ నిరసన కార్యక్రమము కొనసాగుతుందని ఇందుమూలంగా తెలియజేస్తున్నాను. మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాస నాయుడు మంగళవారం దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కిముడు దేముల్లనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతు కార్మిక సంఘాలు నిరసన

పాడేరు,నవంబర్26, ప్రభాతవార్త



దేశవ్యాప్తంగా రైతు కార్మిక సంఘాలు సంయుక్తంగా కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనకి పిలుపునిచ్చాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కలెక్టర్ ఆఫీస్ వద్ద రైతు కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు, ఏ ఐ టి యు సి రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ, ఆదివాసి కాఫీ రైతు సంఘం జాతీయ నాయకులు జి.చినబాబు మాట్లాడుతూ కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం మూడోసారి ముచ్చటగా అధికారం చేపట్టిన కార్మికుల పట్ల రైతులు పట్ల పాత విధానాలే అవలంబిస్తూ కార్మికులకు రైతులకు తీవ్రమైన ద్రోహం చేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటీకరణ, రైతులకు గిట్టుబాటు ధర వంటి అంశాలు తీవ్రంగా పట్టిపీడిస్తున్నాయని అన్నారు గిరిజన ప్రాంతంలో కాఫీ రైతులు పండిస్తున్న పంటలకు సరైన గిట్టుబాటు ధర ఇవ్వడం లేదని బకాయి పడ్డ ప్రోత్సాహం నిధులు కోట్ల రూపాయలు బకాయిలు పెడుతున్నారని తెలిపారు ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్న స్కీం వర్కర్ల అందరిని రెగ్యులర్ చేయాలని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఐ టి డి ఏ పనిచేస్తున్న డైలీ వేజ్ కార్మికులకు కలెక్టర్ గెజిట్ జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని. కేంద్రం ప్రకటించిన కనీస వేతన చట్ట ప్రకారం 26000 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ హాస్టల్స్ లోను, గురుకులాల్లో పనిచేస్తున్న టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కూడా కార్మికులు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడం విఫలం అవుతుందని తెలిపారు గ్రామ వార్డు వాలంటీర్లకు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు గిరిజన ప్రాంతంలో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆసాలుగా మార్చి పదివేలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు అంతకుముందు ఐటిడిఏ కార్యాలయం నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు అనంతరం జిల్లా కలెక్టర్ వారికి డిమాండ్స్ తో కూడిన వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి కాఫీ రైతు సంఘం రాష్ట్ర నాయకులు పి.లక్కు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సుందర్రావు, గ్రామ వాలంటీర్లు యూనియన్ నాయకులు సురేష్, ఏఐటియుసి జిల్లా కన్వీనర్ అమర్, రాజబాబు, ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు అన్నపూర్ణ, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ యూనియన్ నాయకులు దాసమ్మ, పద్మ, సరస్వతి, భవాని తదితరులు పాల్గొన్నారు.

## డుంబ్రిగూడలో క్షీణిస్తున్న పారిశుధ్యం..

డుంబిరిగుడ ,నవంబర్ 26, ప్రభాతవార్త



అ ల్లూరి సీతారామరాజు జిల్లా డుంబిరి గూడ మండల కేంద్రంలో పారిశుద్ధం రోజురోజుకు క్షీణిస్తూ ప్రజలను ఆందోళనకు గురిచేస్తుంది. అల్లూరు జిల్లాలో ప్రఖ్యాతగాంచిన డుం భయాన్ బురుగూడ మండల కేంద్రంలో ఎక్కడికక్కడ కాలువలలో చెత్త చెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతూ డుంబురుగూడా వాసులను భయాందోళనకు గురిచేస్తుంది. డెంగ్యూ మలేరియా ఇతర ప్రాణాంతక వ్యాధులు ప్రబల తోయోనన్న భయాందోళనలతో స్థానికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవనం సాగిస్తున్నారు. మండల కేంద్రం అయినప్పటికీ అధికారులు అపరిశుద్ధం పై ఎందుకు దృష్టి సారించలేదు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అమాయక గిరిజన ప్రాణాలు ప్రభుత్వ పాలకులకు అధికారులకు చులకన అంటూ గిరిజనులు వ్యంగ్రస్త్రాలు సంధిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో డుంబురిగూడ మండల కేంద్రం సర్వముకో అభివృద్ధిగా పరుగులు పెడుతుందని ఆశించిన గిరిజనానికి నిరాశ నిస్పృహలే ఎదురవుతున్నాయి. ప్రభుత్వ పాలకులు డుంబురు కూడా పారిశుధ్యం పై ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు కూడా ఈ ప్రాంతంలో వెల్లవచ్చుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి డుంబురగూడలో క్షీణిస్తున్న పారిశుధ్యన్నే మెరుగుపరిచి ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండేలా చర్యలు తీసుకోవాలని డుంబురిగూడ గిరిజనులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## దేశానికి దశా దిశా చూపిన ప్రపంచ నేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

అరకులోయ, నవంబర్ 26, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం డివిజన్ స్థాయి జిసిసి సమావేశం జరిగింది. ముందుగా డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిసిసి చైర్మన్ మాజీ మంత్రివర్యులు కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ నూతన సమాజానికి జాతి పునర్జీవనానికి భారత రాజ్యాంగ పీఠిక పునాది లాంటిదని, 1949 నవంబర్ 26 మన రాజ్యాంగం తుది రూపు దిద్దుకొని అమలుకి సిద్ధమైందని, 1956 జనవరి 26 నుండి పూర్తిస్థాయిలో భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందన్నారు. గొప్ప ప్రజాస్వామ్యం దేశం భారత దేశం అని భిన్నత్వంలో అక్కత్వం కలిగిన దేశం భారతదేశం అని, దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల వారికీ అనేక రిజర్వేషన్ కల్పించిన ఘనత డా.బాబా సాహెబ్ అంబేద్కర్ ది అన్నారు. రాజ్యాం గంలో ఉన్న హక్కులు, చట్టాలు అమలుకు ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని అన్నారు. జీసీసీ అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ జీసీసీ బలోపేతానికి ప్రతి ఒకలు కృషి చెయ్యాలని, కాఫీ కొనుగోలు 1500 నుండి 2000 మెట్రిక్ టన్నులు కొనే లక్ష్యంగా పని చెయ్యాలని, జీసీసీ ద్వారా కాఫీ రైతులు లాభదాయకంగా ఉండాలని, జీసీసీ పై రైతుల్లో నమ్మకం కలిగించాలన్నారు. జీసీసీ నీ నిలబెట్టే విదంగా ఉద్యోగుల పనితిరు ఉండాలని వ్యక్తి కంటే జీసీసీ వ్యవస్థే ముఖ్యం అని, జీసీసీనీ ప్రక్షాళన చేస్తానని, ప్రక్షాళన చేసినప్పుడే నూతన మార్పులు జరుగుతాయాని, జీసీసీ పెట్రోల్ బంకులు నష్టాల్లో లేకుండా చూడాలని, గ్యాస్ కనక్షన్లు పెంచాలని చెప్పారు. జీసీసీ సంస్థ అన్ని సంస్థ లు కన్నా మెరుగ్గా ఉండేలాగా అందరు కృషి చెయ్యాలని జీసీసీ చైర్మన్ అన్నారు. జనరల్ మేనేజర్ ( కాఫీ ) ఎం.వి.వి.ఎస్. ఉమాదేవి, కాఫీ మేనేజర్ టి. శ్రీనివాస్ రావు. విశ్వనాధ్ ఏ. కాఫి జీసీసీ, జీసీసీ పాడేరు డి ఎం దూప్ప సింహాచలం, చింతపల్లి డి ఏం దేవరాజు,మేనేజర్స్, డీలర్స్ పాల్గొన్నారు.

## పాడేరులో 75వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం

పాడేరు,నవంబర్26, ప్రభాతవార్త



75వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా పాడేరు పట్టణంలో పాత బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల దండలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు, పాడేరు మాజీ శాసన సభ్యురాలు కొట్టగుల్లి బాగ్యలక్ష్మి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వై సి పి మండల పార్టీ అధ్యక్షులు సీధరి రాంబాబు, వైస్ ఎంపీపీ కుంతూరు కనకలమ్మ,జిల్లా ప్రధాన కార్యదర్శి సీదరి మంగ్లాన్న దొరా, జి.మాడుగుల మండల అధ్యక్షులు నూర్మని మత్యకొండం నాయుడు,ఎస్టీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిల్లు కోటి బాబు, ఎంపిటిసి సభ్యులు గిడ్డి విజయలక్ష్మి, లకే రామకృష్ణ పాత్రుడు, దూసూరు సన్యాసిరావు, సర్పంచులు: నీలకంఠం సోమేలి లక్ష్మణరావు, మాజీ సర్పంచులు, మినుముల కన్నపాత్రుడు, పాంగి నాగరాజ, బొంజు బాబు,మరియు పార్టీ నాయకులు లకే, రత్న బాయ్, బూర మహేష్, ఊర్వశి రాణి, చిట్టిబాబు, జి మాడుగుల, నాయకులు చిట్టిబాబు సాగిన లక్ష్మణ్ పడాల్ కార్యకర్తలు పాల్గొన్నారు,

## జాతీయ స్థాయి క్రీడాకారుడు లోహిత్‌ని అభినందించిన జిల్లా కలెక్టర్

డుంబ్రిగుడ, రూరల్, నవంబర్ 26ప్రభాతవార్త



ఇటీవల రాజమండ్రి, గుంటూరు లో జరిగిన జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో బంగారు పతకం సాధించిన శెట్టి లోహిత్ ను మంగళవారం అల్లూరి సీతా రామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌ను కలిశారు. క్రీడాకారుని అభినందించి డిసెంబర్ నెలలో (ఒడిస్సా) భువనేశ్వర్ లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో వెళ్లేందుకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి క్రీడారంగంలో ప్రోత్సహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని కలెక్టర్ అన్నారు. చదువుతోపాటు క్రీడారంగంలో మంచి నైపుణ్యత సాధించి దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ నెల విశాఖ పట్నం ఆంధ్ర యూనివర్సిటీ అంతర్ కళాశాల అథ్లెటిక్స్ పోటీల్లో బంగారు పతకం సాధించాడు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తెడబరికి సురేష్ కుమార్, కుటుంబ సభ్యులు రవి, సంజీవ్ పాల్గొన్నారు.

## రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం

రాజవొమ్మంగి, నవంబరు 26, ప్రభాతవార్త



సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికొన్నత ఆశ్రమ పాఠశాలలో మంగళవారం హెచ్. యం. సుబ్రమణ్యేశ్వరి అధ్యక్షతన భారత రాజ్యాంగ దినోత్సవ కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థి నులు ఎన్నికల్లో బ్యాలెట్ వినియోగం, అసంబ్లీ నిర్వహణ, ట్రాఫిక్ సిగ్నల్ నిబంధనలు వివిధ ప్రదర్శనలను ఎంపీడీఓ ఎల్ యాదగిరేశ్వరావు, యం.ఇ.ఓ కె.వి.వి. సత్యనారాయణ దొర పరిశీలించి విద్యార్థినులను అభినందించారు. ఈకార్యక్రమంలో పి.సుబ్రమణ్యేశ్వరి, సి.ఆర్పీ సతీష్, వి.లక్ష్మీ బాయి, కె.ఆర్.శాంతిపాప, యం.సత్యవతి, డి.స్రవంతి, కె.గౌతమీదేవి, కె. నూకరాజు, పి.రాజ్యలక్ష్మి, బి.ఫ్లారెన్స్ మణి, కె.వరలక్ష్మి, బి.రాణి విక్టోరియా, కె.భవాని, సి.హెచ్. లావణ్య, విద్యార్థినులు పాల్గొన్నారు. బోర్నగూడెం గిరిజన సంక్షేమ ఆశ్రమ హైస్కూల్ నందు భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. అంబేద్కర్ చిత్ర పటానికి ప్రధానో పాధ్యా యులు ఎస్.రమేష్‌బాబు పూలమాలలతో గౌరవించడం జరిగింది. భారత రాజ్యాంగం దినోత్సవం సందర్బంగా విద్యార్థులకు వ్యాస రచన. డ్రాయింగ్. వకృత్వ పోటీలను నిర్వహించారు. ఉపాధ్యాయులు బొడారపు. కృష్ణ. దుంప వరప్రసాద్, కోటేశ్వరరావు. గంగన్న దొర. విజయబాబు. పి.డి.ధర్మరాజు. రాజుబాబు మిగిలిన ఉపాధ్యాయులు. విద్యార్థులు పాల్గొన్నారు. దూసరపాము ఎంపిపి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో యంపీపీఓ ఎల్.యాదగిరేశ్వరరావు, ఏ.పి.ఓ సురేష్ కుమార్, ఏ.పి.యం. రామాంజనేయులు, సిఆర్పీ డి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. దూసరపాము ఎంపిపి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో యంపీపీఓ ఎల్. యాదగిరేశ్వరరావు, ఏ. పి.ఓ సురేష్ కుమార్, ఏ.పి.యం. రామాంజనేయులు, సిఆర్పీ డి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం

చింతపల్లి నవంబర్ 26, ప్రభాతవార్త:



చింతపల్లి మండలం, మండల పరిషత్ ఆవరణలో ఉన్న డాక్టర్. బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి స్థానిక ఎంపీడీవో యుఎస్ వి శ్రీనివాసరావు 75వ భారత రాజ్యాంగ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం మనకు అనేక హక్కులు కల్పించిందన్నారు. నేడు మనం అనుభవిస్తున్న ఫలాలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పుణ్యమే అని ఆయన కొనియాడారు. అలాగే విద్యార్థిని విద్యార్థులతో ప్రమాణం చేయించారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని కట్టుబడి ఉండాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. 1949 వ సంవత్సరం నవంబర్ 26వ తేదీ న భారత రాజ్యాంగం ఆమోదం పొందిందని నేటికీ 75 సంవత్సరాలు 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంది అని ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో రవీంద్ర, పి. ఆర్. ఏ ఈ ఈ బాలకిషోర్, వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు, శ్రీనిధి, చింతపల్లి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు రీమల ఆనందరావు, టిడిపి నాయకుడు ఉత్తర సతీష్ (అర్జున్), టిడిపి మండల సెక్రెటరీ లక్ష్మణ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిన్న, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## డొంకరాయిలో భారత రాజ్యాంగ దినోత్సవం

మోతుగూడెం నవంబరు 26 ప్రభతవార్త



అల్లూరి జిల్లా డొంకరాయి గ్రామ సచివాలయంలో గ్రామ సర్పంచ్ కుమారి వేమ సంధ్యారాణి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా స్థానిక ఎం.పి.టి.సి. కరకా.వెంకటరమణ వై.రామవరం ఈఓ.పి.ఆర్డి డి.శివకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో పౌరలందరికి కుల, మత, ప్రాంత, పేద, ధనిక బేధాలు లేకుండా సమాన న్యాయం కల్పించే హక్కును రాజ్యాంగం ప్రసాదించిదని ఈ 75 వసంతాల కాలంలో ఈ రాజ్యాంగాన్ని మారుతున్న కాలానికి అనుకూలంగా సవరణలు చేసుకుంటూ ప్రభుత్వాలు ముందుకు వెళుతున్నాయని, మన ప్రధాన మంత్రి నరేంద్రమోదీ గారు, మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఆలోచనలు ప్రకారం 2047 నాటికి వంద సంత్సరాల స్వతంత్ర భారతదేశం లో సమ సమాజం నిర్మించే విధంగా ప్రతిఒక్కరూ ముందుకు సాగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ రాజ్యాంగ దినోత్సవం

చింతపల్లి నవంబర్ 26, ప్రభాతవార్త:



చింతపల్లిలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం మరియు సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ లో 75వ జాతీయ రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఏ డి ఆర్ పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ డాక్టర్. ఆళ్ల అప్పల స్వామి మాట్లాడుతూ భారత రాజ్యాంగం యొక్క ముసాయిదా సమయంలో పాల్గొన్న కమిటీ సభ్యుల గురించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కేయం మున్షి గోవింద వల్లభ పంత్ వంటి ప్రముఖులు చేసిన సేవలు గూర్చి కొనియాడారు. దేశంలోని న్యాయవ్యవస్థను ఉపయోగించి తమ హక్కులు మరియు విధులను నిర్వర్తించడంలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బియ్యపురెడ్డి, డాక్టర్ బాల హుస్సేన్ రెడ్డి, డాక్టర్ జో గారావు, సందీప్ నాయక్ డాక్టర్ వెంకటేష్ బాబు బోధన సిబ్బంది మరియు బోధినేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.




## అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలుకు ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలి

పాడేరు,నవంబర్26, ప్రభాతవార్త:



అల్లూరి జిల్లా కిడారి క్యాంప్ కార్యాలయంలో మంగళవారం అంబేద్కర్ దేశం కోసం రాజ్యాంగం రాసి భారతదేశనికి అంకితం చేసిన రోజు పురస్కరించుకొని పాంగి పాండురంగ స్వామి ఆధ్వర్యంలో కిడారి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంనీ ఉద్దేశించి దారేల సర్పంచ్ పాండురంగస్వామి మాట్లాడుతూ డా బి ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలకు సామజికంగా ఆర్థికంగా, మతపరంగా అన్ని విధాలా సమాన హక్కులు ఉండాలని చెప్పి రాజ్యాంగని ఎన్నో దేశాలు తిరిగి ముఖ్యమైన సూచికలను కృడికరించి మన భారతదేశం గర్వించదగ్గ రాజ్యాంగని దేశాన్ని అందించిన వ్యక్తి బి ఆర్ అంబేద్కర్ అని అన్నారు. అలానే నూతన సమాజాన్ని, జాతి పునర్జీవనానికి, భారత రాజ్యాంగ ఫిటిక పునాది అన్నారు మన వక్తిగత, సామజిక ఆలోచనల ద్వారా స్వేచ్ఛ, సమానత్వం, సోదరాభవం న్యాయం కలిగి ఉంటేనే ప్రజాస్వామ్యం అన్నారు మనం ఈ రోజు స్వేచ్ఛగా జీవిస్తూ అన్ని హక్కులు పొందగలుగుతున్నాము అంటే అది అంబెద్కర్ గారి ఆలోచన విధానమే అని గర్వాంగా చెప్తున్నా అని అన్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు అచ్చిబాబు, జగదీష్,దయరావు,సాగర్,సతీష్, మురళి,సతీష్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తజన సందోహంతో శివలింగ ప్రతిష్ట

రాజవొమ్మంగి, నవంబరు 26, ప్రభాతవార్త



రాజవొమ్మంగి సాయిబాబా ఆలయంలో మంగళవారం శివలింగ ప్రతిష్ఠ కార్యక్రమం భక్తజన సందోహంలో వేదమంత్రాలు మధ్య సాగింది. విశాఖపట్నం భీమిలి సమీప సద్గురు సేవా శ్రమం సాయిరాం స్వామీజీ శివలింగాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేదపండితులు భమిడిపాటి జ్యోతి స్వరూప్ శర్మ దంపతులతో విగ్నేశ్వరుని పూజ, పుణ్యాహవచనం, జలాది వాసం, క్షీరాధివాసం, అగ్నిహోమం, రుద్రహోమం, నవగ్రహ హోమం, శ్రీ సూక్తి హోమం, అష్టోత్తర పూజలు, విగ్రహ ప్రతిష్ఠ, నీరాజన మంత్రపుష్పముతో పూజలు ముగిశాయి. శివలింగానికి బిల్వార్చన, పూలు, మహానైవేద్యంతో స్వామికి పూజలు చేయడం జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా సాయిరాం స్వామీజీ మాట్లాడుతూ మన్యంలో 830 విగ్రహాలను ఇవ్వడం జరిగిందన్నారు. 1000 విగ్రహాలు లక్ష్యమన్నారు. ఆంజనేయ స్వామి 600 విగ్రహాలను ఇచ్చామని తెలిపారు. ఇటీవల రింతాడ, తాజంగి గ్రామాల్లో పార్వతీ పరమేశ్వరులు విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ తుపాటి వీర్రాజు, కాకర్లపూడి సీతారామరాజు, మాడా వెంకటేశ్వరరావు, భక్తులు, గుప్త, పాల్గొన్నారు.

## వనాలు మానవాళితో విడతీయని బంధం

రాజవొమ్మంగి, నవంబరు 26, ప్రభాతవార్త



మానవునికి నిత్యం వెలకట్టలేని ప్రాణవాయువుని అందించే వనాలతో బంధం విడదీయలేని బంధమని జడ్డంగి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాల ప్రదానోపాధ్యా యురాలు వారాతి శైలజ గిరిజన విద్యార్థినులకు వివరించారు. 25 తేదీన పర్యాటక ప్రాంతమైన జడ్డంగి శ్రీశ్రీశ్రీ బ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి ఆలయం వద్ద కార్తీక వనభోజనాల కార్యక్రమం జరిగింది. ప్రకృతి, జలపాతాలను చూస్తూ విద్యార్థి నులు, ఉపాధ్యాయులు ఆస్వాదించారు. సాంస్కృతిక నృత్యాలుతో విహార కార్యక్రమం ఉల్లాసంగా సాగింది. విందు అనంతరం తిరిగి ఆశ్రమోన్నత పాఠశాలకు చేరుకొన్నారు. ఈకార్యక్రమంలో యం.ఇ. ఓ.లు కె.వి.వి.సత్యనారాయణదొర, టి.సూరయ్యరెడ్డి, సిఆర్పీసి హెచ్. సతీష్, హెచ్.యం శైలజ, వార్డెన్ సత్యనారాయణమ్మ, ఉపాధ్యాయులు శ్రీదేవి, సత్యవతి, వెంకటరత్నం, నూకరత్నం, హైమా గంగారత్నం, పద్మ, వినయ, సత్యనారాయణ రెడ్డి,జిల్లాపరిషత్ హెచ్.యం.రాజు, ఉపాధ్యాయులు, 167 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.

## కాయకల్పలో చింతూరు సిహెచ్‌సి రాష్ట్రంలోనే నెం.1

చింతూరు నవంబర్ 26 ప్రభాతవార్త




చింతూరు సామాజిక ఆరోగ్య కేంద్రం సౌకర్యాలలో, కయాకల్ప్ కార్యక్రమం అమలు (2023-24) , గోల్ సూచనలు పాటించి రాష్ట్రంలో మొదటి స్థానం సాధించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2023 -24 ఆర్థిక సంవత్సరానికి కాయకల్ప్ కార్యక్రమాన్ని అమలు చేసింది. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం అన్ని ప్రభుత్వ ఆరోగ్య సౌకర్యాలలో దిబీది చింతూరు ముందుంది. ఈ కార్యక్రమం నిర్వహించిన ఖిఆయుష్మాన్ భారత్, గున్వత్ స్వాస్థ లో రాష్ట్ర స్థాయి లో మార్గదర్శకాలను అనుసరించి చింతూరు ప్రభుత్వ ఆసుపత్రి పనిచేస్తుంది. వాటిలో ప్రజారోగ్య సంరక్షణ సౌకర్యాలలో పరిశుభ్రత, మరియు సంక్రమణ నియంత్రణ పద్ధతులను ప్రోత్సహించడం. పరిశుభ్రత మరియు ఇన్ఫెక్షన్ నియంత్రణ యొక్క ప్రామాణిక ప్రోటోకాల్‌లకు కట్టుబడి ఉండటంలో ఆదర్శప్రాయమైన పనితీరును చూపించే అటువంటి పబ్లిక్ హెల్త్‌కేర్ సౌకర్యాలను ప్రోత్సహించడం మరియు గుర్తించడం,పరిశుభ్రత, మరియు పారిశుద్ధ్యానికి సంబంధించిన పనితీరుపై కొనసాగుతున్న అంచనా మరియు తోటివారి సమీక్ష సంస్క ృతిని పెంపొందించడం. సానుకూల ఆరోగ్య ఫలితాలతో ముడిపడి ఉన్న ప్రజారోగ్య సౌకర్యాలలో మెరుగైన పరిశుభ్రతకు సంబంధించిన స్థిరమైన పద్ధతులను రూపొందించడం మరియు భాగస్వామ్యం చేయడం. ఖిమేరా అస్పతాల్‌ఖి (క్లయింట్ యొక్క సంతృప్తి) కింద పనితీరును మరియు కాయకల్ప్ పథకం కింద పర్యావరణ అనుకూలమైన ఆసుపత్రులను అనుసంధానించడానికి. కాయకకల్ప మార్గదర్శకాలు ప్రకారం దిబీది చింతూరు ఆసుపత్రి మొదటి స్థానం ఉందని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జాబితాలో నెంబర్ 1 గా నిలిచింది. మూడు స్థాయిల మూల్యాంకనాలను నిర్వహిస్తోంది, అవి ఇంటర్నల్, పీర్ మరియు ఎక్స్‌టర్నల్ అసెస్మెంట్ ద్వారా ఖరారు చేశారు అందులో సామాజిక అరోగ్య కేంద్రం రాష్ట్రంలోనే మొదటి స్థానం సాధించింది అని సూపరింటెండెంట్ డాక్టర్ ఎంవీ కోటిరెడ్డి తెలిపారు. మొదటి స్థానం సాధించడానికి ప్రాజెక్టు ఆఫీసర్ , ఐటీడీఏ చింతూరు వారి సహకారం , దీదిబీఖీ ఆధ్వర్యం లో ద్వీ దీలీబీవీ పర్యవేక్షణలో మరియు క్వాలిటీ కన్సల్టెంట్ దీ . రాకేష్ సూచనలతో సాధించడం జరిగిందిని,కావున వారందరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్లు సూపర్డెంట్ కోటి రెడ్డి తెలిపారు.

## ఐసిడిఎస్ సూపర్వైజర్ పర్సంటేజీ తీసుకోవడం అవాస్తవం

### చింతూరు సిడిపిఓ విజయ గౌరీ వివరణ

చింతూరు నవంబర్ 26 ప్రభాతవార్త

చింతూరు ఐసిడిఎస్ పరిధిలో పనిచేస్తున్న ఒక సూపర్వైజర్, అంగన్వాడీలకు చెల్లించే బిల్లుల్లో పర్సంటేజీలు అడిగినట్టు వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టగా, అది అవాస్తవంగా తేలిందని చింతూరు సిడిపిఓ విజయ గౌరీ ఒక ప్రకటనలో తెలిపారు. బిల్స్ నకు సంబంధించి ఎటువంటి పర్సెంటేజ్ లు అడగటం లేద ని ,వాస్తవానికి అంగన్వాడీ కేంద్రములలో అంగన్వాడీ కార్యకర్తలు నమోదు చేసే నీదిళి రిజిస్టర్ ను పరిశీలన చేసి ఆ నెలలో ఎంత మంది పిల్లలకు వండి పెట్టారో వారి యొక్క వివరముల సంఖ్యను మాత్రమే ఆఫీసు నకు తెలియజేస్తాము అని,మొత్తం బిల్స్ నకు సంబంధించిన సొమ్ము ఎంతో కూడా తనకు తెలియదు అని పత్రిక లో ప్రచురితమైన వార్త అవాస్తవమని, అంగన్వాడీ కేంద్రములకు చెల్లించే ప్రతి యొక్క బిల్లు అద్దేలు, కూరగాయలు, కట్టేలు, సీబీ ఈవెంట్స్,మొదలగునవి నేరుగా అంగన్వాడీ కార్యకర్త యొక్క సొంత బ్యాంకు ఖాతా నందు మాత్రమే జమచేయటం జరుగుతుంది ఈ బిల్స్ చేసే విషయములో ఎటువంటి పర్సెంటేజ్ లు చెల్లించమని ఏఒక్క అంగన్వాడీ కార్యకర్తకు చెప్పి యుండలేదు ఇదే విషయము పై సంబంధిత అంగన్వాడీ కార్యకర్తలను విచారణ చేయగా బిల్స్ నకు సంబంధించి ఎటువంటి పర్సెంటేజెస్ ను సూపర్వైజర్ అడ గలెదని అని తెలియజేసినట్టు సిడిపిఓ పేర్కొన్నారు. సూపర్వైజర్ పైన వచ్చిన ఆరోపణ అసత్యమని, విచారణ చేసి పై అధికారులకు నివేదిక సమర్పించటం జరిగినట్టు ఆమె తెలిపారు

## ఇఫ్కో ఎండీ డాక్టర్ అవస్థికి ఐసీఏ రోచ్‌డేల్ పయనీర్స్ అవార్డు

ఆరిలోవ, నవంబర్ 26, ప్రభాతవార్త

ఇంటర్నేషనల్ అలయన్స్ యొక్క 2024 రోచ్‌డేల్ పయనీర్స్ అవార్డును ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్ కో ఆపరేటివ్ మేనేజింగ్ డైరెక్టర్ అవస్థికి అందించారు. 2001 అవార్డు గ్రహీత అయిన డాక్టర్ వర్గీస్ కురియన్ తర్వాత ఈ అవార్డును అందుకున్న రెండవ భారతీయ పౌరుడు డాక్టర్ అవస్థి. ఈ మేరకు న్యూ ఢిల్లీలో జరిగిన ఐసీఏ గ్లోబల్ కాన్ఫరెన్స్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఐసీఏ అధ్యక్షులు ఏరియల్ గ్వార్కో డాక్టర్ అవస్థికి ఈ అవార్డును ప్రధానం చేశారు. ఇఫ్కో లిమిటెడ్ అంతర్జాతీయ సహకార కూటమి, కేంద్ర సహకార మంత్రిత్వశాఖ భాగస్వామ్యంతో ఐసీఏ జనరల్ అసెంబ్లీ, గ్లోబల్ కో ఆపరేటివ్ కాన్ఫరెన్స్ 2024ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం నవంబర్ 30న ముగుస్తుంది. ఈ సందర్భంగా డాక్టర్ అవస్థి మాట్లాడుతూ ప్రపంచ వేదికపై సహకార ఉద్యమాన్ని అభివృద్ధి చేసే వారి దృష్టిని ముందుకు తీసుకెళ్లడానికి మేము అంకితభావంతో ఉన్నామన్నారు. ఈ గుర్తింపు కోసం అంతర్జాతీయ సహకార కూటమికి ప్రపంచ సహకార సోదరత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆరిలోవలో మాలల గర్జన పోస్టర్ ఆవిష్కరణ

ఆరిలోవ, నవంబర్ 26, ప్రభాతవార్త



ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా డిసెంబర్ 8న జరగబోయే మాలల గర్జన సభను విజయవంతం చేయాలని మంగళవారం స్థానిక 13వ వార్డు ఆరిలోవలో దళిత నాయకులు సమక్షంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా దళిత నాయకులు తురకపూడి బాలస్వామి మాట్లాడుతూ ఆరిలోవలో ఉన్నటువంటి ఐదు వార్డుల దళితులందరూ కలిసి డిసెంబర్ 8వ తేదీన జరగబోయే సభను తరలివెళ్లి జయప్రదం చేయాలని కోరారు. దళిత నాయకులు పత్తివాద రాంబాబు, కోలా హరిబాబు, కాకర గోవింద్, వంకర బాలారావు, గంటాన రమేష్, పాల్గొన్నారు.

## రేపాక గ్రామంలో లోఓల్టేజి సమస్య..!

కూనవరం, నవంబర్ 26, ప్రభాతవార్త:

కూనవరం మండలం రేపాక గ్రామంలో గత కొన్ని రోజులుగా లోఓల్టేజీ సమస్య ఏర్పడింది. దీంతో పొద్దుపోతే చాలు విద్యుత్ దీపాలు మిణుకు మిణుకు మంటూ గుడ్డి దీపాల చందంగా మారాయి. ప్రతి పది నిమిషాలకు ఒకసారి పోవ్వున విద్యుత్ ఒల్టేజి పెరగడం, మళ్లీ అమాంతం ఒక్కసారిగా తగ్గిపోతుండటం జరుగుతుందని అక్కడి గ్రామస్తులు వాపోతున్నారు. ఈ సమస్య కారణంగా పెరగడం, తగ్గడం జరిగే సమయంలో టీవీలు, మిక్సీలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోతున్నాయని గ్రామస్తులు పేర్కొంటున్నారు. గ్రామంలో గిరిజన బాలుర ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు సైతం విద్యుత్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇకనైనా విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి గ్రామంలో నెలకొన్న లోఓల్టేజీ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

మాకవరపాలెం నవంబర్ 26 ప్రభాతవార్త



రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను ఆదర్శంగా తీసుకొని రాజ్యాంగం స్ఫూర్తితో ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని మండల విద్యాశాఖ అధికారి2 పి ఎస్ ఎన్ మూర్తి తెలిపారు. ఈ మేరకు మంగళవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళి అర్పించారు. ఈ సందర్భంగా మూర్తి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారత ప్రభుత్వం రాజ్యాంగ దినోత్సవం జరుపుకునేందుకు పిలుపునిచ్చిందన్నారు. భారత రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి పౌరుడు దేశాభివృద్ధిలో తన వంతు పాత్ర పోషించాలన్నారు. కార్యక్రమంలో భాగంగా సామూహిక రాజ్యాంగ పీఠిక పఠనాన్ని,సిబ్బందితో రాజ్యాంగ ప్రతిజ్ఞను చేయించారు. రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొన్ని పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు డ్రాయింగ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. రాజ్యాంగ దినోత్సవంతో పాటు పాఠశాలల్లో సాంఘిక శాస్త్ర దినోత్సవం కూడా జరుపుకున్నట్లు ఎంఈఓ తెలిపారు. మండలంలోని జి.కోడూరు హైస్కూల్లో సోషల్ ఎగ్జిబిషన్ నిర్వహించగా, జంగాలపల్లి పాఠశాలలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వేషధారణతో విద్యార్థులు అలరించారు.

## విజయవంతమైన వైద్య శిబిరం గ్రామీణ ప్రాంతాలకు ఎంతో మేలు : ఎస్ఐ తారకేశ్వరరావు

గొలుగొండ నవంబర్ 26, ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాలకు ఇటువంటి వైద్య శిబిరాలు ఎంతో మేలులను చేకూరుస్తాయని కృష్ణాదేవిపేట ఎస్ఐ తారకేశ్వర రావు అన్నారు. పాత కృష్ణదేవిపేటలో కామ్రేడ్ మేక సూరి బాబు 37వ వర్ధంతి సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ముఖ్య అతిథిగా వచ్చిన ఎస్ఐ మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాల వల్ల దూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకునే వారికి మెరుగైన వైద్యం తో పాటు మంచి సలహాలు సూచనలు అందించే అవకాశం ఉంటుందన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 200 మందికి వైద్య సేవలు అందించారు. ఉచితంగా మందులు పంపిణీ కూడా నిర్వహించారు. ఇంత సేవా దృక్పథంతో సేవలందించినందుకు ముందుకొచ్చిన డాక్టర్స్‌కు ఈ మెడికల్ క్యాంపు కార్యక్రమం నిర్వహించిన ఉప సర్పంచ్ సహదేవుడు ప్రత్యేక అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమానికి ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ రూరల్ ఉపాధ్యక్షుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు పంచడ హరినాథ్, సర్పంచ్ పందిరి సత్యంనాయుడు, మాజీ ఎంపిటిసి వత్తల నాగేశ్వరరావు స్కూల్ కమిటీ చైర్మన్ గోపి ,డాక్టర్ అజయ్ స్రవంత్ శస్త్ర చికిత్స నిపుణులు, డాక్టర్ మణిదీప్ రెడ్డి జనరల్ వైద్య నిపుణులు, డాక్టర్ సాయి కృష్ణ ఎముకలు వైద్య నిపుణులు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పట్టణ పోలీసులు..

ఎలమంచిలి నవంబర్ 26 ప్రభాతవార్త

అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పట్టణ పోలీసులు. టౌన్ ఎస్ఐ సావిత్రి తెలిపిన వివరాలు ప్రకారం మంగళవారం మధ్యాహ్నం స్థానిక స్టేట్ బ్యాంక్ దగ్గరలో మెయిన్ రోడ్డుపై ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా అతని వద్ద పది మద్యం సీసాలు ఉన్నాయని, వ్యక్తిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎవరైనా అక్రమంగా మద్యం తరలించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని టౌన్ ఎస్ఐ సావిత్రి తెలియజేశారు.

## 28,29 తేదీలలో వర్షాలు

అనకాపల్లి, నవంబరు 26, ప్రభాతవార్త



వాతావరణశాఖ సూచనల మేరకు రానున్న రెండు, మూడు రోజులలో భారీవర్షాలు పడే అవకాశముందని జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరు కార్యాలయం నుండి వ్యవసాయశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సంధర్బంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ వరికోతలు కోసిన రైతులను తమ పంటను వెంటనే ఎత్తయిన ప్రాంతాలను తరలించేలా అప్రమత్తం చేయాలని తెలిపారు. పంట తడవకుండా టార్పాలిన్లు సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లాలో 56410 హెక్టార్లలో వరి పంటవేయగా 6555 హెక్టార్లలో కోతలు జరిగాయని, 5620 హెక్టార్లలో పంటను కుప్పలు పెట్టగా, ఇంకా 900 హెక్టార్లలోని పంట పొలంలో ఉందని అధికారులు తెలియజేయగా, పొలాలలోని పంటను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని, రైతులను అప్రమత్తం చేయాలని తెలిపారు. వరిపంట వేసిన రైతుల పూర్తి సమాచారం రేపు ఉదయానికల్లా సేకరించి అందజేయాలని వ్యవసాయఅధికారులను ఆదేశించారు. ఒక్క ఎకరా పంట కూడా పాడవకూడదన్నారు. వర్షాలు మూలంగా నీరుకలుషితం కాకుండా పంచాయతీ మునిషిపల్ అదికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పైపులు లీకేజీలు లేకుండా చూడాలని, మంచినీటి ట్యాంకులలో ముందుగానే నీటిని నింపుకోవాలని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ అవసరమైన మందులు నిల్వచేసుకోవాలని, అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటుచేయాలని తెలిపారు. నీటిపారుదల శాఖ అదికారులు రిజర్వాయర్లలో నీటి మట్టాలను పరిశీలిస్తుండాలని, గేట్లు సక్రమగా పనిచేస్తున్నది లేనిది తనిఖీచేసుకోవాలని, రిజర్వాయర్లలో నీటి మట్టాలు పెరిగితే దిగువప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. నదీ పరివాహన ప్రాంతాలు, తీర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. నదులు, కాలువల గట్లకు గండ్లు పడే అవకాశం ఉంటే వెంటనే సమాచారం అందించాలన్నారు. మత్సకారులకు తగు సూచనలు అందజేయాలని రెవిన్యూ, మత్స్యశాఖ అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి బి. మోహనరావు, వ్యవసాయ అదికారులు పాల్గొన్నారు.

# గుంటపల్లిలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



పాయకరావుపేట నవంబర్ 26,ప్రభాతవార్త

మండలంలోని గుంటపల్లిలో జనసేన అసెంబ్లీ నియోజకవ ర్గఇంచార్జ్ గెద్దం బుజ్జి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ప్రపంచంలోకెల్లా అతి పెద్ద రాజ్యాంగంగా గుర్తించబడిన భారత రాజ్యాంగం ఆమోదించి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండలంలోని గుంటపల్లిలో జనసేన అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి గెద్దం బుజ్జి గుంటపల్లి సర్పంచ్ గెద్దం కన్నబాబు సహా ఆ పార్టీ శ్రేణులు,గ్రామ పెద్దలతో కలిసి ప్రపంచ మేధావి,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆ గ్రామ సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ గెద్దం బుజ్జితో పాటు ఆ పార్టీ నేతలు ఆ గ్రామ పంచాయతీ గ్రీన్ అంబాసిడర్ సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి పల్లి దుర్గారావు,ఉప సర్పంచ్ కరెడ్ల దొరబాబు, సుంకర సూరిబాబు, కక్కల శ్రీను ,పంచాయతీ కార్యదర్శి సునీత,గుబ్బా గణేష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పేట బృందావనంలో చురుగ్గా టిడిపి సభ్యత్వ నమోదు ప్రక్రియ



పాయకరావుపేట నవంబర్ 26,ప్రభాతవార్త

పట్టణంలోని బృందావనంలో టిడిపి సభ్యత్వ నమోదు ప్రక్రియ చురుగ్గా సాగుతున్నట్లు పట్టణ టిడిపి నాయకులు యాళ్ళ వరహాల బాబు తెలిపారు. రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ లమంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు మంగళవారం ఆయన పట్టణంలోని బృందావనంలో టిడిపి సభ్యత్వ నమోదు ప్రక్రియ,అమలు జరుగుతున్న విధి విధానాలను ఆ పార్టీ నాయకులతో కలిసి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి నాయకులు ఆది రాజానా,చిలుకూరి పేర్రాజు పిన్నేటి సూరిబాబు,రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

అరకులోయ, నవంబర్ 26, ప్రభాతవార్త



అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం కళాశాలకు చెందిన జాతీయ సేవ పథకం మరియు నెహ్రూ యువ కేంద్ర విశాఖపట్నం ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.భరత్ కుమార్ నాయక్ అధ్యక్షత వహించారు. ముందుగా కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు కలిసి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఆగస్టు 29 1947 అంబేద్కర్ అధ్యక్షతన అల్లాడి కుప్పుస్వామి అయ్యర్, ఎన్ గోపాలస్వామి, కె మున్షి, తదితరులతో కూడిన రాజ్యాంగ ముసాయిదా కమిటీని ఏర్పాటు చేశారన్నారు. తదుపరి రాజనీతి శాస్త్ర అధ్యాపకులు పి నాగబాబు మాట్లాడుతూ రాజ్యాంగ పరిషత్ రచన యొక్క చారిత్రక సంఘటనలను గురించి వివ రించారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి రాజ్యాంగ పీఠికను చదివించారు . తదుపరి ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు కలసి రాజ్యాంగ విశిష్టతను తెలియజేస్తూ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ పిఓలు వై విజయలక్ష్మి, ఎం అనిత కుమారి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న యువతీ యువకులకు నెహ్రూ యువ కేంద్ర పార్టిసిపెంట్ ధ్రువపత్రాలను ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే పుష్పరాజు, మహిళా కళాశాల ప్రిన్సిపల్ పి చలపతిరావు, ఐ కే సి కోఆర్డినేటర్ డాక్టర్ పి కొండబాబు, అధ్యాపకులు ఎల్ఎంఎస్ గణేష్, పి సుందరి రాణి, ఎస్ రాజు, బి లచ్చన్న, వి కామేశ్వరరావు, ఎస్ అప్పారావు, ఎస్ సోంబాబు, కె అంబిక, కే సునీల్, ఎస్ దొన్ను, కె భవాని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## భక్తులకు తులసి మొక్కలు పంపిణీ చేసిన గార్డెన్ మేనేజర్ బొంజుబాబు



అరకులోయ, నవంబర్ 26, ప్రభాతవార్త

అరకులోయ శివాలయం వద్ద మంగళవారం ప్రముఖ పర్యాటక కేంద్రమైన పద్మాపురం ఉద్యా నవన కేంద్రం మేనేజర్ లకే బొంజుబాబు 400 మంది భక్తులకు తులసి మొక్కలను పంపిణీ చేశారు. మొక్కలకు నిలయమైన కడియం నుండి ప్రత్యేకంగా తులసి మొక్కలను రప్పించిన గార్డెన్ మేనేజర్ బొంజు బాబు, శివాలయం వద్ద జరిగిన భారీ అన్న సమారాధన కార్యక్రమం వద్ద 400 మంది భక్తులకు వీటిని అందజేశారు. ఈ సందర్భంగా బొంజు బాబు మాట్లాడుతూ భక్తులకు తులసి మొక్కలను పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్తీకమాసం పూజ ల్లో భాగంగా శివాలయం వద్ద ఉదయం 9 గంటలకు శ్రీ శివపార్వతుల నిత్య కళ్యాణం భక్తిశ్రద్ధలతో జరిగిందని, అనంతరం దేవాలయం ప్రాంగణంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా భక్తులను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.

## విద్యాప్రమాణాలు మెరుగు పడకపోతే చర్యలు తప్పవు



పాడేరు, నవంబర్26, ప్రభాతవార్త:

విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగు పడక పోతే ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ హెచ్చరించారు. ఉపాధ్యాయుల బోధనా తీరు మారాలని అన్నారు. స్థానిక తలారిసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో సహాయ గిరిజన సంక్షేమాధికారులు, మండల విద్యాధికారులు లకు బేస్లైన్ ఎగ్జామ్ దిశ కార్యక్రమం అమలుపై మంగళవారం నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. మండల విద్యాశాఖాధికారులు పర్యవేక్షణ లోపం వలనే విద్యార్థుల విద్యాసామర్థ్యాలు సక్రమంగా లేవని అన్నారు. సహాయ గిరిజన సంక్షేమాధికారులు, ఎం. ఇ. ఓ లు క్షేత్రస్థాయిలో పర్యటించి గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి అంకితభావంతో కృషి చేయాలని చెప్పారు. విద్యార్థులకు బేస్ ఎగ్జామ్ నిర్వహించడం జరిగిందని విద్యార్థులను ఎబి సిడిలు గా విభజించి సిడి గ్రూపులలో ఉన్న విద్యార్థులపై ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలన్నారు. సిడి విద్యార్థుల స్థాయి నుండి ఎబి స్థాయికి వచ్చేలా బోధించాలని అన్నారు. ఎం ఇ ఓ లు తనిఖీకి వెళ్లి నపుడు ప్రతీ విద్యార్థిపై ఉపాధ్యాయులు శ్రద్ధ పెట్టి బోధిస్తున్నది లేనిది తప్పని సరిగా పరిశీలించాలన్నారు.


SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు,
ఋణగ్రహీత'ల చిరునామా: 1. శ్రీ మోపాడ రాములు నాయుడు, (లేటు కోలా సత్యవతి గారి భర్త మరియు బేబి కోలా భవిష్య యొక్క సహజ సంరక్షకుడు), డి.నెం.1-75, వలందపేట, తాళ్ళవలస, భీమునిపట్నం, తగరపువలస, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 531162. 2. శ్రీమతి జి. దుర్గ, (బేబి కోలా భవిష్య యొక్క సంరక్షకురాలు), ఫ్లాట్ నెం.202, సమీప డి.నెం.8-44-2, ఎస్.నెం.29/11, వార్డు నెం.8, బ్లాక్ నెం.44, రాయల్ అబోడ్స్ అపార్ట్‌మెంట్, తగరపువలస గ్రామం, భీమునిపట్నం, విశాఖపట్నం. హామీదారు : శ్రీమతి జి. దుర్గ, (బేబి కోలా భవిష్య యొక్క సంరక్షకురాలు), ఫ్లాట్ నెం.202, సమీప డి.నెం.8-44-2, ఎస్.నెం.29/11, వార్డు నెం.8, బ్లాక్ నెం.44, రాయల్ అబోడ్స్ అపార్ట్‌మెంట్, తగరపువలస గ్రామం, భీమునిపట్నం, విశాఖపట్నం.
సర్ / మేడమ్
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.11-08-2023న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది. 02-05-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.23,11,880/- (అక్షరాల ఇరవై మూడు లక్షల పదకొండు వేల ఎనిమిది వందల ఎనభై రూపాయలు మాత్రమే) + తేది.03.05.2023 నుండి కాంట్రాక్చ్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.
మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.18.10.2023న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది. 22-10-2023న (వార్త : విశాఖపట్నం ఎడిషన్ (తెలుగు) మరియు టైమ్స్ ఆఫ్ ఇండియా: విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.
తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.11-08-2023న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.
స్థిరాస్తి వివరములు
విశాఖపట్నం జిల్లా మరియు భీమునిపట్నం సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, భీమునిపట్నం మున్సిపాలిటీ & మండలం, తగరపువలస గ్రామం, ఎస్.నెం.29/11 లోని 4606 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 3224.20 చ॥గ॥లలో 46.34 చ॥గ॥లు లేదా 38.746 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటాతో గల "రాయల్ అబోడ్స్" మొదటి అంతస్తు నందు 1120 చ॥అ॥ల (కామన్ ఏరియాలతో సహా) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల ఫ్లాట్ నెం.202 ఆస్తి లేటు కోలా సత్యవతి గారి పేరున కలదు. (రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.794/2017, తేది.22.02.2017 ప్రకారం) ఆస్తి హద్దులు: తూర్పు: 30 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : అమ్మకందారు నెం.1 నుండి 7కు చెందిన భూమి, పడమర: ఇతరులకు చెందిన భూమి, ఉత్తరం : అమ్మకందారు నెం.1 నుండి 7కు చెందిన భూమి. మొదటి అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.202 హద్దులు: తూర్పు: ఖాళీ ప్రదేశం, దక్షిణం : ఖాళీ ప్రదేశం & లిఫ్ట్, పడమర : కామన్ కారిడార్, ఉత్తరం : ఖాళీ ప్రదేశం.
తేది: 26-11-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ లోని రూల్ 8 (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.

టు, ఋణగ్రహీతలు & హామీదారులు : 1. మెస్సర్స్ ఇండో ఇంజినీరింగ్ వర్క్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్ : శ్రీ ముక్కమాల శ్రీహరి రావు, డి.నెం. 7(బి), బి-బ్లాక్, ఎపిఐఐ, ఆటోనగర్, గాజువాక, విశాఖపట్నం - 530012. 2. మెస్సర్స్ ఇండో ఇంజినీరింగ్ వర్క్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్ : శ్రీ ముక్కమాల అమర్ రావు, తండ్రి : ఎమ్.శ్రీహరి రావు, డి.నెం. 50-50-29, బాలయ్య శాస్త్రి లే అవుట్, విశాఖపట్నం - 530013. 3. మెస్సర్స్ ఇండో ఇంజినీరింగ్ వర్క్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్ : శ్రీ ముక్కమాల శ్రీహరి రావు, డి.నెం. 49-53-1/3/3, ఫ్లాట్ నెం.103, విష్ణు హిల్ వ్యూ అపార్ట్‌మెంట్, బి.ఎస్. లే అవుట్, విశాఖపట్నం - 530013. 4. శ్రీ ముక్కమాల శ్రీహరి రావు, పార్ట్‌నర్ : మెస్సర్స్ ఇండో ఇంజినీరింగ్ వర్క్స్, డి.నెం. 49-53-1/3/3, ఫ్లాట్ నెం.103, విష్ణు హిల్ వ్యూ అపార్ట్‌మెంట్, బి.ఎస్. లే అవుట్, విశాఖపట్నం - 530013. 5. శ్రీ ముక్కమాల అమర్ రావు, తండ్రి : ఎమ్. శ్రీహరి రావు, డి.నెం. 49-53-1/3/3, ఫ్లాట్ నెం.103, విష్ణు హిల్ వ్యూ అపార్ట్‌మెంట్, బి.ఎస్. లే అవుట్, విశాఖపట్నం - 530013. హామీదారు : 6. డా॥ మండవ రాజశ్రీ రావు, వేరొక పేరు రాజశ్రీ, భర్త : శ్రీ కృష్ణ డి.నెం. 8-6-5, ఎమ్ఆర్ఓ ఆఫీస్ వెనుక, గోళ్ళమూడి వారి వీధి, సత్తెనపల్లి, గుంటూరు జిల్లా - 522403.
సర్ / మేడమ్
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు దిగువ సంతకందారు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి తేది.31-10-2023న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.19-10-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.1,15,42,114.62 పై (అక్షరాల ఒక కోటి పదిహేను లక్షల నలభై రెండు వేల నూట పద్నాలుగు రూపాయల అరవై రెండు పైసలు మాత్రమే) + తేది.20.10.2023 నుండి కాంట్రాక్చ్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.
మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.17.01.2024న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.21-01-2024న వార్త : విశాఖపట్నం ఎడిషన్ (తెలుగు) మరియు టైమ్స్ ఆఫ్ ఇండియా : విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.
తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.31-10-2023న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.
తనఖాలో గల స్థిరాస్తుల వివరములు
ఐటమ్ నెం.1: గుంటూరు జిల్లా, నరసన్నపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, సత్తెనపల్లి సబ్ డిస్ట్రిక్ట్, సత్తెనపల్లి టౌన్, మున్సిపల్ పరిధిలో, సత్తెనపల్లి, డి.నెం.218/బి2-ఎ.3.06, 2వ వార్డు, డి.నెం.2-1-44 దగ్గర, ఫ్లాట్ నెం.9 లోని 484 చ॥గ॥లు లేదా 406.56 చ॥మీ॥ల విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం యావత్తు ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.2391/2001, తేది.16.07.2001 ప్రకారం డా॥ మండవ రాజశ్రీ, భర్త: శ్రీకృష్ణ గారి పేరున కలదు. హద్దులు: తూర్పు: పరిటాల లక్ష్మయ్య మొ॥ వారి స్థలం - 88 అ॥లు, దక్షిణం: మున్సిపల్ బజారు - 49.6 అ॥లు, పడమర: తుమ్మల గురునాథం మొ॥ వారి స్థలం - 88 అ॥లు, ఉత్తరం: రైల్వే రోడ్ లంక - 49.6 అ॥లు.,
ఐటమ్ నెం.2: సత్తెనపల్లి, డి.నెం.195/IAIAI - Ac.13.78, పాత డి.నెం.160, 1వ వార్డు, అసెస్మెంట్ నెం.1027000407, కొత్త డి.నెం. 8-7-71, 72 లోని 226.33 చ॥గ॥లు లేదా 189.25 చ॥మీ॥ల విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం మరియు ఎసిసి షీట్ ఇల్లు యావత్తు ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.542/1975, తేది.25.03.1975 ప్రకారం మండవ వెంకటేశ్వర్లు గారి పేరున కలదు తదనంతరం సత్తెనపల్లి ఎస్ఆర్ఓ,BK-III/140 యొక్క రిజిష్టర్డు విల్ 41, తేది.18.06.2014 ప్రకారం ఆస్తి హోల్డర్ అయిన డా॥ మండవ రాజశ్రీ, భర్త : శ్రీకృష్ణ వాటాకు పడిపోయినది. హద్దులు: తూర్పు: గుండా కృష్ణ మూర్తి మొ॥ వారి వైపు గల ఈ ఐటమ్ యొక్క సొంత గోడ - 48.6 అ॥లు, దక్షిణం: మండవ రమాదేవి గారి సొంత గోడ - 42 అ॥లు, పడమర: సొంటినేని వెంకట శివ శంకర కుమార్ మొ॥ వారి స్థలం - 48.6 అ॥లు, ఉత్తరం: మున్సిపల్ బజారు - 42 అ॥లు.,
తేది: 26-11-2024, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



इंडियन बैंक
ఇండియన్ బ్యాంక్
ఎం.వి.పి. కాలనీ శాఖ
ప్లాట్ నెం.11, ఎం.ఐ.జి-1, సెక్టార్-2, ఎం.వి.పి.కాలనీ, విశాఖపట్నం-530017, ఫోన్: 0891-2520222

స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన
"APPENDIX- IV-A" (రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.
ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని ఇండియన్ బ్యాంక్, ఎం.వి.పి.కాలనీ శాఖ, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై ది.30-12-2024న అమ్మబడుతుంది. ఇండియన్ బ్యాంక్, ఎం.వి.పి.కాలనీ శాఖ,విశాఖపట్నంకు బకాయి మొత్తం ది.20-11-2024 నాటికి రూ.19,01,822/- (అక్షరాల పంతొమ్మిది లక్షల ఒక వేయి ఎనిమిది వందల ఇరవై రెండు రూపాయలు మాత్రము) తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. ఋణగ్రహీత: శ్రీమతి బర్ల లక్ష్మి (దరఖాస్తుదారు), భర్త : శ్రీ బర్ల కిరణ్ కుమార్ మరియు శ్రీ బర్ల కిరణ్ కుమార్ (సహ-దరఖాస్తుదారు), తండ్రి : బర్ల తులసయ్య, ఇరువురి చిరునామా: ఫ్లాట్ నెం.టి-1, శివ సాయి రెసిడెన్సీ, మూడవ అంతస్తు, 57-24-90/8, కంచరపాలెం, విశాఖపట్నం జిల్లా - 530008
ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| యజమాని పేరు : శ్రీమతి బర్ల లక్ష్మి : షెడ్యూలు-ఎ: విశాఖపట్నం జాయింట్ ఎస్ఆర్ఓ, కంచరపాలెం గ్రామం పట్టా నెం.218, కొత్త ఎస్.నెం.4/3, పాత ఎస్.నెం.5(పి), డి.నెం.57-24-90/8 లోని 198.4 చ॥గ॥లు లేదా 165.88 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో 23.5 చ॥గ॥లు లేదా 19.64 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంలోని శివ సాయి రెసిడెన్సీ, మూడవ అంతస్తు నందు 750 చ॥అ॥ల విస్తీర్ణంతో గల ఫ్లాట్ నెం.టి-1 యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : డి.నెం.57-24-91తో గల భవనం, దక్షిణం : సిసి రోడ్డు, పడమర : డి.నెం.57-24-81తో గల ఇల్లు, ఉత్తరం : డి.నెం.57-24-64 తో గల ఇల్లు. షెడ్యూలు-బి : మూడవ అంతస్తు నందు గల నివాస యునిట్ ఫ్లాట్ నెం.టి-1 హద్దులు : తూర్పు : కామన్ కారిడార్, దక్షిణం : మెట్లు మరియు కామన్ కారిడార్, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఫ్లాట్ నెం.టి-2. | రూ. 23,90,000/- (అక్షరాల ఇరవై మూడు లక్షల తొంభై వేల రూపాయలు మాత్రమే) | రూ. 2,40,000/- (అక్షరాల రెండు లక్షల నలభై వేల రూపాయలు మాత్రమే) | 30-12-2024 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| ఆస్తి ఐడి నెం. : IDIB3263864801 | | | | |

ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : ది.29.12.2024 & సాయంత్రం గం.5 :00 ని॥లకు
వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ M/s PSB Alliance వారి వెబ్‌సైట్ (www.psballiance.com) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహాసీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు M/s PSB Alliance హెల్ప్‌డెస్క్ నెం. 8291220220 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. M/s PSB Alliance, రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి psba@psballiance.com మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి https://ebkray.in/eauction-psb/bidder-registration సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://ebkray.inను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ 8291220220 నందు సంప్రదించండి. https://ebkray.in/eauction-psb/bidder-registration లో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.
ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి,
తేది : 20-11-2024 ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**గరివిడి, నవంబరు 26 ప్రభాతవార్త**

స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాలలో అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ జాషువా జయప్రసాద్ రాజ్యాంగ దినంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో నివసించే అన్ని మతాల ప్రజలు మధ్య ఐక్యత, సమానత్వం ఉండాలని, వివక్షలేకుండా ప్రజలంతా హక్కులు పొందేలా రాజ్యాంగం రూప కల్పన జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, పరిపాలనాధికారి జి.అనిల్‌కుమార్, విభాగాధిపతులు పాల్గొనానరు. అదేవిధంగా మండలంలోని తాటిగూడ ఉన్నత పాఠశాలలో ప్రదానోపాధ్యాయులు ఎ.సత్యశ్రీనివాస్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగానికి సంబందించి అంశాలను విద్యార్థులకు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వివరంచారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపినాద్, శ్రీలత, హైమావతి, జ్యోతిశ్రీ, ఎల్.వి జగన్నాథరావుపట్నాయక్, శంకరరావు, తదితరులు పాల్గొన్నారు. తొలుత అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు మధ్య నిర్వహించిన క్విజ్ ఇతర పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

## శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో అభిషేకాలు

**శృంగవరపుకోట, నవంబరు 26 ప్రభాతవార్త**



ఎస్.కోట శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం ఆఖరి మంగళవారం ఘనంగా అభిషేకాలు పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున అయిదు గంటల నుంచి భక్తులు స్వామి వారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. అదేవిధంగా అక్కడ ఉన్న దారగంగమ్మ అమ్మవారిని కూడా భక్తులు దర్శించుకున్నారు. ఈ పూజా కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు రాజగోపాలచార్యులు ఆధ్వర్యంలో జరిగాయి. మండల నలుమూలల నుంచి భారీ సంఖ్యలో భక్తులు స్వామివారి ఆలయానికి తరలివచ్చి పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

## ఘనంగా భారత రాజ్యాంగ వజ్రోత్సవ వేడుకలు



**కురుపాం, నవంబరు 26 ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ వజ్రోత్సవ వేడుకలు కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా మంగళవారం జరిగాయి. భారత రాజ్యాంగం రూపొం దించబడి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పాఠ శాలలో ప్రధానోపాధ్యాయులు తోట శంకరరావు అధ్యక్షతన విద్యార్థులు ఉపాధ్యాయులు పలు కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల అసెంబ్లీలో విద్యార్థులు రాజ్యాంగ పీఠికతో ప్రతిజ్ఞ చేసిన తరువాత రాజ్యాంగ నిర్మాతలు డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్, అంబేడ్కర్‌ల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోరా...

**చీపురుపల్లి, నవంబరు 26 ప్రభాతవార్త**



ఆ రోడ్డులో ప్రయాణం ప్రమాదాలకు నిలయంగా మారడంతో ఆ రహదారిలో ప్రయాణం చేసేందుకు ప్రజలకు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. చీపురుపల్లి మండల కేంద్రం నుంచి శ్రీకాకుళం ప్రదాన కేంద్రానికి చేరాలంటే తప్పనిసరిగా ఆ రోడ్డులో ప్రయాణం చేయాల్సి ఉంది. ఈ రహదారిలో కిలోమీటర్లు ఒక మలుపు చొప్పున రహదారి మొత్తం మలుపులమయం కావడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతూ పలువురు గాయాల బారిన పడుతున్నారు. ప్రదాన రహదారికి ఇరువైపులా పెరిగిపోయిన పిచ్చి మొక్కలతో పాటు మలుపుల వద్ద కనీసం హెచ్చరిక బోర్డులు కూడా లేకపోవడంతో ఆ రహదారిలో నిత్యం ప్రమాదాలు జరుగుతూ కొంతమంది మృత్యువాత కూడా పడుతున్నారు. ఇటీవల మెట్టపల్లి సమీపంలోని ఓ మలుపు వద్ద ద్విచక్ర వాహనం బారీ వాహనం డీ కొని ముగ్గురు తీవ్ర గాయాలు పాటు కాగా వారిలో ఒక మహిళ మృతి చెందిన సంఘటన ఆ రోడ్డులో ప్రయాణించి ప్రయాణీకులకు మరింత భయాందోళన కలిగిస్తున్నాయి. చీపురుపలి ్ల ప్రధాన కేంద్రం నుంచి వరుసుగా పుర్రెయివలస, నాగంపేట, అలజంగి ముల్లుపేట, మెట్టపల్లి తదితర ప్రాంతాలలో ప్రమాదకరమైన మలుపులు నిత్యం ప్రమాదాలకు స్వాగతం పలుకుతున్నాయి. ఇప్పటికే పలుమార్లు ఆయా గ్రామాల ప్రజలు వినతుల మేరకు స్థానిక జడ్పీటీసీ వలిరెడ్డి శ్రీనివాసనాయుడు ప్రమాదకరమైన మలుపులు వద్ద రోడ్లకు ఇరువైపులా తుప్పలను తొలగించి ప్రాథమికంగా జరగబోయే ప్రమాదాలకు నివారణ చర్యలు చేపట్టారు. ఈ రహదారిలో నిత్యం బారీ వాహనాలతో పాటు వందలాది మందికి పైగా వాహనాలతో రణస్థలం పైడి బీమవరం తదితర కర్మాగారాలలో పనిచేసే కార్మికులు కూడా రాకపోకలు సాగిస్తుండటంతో ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## కలుపు మందు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

**పాచిపెంట, నవంబరు 26 ప్రభాతవార్త :**



రైతులు కలుపు మందులు పిచికారి చేసేటప్పుడు జాగ్రత్తగా పరిశీలించి వ్యవసాయశాఖ సలహాలు తీసుకుని కలుపు మందుల పిచికారి చేయించాలని మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు సూచించారు. కలుపును మాత్రమే నివారించేవి భూమిపై పిచికారి చేసేవి పంటలపై ఇలా అనేక రకాలుగా ఉంటాయని కంకణపల్లి పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వీలైనంతవరకు కలుపు మందులకు దూరంగా ఉండాలని గిరిజన గ్రామాలలో కూలీలు కొరత ఉండదు కాబట్టి గొప్పులు తవ్వకుని కలుపు మందు ఎక్కువగా వాడటం వల్ల పర్యావరణం దెబ్బతింటుందని అంతేకాకుండా రసాయన ఎరువులను పూర్తిగా విడిచి పెట్టాలని పశువులు ఎక్కువగా ఉన్నందున మూత్రం సేకరించి పొలాల్లో వేసుకోవడం ద్వారా భూమిని సారవంతం చేయవచ్చని తెలిపారు. అపరాలు, చిరుధాన్యాల సాగును పెంచాలని వీలైనంతవరకు రసాయన ఎరువులను విడనాడాలని తెలిపారు. అనంతరం రైతులకు అవసరాలకు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ తక్కువ విస్తీర్ణంలో కూరగాయల మోడల్ ఏటీఎం మోడల్ అని ఈ మోడల్ ద్వారా తీగజాతి జాతి ఆకుకూరలు కూరగాయలు ఎక్కువ రకాలు తక్కువ విస్తీర్ణంలో నింతరం పండించడం ద్వారా ప్రతిరోజు ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మోహన్ కృష్ణ సిర్పీ విజయ్, నరసింహమూర్తి పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**మెరకముడిదాం, నవంబరు 26 ప్రభాతవార్త :**

మండలంలో ఉన్న ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సూర్యాపేట ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాశాఖాధికారి ఎం.చంద్రశేఖర్ రాజ్యాంగ దినత్సోవంలో భాగంగా విద్యార్థులకు ప్రవేశికను చదివి వినిపించారు. అనంతరం విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భారత రాజ్యాంగ ఔన్నత్యాన్ని సవివరంగా వివరించారు. అదేవిధంగా మెరకముడిదాం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ ప్రాముఖ్యతపై పౌరశాస్త్ర ఉపన్యాసకులు, పి.పైడ్రాజు విద్యార్థులకు సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్.రామారావు, టి.రమేష్, పల్లేడ రమేష్, సిఆర్పీలు రెడ్డి శంకరరావు, బి.చిన్నప్పారావు, ఎం. సూర్పప్పలనాయుడు, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం దొంగలించిన వ్యక్తి అరెస్టు

**మక్కువ, నవంబరు 26 ప్రభాతవార్త**



మండలంలోని ఇటీవ జరిగిన ధాన్యం దొంగతనం పైన కొయ్యన్నపేట గ్రామానికి చెందిన కొయ్యన మన్మధరావు ఈ నెల 24వ తేదీన మక్కువ పోలీస్టేషన్లో ఫిర్యాదు చేశాడు. తాను అరబెట్టిన 16 బస్తాల దాన్యం దొంగతనానికి గురయ్యాయి. ఫిర్యాదు దారుడు ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన మక్కువ ఎస్.ఐ మామిడి వెంకటరమణ మంగళవారం స్థానిక చర్చిసెంటర్ వద్ద ముద్దాయి రామకృష్ణ ఆటోలో 16 బస్తాల దాన్యం తరలిస్తుండగా పట్టుకున్నారు. మక్కువ పోలీస్టేషన్ల ముద్దాయి మూడోసారి పట్టుబడినట్లు ఆయన తెలిపారు. బట్టుబడ్డ ఆటోను దాన్యంను సీజ్ చేశామని తెలిపారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**తెర్లాం, నవంబరు 26 ప్రభాతవార్త :**

రైతులు బాగుంటేనే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. దాన్యం రకాలు సాదారణ రకం 2300 రూపాయలు వంద కేజీలు గ్రేడ్ఏ రకం 2320 రూపాయలు ధర నిర్ణయించారని తెలియజేశారు. రైతుల నుంచి దాన్యం సేకరణఖు గోనె సంచులకు మూడు రూపాయల 39 పైసలు హమాలీ చార్జీలు కోసం 17 రూపాయలు 17 పైసలు ఒక కి ్వంటాకు రవాణా చార్జీల కోసం 295 రూపాయలు రైతులు ఖాతాల్లో జమ అవుతాయని తెలియజేశారు. ఈ పంటనందు నమోదు చేసుకుని ఈకెవైసి పూర్తయిన రైతులు తమ దాన్యం విక్రయించుటకు సిద్దమైన రైతులు వద్ద నుంచి మాత్రమే ధాన్యం కొనుగోలు చేయబడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం సూచనలు మేరకు ధాన్యం కొనుగోలు చేసే ప్రతి రైతు వద్ద నుంచి బయోమెట్రిక్ సంబందించిన రైతు సేవా కేంద్రం నందు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. దాన్యం వాహనాలలో ఎగుమతి చేసిన దగ్గర నుంచి రైసు మిల్లు వద్ద దిగుమతి అయ్యేవరకు జీపిఎస్ పరికాలు ద్వారా ట్రాక్ చేయబడుతుందన్నారు. కాబట్టి వాహన యజమానులు తమ వాహనాలకు జీపిఎస్ పరికరాన్ని తప్పనిసరిగా అమర్చి మాత్రమే దాన్యం రవాణా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బుడా ఛైర్మన్ టి.లక్ష్మినాయుడు, మండల వ్యవసాయ అధికారి సునీల్‌కుమార్, తహశీల్దార్ హేమంత్‌కుమార్, ఎంపిడివో రేగు రాంబాబు, అధికారులు ప్రజాప్రతినిధులు ఎంపిపి ఉమాలక్ష్మి మండల పార్టీ అధ్యక్షుడు ఎస్.వెంకటనాయుడు, మాజీ ఎంపిపి ఎస్.వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ శంకరరావు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ దినోత్సవ వేడుకలు

**కొత్తవలస, నవంబరు 26 ప్రభాతవార్త :**



డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ దినోత్సవాన్ని పురస్క రించుకుని తహశీల్దార్ నీలకంఠరావు, కార్యాలయ సిబ్బంది, కొత్తవలస తహశీల్దార్ కార్యాలయంలో ఎంపిడిఓ ఆధ్వర్యంలో జంక్షన్ స్టార్ యువత బోని రాంబాబు ఆధ్వర్యంలో కలిసి డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి రాజ్యాంగ రూపకల్పనకు వారు చేసిన విశిష్టతను స్మరించుకుని నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప తహశీల్దార్ హరి, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యాంగం జాతికి మార్గ నిర్దేశం..



### ఎమ్మెల్యే విజయ్‌చంద్ర

**పార్వతీపురం, నవంబరు 26 ప్రభాతవార్త**

దేశంలో బిన్న మతాలు బిన్న సంస్కృతులు ఉన్నప్పటికీ అందరిని ఒకే తాటిపై నిలబెట్టి జాతిక మార్గ నిర్దేశం చేస్తుంది రాజ్యాంగమే అని ఎమ్మెల్యే విజయ్‌చంద్ర అన్నారు. రాజ్యాంగం ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆయన ఇంటి వద్ద అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బారత రాజ్యాంగం జాతికి మార్గ నిర్దేశం చేస్తుందన్నారు. ఈ రోజు వెనుకబడిన వర్గాల ఉద్యోగాలు చేస్తున్న ఎన్నికల్లో పోటీలు చేస్తున్న విద్య ఉద్యోగ ఉన్నతల్లో రిజర్వేషన్లు పొందుతున్నదంతా రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ కృషి ఫలితమే అన్నారు. రాజ్యాంగాన్ని రాస్తున్నప్పుడు దేశ అభివృద్ధి వెనుకబడిన వర్గాల సంక్షేమం అభివృద్ధి తదితర అంశాలన్నింటినీ దృష్టిలో పెట్టుకుని అంబేడ్కర్ రాజ్యాంగాన్ని తయారు చేయటానికి ఎంతో కృషి చేశారన్నారు. ప్రస్తుతం దేశమంతా రాజ్యాంగాన్ని అనుసరించి నడుస్తుందని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్య్కరమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాన్యం కొనుగోలు కేంద్రాలు తెరవడంలో జాప్యం

**రామభద్రపురం, నవంబరు 26 ప్రభాతవార్త :**



ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరవడం జాప్యం వల్ల రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. రైతులు ధాన్యం అమ్మటానికి ఎదురు చూస్తున్నారు. కొనుగోలు కేంద్రాలు అక్కడక్కడ పాలకులు అధికారులు కలిసి ప్రారంభిస్తున్నారు. ప్రారంభోత్సవాలకే పరిమితి తప్ప ఒక్క గిరిజను కూడా ఎక్కడ కొనుగోలు జరగలేదు. అయితే కొనుగోలు కేంద్రాల వద్ద అనుకూలమైన పరిస్థితులు కానరావడం లేదు దాంతో రైతులు కల్లాలలో రాత్రి పగలు కాపలా కాయాల్సిన కాబట్టి తక్షణం ఎటువంటి జాప్యం చేకుండా రైతుల నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఒక క్వింటా దాన్యాన్ని 2,300 రూపాయలకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రైతులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా రైతు సంఓ్త్ర సంఘ అధ్యక్షుడు వేమిరెడ్డి లక్ష్మినాయుడు డిమండ్ చేశారు.

## గోవులు లేనోళ్లకు గోశాలలా

### సర్వసభ్య సమావేవంలో జడ్పీటీసీ

**మక్కువ, నవంబరు 26 ప్రభాతవార్త :**



మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జరిగిన శీతాకాల సమావేశం ఎంపిపి మర్రి పారమ్మ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. సమావేశం ప్రారంభం అనంతరం సభ్యులు అధికారులకు అనేక ప్రశ్నలు అడిగారు. మినీ గోకులాలపై ఏపీవో ఈశ్వరమ్మ ప్రస్తావించగా 90శాతం రాయితీతో అందించి గోషాల నిర్మాణాలు 300 పైగా ఆప్లైయి చేసుకోగా కేవలం 17వాటికి మాత్రమే మంజూరు ఏ విధంగా చేశారని జడ్పీటీసీ మావుడి శ్రీనివాసరావు ప్రశ్నించారు. లబ్దిదారులకు మానేసి ఎటువంట గోవులో లేని వారికి గోషాలలు ఎందుకని గోషాలలల మంజూరులో పంచాయతీల ఈర్మానం అవసరం లేదా అని ప్రశ్నించారు. పంచాయతీరాజ్ జెఈని పోలమాంబ ఆలయంలో జరుగుతున్న సిసి రోడ్డుపైన నాణ్యత ప్రమాణాలపై పంచాయతీరాజ్ సిబ్బంది పట్టించుకోవటం లేదని ఆయన మండిపడ్డారు. అలాగే రోడ్ల మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను కూడా పక్కకు తీయాలన్న కనీసం బాధ్యత లేకుండా వ్యవహారించడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏపీఎస్ఆర్టీసీ అధికారులను జడ్పీటీసీ దుగ్గేరు రావులపాలెం, పార్వతీపురం నుంచి మక్కువ నైటౌట్ హాల్ట్ బస్సులను పలుమార్లు చెప్పినప్పటికీ అధికారులు ఇప్పటికీ ఆ పని మీద దృష్టి సారించడం లేదని కాలం చెల్లిన బస్సులు మాత్రం సమయపాలన లేకుండా నడుపుతున్నారని ఆయన అన్నారు. వారం రోజుల్లోగా బస్సులను పునరుద్ధరించకపోతే ఆర్టీసీ బస్సులను బాయ్‌కట్ చేస్తామని పూర్తిగా ప్రైవేటు వాహనాలపై ఆదారపడే పరిస్థితి ఉంటుందని అధికారులకు హెచ్చరించారు. పోలమాంబ ఆలయం నూతనంగా నిర్మిస్తున్న రహదారుల మద్యలో ఉన్న విద్యుత్ స్తంభాలపై విద్యుత్ ఏఈ జోగినాయుడును జడ్పీటీసీ అడుగగా ఉన్నతాధికారులకు తెలియజేసే వాటి పరిష్కార దిశగా ముందుకు వెళతామని ఆయన తెలిపారు. వ్యవసాయశాఖ ఏవో మాట్లాడుతూ విత్తన కంపెనీల నుంచి విత్తనాలను తీసుకునేటప్పుడు అగ్రిమెంటు తప్పనిసరిగా రైతులు చేసుకోవాలని ఒకవేళ విత్తనం వల్ల నష్టపోతే పరిహారం కోరుకునేందుకు అవకాశం ఉంటుందని ఆయన సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో డిడి స్వరూపారాణి, తహశీల్దార్ షేక్ ఇబ్రహీం, మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## లారీ ఢీ కొని యువకుడు మృతి



**తెర్లాం, నవంబరు 26 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. అందుకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. కాట్రకోన చందు (18) టిఫిన్ కోసం ఇంటి నుంచి వెళుతుండగా వెనుక నుంచి వచ్చిన లారీ ఢీ కొని అక్కడక్కడే మృతి చెందాడు. కొడుకు మరణవార్త విని తల్లిదండ్రులు బోరున విలపించారు. వీధిలో వారు గ్రామస్తులు శోకసంద్రంలో మునిగిపోయారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాడంగి ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాన్ని తరలించారు. ఎస్.ఐ సాగర్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**చీపురుపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త**

డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాద్యత ప్రతీ ఒక్కరిపైన ఉందని చీపురుపల్లి మండల దళిత ఉద్యమ నాయకులు గంటానా అప్పారావు మిర్యాల కృష్ణారావు అడ్డూరి కృష్ణారావు, సబ్బి సత్యనారాయణలు అన్నారు. ఆదివారం నాఉ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా చీపురుపల్లి పాత బస్టాండ్ ఆవరణలో గల డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి దళిత నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు సింహాల దుర్గా ప్రసాద్, కంపల్లి సంజీవి, అలికాన రాము, లోపింటి రాంబాబు, ఎత్తుల ఈశ్వరరావు, డి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## జెడ్పీలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**విజయనగరం, నవంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి :**




రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహానికి జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు ఎలా నడుచుకోవాలో రాజ్యాంగంలో పొందుపరిచారని,దేశ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండే విధంగా రూపొందించారని పేర్కొన్నారు. రాజ్యాంగం ద్వారా వచ్చిన ప్రాథమిక హక్కులను వివరించారు.అనంతరం ఆయన జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉద్యోగుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి బి వి .సత్యనారాయణ, ఉప ముఖ్య కార్య నిర్వహణ అధికారి ఆర్.వెంకట్‌రామన్, ఈఈ కేజీజీ నాయుడు, ఎంపిపిలు, జిల్లా ప్రాదేశిక సభ్యులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తి ప్రదాత అంబేడ్కర్

**దత్తిరాజేరు, నవంబరు 26 ప్రభాతవార్త :**



ప్రతీ బారతీయుడు రాజ్యాంగంపై పరిపూర్ణ అవగాహన కలిగి ఉండాలని ప్రతి ఒక్కరూ తన బాధ్యతలు నిర్వహిస్తూ రాజ్యాంగ బద్దంగా హక్కులు పొందుతూ దేశాన్ని గౌరవిస్తూ దేశ ఔన్నిత్యాన్ని తెలియజేసే కార్యక్రమాల్లో పాల్గొనాలని ఎంపిడివో వై.వి రాజేంద్రప్రసాద్ తెలిపారు. మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బందితో ఘనంగా నర్విహించారు. డాక్టర్ బి.ఆర .అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ చరిత్రలోనే నవంబరు 26 జనవరి 26 భారతీయులందరూ గుర్తు పెట్టుకోవాల ఇసన ప్రముఖమైన రోజులన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్‌డి వాణిశ్రీ, ఏతోవ శివాజీ, సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్ నవీన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు రాజ్యాంగ విలువలు పాటించాలి : మాజీ ఎమ్మెల్యే

**గజపతినగరం, నవంబరు 26 ప్రభాతవార్త**



దేశంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు రాజ్యాంగ విలువలు పాటిస్తూ పాలన సాగించాలని, అప్పుడే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర.అంబేడ్కర్‌కి ఘన నివాళి అర్పించినట్లు అవుతుందని తాజా మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అన్నారు. మంగళవారం స్థానిక వైకాపా పార్టీ కార్యాలయంలో 75 భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం వల్లే ఎంతో మంది బడుగ, బలహీన వర్గాలకు చెందిన వ్యక్తులు, దేశంలో రాష్ట్రంలో ఉన్నత రాజకీయ పదవులు చేపట్టిగలిగారన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తితో పని చేయాలని అన్నారు. బారత రాజ్యాంగం అతిపెద్ద లౌకిక రాజ్యాంగమన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రభుత్వం రాజకీయ విలువలకు తూట్లు పొడుస్తుందని విమర్శించారు. జడ్పీటీసీ గార తవుడు, మాజీ ఎఎంసి చైర్మన్ వేమలి ముత్యాల నాయుడు, మండల పార్టీ అద్యక్షుడు బూడి వెంకటరావు, సర్పంచ్ బెల్లాన త్రినాద్, సోషల్ మీడియా కన్వీనర్ విఎస్ఎస్ మూర్తి, ఉప సర్పంచ్ కర్రి రామునాయుడు, కనకల సుబ్రహ్మణ్యం, పాల్గొన్నారు.



## పల్లాను కలిసిన ప్రసాదుల

**విజయనగరం, నవంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి**

రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన ప్రసాదుల లక్ష్మీ వర ప్రసాద్ రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రసాదుల లక్ష్మీ వర ప్రసాద్‌కు అభినందనలు తెలిపారు. విజయనగరం టీడీపీ నాయకులు బొద్దల నరసింగరావు, గంటా పోలినాయుడు కూడా పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**గుర్ల, నవంబరు 26 ప్రభాతవార్త**



మండల పరిషత్ కార్యాలయం వద్ద రాజ్యాంగ దినత్సోవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహిం చారు. జడ్పీటీసీ శీర అప్పల నాయుడు తెలుగుదేశం పార్టీ మండల మాజీ ఎంపిపి వెన్నె సన్యాసినాయుడు కె.వి సూర్యనారాయణ, ఎయిఎం జిల్లా కన్వీనర్ కెల్లా బీమారావు తదతరులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం విశిష్టతను, డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ త్యాగాన్ని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శేషుబాబు, వివిధ గ్రామాల ఎయిమ్ కుటుంబ సభ్యులు కన్వీనర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 75వ రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

### ఏపిలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు

**బొబ్బిలి:నవంబర్26ప్రభాతవార్త**



మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు ఆద్వర్యంలో భారత 75వ రాజ్యాంగ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. సేట్ బ్యాంకు వద్దఉన్న బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రాహానికి పూలమాల వేసి అంజిలి గటించారు. ఆయన మాట్డాఉతూ రాజ్యంగ రూపకర్త డాక్టర్ బి ఆర్ ఆంబేడ్కర్ బిన్నత్వ సమేళనమైన రాజ్యాంగాన్ని రూపల్పన చేసిన మహానుభావుడని అన్నారు.రాజ్యంగాన్ని రచించడంలో ఎంతో కృష్టిచేసారని అన్నారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ 200వంద ఏళ్ళబ్రిటీష్‌పాలన దోపిడీకి గురైన బారతదేశాన్ని1949లోనవంబర్ 26న రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభ ఆమోదించగా ప్రతీ ఏటా నవంబర్26న రాజ్యంగదినోత్సవం జరుపు కోవడం జరుగుతుందని అన్నారు. మన రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన సాగుతుందని అన్నారు. వైసిపి నాయకులు, కార్యకర్తలకు ,అధికార్లును వేదిస్తూన్నారని ఈ సంసారం మంచిది కాదన్నారు. వాస్తవం మాట్లాడే వారిపై అక్రమ కేషులు బనాయిస్తూన్నారని అన్నారు.ప్రశ్నించే గుంతును నొక్కుతున్నారని అన్నారు. వైకాపా శ్రేణులను భయబ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు.ఈకార్యక్రమంలో శంబంగి వేణుగోపాలనాయుడు,మున్సిపల్ చైర్మన్ సావువెంకటమురళీకృష్ణారావు,మున్సిపల్ కౌన్సిలర్లు అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

**గరుగుబిల్లి, నవంబరు 26 ప్రభాతవార్త**

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఈ మేరకు రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలన్న ధ్యేయంతో ప్రభుత్వం దాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా దాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు. మండల పరిధిలో గొట్టివలస గ్రామంలో మంగళవారం దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అదేవిధంగా రైతులు పండించిన దాన్యంను కొనుగోలు కేంద్రానికి ఇచ్చి 48 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. మండల ప్రత్యేక అధికారి ఓ.ప్రభాకర రావు, తహశీల్దార్ పి.బాబ, ఎంపిడివో జి.పైడితల్లి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అక్కేన మధు సూధనరావు, తెలుగుదేశంపార్టీ నాయకులు ఎం.పురుషోత్తంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ శ్రీఆదిత్య డిగ్రీ కళాశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**శ్రీకాకుళం, నవంబర్ 26 ప్రభాతవార్త**




స్థానిక ఆర్ట్స్ కాలేజీ రోడ్డులో గల కాకినాడ శ్రీఆదిత్య డిగ్రీ కళాశాలలో జాతీయ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా నెహ్రూ యువ కేంద్ర, కాకినాడ శ్రీ ఆదిత్య సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా ఏ.ఆర్, జిల్లా న్యాయవాది ఎ. శ్రీనివాసులు, ఉమామహేశ్వరరావు, జిల్లా యూత్ ఆఫీసర్ కె.వి.ఉజ్జల్, సి.ఈ.ఓ బి.వి.ప్రసాద రావు (సెట్‌శ్రీ), జిల్లా టూరిజం ఆఫీసర్ ఎన్.నారాయణరావు, ఎన్ఎస్ఎస్ పిఒ ఎం.నాగభూషణరావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.వి.వేణుగోపాల్ మాట్లాడుతూ రాజ్యాంగం దేశ ప్రజల హక్కులను కాపాడటంలో మరియు ప్రభుత్వ విధానాలను సక్రమంగా నిర్వహించడంలో రాజ్యాంగం పాత్ర ఎంతగానో ఉంటుందని తెలిపారు. ప్రత్యేకంగా భారత రాజ్యాంగం ప్రపంచంలోనే లిఖిత రాజ్యాంగంగా మరియు పటిష్టమైన విధానంలో ఎన్నో దేశాలకు భారత రాజ్యాంగం ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. అనంతరం ప్రముఖ న్యాయవాదులు ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ఎంతో గుర్తింపు సంపాదించిందని తెలిపారు. ముఖ్యంగా రాజ్యాంగం మానవ హక్కులను పరిరక్షించటంలో ముఖ్య భూమిక పోషిస్తుందని తెలిపారు. అనంతరం జిల్లా యూత్ ఆఫీసర్ ఉజ్జల్ మాట్లాడుతూ యువత ఉత్సాహంగా అన్ని కార్యక్రమాలలో ముందుండాలని, ముఖ్యంగా ఆదిత్య విద్యార్థులు అన్నింటా ముందుండడం అభినందనీయమని, ఇటీవల జరిగిన జిల్లా యువజనోత్సవాల్లో ఆదిత్య విద్యార్థులు పలు పోటీల్లో ప్రథమస్థానంలో నిలబడడం గుర్తు చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ముఖ్య అతిథులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బి.ఎస్.చక్రవర్తి మరియు అధ్యాపక బృందం పాల్గొని తమ సహాయ సహకారాన్ని అందించారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**కంచిలి, నవంబర్ 26 ప్రభాతవార్త**



సోంపేట మండలం బారువా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా జరిపించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ భారతదేశాన్ని సార్వభౌమ లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగం సమర్పించుకోవాలని ప్రతి విద్యార్థి దీనిని అనుసరించాలని ప్రధానోపాధ్యాయులు సోమేశ్వరరావు కోరారు. పాఠశాల సీనియర్ సోషల్ ఉపాధ్యాయులు ధర్మారావు, హరికృష్ణ మాట్లాడుతూ న్యాయం ,స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం జాతి ఐక్యతను, సమగ్రతను పెంపొందించుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి ఈ సందర్భంగా భారత రాజ్యాంగ ప్రతిజ్ఞ రాజ్యాంగ పీఠికను చదివారు. అలాగే ప్రస్తుత పరిస్థితుల్లో రాజ్యాంగం పాత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులలో 9వ తరగతి చదువుతున్న సింహాద్రి హాసిని ప్రథమ స్థానం కైవసం చేసుకున్నది. పోటీల్లో పాల్గొని ప్రతి వ్యక్తికి ప్రోత్సాహ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో శంకరరావు, రోజారాణి శిబిరం కాంతారావు, జగన్ నిరంజన్ ఖడంగా, మోహన్, కుసరాజు లక్ష్మీలు, హరికృష్ణ, సోషల్ మాస్టారుకు ఘనంగా దుశ్శాలువతో సన్మానం చేశారు.

## రాజ్యాంగ స్ఫూర్తికి అడుగడుగునా తూట్లు..

**ఆముదాలవలస, నవంబర్ 26 ప్రభాతవార్త**



రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆముదాలవలసలోని జగనన్న ప్రజాసేవా కార్యాలయంలో స్థానిక నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్‌తో పాటు వైసీపీ సీనియర్ నాయకులు ఖండాపు గోవిందరావు, సురవరపు నాగేశ్వరరావు, చింతాడ వెంకటరమణ, దుంపల శ్యామలరావు, ఇతర వైసీపీ నాయకులు, కార్యకర్తలు డా.బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. చింతాడ రవికుమార్ మన రాజ్యాంగ నేపథ్యం, రాజ్యాంగ స్ఫూర్తిని గురించి, ప్రస్తుత కూటమి ప్రభుత్వం రాజ్యాంగ నిబంధనలను ఏ రకంగా తుంగలో తొక్కుతుందనే అన్నారు. అటువంటి హక్కును నేడు ఈ కూటమి ప్రభుత్వం కాలరాస్తూ ప్రశ్నించే గొంతును నులిమేసే విధంగా వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని రవికుమార్ అన్నారు. రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయడమే లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తున్నాయని రవికుమార్ అన్నారు. ఆముదాలవలస నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, మున్సిపాలిటీకి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తోంది.. రైతులు అధైర్య పడొద్దు

**వీరఘట్టం, నవంబర్ 26 ప్రభాతవార్త**



ఆరుగాలం పాటు కష్టపడి పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఈ విషయంలో రైతులు అధైర్య పడొద్దని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని హుస్సేన్‌పురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతుల వద్ద నుంచి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయడమే కాకుండా 48 గంటల్లో వారిబ్యాంక్ అకౌంట్‌లో డబ్బులు జమ అయ్యేవిధంగా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని ఆయన అన్నారు. జిల్లాలో 93 రైస్ మిల్లులు ఉన్నాయని చెబుతూ రైస్ మిల్లు యజమానులు రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగజేయకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. మాజీ ఏఎంసీ చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తినాయుడు,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్, తూర్పు కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గర్భాన సత్తిబాబు, సీనియర్ టీడీపీ నాయకులు కర్నేన అప్పలనాయుడు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు గొర్లె గౌరునాయుడు, నియోజకవర్గ తెలుగు యవత అధ్యక్షులు పారిసర్ల వెంకటరమణ, వ్యవసాయ శాఖ ఏడి కె.రత్నకుమారి తహశీల్దార్ చందక వెంకటరమణ, మండల వ్యవసాయశాఖ అధికారి జక్కు సౌజన్యతో పాటు నాయకులు, ప్రజలు, రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

## సాంఘిక శాస్త్ర దినోత్సవం సందర్భంగా సాంఘిక శాస్త్రోపాధ్యాయునికి సన్మానం

**కొత్తూరు, నవంబర్ 26 ప్రభాతవార్త**



నవంబర్ 26 భారత రాజ్యాంగ దినోత్సవం మరియు సాంఘిక శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కొత్తూరు మండలం పాత పొన్నుటూరు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాంశాలలో సాంఘిక శాస్త్రోపాధ్యాయునిగా పరి చేస్తన్న కుదమ తిరమలరావుకు ఆ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులుఘనంగా సన్మానించారు. భారత రాజ్యాంగ దినోత్సవం,సాంఘిక శాస్త్ర దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుర్రాల కృష్ణారావు ఆధ్వర్యంలో ఈ సత్కారం జరిగింది. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయునిగా తిరుమలరావు సేవలను ప్రధానోపాధ్యాయులు కొనియాడారు. అనంతరం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు కుదమ తిరుమలరావు మాస్టారును శాలువతో కప్పి జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు గుర్రాల కృష్ణారావు, ఉపాధ్యాయులు అందవరపు రాజేష్, పైసక్కి చంద్రశేఖరం, బూడిద సంతోష్‌కుమార్, బొమ్మాళి నాగేశ్వరరావు, యిస్తై సౌజన్యవతిలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**కోటబొమ్మాళి, నవంబర్ 26 ప్రభాతవార్త**



వివిధ స్వచ్ఛంద సంస్థల ద్వారా గ్రామాల్లో నిర్వహిస్తున్న కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీపీ, టీడీపీ సీనియర్ నాయకలు తర్ర రామకృష్ణ అన్నారు. మంగళవారం మండలం తిలారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శ్రీశిమ్మినాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పలువురుకు వైద్యులు మనీషా, జాక్షన్, అశ్విన్ కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**సంతకవిటి, నవంబర్ 26 ప్రభాతవార్త**



మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మందరాడలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని స్కౌట్ మాస్టర్ గడే అప్పల నాయడు ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉరిటి రవిశంకర్ రాజ్యాంగ విశిష్టతను ప్రాముఖ్యతను చెప్పారు. స్కౌట్ మాస్టర్ గడే అప్పలనాయుడు మాస్టారు మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద లిఖిత రాజ్యాంగం మన రాజ్యాం గం అని రాజ్యాంగ నిర్మాతల గురించి వారు చేసిన కృషిని ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు గురించి చెబుతూ మన రాజ్యాంగాన్ని ఎలా గౌరవించాలో చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల స్కౌట్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీతంపేటలో సదరం క్యాంప్

**సీతంపేట, నవంబర్ 26 ప్రభాతవార్త**



స్థానిక ఏరియా ఆసుపత్రిలో మంగళవారం సదరం క్యాంపు నిర్వహించడం జరిగిందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. వికలాంగులు ఆర్థో సంబంధించి వారంలో రెండు రోజులు మంగళవారం, శుక్రవారం ఈ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మంగళవారం నిర్వహించిన సదరం క్యాంపులో ఆరుగురు ఆర్థోపెడిక్ సంబంధించి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ డి.వి.శ్రీనివాసరావు, డాక్టర్ రాజేష్ పాల్గొన్నారు.

## 75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి నివాళి

**రాజాం, నవంబర్ 26 ప్రభాతవార్త**



75వ రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని స్థానిక వైసీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ తలే రాజేష్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ నిరుపేదలకు అణగారిన వర్గాల వారికి దుర్వినియోగం జరిగినప్పుడు వారి రక్షణకు ఈ రాజ్యాంగం ఎంతో దోహద పడిందని, దేశంలో అన్ని రకాల వర్గాల వారు స్వేచ్ఛగా జీవించేలా రాజ్యాంగ చట్టాలను పొందుపర్చడం జరిగిందన్నారు. గొప్ప లిఖితపూర్వక రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మహోన్నత వ్యక్తి అని ఆయన భారత దేశ ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. అలాగే కూలమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలు, ఇతర హామీలను నెరవేర్చే వరకు ఈ కూటమి ప్రభుత్వ నాయకులు నిద్రపోనివ్వనని, రాజాం నియోజకవర్గం ప్రజల తరపున పోరాడుతానని తెలిపారు. ఈకార్యక్రమంలో రాజేష్‌తో పాటు రాజాం పట్టణ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు, రూరల్ కన్వీనర్ లావేటి రాజగోపాల్‌నాయుడు, జెడ్పీటీసీ బండి నరసింహులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యం

**కోటబొమ్మాళి, నవంబర్ 26 ప్రభాతవార్త**

మండలం కమలనాథపురం గ్రామానికి చెందిన వివాహిత ఈ నెల 22 నుంచి కనిపించడం లేదని ఆమె భర్త కరిగి నవీన్ మంగళవారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. 22వ తేదీన బహిర్భూమికి వెళ్లి వస్తానని చెప్పి ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదని ఎప్పటికీ రాకపోవడంతో అనుమానం వచ్చి పరిసర ప్రాంతాల్లో వెతికామని, అలాగే బంధువుల ఇళ్లల్లో వెతికినా ఇంత వరకు ఆచూకీ దొరకలేదని నవీన్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక ఎస్సై వి.సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## క్రిస్మస్ పండుగను అధికారంగా జరిపించాలి..

**ఆముదాలవలస, నవంబర్ 26 ప్రభాతవార్త**



రాష్ట్రంలో ఉన్న అన్ని క్రైస్తవులతో అధికార లాంచనాలతో క్రిస్మస్ పండగ జరిపించాలని క్రైస్తవ మైనార్టీ రాష్ట్ర టీడీపీ వైస్ ప్రెసిడెంట్ రాడా విజయ్‌కుమార్ అన్నారు. మంగళ వారం విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం క్రిస్మస్ వేడుకలను ప్రభుత్వ అధికారంగా జరుపుతున్నారని, మన రాష్ట్రంలో కూడా అదే విధంగా జరిపించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు వీటిపై దృష్టి పెట్టాలని విజయ్‌కుమార్ కోరారు. అన్ని నియోజకవర్గాల్లో ఉన్న క్రైస్తవ ప్రజలతో స్థానిక ఎమ్మెల్యే క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని పండగ వాతావరణంలో జరిపిస్తే క్రైస్తవులందరూ సంతోషపడతారని, వారిని సంతోషపర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపట్టి క్రైస్తవుల యొక్క మన్ననలను ప్రభుత్వం పొందాలని ఈ సందర్భంగా కోరారు.

## అల్పపీడనం దృష్ట్యా పంట కోతలు ఈ నెల 30 తర్వాత చేయాలి

**కంచిలి, నవంబర్ 26 ప్రభాతవార్త**

రాబోయే నాలుగు రోజుల్లో ఏర్పడిన అల్పపీడనం బలపడి భారీ వర్షాలు పడతాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపినట్లు వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. ఈ మేరకు రైతులు వరి పంట కోతలు ఈ నెల 30వ తేదీ తర్వాత చేయవల్సిందిగా కోరారు. ఒకవేళ ఎవరైనా రైతులు వరిపంట కోసిన యెడల వరి పణాలను కుప్పలుగా వేసి వాటిపై టార్పాలిన్లు కప్పి తగు జాగ్రత్తలు తీసుకోవల్సిందిగా కోరారు.

## వేమనరెడ్డి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**ఇచ్ఛాపురం, నవంబర్ 26 ప్రభాతవార్త**



వేమన రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చల్లా మేఘనాథం రెడ్డి కార్యదర్శిగా దక్కత విశ్వనాథరెడ్డి, ఉపాధ్యక్షులుగా రంగాల శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారిగా ఆశి గౌరీశంకర్‌రెడ్డి, సలహాదారులుగా బుద్దాల నిర్మలారెడ్డి, ఆశి లీలారాణి రెడ్డి, రెయ్యి జానకిరావురెడ్డి, ఆశి తులసయ్యరెడ్డి, తిప్పన భాస్కర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా బచ్చు శంకర్‌రెడ్డి, ఇసురు భాస్కర్‌రెడ్డి, దక్కత శ్రీరామ్‌రెడ్డి, దుర్గాశి సోమేష్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. వీరంతా కవిటి మండలం రామయ్యపుట్టుగలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బెందాళం అశోక్‌కు కలిసి వినతిపత్రం అందజేశారు. రెడ్డి సాధికారక సమితి కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి సామాజిక భవన నిర్మాణానికి స్థలం మంజూరు చేయాలని కోరారు.

## ఐదు కిలోల గంజాయితో యూపీకి చెందిన వ్యక్తి అరెస్ట్

**ఇచ్ఛాపురం, నవంబర్ 26 ప్రభాతవార్త**




స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలో ఉత్తరప్రదేశ్ భద్రన్ అప్వార్ గ్రామానికి చెందిన విశాల్‌యాదవ్ (24) అనే యువకుడిని 5.170 కిలోల గంజాయితో టౌన్ ఎస్సై ఈ.చిన్నం నాయుడు అరెస్ట్ చేసినట్లు సీఐ ఎం.చిన్నం నాయుడు తెలిపారు. మహారాష్ట్రలో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ నడుపుకుంటూ ఒరిస్సా పులబాని ప్రాంతానికి చెందిన మిలన్ అనే వ్యక్తి వద్ద నుంచి గంజాయి కొని కందమాల్ నుంచి ముంబాయి తీసుకు వెళ్లి సబితాసింగ్ అనేవ్యక్తికి అమ్మకం నిమిత్తం తరలిస్తుండగా అరెస్ట్ చేసినట్లు చెప్పారు.



## దర్యాప్తులో ఉన్న చోరీ కేసులను చేధించాలి

**రేగిడి, నవంబర్ 26 ప్రభాతవార్త**

వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ విజయనగరం జిల్లా రేగిడి ఆమదాలవలస మండలం పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి స్టేషన్‌పరిసరాలు, లాకప్ సెల్స్, ప్రాపర్టీ రూంను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పరిశీలించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మహిళా సంరక్షణ పోలీసులు, పోలీసుసిబ్బందితో మమేకమై వారికి దత్తతగా అప్పగించిన గ్రామాల్లో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు, భూతగదాలు, గొడవలు, వివిధ రాజకీయ పార్టీల తగాదాలు, పాత నేరస్తులు హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తుల పేర్లు, గంజాయి రవాణా, విక్రయాలు, వినియోగం గురించి సమాచారం సేకరించి ఉన్నతాధికారులకు అందజేయాలని ఆదేశించారు. ప్రతి వారం దత్తత గ్రామాల్లో పోలీసులు సందర్శించాలని తెలిపారు. పోలీసు సిబ్బంది సమస్యలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. గంజాయి నియంత్రణకు చర్యలు చేపట్టాలని, మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలను ప్రజలు, విద్యార్థులకు సంకల్పం కార్యక్రమంతో అవగాహన కల్పించాలని ఆదేశించారు. అనంతరం పోలీసు స్టేషన్‌లో నమోదై, దర్యాప్తులో ఉన్న కేసులు, వివిధ న్యాయ స్థానాల్లో ట్రయల్స్‌లో ఉనన గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల సీడీ ఫైల్స్‌ను జిల్లా ఎస్పీ పరిశీలించి కేసుల దర్యాప్తు పూర్తి చేసేందుకు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. నేరాల నియంత్రణకు ఇన్ఫార్మర్ వ్యవస్థను మెరుగుపర్చుకోవాలని, సమాచార సేకరణకు మ్యాప్, దత్తత గ్రామ పోలీసుల సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. స్టేషన్ రికార్డ్స్, జనరల్ డైరీ, పార్ట్ 1-5 రికార్డ్స్, హిస్టరీ షీట్స్, ప్రాసెస్ రిజిస్టర్, ఎఫ్ఐఆర్ ఇండెక్స్, కేడి చెక్ రిజిస్టర్, క్రైమ్ చార్ట్, క్రైమ్ బీట్ బుక్స్‌లను జిల్లా ఎస్పీ తనిఖీ చేశారు. ఈ వార్షిక తనిఖీల్లో చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు, రాజాం రూరల్ సీఐ హెచ్.ఉపేంద్రరావు, ఎస్ఈబి సీఐ ఏ.వి.లీలారావు, ఆర్.ఏవలస ఎస్సై నీలావతి, సంతకవిటి ఎస్సై ఆర్.గోపాలరావు, ఇతర పోలీసు అధికారులు, ఎంఎస్‌పిలు, దత్తత పోలీసులు పాల్గొన్నారు.

## దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన పవిత్ర గ్రంథం రాజ్యాంగం

**కోటబొమ్మాళి, నవంబర్ 26 ప్రభాతవార్త**



భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన పవిత్ర గ్రంథం మన రాజ్యాంగమని మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరరావు అన్నారు. భారత రాజ్యాంగ 75వ దినోత్సవం సందర్భంగా ఆయన మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వైస్ ఎంపీపీ దుక్క రోజారామకృష్ణ, స్థానిక సర్పంచ్ కాళ్ల సంజీవరావుల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు భారత రాజ్యాంగం ఆదర్శం నిలిచేలా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రూపొందించారని, రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు విధులను కూడా అనుసరిస్తూ జీవించడం మన బాధ్యతతగా భావించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు బమ్మిడి గణపతిస్వామి, బొడ్డు వెంకటరమణ, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## వ్యక్తిపై కేసు నమోదు

**కోటబొమ్మాళి, నవంబర్ 26 ప్రభాతవార్త**

స్థానిక ప్రకాష్‌నగర్ కాలనీకి చెందిన జీరు భాస్కరరావుపై తన కోడలు రజిని ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై వి.సత్యనారాయణ తెలిపారు. కాలనీకి చెందిన జీరు ఢిల్లేశ్వరరావుతో తనకు వివాహం అయ్యిందని, అయితే కొంత కాలంగా తన మామ భాస్కరరావు తనతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని తనకు న్యాయం చేయాలని రజిని తన ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## భూతగాదాలో ఇద్దరిపై కేసు నమోదు

**కోటబొమ్మాళి, నవంబర్ 26 ప్రభాతవార్త**

మండలం గుంజిలోవ గ్రామానికి చెందిన మూల చంద్రరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదే గ్రామానికి చెందిన మెట్ట ఢిల్లేశ్వరరావు, మెట్ట రామారావులపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై వి.సత్యనారాయణ ఆదివారం తెలిపారు. చంద్రరావుకు చెందిన పొలం గట్టుపై ఉన్న సరిహద్దు రాళ్లను తొలగించిన విషయమై చంద్రరావు ఢిల్లేశ్వరరావు, రామారావును ప్రశ్నించగా నువ్వ ఎవరివి మాను అడగటానికి అంటూ వారు ఇద్దరు చంద్రరావుపై దాడి చేసి గాయపరిచారని, చంద్రరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గాయపడిన చంద్రరావుకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## చిన్న మొత్తాల బ్యాంకు బీమాతో నిరుపేద కుటుంబాలకు ఎంతో మేలు

**పాతపట్నం/కొత్తూరు, నవంబర్ 26 ప్రభాతవార్త**



చిన్న మొత్తాల బ్యాంక్ బీమాలతో ఖాతాదారులకు ఎంతో మేలు కలుగుతుందని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ బమ్మిడి సంతోష్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని పాసిగంగుపేట గ్రామంలో సీది ఏపీజీవిబి బ్యాంక్ ఆధ్వర్యంలో జన సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్థిక సేవల విధానం వారి ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంక్‌ల ద్వారా ఖాతాదారులకు అందిస్తున్న ఇన్సురెన్స్ పథకాలు, అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన తదితర పథకాలు గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అలాగే ఆయా పథకాలు ద్వారా పొందే లబ్ధి, ప్రయోజనాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీజీవిబి సీది ఫీల్డ్ ఆఫీసర్ బమ్మిడి సంతోష్‌కుమార్, హిరమండలం సిఎఫ్ఎల్ సెంటర్ కౌన్సిలర్లు, వెలుగు విఓఏ పైడిశెట్టి కోటేశ్వరరావు, స్వయంసహాయక సంఘ సభ్యులు, ఉపాధిహామీ వేతనదారులు, యువత, గ్రామస్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం ఒక పవిత్ర గ్రంథం

**సంతబొమ్మాళి, నవంబర్ 26 ప్రభాతవార్త**



ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం అయిన భారత రాజ్యాంగం ప్రతి భారతీయునికి పవిత్ర గ్రంథం అని పలువురు కొనియాడారు. సంతబొమ్మాళి మండలంలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. దండుగోపాలపురం, బోరుభద్ర ఉన్నత పాఠవాలలో సంతబొమ్మాళి ఆదర్శ పాఠశాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులతో రాజ్యాంగ పరిరక్షణకు పాటుపడతామని ప్రతిజ్ఞ చేయించారు. బోరుభద్ర పాఠశాలలో విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన బాగా ఆకట్టుకుంది. అలాగే రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సంతబొమ్మాళి శాఖ గ్రంథాలయం, భావనపాడు గ్రామ సచివాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రంథాలయ అధికారులు, సచివాలయ సిబ్బంది,రీడర్స్ పాల్గొన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలి

**ఇచ్ఛాపురం, నవంబర్ 26 ప్రభాతవార్త**




డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. భారత రాజ్యాంగ ఆమోదిత దినోత్సవం సందర్భంగా బస్టాండ్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజ్యాంగం అమలు జరిగి 75 ఏళ్లు గడుస్తున్నా కూటమి ప్రభుత్వం రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో హక్కులకు భంగం వాటిల్లిస్తుందని అన్నారు. అలాగే ధర్మపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ఎస్.విశ్వనాథం అధ్యక్షతన రాజ్యాంగ ఆమోద దినోత్సవం జరిగింది. కొళిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ ఆమోదిత దినోత్సవం కార్యక్రమంలో జిల్లా బాలిక విద్యా అధికారి సింహాద్రి నీరజ, ఎంఈఓ కె.అప్పారావు, పద్మావతి, హెచ్ఎం నరేంద్రనాథ్‌పట్నాయక్, పాల్గొన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

రామలక్ష్మణ జంక్షన్ బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా. E mail Id:sbi.11105@sbi.co.in

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

**SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.**

టు, ఋణగ్రహీతల చిరునామా: 1. శ్రీ టేకి ప్రవీణ్, టేకి సత్యనారాయణ (మరణించినారు) యొక్క కొడుకు మరియు చట్టరీత్యా వారసుడు, ఫ్లాట్ నెం.302, తిరుమల రెసిడెన్సీ, ఎల్‌బిఎస్ కాలనీ, శ్రీకాకుళం జిల్లా - 532001. 2. శ్రీమతి టేకి లక్ష్మి, లేటు టేకి సత్యనారాయణ యొక్క భార్య మరియు చట్టరీత్యా వారసురాలు, ఫ్లాట్ నెం.302, తిరుమల రెసిడెన్సీ, ఎల్‌బిఎస్ కాలనీ, శ్రీకాకుళం జిల్లా - 532001.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోవలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది.21-08-2023**న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.20-08-2023** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.26,23,075/-** (అక్షరాల ఇరవై ఆరు లక్షల ఇరవై మూడు వేల డెబ్బై ఐదు రూపాయలు మాత్రమే) + **తేది.21.08.2023** నుండి కాంట్రాక్చ్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.21.10.2023**న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది.26-10-2023**న **(సాక్షి : శ్రీకాకుళం జిల్లా ఎడిషన్ (తెలుగు)** మరియు **టైమ్స్ ఆఫ్ ఇండియా : విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్))** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.21-08-2023**న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

శ్రీకాకుళం ఎస్ఆర్ఓ పరిధిలో, శ్రీకాకుళం మున్సిపల్ ఏరియా, శ్రీకాకుళం మున్సిపాలిటీ & టౌన్, లాల్ బహదూర్ శాస్త్రి నగర్ కాలనీ లే అవుట్, ప్లాట్ నెం.16, టి.ఎస్.నెం.186 & 183/2, ఆర్.ఎస్.నెం.205, 208 పార్ట్, ప్లాట్ నెం.16 లోని 572.22 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 38 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో తిరుమల రెసిడెన్సీ రెండవ అంతస్తు నందు 1045 చ॥అ॥ల సూపర్ బిల్టప్ ఏరియా, కామన్ ఏరియాలతో సహా గల ఫ్లాట్ నెం.302 యావత్తు ఆస్తి సేల్ డీడ్ నెం.3635/2014, తేది.14.07.2014 ప్రకారం లేటు టేకి సత్యనారాయణ, తండ్రి : లేటు వెంకటరావు గారి పేరున కలదు. **ఫ్లాట్ నెం.302 హద్దులు : తూర్పు** : డి. వరప్రసాద్ గారి ఇల్లు, **దక్షిణం** : ఫ్లాట్ నెం.303, **పడమర** : విహెచ్ఎమ్ పాత్రో గారి ఇల్లు, **ఉత్తరం** : ఫ్లాట్ నెం.301. **ఫ్లాట్ నెం.16 హద్దులు: తూర్పు** : డి.నెం.12-30-31 వద్ద గల డి.వరప్రసాద్ గారికి చెందిన ప్లాట్ నెం.17 ఖాళీ స్థలం, **దక్షిణం** : వి.వి. ధర్మారావు గారికి చెందిన ప్లాట్ నెం.25, **పడమర** : విహెచ్ఎమ్ పాత్రో గారికి చెందిన ప్లాట్ నెం.15, **ఉత్తరం** : జి. శ్యామలరావు గారి స్థలం కొంతమేర మరియు లే అవుట్ సి.సి. రోడ్డు.

తేది: 26-11-2024
ప్రదేశం: శ్రీకాకుళం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## విద్యార్థులకు రాజ్యాంగం పట్ల అవగాహన అవసరం

కొయ్యూరు నవంబరు 26 ప్రభాతవార్త



విద్యార్థులకు రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. మంగళవారం మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, అలాగే పాత బాలారం, రొబ్బసింగి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లోనూ, అలాగే మండలంలోని పలు ఇతర పాఠశాలలు, కళాశాలల్లోనూ 75వ రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించి, రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను, ప్రజాస్వామ్య దేశంలో దాని అవసరతను గూర్చి విద్యార్థులకు వివరించారు. భారతదేశ పౌరులంతా భారత రాజ్యాంగాన్ని విధిగా గౌరవించాలని, విదేశాల్లో కూడా భారత రాజ్యాంగానికి ఒక ప్రత్యేక గౌరవం ఉందని తెలిపారు. కాగా వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కే.సుధ, ముఖ్య అతిథి బి. ప్రసాద్, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు ఎస్. వెంకటరమణ, అధ్యాపకుల పి.మంగమ్మ, బి కుమారి, ఎం.శ్రీవిద్య, డి రాజబాబు, ఎం.పుష్ప, డి. శ్రీనివాసరావు, బి. శేఖర్, సౌమిత్రి, భువనేశ్వరిదేవి, అనిత, వసంత మరియు విద్యార్థినులు పాల్గొనగా, రొబ్బసింగిలో హెచ్ఎం గోరా పంతులు బాబు, ఎస్ఎంసి చైర్మన్ చిన్నబ్బాయి, గ్రామ పెద్ద పంట గంగరాజు, అలాగే పాత బాలారంలో హెచ్ఎం , మండల పిఆర్ టి యు అధ్యక్షులు వేంపాటి తలుపులు, సర్పంచ్ అప్పన అప్పలనరస, ఎస్ఎంసి చైర్మన్ బంటు నాగ వెంకట సత్యవతి తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు కళాశాలల్లో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, స్థానిక గ్రామ పెద్దలు, ఎస్ఎంసి చైర్మన్లు పాల్గొన్నారు.

## అంగన్వాడి కార్యకర్త నెలవారీ విధులపై అవగాహన

కొయ్యూరు నవంబరు 26 ప్రభాతవార్త



అంగన్వాడీ కార్యకర్తలు తమ తమ కేంద్రాలలో నెలవారీ నిర్వహించాల్సిన విధుల పట్ల వారికి సిడిపిఓ విజయ కుమారి, సూపర్వైజర్లు, సిబ్బంది అవగాహన కల్పించారు. మంగళవారం మండల కేంద్రంలో నడింపాలెం, కంటారం సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నెలవారీ అంగన్వాడీ కార్యకర్త చేయవలసిన పనులు వివరించారు. పనుల్లో వెనుకబడిన వారికి సహాయకుల ద్వారా పనులు చేయించడం గూర్చి తెలియజేశారు. ప్రతి కార్యకర్త తమ కేంద్రంలో బరువు తక్కువ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించేలా వారిని మోటివేట్ చేశారు. అలాగే అనంతరం మండలంలోని రత్నంపేట టాయిలెట్ నిర్మాణాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఈ రెండు సెక్టార్ల పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా 75వ రాజ్యాంగ దినోత్సవం

రంపచోడవరం, నవంబర్ 26, ప్రభాతవార్త



భారతదేశ ప్రజలందరూ సమానమేనని భారత రాజ్యాంగం ద్వారా చాటి చెప్పిన ఘనత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వారికే దక్కుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఐటిడిఏ సమావేశపు హాల్లో 76వ రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం వారితోపాటు రంపచోడవరం సబ్ డివిజన్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్, ఐటీడీఏ ఏపీవో జనరల్ డిఎన్వి రమణ, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయశాంతి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ భారత స్వతంత్రం కోసం ఎందరో మహానుభావులు ఎన్నో పోరాటాలు చేసి అసువులు బాపి మన దేశానికి 1947 ఆగస్టు 15వ తేదీన అర్ధరాత్రి పూర్తి స్వతంత్రం మన దేశానికి తీసుకు రావడం జరిగిందని ఆయన తెలిపారు. 26నవంబర్1949 సంవత్సరంలో రాజ్యాంగ దినోత్సవం గా మన దేశ కోసం పోరాటం చేసిన ప్రాణాలర్పించిన నాయకులు ప్రకటించడం జరిగిందని ఆయన తెలిపారు. డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలంతా సమానమేనంటూ భారత రాజ్యాంగంలో వ్రాయడం జరిగిందని ఆయన తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్ కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. భారత పార్లమెంటు ద్వారా రాజ్యాంగ సవరణలు నిబంధనల ప్రకారం మార్పులు చేర్పులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. దేశం కోసం పోరాటాలు చేసి ప్రాణాలర్పించిన వారికి, పేద బడుగు బలహీన వర్గాల కోసం రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్ కల్పించిన బాబాసాహెబ్ అంబేద్కర్ వారికి మనమంతా ఎప్పటికప్పుడు గుర్తుపెట్టుకునే బాధ్యత ప్రతి భారతీయ పౌరుడు పై ఉందని ఆయన అన్నారు. దేశంలోనే ప్రతి పౌరుడు రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఓ కె. చిట్టిబాబు, పిఏఓ యల్. రాంబాబు, తాసిల్దార్లు ఏ ఎస్ వి రామకృష్ణ, బాలాజీ, ఎంపీడీవోలు యస్. శ్రీనివాసరావు, విశ్వనాథ్, ఫారెస్ట్ రేంజ్ అధికారి అనుష, 8 డబ్ల్యుఓ రామ తులసి, బి రాజు, శ్రీనివాసరావు, వేణుగోపాల్, నాగభూషణం, పి.భీమిరెడ్డి,ఆర్. వెంకటేశ్వరరావు, చక్రధర్, రాజన్, సి హెచ్. సోమిరెడ్డి, జి.ఆనంద్, డి. ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## అడవిపందుల విధ్వంసం.. వరిచేలు ధ్వంసం..!

కొయ్యూరు నవంబర్ 26 ప్రభాతవార్త



మండలంలోని పలు గ్రామాలలో ప్రస్తుతం అడవి పందుల విధ్వంసంతో వరిచేలు ధ్వంసం అయిపోతున్నాయి. దీనితో జూలై నెలాఖరి నుండి రైతు పడ్డ కష్టం, ఆర్థికవ్యయం పందులపాలైపోతోంది. ఇందులో భాగంగా మండల కేంద్రమైన రాజేంద్రపాలెం గ్రామానికి చెందిన రైతు, జనసేన మండల అధ్యక్షుడు గూడెంలక్ష్మణ్ కు చెందిన వరి చేను పందుల వశమై పాడైపోయింది.తుఫాను వంటి విపత్తులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకున్నట్లే, అడవి పందుల స్వైర విహారంతో పాడైన పంటలకు కూడా నష్టపరిహారం ఇవ్వాలని రైతులు, అలాగే జనసేన మండలాధ్యక్షుడు గూడెం లక్ష్మణ్ కోరుతున్నారు.

## 30 లోపు ప్లాస్టిక్ సంచులకు స్వస్తి చెప్పాలి : ఎంపీపీఓ ఎల్.యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, నవంబరు 26, ప్రభాతవార్త

మండలంలో గల వ్యాపారులు ఈ నెల 30 తేదీ లోపు ప్లాస్టిక్ సంచులు వినియోగానికి స్వస్తి చెప్పాలని యంపీడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలియజేస్తున్నారు. ప్లాస్టిక్ సంచులను వినియోగిస్తే జరిమానాతో బాటు జిల్లా కలెక్టర్ ఆదేశాలు ప్రకారం అతిక్రమిస్తే సీజ్ చేయడం జరుగుతుందని రాజవొమ్మంగి ఎంపీ.డి.ఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. వారపుసంతలో కూడా ప్లాస్టిక్ సంచులు నిషేధమని అన్నారు. వ్యాపార అమ్మకాలు కోసం క్లాత్ సంచులు వాడాలని అన్నారు.

## స్మశాన వాటిక స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

అరకులోయ, నవంబర్ 26, ప్రభాతవార్త



అరకులోయ రైల్వే స్టేషన్ రిక్వెస్ట్ స్టాప్ దగ్గర లో ఉన్న స్మశాన వాటిక స్థలాన్ని మంగళవారం అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం సందర్శించారు. స్మశాన వాటిక స్థలాన్ని ఆక్రమణకు గురి కాకుండా ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు కేటాయింపు కొరకు ప్రభుత్వ అధికారులతో ఫోన్లో మాట్లాడారు. వారం రోజుల్లో నిధులు అంచనా విలువ తయారు చేసి అందించాలని ఆదేశించారు. కాగా ఎవ్వరైనా స్మశాన వాటిక స్థలం అక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మండల వైస్ ఎంపీపీ కె రామన్న, వైసిపి నాయకులు కమిడి అశోక్, సర్పంచ్ రమేష్, వైసిపి సీనియర్ నాయకులు సర్సింగ్, ఎంపీటీసీ సభ్యులు దురియా ఆనంద్,, రామ్మూర్తి, పాంగి చిన్నారావు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గెడ్డం నరసింగరావు, కె గాసి, బురిడీ ప్రకాష్, విజయ్ కుమార్, శుక్ర, తిరుమల, వర్తక సంఘం ప్రతినిధులు కాపుగంటి కృష్ణారావు, చందు పాడి, రాంబాబు, శ్రీనివాసరాజు, సత్తి బాబు, రంగా , గణేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## దట్టమైన పొగ మంచులో చింతపల్లి గ్రామం

చింతపల్లి నవంబర్ 26, ప్రభాతవార్త:

మండలంలో కనిష్ట ఉష్ణోగ్రతలు స్థిరంగా కొనసాగుతున్నాయి. సాయంత్రం నాలుగు గంటలకే చల్లని గాలులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 10 గంటల వరకు మంచు తెరలు వీడడం లేదు. దీంతో చలి నిండు పొందడానికి గ్రామాల్లోని ప్రజలు చలిమంటలు వేసుకుంటున్నారు. మన్యంలోని మంచి అందాలను పర్యాటకులు ఆస్వాదిస్తున్నప్పటికీ, తీవ్రమైన చలిగాలుల తీవ్రతకు ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. సోమవారం నాటికి కనిష్టంగా జి.మాడుగుల, హుకుంపేట 11.9, చింతపల్లి 13.4, అనంతగిరి 13.8, పెదబయలు 14.0, అనంతగిరి 13.8, ఉయ్యూరు 17.2 గా నమోదయినట్లు స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏ.డీ.ఆర్, వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్. ఆళ్ల అప్పలస్వామి తెలిపారు.

## జీవో ఎంఎస్ నెం.124 అమలు చేయండి

పాడేరు, నవంబర్26, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పాడేరు ఏజెన్సీలోని సచివాలయంలో పనిచేస్తున్న హెల్త్ సెక్రటరీ ఈరోజు అల్లూరి జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జమల్ భాషకి వినతి పత్రం అందజేస్తూ... వైద్య ఆరోగ్యశాఖ మరియు పంచాయతీ రాజ్ శాఖ రెండు శాఖల మధ్య వర్క్ ఒత్తిడితో నలిగిపోతున్నామని ఆవేదన వ్యక్తపరిచారు. ఉన్నతాధికారులు జీవో నెంబర్ 124 జారీ చేసి సచివాలయ హెల్త్ సెక్రటరీ అందరు కూడా ఆరోగ్య శాఖ పరిధిలోనే పనిచేయాలని ఆదేశాలు ఇచ్చిన్నప్పటికీ క్రింది స్థాయిలో ఉన్న ఎంపీడీవోలు వాటిని అమలు పరచకుండా మా శాఖ పరిధిలో జీతాలు చెల్లిస్తున్నాం కాబట్టి వైద్య ఆరోగ్య శాఖ విధులతో పాటు మా శాఖలోని కార్యక్రమాలు కూడా చేయాల్సిందేనని పట్టుపడుతున్నారు, ఒకే రోజు రెండు శాఖల అధికారులు పనులకు పిలుస్తున్నారని రెండు శాఖల పనితీరు ఒకరోజు చేయడం సాధ్యం కావడం లేదని కావున దయచేసి మేము ఏ శాఖ పరిధిలో పని చేయాలో అధికారులు తేల్చి చెప్పాలని వారు కోరుతున్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఇచ్చిన పనులు చేయకపోతే డ్యూటీ సర్టిఫికేట్ ఇవ్వడం లేదని, ఎంపీడీవో చెప్పిన పని చేయకపోతే జీతాలు చెల్లించమని అంటున్నారని చాలా గందరగోళం పరిస్థితుల్లో సచివాలయం హెల్త్ సెక్రటరీలు విధులు నిర్వహిస్తూ మానసిక క్షోభకు గురి అవుతున్నామని కావున అధికారులు ఇచ్చిన ఆదేశాలను అమలు చేసే లాగా చొరవ తీసుకోవాలని అల్లూరి జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జమల్ భాషకు విజ్ఞప్తి చేశారు. యూనియన్ అధ్యక్షురాలు ఎంవివి ఎస్ కుమారి, మండల అధ్యక్షులు కె.సుశీల, పుష్పవతి, రాజేశ్వరి గౌరవ అధ్యక్షులు శెట్టి నాగరాజు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ యూనియన్ నాయకులు కె లక్ష్మణరావు పాల్గొన్నారు.

## బాలికను గర్భవతి చేసిన యువకుడిపై పోక్సో కేసు నమోదు

చింతపల్లి నవంబర్ 26, ప్రభాతవార్త:

మండలంలోని ఓ గ్రామంలో బాలికను గర్భవతి చేసిన యువకుడిపై అన్నవరం పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. పోలీసులు కథనం ప్రకారం 14 ఏళ్ల బాలిక 19 యువకుడు ప్రేమించుకున్నారు ఇద్దరి మధ్య శారీరక సంబంధం ఏర్పడడంతో బాలిక గర్భవతి అయింది. ఈ విషయం తెలుసుకున్న తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 75వ రాజ్యాంగ దినోత్సవం

పాడేరు,నవంబర్26, ప్రభాతవార్త:



పాడేరుప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగము వారి ఆధ్వర్యంలో 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వణుము చిట్టి అబ్బాయి మాట్లాడుతూ భారత రాజ్యాంగ రచనలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషిని కొనియాడారు. భారత రాజ్యాంగము విశాలమైనది. దీని గురించి యువతి యువకులు రాజ్యాంగ పీఠికలో ఉన్న అంశాలను కులం కుశంగా చదివి అవగాహన చేసుకోవాలని సూచించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను విద్యార్థిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు. వైస్ ప్రిన్సిపల్ డా.టిఎన్ రసూల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో ఉన్న ప్రాథమిక హక్కులు విధులు స్వేచ్ఛ సమానత్వం గురించి వివరించారు. రాజనీతి శాస్త్ర విభాగధిపతి డా.వి.రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో ఉన్న రాజ్యాంగాల కన్నా మన భారతదేశ రాజ్యాంగము చాలా విశాలమైనది. అతి దృఢమైనది రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాల గురించి మరియు ప్రతి విద్యార్థి రాజ్యాంగ పీఠికలో ఉన్న అంశాల గురించి విరివిగా తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ పి కోటేశ్వరరావు ఏ మురళీధర్ పి సౌజన్య సుమిత్ర ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డా.డి గణేష్ జి దామోదర్‌రావు జి గౌరీ శంకర్రావు, జి.భాస్కర్ రావు వి.శంకర్రావు, ఇవి జయలక్ష్మి అచ్యుత్, గోవిందరాజు, మత్స్యరాజు మణికుమార్, రాధాకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

## హింసకు వ్యతిరేకంగా ప్రచారం చేయండి: జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

పాడేరు నవంబరు26, ప్రభాతవార్త



జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామీణాభివృద్ధి శాఖ హింసకు వ్యతిరేకంగా కలిసి కట్టుగా ఒకే స్వరం అనే నినాదంతో రూపొందించిన గోడ పత్రికను డి. ఆర్.డి.ఏ .పి.డి.వి. మురళి, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ డిఎస్‌డి ఓ రోహిణి, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి. ఎస్. నంద్, జిల్లా ఉద్యానవన అధికారి రమేష్ కుమార్ రావు, తదితరులతో కలిసి ఆవిష్కరించారు. గోడ పత్రికలను అన్ని మండల కేంద్రాలకు, గ్రామైఖ్య సంఘాలకు పంపించి జెండర్ ఆధారిత హింసపై చైతన్యవంతం చేయాలని సూచించారు.

## డిసెంబర్ 7న సాయుధ దళాల పతాక దినోత్సవం

పాడేరు,నవంబరు26, ప్రభాతవార్త



డిసెంబర్ 7న జరగ నున్న సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ఆఫీస్ నందు మంగళవారం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పతాక దినోత్సవంకు సంబంధించిన స్టిక్కర్లు మరియు కారు ఫ్లాగ్స్ పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ స్టిక్కర్లను జిల్లాలోని వివిధ కార్యాలయమునకు పంపి వాటి అమ్మకం ద్వారా వచ్చిన సొమ్మును యుద్ధంలో మరణించిన/ గాయపడిన వారి కుటుంబాలకు సంక్షేమం కొరకు వినియోగిస్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి జి. సత్యానందం మరియు సీనియర్ సహాయకులు శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

## వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్‌ని కలిసిన రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

అరకులోయ, నవంబర్ 26, ప్రభాతవార్త



వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ గా నూతనంగా ఎంపిక కాబడి, మంగళవారం ప్రమాణ స్వీకారం చేసిన ప్రణవ్ గోపాల్ కు రాష్ట్ర జిసిసి చైర్మన్, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పుష్ప గుచ్ఛం అందించి తన శుభాకాంక్షలు తెలియజేశారు. వి.ఎం.ఆర్.డి.ఏ అభివృద్ధి కి కృషి చేయాలని ఈ సందర్భంగా జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కోరారు. దారెలా సర్పంచ్ పాండు రంగ స్వామి, అందిబ సర్పంచ్ సత్యనారాయణ, టీడీపీ నాయకులు జగదీష్, మురళి, అచ్చిబాబు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ,జాతీయ న్యాయ దినోత్సవ వేడుకలు

వి.ఆర్.పురం, నవంబర్ 26, ప్రభాతవార్త



మండల కేంద్రం వి.ఆర్. పురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఘనంగా భారత రాజ్యాంగ, జాతీయ న్యాయ దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. వేడుకలను పురస్కరించుకొని రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ పి.రాజు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజు భారత రాజ్యాంగ దినోత్సవం, జాతీయ న్యాయ దినోత్సవం గురించి విద్యార్థులకు వివరించారు. మన రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26.న ఆమోదించటం జరిగిందన్నారు. అప్పటి నుండి ప్రతీ సంవత్సరం నవంబర్ 26.భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకోవటం జరుగుతుందన్నారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన నవంబర్ 26. రోజునే 1979 నుండి జాతీయ న్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామని ఆయన అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా భారత పౌరులందరికి సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామిక, ఆర్థిక, సామాజిక, రాజకీయ, భావ ప్రకటన స్వేచ్ఛ లభించాయని ప్రిన్సిపాల్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రూ. 630 కోట్లతో జెజె ఎంలో తాగునీటి పథకాల నిర్మాణం

పాడేరు నవంబరు 26, ప్రభాతవార్త



జిల్లా వ్యాప్తంగా జల్ జీవన్ మిషన్ పథకంలో రూ.630 కోట్లతో తాగునీటి పథకాలను నిర్మిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ .దినేష్ కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్ నుండి గ్రామీణ నీటి సరఫరా విభాగం, పౌర సరఫరాలు, డి.ఆర్.డి. ఏ, విద్యా శాఖ, ఆహార భద్రత, మార్కెటింగ్, మార్క్‌ఫెడ్, నైపుణాభివృద్ధి సంస్థ, గిరిజన సంక్షేమం (విద్య) అధికారులతో మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. గడప గడపకు పూర్తి స్థాయిలో తాగునీరిందంచిన తరువాతనే పథకం పనులు పూర్తి చేసామని చెప్పాలన్నారు. నీరివ్వకుండా పథకం పనులు ముగిస్తే సంబంధిత అధికారుల నుండి రికవరీ చేస్తామని అన్నారు. జిల్లాలో 46 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రైతులకు నష్టం లేకుండా ధాన్యం కొనుగోలుపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. సాధారణ రకం ధాన్యానికి రూ.2300లు, ఎ గ్రేడు రకం ధాన్యానికి రూ.2320లు రైతులకు మద్దతు ధర అందించాలని చెప్పారు. సేకరించిన ధాన్యాన్ని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని రైసు మిల్లుకు తరలించాలని ఆదేశించారు. అదేవిధంగా రాగులకు 20 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి క్వింటా రాగులకు రూ. 4290లు మద్దతు ధర చెల్లించాలని స్పష్టమైన ఆదేశాలు సంబంధిత పౌర సరఫరాల అధికారులకు జారీ చేసారు. లబ్దిదారులకు అందిస్తున్న చౌక బియ్యం పక్కదారి పట్టకుండా డి.ఆర్. డిపోలను స్పెషల్ డ్రైవ్ పెట్టి తనిఖీ చేయాలని చెప్పారు. చౌక బియ్యం అక్రమ రవాణ చేసే వారిపై 6ఎ కేసులు, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాలకు రుణ పరపతిని పెంచాలని డి. ఆర్.డి. ఏ అధికారులకు సూచించారు. అదే విధంగా స్వయం సహాయ సంఘాలకు గతంలో ఇచ్చిన రుణాలను సకాలంలో రికవరీ చేయాలని ఆదేశించారు. రాజవొమ్మంగి, అడ్డతీగల, రంపచోడవరం ఎపిఎంల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసారు. వారపు సంతల్లో నకిలీ సరుకు విక్రయించకుండా ఆహార భద్రతా అధికారులు తనిఖీలు నిర్వహించాలన్నారు. స్వయం సహాయ సంఘాలతో వారపు సంతల్లో మార్టులు ఏర్పాటు చేయాలని సూచించారు. మార్టులలో నిత్యావసర సరుకులు పావు కిలో ప్యాకెట్లు తయారు చేసి వినియోగదారులకు విక్రయించాలని స్పష్టం చేసారు. వారపు సంతల్లో గిరిజనేతరులు ఎంత మంది ? గిరిజనులు ఎంత మంది వ్యాపారాలు చేస్తున్నారో గుర్తించాలన్నారు. వారపు సంతల్లో వసూళ్లు చేస్తున్న ఆశీళ్ల ఎంత మేరకు పంచాయతీలకు చెల్లిస్తున్నారో ఎంపిడి ఓలు దృష్టి పెట్టాలన్నారు. వారపు సంతలను తాహశీల్దారులు, ఎంపిడి ఓలు తనిఖీ చేయాలని అన్నారు. డిసెంబరు 7 వ తేదీన అన్ని యాజమాన్యాల విద్యా సంస్థలో పేరెంట్ టీచర్ మీట్ను వచ్చేనెలలో ఘనంగా నిర్వహించాలని సూచించారు. తరగతులు వారీగా తరగతి గదిలోనే నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. ఆరోజు ఆర్బి ఎస్ కె హెల్త్ కార్డులను విద్యార్థులకు పంపిణీ చేయాలన్నారు. ఔత్సాహిక వ్యాపార వేత్తలకు ఇండియన్ లేబర్ ఆర్గనైజేషన్ సంస్థ ఆధ్వర్యంలో యువతకు పరిశ్రమలు, వ్యాపారాలు నెలకొల్పడానికి శిక్షణ అందిస్తారని మండలం నుండి ఐదుగురు చొప్పున గుర్తించాలని చెప్పారు. ఉద్యోగాల కోసం మీకోసం లో ఫిర్యాదు చేస్తున్న నిరుద్యోగ యువత బయోడేటాను నైపుణాభివృద్ధి సంస్థ అధికారులు తయారు చేసి ఉద్యోగాలు ఇస్తున్న పోర్టల్లో పొందుపరచాలని సూచించారు.ఈ సమావేశంలో డి. ఆర్ .డి. ఏ. పి.డి. వి.మురళి, జిల్లా పౌర సరఫరాల అధికారి బి. గణేష్ కుమార్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ.ఇ.జవహర్ కుమార్, మండల ప్రత్యేకాధికారులు ఎస్.బి. ఎస్.నంద్, రమేష్ కుమార్ రావు, సిపి ఓ ఎస్ ఎస్ ఆర్ కె. పట్నాయక్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎల్. రజని, జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీ రావు, జిల్లా నైపుణాభివృద్ధి అధికారి రోహిణి, మార్కెటింగ్ ఎడి రాకేష్, డ్వామా పి.డి. డా వి. విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలి

రంపచోడవరం నవంబర్ 26 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం అంబేద్కర్ సెంటర్ వద్ద 75 వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం పాత్ర ప్రాముఖ్యతను తెలియజేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులపై దాడులు అక్రమ కేసులతోపాటు ప్రశ్నించే గొంతులను నొక్కడంతో రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం సర్పంచ్ మంగా బొజ్జయ్య, ఎంపీపీ బంధం శ్రీదేవి, జడ్పిటిసి పండ వెంకటలక్ష్మి, జిల్లా అధ్యక్షురాలు కావరపు రూతు, అన్నవరం దేవస్థానం మాజీ బోర్డు మెంబర్ కాటుకోడి పూజ, తదితర సర్పంచులు ఎంపీటీసీలు వార్డ్ మెంబర్లు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా శిశు సంక్షేమ శాఖపై పాలకుల చిన్నచూపు

చింతూరు నవంబర్ 26 ప్రభాతవార్త




మహిళా శిశు సంక్షేమ శాఖపై పాలకుల చిన్నచూప కారణంగా దేశ భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన అంగన్‌వాడి కేంద్రాలు అసౌకర్యాలు, అపరిశుభ్రంగా,కూలటానికి సిద్ధంగా,కొన్ని అద్దె భవనాల్లో మగ్గుతూ దేశ ప్రగతిని వెక్కిరిస్తున్నారు. భారతదేశంలో పుట్టిన ప్రతి శిశువు సంరక్షణ,వారి అభివృద్ధికి బాటలు వేయటంలో ఐసిడియస్ కీలకపాత్ర పోషిస్తుంది.మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ పరిధిలో దేశవ్యాప్తంగా ఐసిడియస్ శాఖ కార్యకలాపాలు నిర్వహిస్తుంది.కాని కొన్ని దశాబ్దాలుగా ప్రభు త్వాలు మారుతున్నా ఈ శాఖలో కూడా సమస్యల పరిష్కారం కావటం లేదు.దాంతో దేశపునాధులకు మూలాలు అయిన శిశు సంరక్షణ దేశవ్యాప్తంగా నిర్లక్ష్యానికి గురిఅవుతుందా అనే అనుమానం కలుగుతుంది.దేశవ్యాప్తంగా పుట్టిన ప్రతి బిడ్డకు పోష్టికాహారలోపాన్ని పరిష్కరించటం,పిల్లల ఆరోగ్యం పెంపొందించటం,బాల్యవిద్యకు భరోసా కల్పించటంలో అంగన్‌వాడి కేంద్రాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి.ఈ అంగన్‌వాడి కేంద్రాల ద్వారా బాలల అభివృద్ధి,సామాజిక భావోద్వేగ వికాసాన్ని పెంపొందించటానికి ఉత్తేజపరిచే వాతావరణ అంగన్‌వాడి కేంద్రాల వద్ద కల్పించాలి.పిల్లల వయస్సుకు తగ్గట్టు విద్యబొమ్మలు వంటి కార్యక్రమాలను ఈ కేంద్రాల ద్వారా అందించబడుతాయి.దాంతో దేశభవిష్యత్తుకు పునాదులు అయిన చిన్నారులు ఈ కేంద్రాలు ద్వారా బాహ్య ప్రపంచానికి మెల్లగా మెల్లగా పరిచయం అవుతారు.దానికోసం భారతదేశంలో 1975లో ఐసిడియస్(ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీస్) పేరుతో ప్రారంభించిన ఈ ప్రాజెక్టును నేటికి కొనసాగిస్తున్నారు.కాని పాలకుల నిర్లక్ష్యమో,లేక నిధుల లేమో తెలియదుకాని చిన్నారుల్లో బావోద్వేగ వికాసాన్ని పెంపొందించి వారిని ఉత్తేజపరిచే వాతవరణం మాత్రం అంగన్‌వాడి భవనాల వద్ద కనిపించటం లేదు.ఎక్కడ చూసిన శిధిలమైన భవనాలు,కూలటానికి సిద్ధంగా ఉన్న భవనాలు,నేటికి సొంత భవనాలు లేక అద్దె కొంపలు,ఇరుకు గదులు,కనీస రక్షణ చర్యలు లేని భవనాలు,కూలుతున్న గోడలు,పెచ్చులూడుతున్న స్లాబులు,మంచినీటి కటకట అన్నట్టు ఉంది పరిస్థితి.ఐసిడియస్ ఉన్నతాధికారుల పరిధిలో అన్ని రికార్డులు కంపూర్‌లో భద్రంగా ఉన్న సమస్యలు పరిష్కారం కావాలి అంటె నిధులు కావాలి.ఆ నిధుల లేమి కారణంగా ఈ శాఖలో కూడా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు ఉంది పరిస్థితి.ఇది దేశవ్యాప్తంగా అక్కడక్కడ ఉన్న సమస్య అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణా విడిపోయే సమయంలో తెలంగాణాలోని కొన్ని జిల్లాల నుంచి కొన్ని మండలాలు,ప్రాంతాలు ఆంధ్రాలోని కొన్ని జిల్లాల్లో కలపబడ్డాయి.ఆ ప్రాంతాల్లో పరిస్థితి మరింత దయనీయంగా ఉంది.ఉమ్మడిగా ఉన్నప్పుడు మహిళా ,శిశు సంక్షేమశాఖ ద్వారా నిధులను మంజూరు చేసి అవసరమైన చోట భవనాల నిర్మాణాన్ని చేపట్టి కొంతలో కొంతైనా సమస్య సరిష్కారం అయ్యేది.కాని విభజన తరువాత ఆ సమస్య జఠిలం అయ్యింది.ఉధాహరణకు ఖమ్మం జిల్లా నుంచి పోలవరం పెరుతో ఏడుమండలాలను విడదీసి వాటిలో మొదట తూర్పుగోదావరి జిల్లాలో నాలుగు మండలాలు చింతూరు,ఎటపాక,కూనవరం,వి.ఆర్.పురం మండలాలను కలిపారు.ప్రస్తుతం ఆ మండలాలు తూర్పుగోదావరి నుంచి అల్లూరి జిల్లాలో (పాడేరులో) కలిపారు.దీని వల్ల ఈ మండలాల పరిస్థితి విభజనకు ముందు పిండిరూపంలో ఉన్న మండలాల పరిస్థితి విభజన తరువాత తూర్పుగోదావరిలో కలిపి పెనంమీదకు మార్చారు.ఆ తరువాత అల్లూరి జిల్లాలో కలిపి పెనం మీదనుంచి పొయ్యిలో పడేశారు.దాంతో ఇక్కడ ప్రజలు మింగలేక,కక్కలేక చావాల్సిన పరిస్థితి.ఇవిగాక పశ్చిమగోదావరి జిల్లాలో వేలేరుపాడు, కుక్కునూరు మండలాలను కలిపారు. మొత్తానికి ఏడుమండలాలకు విలీన మండలాలు అని పేరుపెట్టారు.ఈ మండలాల్లో రాష్ట్ర విభజనకు ముందు మంజూరైన అంగన్‌వాడి భవనాలు సగం సగం కట్టి వదిలేశారు.దానితరువాత వాటి గురించి ఎపి ప్రభుత్వం కాని,అధికారులు కాని పట్టించుకోలేదు.దాంతో అవి సగంలో ఆగిపోయి దెయ్యాల కొంపల్లా తయారయ్యాయి.అసలు వాటిని ఎందుకు పూర్తి చేయలేదు.ఒకవేళ రాష్ట్ర విభజన తరువాత నిధులు రాకపోతె ఆ భవనాలు పూర్తి చేయటానికి జిల్లా కలెక్టర్ పరిధిలో ఏదో ఒక ఇంజనీరింగ్ విభాగానికి అనుసధానం చేసి భవనాలను పూర్తి చేసి ఉపయోగంలోకి తేవటానికి ఎంత ఖర్చు అవుతుంది అనే అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి నివేధిక అందజేసి మంజూరుచేయించి భవనాలను పూర్తి చేయాలి.ఆ దిశగా ఎక్కడా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.ఒక్కో మండల పరిధిలో దాదాపు 100 నుంచి 150 వరకు అంగన్‌వాడి భవనాలు ఉంటె వాటిలో సగం అంగన్‌వాడి సెంటర్లకు భవనాలు లేవు,ఉన్న భవనాలు కూడా అసౌకర్యాలతో వర్షాలకు కురుస్తూ,కూలిపోతున్న గోడలతో ,సౌకర్యాల లేమితో ఉన్నాయి. ఇ అంగన్‌వాడి సెంటర్‌ల వద్ద ప్రత్యేకించి తల్లులకు, గర్భిణి స్త్రీలకు ,పిల్లల సంరక్షణ,పోషణ,ఆరోగ్యం,మరియు పరిశుభ్రత,పోష్టికాహారం,టీకాలు వంటి కార్యక్రమాలకు శ్రీకారం చడతారు. నిర్లక్ష్యంపు నీడలో చిన్నారులు అసౌకార్యాల నడుమ ఎందుకు ఉండాల్సి వస్తుంది అనేది ప్రశ్న?.ఈ సమస్యల పరిష్కారానికి పాలక ప్రభుత్వాలు కీలక చర్యలు తీసుకోని పరిస్థితిని సరిదిద్దాలి.ప్రతి అంగన్‌వాడి భవనం వద్ద కనీస సౌకర్యాలు అయిన త్రాగునీరు,మరుగుదొడ్లు,చుట్టు ప్రహరిగోడ,చిన్నారులు ఆడుకునేలా ఆటస్థలం,విద్యుత్ సౌక్యరం,కనీస రక్షణ చర్యలు,నూతన భవనాలు,శిధిల వస్థలో ఉన్న భవనాల స్థానంలో నూతన భవనాల నిర్మాణం,అద్దె భవనాలకు స్వస్తి చెప్పి సొంత భవనాలు నిర్మించటం వంటి చర్యలు తీసుకోవాలి.ఏజెన్సీ ప్రాంతాల్లో ఈ సమస్య చాలా జఠిలంగా ఉంది.ఈ సమస్య పరిష్కారానికి ఆయా జిల్లాల పరిధిలో ఉన్న ఉన్నతాధికారులు ు దీనిపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలి.ప్రతి మండలానికి సిడిపివోను నియమించటం,ప్రతి అంగన్‌వాడి సెంటర్ యొక్క పూర్తి వివరాలు కంప్యూటర్‌లో పొందిపర్చి ఉంటాయి కాబట్టి సమస్య పరిష్కారం చాలా సులభం.ఏఏ సెంటర్ పరిధిలో ఏఏ సమస్యలు ఉన్నాయి,వాటి పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలను, ,సమస్యల పరిష్కారానికి కావలసిన బడ్జెట్ సమీకరణ వంటి అంశాలపై ఉన్నతాధికారులు దృష్టిసారించాలి. నూతన ఒరివడికి శ్రీకారం చట్టాలన్న ఆశయంతో చింతూరు నుంచి ఐసిడియస్ సమస్యలపై అందిస్తున్న ఈ ప్రత్యేక కథనంపై జిల్లా కలెక్టర్ స్పందించి అల్లూరి జిల్లాలో మన్యం మారుమూల గ్రామాల్లో అంగన్‌వాడి భవనాల దుస్థితిపై స్పందించి ప్రత్యేక చర్యలు చేపట్టి అంగన్‌వాడి భవనాల నిర్మాణం కోసం కృషిచేయాలని కోరుతూ ప్రభాతవార్త అందిస్తున్న ఈ ప్రత్యేక కథనం.

తెర

## 'కన్నప్ప' రిలీజ్ డేట్ వచ్చేసింది..

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా భారీ ఎత్తున కన్నప్ప మూవీ రాబోతోంది. అవా ఎంటర్టైన్మెంట్స్, 24ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. భారీ బడ్జెట్ కేటాయించి డా.మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ మూవీకి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన పోస్టర్లు, గ్లింప్స్, టీజర్ ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌లో అంచనాలు పెంచేశాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. కన్నప్ప టీం ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించుకుంటున్న సంగతి తెలిసిందే. కన్నప్ప రిలీజ్ అయ్యే లోపు ఈ పన్నెండు జ్యోతిర్లింగాలను దర్శించుకుంటామని విష్ణు మంచు చెప్పారు. ఈ క్రమంలో ఉజ్జయినీ మహాకాళేశ్వర్ దేవాలయంలో కన్నప్ప రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. కన్నప్ప మూవీని 25 ఏప్రిల్, 2025న భారీ ఎత్తున అన్ని భాషల్లో రిలీజ్ చేయబోతోన్నట్టుగా ప్రకటించారు. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రానికి హాలీవుడ్ టెక్నీషియన్లు పని చేశారు. అంతర్జాతీయ స్థాయిలో ఈ చిత్రాన్ని రూపొందించారు. న్యూజిలాండ్ అందాలను తెరపై ఆవిష్కరించి, కన్నప్పతో గ్రాండ్ విజువల్ ట్రీట్ ఇచ్చేందుకు ప్లాన్‌చేశారు. ఇకపై కన్నప్ప నుంచి వచ్చే అప్డేట్‌లు ప్రేక్షకుల్లో మరింతగా అంచనాల్ని పెంచనున్నాయని చిత్ర యూనిట్ తెలిపింది. కన్నప్పచిత్రంలో ప్రభాస్, అక్షయ్‌కుమార్, మోహన్ లాల్, శరత్ కుమార్, మధుబాల, దేవరాజ్, ముఖేష్ రిషి, మంచు అవ్రామ్, అర్పిత్ రంకా, బ్రహ్మానందం వంటి మహామహులు నటించిన సంగతి తెలిసిందే.



## 'ఝాన్సీ ఐపిఎస్' ప్రీ రిలీజ్ ఈవెంట్

ఆర్ కె ఫిలిమ్స్ పతాకంపై ప్రతాని రామకృష్ణ గౌడ్ నిర్మాతగా, బ్యూటీ క్వీన్ లక్ష్మీ రాయ్ ప్రధానపాత్రలో గురుప్రసాద్ దర్శకత్వంలో తమిళంలో విడుదలై ఘన విజయాన్ని సాధించిన ఝాన్సీ ఐపీఎస్ చిత్రం ఈనెల 29న తెలుగులో గ్రాండ్‌గా విడుదలకు సిద్ధమైంది. తాజాగా ఝాన్సీ ఐపీఎస్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మాత ఎ గురురాజ్ మాట్లాడుతూ, ఝాన్సీ ఐపీఎస్ సినిమా కంటెంట్ చాలా పవర్‌ఫుల్‌గా ఉంది. ఈ చిత్రంలో లక్ష్మి రాయ్ యాక్షన్ ప్రేక్షకుల్ని బాగా ఆకట్టుకుంటుంది అన్నారు. చిత్ర నిర్మాత డా. ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, కర్తవ్యం వంటి లేడీ ఓరియెంటెడ్ పోలీస్ స్టోరీతో ఘన విజయాన్ని అందుకున్న నిర్మాత ఏఎం రత్నం మా 'ఝాన్సీ ఐపీఎస్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు అతిథిగా రావడం సంతోషంగా ఉంది అన్నారు. టీ మా ప్రెసిడెంట్ రశ్మి ఠాకూర్ మాట్లాడుతూ, ఝాన్సీ ఐపీఎస్ సినిమా తమిళం, మలయాళంలో ఇప్పటికే పెద్ద విజయం సాధించింది. ఇప్పుడు తెలుగులోకి రామకృష్ణ గౌడ్ తీసుకొస్తున్నారు అన్నారు. నటి అక్సా ఖాన్ మాట్లాడుతూ, ఝాన్సీ ఐపీఎస్ సినిమా ట్రైలర్‌కు నేను బాగా కనెక్ట్‌అయ్యాను. ఈ నెల 29న ఈ చిత్రాన్ని థియేటర్స్‌లో మీ ఫ్రెండ్స్, ఫ్యామిలీతో కలిసి చూడండి అన్నారు. నిర్మాత ఏఎం రత్నం మాట్లాడుతూ, సినిమాలు ఎందరికో స్ఫూర్తినిస్తాయి. నా కర్తవ్యం మూవీ చూసి చాలామంది అమ్మాయిలు పోలీస్ డిపార్ట్‌మెంట్‌లోకి వచ్చేందుకు ఆసక్తి చూపించారు అన్నారు. నటుడు సుమన్ మాట్లాడుతూ, రత్నం ఎన్నో గొప్ప సినిమాలు నిర్మించారు. అప్పట్లో మేము చేసిన మూవీస్ చూసి యూత్ ఇన్స్‌పైర్ అయ్యేవాళ్లు. ఇప్పుడు మహిళలు మరింతగా పోలీస్ డిపార్ట్‌మెంట్‌లోకి రావాల్సిన అవసరం ఉంది. ఝాన్సీ ఐపీఎస్ సినిమా ఆ స్ఫూర్తిని ప్రేక్షకుల్లో కలిగిస్తుందని ఆశిస్తున్నాను. రామకృష్ణగౌడ్‌కి ఈ సినిమా మంచి పేరు, డబ్బు తీసుకొస్తుందన్నారు.






## 29న 'ఉక్కు సత్యాగ్రహం' విడుదల


విశాఖ ఉక్కు తెలుగు వారి హక్కు నినాదంతో దర్శక, నిర్మాత, హీరో, జనం స్టార్ సత్యారెడ్డి నిర్మాణంలో ప్రజా యుద్ధనౌక, విప్లవ కవి గద్దర్ నటించిన ఆఖరి చిత్రం, ఉక్కు సత్యాగ్రహం. ఈ సినిమాకి సంబందించిన విడుదల తేదీని మంగళవారం ప్రకటించారు. ఈ సినిమాని ఈ నెల 29న బ్రహ్మాండంగా విడుదల చేస్తున్నారు. గద్దరన్న మూడు పాటలు పాడి రెండు పాటల్లో మరియు కొన్ని సందేశాత్మక సీన్స్‌లో నటించారు. గోరేటి వెంకన్న, సుద్దాల అశోక్ తేజ అద్భుతమైన సాహిత్యం అందించారు. ఈసందర్భంగా పెట్టిన ప్రెస్ మీట్‌లో దర్శకులు సత్యారెడ్డి మాట్లాడుతూ, విప్లవ కవి గద్దర్ అన్న నటించిన ఆఖరి చిత్రం ఉక్కు సత్యాగ్రహం



ఈ నెల 29న విడుదల కానుంది. తన పదవికి తృణప్రాయంగా రాజీనామా చేసిన లక్ష్మి నారాయణతో పాటు ఎంతో మంది ఉద్యమకారులని దృష్టిలో ఉంచుకొని ఈ సినిమా కథా నాయకుడి పాత్ర గద్దర్ తీర్చిదిద్దారు. ఈ సినిమా నిజ జీవితానికి దగ్గరగా ఉన్న ఉద్యమ చిత్రం అని అన్నారు. ఎక్స్ సీబీఐ డైరెక్టర్ వీవీ లక్ష్మినారాయణ మాట్లాడుతూ, ఉక్కు సత్యాగ్రహం చిత్రం ద్వారా, విశాఖ స్టీల్ ప్లాంట్‌ని ఏ విధంగా ప్రయివేటీకరణ చేస్తున్నారు, అక్కడి ప్రజలు ఎలా అడ్డుకుంటున్నారు అనేదిచూపించారు. కొన్ని సన్నివేశాలు చూసాను, ఈ సినిమా ఇన్స్పిరింగ్‌గా ఉంది. ఈ సినిమా చూస్తుంటే, ఈ ప్రక్రియలో మనం కూడా భాగస్వామ్యం అవ్వాలని అనిపిస్తుంది. గద్దర్ కూడా ఈ సినిమాలో నటించడం మంచి విషయం. ఆయన నన్ను లచ్చన్న ఎట్లున్నావ్ అని పలకరించేవారు. ఆయన స్వయంగా నటించిన సినిమా ఇది. ఆయన స్ఫూర్తిని ఈ సినిమాలో నింపారు. ఈ సినిమా బ్రహ్మాండమైన విజయం చవిచూస్తుందని, అందరూ సినిమాని ఆదరిస్తారని, విశాఖ స్టీల్ ప్లాంట్‌ని ప్రయివేటీకరణకాకుండా ఉంటుందని కోరుకుంటూ, ఈ సినిమాలో నటించిన అందరికీ విజయం దక్కాలని ఆశిస్తున్నాను. ఈ సినిమా దర్శకులు సత్యారెడ్డికి కూడా నా అభినందనలు అని తెలిపారు. గద్దర్ కూతురు వెన్నెల మాట్లాడుతూ, ఉక్కు సత్యాగ్రహం సినిమా విడుదల తేదీని అనౌన్స్ చేసేందుకు మీ ముందుకు వచ్చాను. గద్దర్ అన్న హైదరాబాద్ నుంచి విశాఖకు బయల్దేరి మళ్ళీ ఇంటికొచ్చే వాళ్ళు. ఈ సినిమా కోసం ఆయన చాలా సమయం కెటించారు. స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ చేయకూడదు అనేది ఆయన ఉద్దేశ్యం. ఎవరైతే తమ రక్తం చిందించి స్టీల్ ప్లాంట్‌ని డెవలప్ చేసారో, వాళ్ళని కోసం ఈ సినిమా చేసారు గద్దర్ గారు. ఆయన ఈ సినిమాలో నటించినట్టు లేదు, జీవించినట్టు ఉంది. ఈ సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. నటీనటులు: గద్దర్, సత్యారెడ్డి, పల్సర్‌బైక్ ఝాన్సీ, ఎమ్మెల్యే ధర్మశ్రీ, ఎం వి వి సత్యనారాయణ, ప్రసన్నకుమార్, వెన్నెల. సాంకేతిక నిపుణులు: సంగీతం: శ్రీకోటి.

## 29న 'మిస్ యు'

హీరో సిద్దార్థ్ నటించిన లేటెస్ట్ మూవీ మిస్ యు. ఎన్ రాజశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం నవంబర్ 29న గ్రాండ్ రిలీజ్‌కి సిద్ధం అవుతోంది. ఈ మేరకు రిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు. 7 మైల్స్ పర్ సెకండ్ సంస్థ నిర్మాణంలో ఈ చిత్రం తెరకెక్కింది. ఆషిక రంగనాథ్ హీరోయిన్‌గా నటించారు. ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. సిద్ధార్థ్‌తో పాటు హీరోయిన్ ఆశిక రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో సిద్ధార్థ్ మాట్లాడుతూ, నా తెలుగు ప్రేక్షకులకు నమస్కారం. మిస్ యు సినిమా నాకు చాలా ప్రేత్యేకం, డైరెక్టర్ రాజశేఖర్ వచ్చి ఈ కథ చెప్పినప్పుడు చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. చాలా రోజుల తరువాత ఒక క్యూట్ లవ్ స్టోరీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాను. గిబ్రాన్ ఈ సినిమా కోసం ఎనిమిది సూపర్బ్ ట్యూన్స్ ఇచ్చారు. మ్యూజికల్ లవ్ స్టోరీగా మిస్ యు సినిమా నవంబర్ 29న థియేటర్స్‌లో రాబోతోంది. ఈ సినిమా మీద నాకు నమ్మకం ఉంది. ఆడియన్స్ తప్పకుండా ఈ సినిమాను బాగా రిసీవ్ చేసుకుంటారని అనిపిస్తుంది. ఈ చిత్ర నిర్మాత శామ్యూల్ మాత్యూస్ డైరెక్టర్ రాజశేఖర్ అడిగింది ఇచ్చారు. సినిమాను మంచి ప్రొడక్షన్స్ వాల్యూస్‌తో నిర్మించారు. మంచి ప్యాషన్ ఉన్న నిర్మాత, ఈ జనరేషన్‌లో ఉన్న యంగ్ స్టర్స్‌కు ఈ మూవీ బాగా కనెక్ట్ అవుతారు. అన్ని ఎలిమెంట్స్‌తో మిస్ యు సినిమా రాబోతోంది. ఈ సినిమా తరువాత నాకు



మరిన్ని మంచి లవ్ స్టోరీస్ రాబోతున్నాయి. మిస్ యు సినిమాను తెలుగులో నవంబర్29న రిలీజ్ చేస్తున్న ఏషియన్ సురేష్ సంస్థకు ప్రేత్యేక కృతజ్ఞతలు. త్వరలో మరిన్ని మంచి సినిమాలతో మీ ముందుకు రాబోతున్నాను అన్నారు. లవ్ ఎంటర్టైనర్‌గా తెరకెక్కిన ఈ చిత్రంలో సిద్దార్థ్ మునుపటిలా తనలోని రొమాంటిక్ వైబ్స్ చూపించబోతున్నాడు. అదే విధంగా ఈ చిత్ర కథ ఫీల్ గుడ్ కంటెంట్‌తో ఉండబోతోంది.

## 'మెగా స్టార్ ఫ్యాన్' మూవీ ట్రైలర్

అల్లు ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై అల్లు శ్రీరాములు నాయుడు నిర్మాణంలో కిరణ్ వారియర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం మెగా స్టార్ ఫ్యాన్ ఈ సినిమాలో పింగ్ పాంగ్ సూర్య, డార్లింగ్ ఫేమ్ నర్సింహా కీలక పాత్రలలో నటించగా ఈ సినిమా ట్రైలర్‌ను డైరెక్టర్ ఏ.కోదండ రామిరెడ్డి చేతులు మీదుగా విడుదల చెయ్యడం జరిగింది. కోదండ రామి రెడ్డి మాట్లాడుతూ, సినిమా ట్రైలర్ చాలా బాగుంది మెగా అభిమానులు ఈ సినిమాని ఆదరించాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ సినిమాలో నటించిన నటీనటులకు మరియు దర్శక నిర్మాతలకు ఆయన అభినందనలు తెలిపారు. చిత్ర వర్గాల ప్రేక్షకులని ఆకర్షిస్తుందని బలంగా నమ్ముతున్నాను అని అన్నారు. ఈ చిత్ర నిర్మాత అల్లు శ్రీరాములు నాయుడు మాట్లాడుతూ, మా ట్రైలర్ దర్శకుడు కోదండరామి రెడ్డి చేతుల మీదుగా విడుదల అవ్వడం చాలా ఆనందంగా ఉంది. చిరంజీవి మరియు కోదండ రామి రెడ్డి కాంబినేషన్‌లో వచ్చిన ఎన్నో సినిమాలు ఎంత విజయం సాధించాయి మన అందరికి తెలుసు. మా సినిమా కూడా ఈ నవంబర్ 29న విడుదల అవుతుంది. ప్రేక్షకులందరూ చూసి ఆదరించాలని అన్నారు. నటుడు పింగ్ పాంగ్ సూర్య మాట్లాడుతూ, ఈ సినిమాలో నా పాత్ర చాలా కొత్తగా ఉంటుంది. సినిమా



దర్శకుడు కిరణ్ వారియర్ మాట్లాడుతూ, ఈ ట్రైలర్‌ని మెగా డైరెక్టర్ కోదండ రామి రెడ్డి చేతుల మీదుగా విడుదల అవ్వడం చాల గర్వాంగా ఉందని ఈ సినీమా కోసం చాలా కష్టపడ్డామని ఒక మెగా అభిమానిగా ఈ సినిమా తీయడం చాల గర్వపడుతున్నాను అనిఅన్నారు. ఈ చిత్రం అన్ని

చాలా బాగా వచ్చింది. అందరికి నచ్చుతుంది అని బలంగా నమ్ముతున్నాను, ఈ ట్రైలర్ కోదండ రామి రెడ్డి చేతుల మీదుగా విడుదల కావడం చాల ఆనందంగా ఉంది ఈనెల 29 ప్రేక్షకులందరూ థియేటర్‌లో చూసి మమ్మల్ని ఆశీర్వాదించాలని కోరుతున్నారు అని పింగ్ పాంగ్ సూర్య అన్నారు.

## 'ఫియర్' టీజర్‌కు భారీ రెస్పాన్స్

హీరోయిన్ వేదిక లీడ్ రోల్ లో నటిస్తున్న సినిమా ఫియర్. ఈ సినిమాను దత్తాత్రేయ మీడియా బ్యానర్‌పై ప్రొడ్యూసర్స్ డా.వంకి పెంచలయ్య, ఏఆర్ అభి నిర్మిస్తున్నారు. సుజాత రెడ్డి కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్ కథతో దర్శకురాలు డా.హరిత గోగినేని ఫియర్ మూవీని రూపొందిస్తున్నారు. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్ లో కనిపించనున్నారు. ఫియర్ సినిమా విడుదలకు ముందే వివిధ అంతర్జాతీయ ప్రతిష్టాత్మక ఫిలిం ఫెస్టివల్స్‌లో 70కి పైగాఅవార్డ్సలను గెల్చుకుని కొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. ఫియర్ సినిమా రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేశారు మేకర్స్. డిసెంబర్ 14న ఈ చిత్రాన్ని గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళంలో రిలీజ్ చేసిన ఫియర్ టీజర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. ఒక డిఫరెంట్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఈ సినిమా ఉంటుందనే అంచనాలు ప్రేక్షకుల్లో ఏర్పడుతున్నాయి. పలు అంతర్జాతీ ఫిలిం ఫెస్టివల్స్‌లో రికార్డ్ స్థాయిలో 70కి పైగా అవార్డులు గెల్చుకోవడం కూడా ఫియర్ మూవీపై హైప్ క్రియేట్ చేస్తోంది. నటీనటులు వేదిక, అరవింద్ కృష్ణ, జెపి (జయప్రకాష్), పవిత్ర లోకేష్, అనీష్ కురువిల్ల, సాయాజి షిండే, సత్య కృష్ణ, సాహితి దాసరి, షాని తదితరులు, టెక్నికల్ టీమ్: మ్యూజిక్: అనూప్ రూబెన్స్, సినిమాటోగ్రఫీ: ఐ ఆండ్రూ లిరిక్స్: కృష్ణ కాంత్ కొరియోగ్రఫీ: విశాల్, పీఆర్ఓ: జీఎస్‌కే మీడియా(సురేష్‌శ్రీనివాస్) డిజిటల్ మీడియా:హౌస్ ఫుల్, మాయాబజార్, నిర్మాత: డా. వంకి పెంచలయ్య, ఏఆర్ అభి కో ప్రొడ్యూసర్ సుజాత రెడ్డి రచన,ఎడిటింగ్, దర్శకత్వం: డిఆర్. హరిత గోగినేని.



## డిసెంబరు 25న 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్'

వెన్నెల కిషోర్, అనన్య నాగళ్ల లీడ్ రోల్స్‌లో నటించిన అప్ కమింగ్ క్రైమ్ కామెడీ థ్రిల్లర్ శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్. ఈ సినిమాకి రైటర్ మోహన్ దర్శకత్వం వహించరు. శ్రీ గణపతి సినిమాస్ పతాకంపై వెన్నపూస రమణా రెడ్డి నిర్మించారు. లాస్యా రెడ్డి సమర్పిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్, సాంగ్స్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ ఈ సినిమా రిలీజ్ డేట్ అప్డేట్ ఇచ్చారు. డిసెంబర్ 25న క్రిస్మస్ సందర్భంగా శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్‌ను ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. రిలీజ్ డేట్ పోస్టర్ సినిమా యొక్క థ్రిల్లింగ్ ప్రిమైజ్‌ని సూచిస్తోంది. వెన్నెలకిషోర్ షార్ప్ డిటెక్టివ్‌గా కనిపించారు. 2018, పొలిమేర, కమిటీ కుర్రాళ్ళు, క లాంటి బ్లాక్ బస్టర్ చిత్రాలని సక్సెస్‌ఫుల్‌గా రిలీజ్ చేసిన ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ చిత్రాన్ని వంశీ నందిపాటి ఎంటర్టైన్మెంట్స్ ద్వారా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. సీయా గౌతమ్ మరో హీరోయిన్‌గా నటిస్తుండగా, స్నేహ గుప్తా, రవితేజ మహద్యం, బాహుబలి ప్రభాకర్, మురళీధర్ గౌడ్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈచిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. సునీల్ కశ్యప్ సంగీతం అందిస్తున్నారు. మల్లికార్జున్ సినిమాటోగ్రఫీ, అవినాష్ గుర్లింక్ ఎడిటర్. రామ జోగయ్య శాస్త్రి, కాసర్ల శ్యామ్ సాహిత్యాన్ని అందించగా, బేబీ ఫేం సురేష్ బిమగాని ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. రాజేష్ రామ్ బాల్ ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ నిర్మాత. నటీనటులు: వెన్నెల కిషోర్, అనన్య నాగళ్ల, సీయా గౌతమ్, స్నేహ గుప్తా, రవితేజ మహద్యం, బాహుబలి ప్రభాకర్, మురళీధర్ గౌడ్, బద్రం, అనీష్ కురివెళ్ల, నాగ్ మహేష్, మచ్చ రవి, ప్రభావతి, సంగీత, శుభోదయం సుబ్బారావు, శివమ్ మల్హోత్రా, వాజ్‌పేయి ఇద్రీమా నాగరాజు, ఎంవిఎన్ కశ్యప్. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: రైటర్ మోహన్, బ్యానర్: శ్రీ గణపతి సినిమాస్, నిర్మాత: వెన్నపూస రమణారెడ్డి, సమర్పణ: లాస్య రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూ సర్: రాజేష్ రామ్ బాల్, సంగీతం: సునీల్ కశ్యప్, డీవోపీ: మల్లికార్జున్ ఎన్.



## చిత్రసీమకు వివేక్, మెర్విన్ పరిచయం

తెలుగు చలనచిత్ర పరిశ్రమకు ప్రతిభావంతులను పరిచయం చేసే విషయంలో ఉస్తాద్ రామ్ పోతినేని ఎప్పుడూ ముందుంటారు. అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ కూడా అంతే. ప్రతిభ పట్టం కడుతూ కొత్తవారికి స్వాగతం పలుకుతుంది. రామ్ హీరోగా మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై మహేష్ బాబు పి దర్శకత్వంలో నవీన్ ఎర్నేని, రవిశంకర్ యలమంచిలి నిర్మిస్తున్న సినిమాతో తెలుగు పరిశ్రమకు కొత్త సంగీత దర్శకులను పరిచయం చేస్తున్నారు. ఆర్ఎపిఒ22 చిత్రానికి టాలెంటెడ్ అండ్ కోలీవుడ్ సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్స్ వివేక్ మెర్విన్ సంగీతం అందించనున్నట్లు తెలిపారు. ఈ సంచలన సంగీత ద్వయానికి రామ్ సోషల్ మీడియా ద్వారా స్వాగతం పలికారు. తెలుగుతెరపై సరికొత్త సంగీతసంచలనానికి స్వాగతం అని రామ్ ట్వీట్ చేశారు. వివేక్‌శివ, మెర్విన్ సాల్మన్ ఇద్దరూ కలిసి వివేక్ మెర్విన్ పేరుతో మ్యూజిక్ చేయడం మొదలు పెట్టారు. తమిళంలో తొలిసినిమా వడా కర్రీతో మంచి పేరు తెచ్చుకున్నారు. అయితే వాళ్లిద్దరూ సంగీతం అందించిన ప్రయివేట్ మ్యూజిక్ ఆల్బమ్ సాంగ్ ఓర్మాడా.., పక్కం నీయుమ్ ఇల్లై.., చార్ట్‌బస్టర్లుగా నిలిచాయి. ధనుష్ హీరోగా నటించిన ఖిపటాస్ఖి చిత్రానికి సంగీతం అందించారు. ఆ సినిమాలోని చిల్ బ్రో..సాంగ్, ఇంకా ప్రభుదేవా గులేబకావళిలోని గులేబా సాంగ్, కార్తీ సుల్తాన్ సినిమా లోని సాంగ్స్.. ఇలా వివేక్ మెర్విన్ సూపర్ డూపర్ హిట్ పాటలకు మ్యూజిక్ అందించారు. ఇప్పుడీ సంగీత ద్వయాన్ని తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేస్తున్నారు రామ్, దర్శకుడు మహేష్ బాబు పి. తమిళ సంగీతం వినే ప్రేక్షకులకు వివేక్ మెర్విన్ పరిచయమే. రామ్ సినిమాతో వాళ్ళిద్దరూ టాలీవుడ్ ఇండస్ట్రీకి ఇంట్రడ్యూస్ అవుతుండడంతో సంగీత ప్రియులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తెలుగులో తమ తొలి సినిమాకు వాళ్ళిద్దరూ ఎటువంటి పాటలు అందిస్తారోననే ఆసక్తి మొదలైంది. ఆర్ఎపిఒ22లో రామ్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల ఎంపిక చేస్తే పనుల్లో దర్శక నిర్మాతలు బిజీగా ఉన్నారు. ఈ సినిమాకు నిర్మాణ సంస్థ: మైత్రీ మూవీ మేకర్స్, సీఈవో: చెర్రీ, సంగీతం: వివేక్ మెర్విన్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి, కథ, కథనం, దర్శకత్వం: మహేష్ బాబు పి.






# టి 10లో బంగ్లా టైగర్స్ గెలుపు

## 7 వికెట్ల తేడాతో ఓడిన ఢిల్లీ బుల్స్

## రెచ్చిపోయిన రాయల్ ఛాలెంజర్స్ ప్లేయర్ లివింగ్ స్టోన్

**ఢిల్లీ:** అబుదాబీ టీ10 లీగ్‌లో ఢిల్లీ బుల్స్‌పై 7 వికెట్ల తేడాతో బంగ్లా టైగర్స్ విజయం సాధించింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు అటగాడు లివింగ్ స్టోన్ రెచ్చిపోవడంతో ఈ టోర్నీలో బంగ్లా టైగర్స్ గెలుపుకు మార్గం సుగమమైంది. ఈ టోర్నీలో బంగ్లా టైగర్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న లింగ్ స్టోన్ ఢిల్లీ బుల్స్‌తో జరిగిన మ్యాచ్లఓ 15 బంతుల్లో అజేయమైన హాఫ్ సెంచరీ చేశాడు. ?ఇందులో 3 ఫోర్లు, 5 సిక్సర్లు ఉన్నాయి. లివింగ్ స్టోన్ ఊచకోత కారణంగా బంగ్లా టైగర్స్‌కు ఈ విజయం సాధ్యమైంది. తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ బుల్స్ నిర్ణీత 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 123 పరుగులు చేసింది. నిచల్ చౌదరి 16 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 47 పరుగులు చేసి ఢిల్లీ గౌరవ ప్రదమైన స్కోర్ చేయడానికి దోహదపడ్డాడు. ఢిల్లీ ఇన్నింగ్స్‌లో అడమ్ లిత్ 1 పరుగు, టామ్ బాంటన్ 8 పరుగులు, టిమ్ డేవిడ్ 1 పరుగు, ఫేబియన్ అలెన్ 6 పరుగులు చేసి విఫలం కాగా, జేమ్స్ విన్స్ 27 పరుగులు, రోవ్‌మన్ పావెల్ 17 పరుగులు, షాదాబ్ ఖాన్ 10 పరుగులతో నాటౌట్‌గా రెండంకెల స్కోర్లు చేశారు. బంగ్లా టైగర్స్ బౌలర్స్‌లో డేవిడ్ పేన్, జాషువ లిటిల్ తలో రెండు వికెట్లు పడగొట్టగా, రషీద్ ఖాన్, ఇమ్రాన్ ఖాన్ చెరో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం 124 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన బంగ్లా టైగర్స్ లివింగ్ స్టోన్ విధ్వంసం సృష్టించడంతో 9.4 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయి విజయతీరాలకు చేరింది. లివింగ్ స్టోన్‌తో పాటు, ధనుష్ షనక 14 బంతుల్లో 33 పరుగులు, 2 ఫోర్లు, 3 సిక్సర్లు, హ్రజతుల్లా జజాయ్ 20 బంతుల్లో 24 పరుగులు, ఒక ఫోర్, ఒక సిక్స్‌తో రాణించారు. ఇక ఢిల్లీ బౌలర్లలో షాహిద్ ఇక్బాల్, షాదాబ్ ఖాన్ తలో వికెట్ పడగొట్టారు. అబుదాబీ టీ10 లీగ్ ప్రస్తుత ఎడిషన్‌లో బంగ్లా టైగర్స్‌కు ఇది తొలి విజయం. ప్రస్తుతం ఈ జట్టు పాయింట్ల పట్టికలో 7వ స్థానంలో ఉంది. కాగా ఈ నెల 25వ తేదీతో ముగిసిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025కు సంబంధించి జరిగిన మెగా వేలంలో లివింగ్ స్టోన్‌ను రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు 8.75 కోట్ల రూపాయలకు సొంతం చేసుకుంది.

# వరల్డ్ ఛాంపియన్స్‌పై మళ్లీ ఆశలు

## ఆసిస్‌పై గెలుపుతో పాయింట్ల పట్టికలో మార్పులు

## మరో మూడింటిలో గెలిస్తే ఫైనల్స్‌కు భారత్ అర్హత



**ఢిల్లీ:** బోర్డర్ గావస్కర్ టెస్టులో భారత్ బోణీ కొట్టడంతో వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌లో టీమిండియా చేరికపై మళ్లీ ఆశలు రేకెత్తాయి. భారత్ జట్టు సమిష్టి ప్రదర్శనతో పెర్త్ టెస్టులో అద్భుత విజయం సాధించింది. కంగారూలను వారి సొంతగడ్డపై 295 పరుగుల తేడాతో చిత్తు చేసింది. ఆస్ట్రేలియాపై తొలి టెస్టులో ఈ భారీవిజయంతో వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌లో టీమిండియా అర్హత సాధించడం సజీవమయినట్లయింది. ఈ గెలుపుతో ఛాంపియన్ షిప్ పాయింట్ల పట్టికలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. తొలి టెస్టులో టాస్ గెలిచిన భారత్ ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. కానీ 150 పరుగులకే ఆలౌట్ కావడంతో భారత్ క్రీడాభిమానులు తీవ్ర నిరాశ చెందారు.అయితే జస్ప్రిత్ బుమ్రా నాయకత్వంలో బౌలర్లు సత్తా చాటారు. ఆస్ట్రేలియా 104 పరుగలకే పరిమితం చేసి టీమిండియాను మళ్లీ వరల్డ్ ఛాంపియన్ షిప్‌లో మళ్లీ పోటీలోకి తెచ్చారు. రెండో ఇన్నింగ్స్‌లో యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్‌ల భారీ భాగస్వామ్యం కారణంగా ఇతర బ్యాటర్లలోనూ నైతిక స్థైర్యం పెరిగింది. అలా మొత్తంగా తొలి టెస్టులో సాధించిన ఈ విజయంతో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో భారత్ మరోసారి అగ్రస్థానానికి చేరుకుంది. భారత్‌కు ఇంకా నాలుగు మ్యాచ్‌లు మిగిలి ఉండగా, వాటిలో మూడింటిలో గెలిస్తే ఫైనల్స్‌కు అర్హత సాధిస్తుంది.. భారత్ ఇప్పటి వరకూ మొత్తం 15 టెస్టు మ్యాచ్‌లు ఆడింది. వాటిలో 9 గెలిచింది. మరో 5 మ్యాచ్‌ల్లో ఓటమి చవి చూసింది. భారత్ గెలుపు శాతం 61,11గా ఉంది.. న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టులో భారత్ మెరుగైన ప్రదర్శన కనపరచి ఉంటే ఇప్పటికే భారత్ వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌లో బెర్తు ఖరారయ్యేది. కాని అది బెడిసి కొట్టింది. ఇక ఇప్పటి వరకూ 13 టెస్టు మ్యాచ్‌లు ఆడిన ఆస్ట్రేలియా 8 మ్యాచ్‌లు గెలిచి 4 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది, ఆస్ట్రేలియా విజేత శాతం 57.69 శాతంగా ఉంది. ప్రస్తుతం ఆసిస్ జట్టు వరల్డ్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో 2వ స్థానంలో ఉంది. అలాగే శ్రీలంక జట్టు ఇప్పటి వరకూ 9 మ్యాచ్‌లు ఆడగా, అందులో 5 మ్యాచ్‌లు గెలిచి మరో 4 మ్యాచ్‌లు ఓడింది. 55.56 విజయాల శాతంతో ఆ జట్టు 3వ స్థానంలో ఉంది. ఇక న్యూజిలాండ్ జట్టు 11 టెస్టు మ్యాచ్‌లు ఆడి 6 ఇంటిలో గెలిచి, 5 వాటిల్లో ఓడిపోయింది. దీంతో ఈ జట్టు గెలుపు శాతం 54.55గా ఉంది.. ఇక దక్షిణాఫ్రికా జట్టు 8 మ్యాచ్‌లు ఆడి 4 మ్యాచ్‌ల్లో గెలిచి, 3 మ్యాచ్‌ల్లో ఓడి, మరో మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. ఈ జట్టు విజయాల శాతం 54.17గా ఉంది. ఇక ఇంగ్లండ్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, వెస్టిండీస్ జట్లు ఇప్పటికే వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్స్ రేసు నుండి నిష్క్రమించాయి.

## సన్ రైజర్స్ హైదరాబాద్‌లో..

# చాకులాంటి ఆటగాళ్లను కొనుగోలు చేసిన కావ్య



## ఐపిఎల్ టైటిల్ కోసం పక్కా ప్రణాళిక

**ఢిల్లీ:** ఐపీఎల్ మెగా వేలంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) ఫ్రాంచైజీ యజమాని కావ్య మారన్ చాలా తెలివిగా వ్యవహరించింది. గతంలో మాదిరి కాకుండా పక్కా ప్లానింగ్‌తో ఆటగాళ్లను కొనుగోలు చేసి పటిష్ట జట్టుతో ఐపీఎల్ 2025లో బరిలోకి దిగే వ్యూహం అమలు చేస్తోంది. గత ఐపీఎల్ 2024లో ఫైనల్ చేరి తృటిలో కప్ మిస్ అయిన సన్ రైజర్స్ ఈ సారి అటువంటి పొరపాటుకు తావీయకుండా చాల జాగ్రత్త పడింది. దీంతోనే ఈసారి అంతకుమించిన జట్టును యాజమాన్యం నిర్మించుకుంది. ఇందులో భాగంగా ఐపీఎల్ 2025 మెగా వేలంలో చాకు లాంటి ఆటగాళ్లను కొనుగోలు చేసింది. ఈ వేలంలో కావ్య మారన్ దూకుడు కనబర్చింది. వేలంలో ఉత్సాహంగా ఉంటూ ప్లాన్ ప్రకారం బిడ్ వేసింది. కావాల్సిన ప్లేయర్స్ కోసం తగ్గేదేలే అనేలా వ్యవహరించింది. టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీని రూ.10 కోట్లకు సొంతం చేసుకుంది. భారత్ పేస్ బౌలర్ హర్షల్ పటేల్‌ను రూ.8 కోట్లకు దక్కించుకుంది. ఈ ఇద్దరు కెప్టెన్ పాట్ కమిన్స్‌కు అండగా ఉండనున్నారు. అలానే ఉప్పల్ మైదానానికి తగ్గట్లుగా స్పిన్నర్లు ఆడమ్ జంపా, రాహుల్ చహర్‌లను కొనుగోలు చేసింది. టీమిండియా వికెట్ కీపర్ ఇషాన్ కిషన్‌ను రూ.11.25 కోట్ల భారీ ధరకు కావ్య మారన్ సొంతం చేసుకుంది. ఇది మంచి మూవ్ అనే చెప్పాలి. నిమిషాల్లో అతడు మ్యాచ్ గమనాన్ని మార్చుతాడు. భారీ హిట్టింగ్ చేసే ఇషాన్ మూడో స్థానంలో ఆడనున్నాడు. ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మలు ఓపెనర్లుగా ఆడనున్నారు. హెన్రీచ్ క్లాసెన్, నితీష్ రెడ్డికి తోడు అభినవ్ మనోహర్, అథర్వ టైడ్‌లను ఎస్ఆర్‌హెచ్ తీసుకుంది. జయదేవ్ ఉనాద్కత్, కమిందు మెండీస్, జీషాన్ అన్సారీలను తక్కువకే జట్టులో చేర్చుకుంది. అన్ని విభాగాల్లో సన్‌రైజర్స్ పటిష్టంగా కనిపిస్తోంది. ఎస్ఆర్‌హెచ్ జట్టును చూసిన ఆరెంజ్ ఆర్మీ ఈసారి కప్పు పక్కా అని ధీమాగా చెబుతున్నారు.



# కేవలం 7 పరుగులకే ఆలౌట్

## ఐసిసి టి20లోనే అత్యల్ప స్కోర్‌గా రికార్డ్

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) నిర్వహించే టీ20ల్లోనే అత్యల్ప స్కోర్ నమోదైంది. కేవలం 7 పరుగలకే ఆలౌట్ కావడం ఐసీసీ టీ20 హిస్టరీలో ఇదే తొలి సారి. టీ20 వరల్డ్ కప్-2026 ఆఫ్రికా సబ్ రీజియనల్ క్వాలిఫయర్ పోటీల్లో భాగంగా నైజీరియాతో జరిగిన మ్యాచ్‌లో ఐవరీ కోస్ట్ కేవలం 7 పరుగులకే ఆలౌట్ అయింది. నైజీరియా-ఐవరీ కోస్ట్ మధ్య జరిగిన మ్యాచ్ విషయానికి వస్తే ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన నైజీరియా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు నష్టానికి 271 పరుగుల భారీ స్కోరు చేసింది. వికెట్ కీపర్ సెలీమ్ సలౌ 53 బంతుల్లో 13 ఫోర్లు, 2 సిక్సులు బాది 112 పరుగులతో విధ్వంసకర శతంతో నైజీరియా భారీ స్కోరు చేసేందుకు దోహదపడ్డాడు. నైజీరియా ఇన్నింగ్స్‌లో ఐసక్ ఒక్పే 23 బంతుల్లో 65 పరుగులతో నాటౌట్‌గా 3 ఫోర్లు, 6 సిక్సర్లు కొట్టగా, సులేమాన్ 29 బంతుల్లో 50 పరుగులు, 5 ఫోర్లుతో మెరుపు అర్ధ శతకాలు బాదారు. ఐవరీ కోస్ట్ బౌలర్లలో పంబా దిమిత్రి, విల్‌ఫ్రైడ్ తలో వికెట్‌ను దక్కించుకున్నారు. అనంతరం భారీ లక్ష్య ఛేదనకు దగిన ఐవరీ కోస్ట్ 7.3 ఓవర్లలో 7 పరుగులకు ఆలౌట్ అయింది.. ఫలితంగా నైజీరియా 264 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. ఐవరీ కోస్ట్ ఇన్నింగ్స్‌లో 6 గురు డకౌట్లు కాగా, 3 బ్యాటర్లు ఒక్కో పరుగు చేశారు. ఓపెనర్ మహ్మద్ చేసిన 4 పరుగులే ఆ జట్టుకు టాప్ స్కోర్‌గా నిలిచాయి. ఈ జట్టు ఇన్నింగ్స్‌లో ఒక్క బౌండరీ కూడా లేదు. దీంతో అంతర్జాతీయ టీ20ల్లో ఇదే అత్యల్ప స్కోర్. దీనికి ముందు టీ20లో అత్యల్ప స్కోర్ రికార్డు చేసిన ఐసిల్ ఆఫ్ మ్యాచ్, మంగోలియా జట్ల పేరిట ఉండేది. ఈ రెండు జట్టు గతంలో 10 పరుగలకే ఆలౌట్ అయ్యాయి.

## ఓటమితో వరల్డ్ ఛాంపియన్‌షిప్ ప్రారంభించిన గుకేశ్



**ఢిల్లీ:** ప్రపంచ చెస్ ఛాపియన్‌షిప్‌ను భారత్ యువ గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేశ్ ఓటమితో ఆరంభించాడు. సింగపూర్ వేదికగా మొదలైన ఈ మెగా ఈవెంట్ తొలి గేమ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ చైనాకు చెందిన డింగ్ లిరెన్‌దే పై చేయి అయింది. గంటా 20 నిముషాల పాటు సాగిన ఈ పోరులో లిరెన్ 42 ఎత్తుల్లో గుకేశ్‌ను ఓడించాడు. నల్లపావులతో బరిలోకి దిగిన అతడి ఖాతాలో ఒక పాయింట్ దక్కింది. మొత్తం 14 గేములు ఉండే ఈ టోర్నీలో 7.5 పాయింట్లు సాధించిన ఆటగాడు ప్రంచ ఛాంపియన్‌గా నిలుస్తాడు.

# జింబాబ్వేపై పాక్ ప్రతీకారం

## 10 వికెట్ల తేడాతో గెలుపు

**ఢిల్లీ:** తొలి వన్డేలో జింబాబ్వ చేతిలో ఓటమికి పాకిస్థాన్ ప్రతీకారం తీర్చుకుంది. మంగళవారం బులవాయో వేదికగా జరిగిన రెండో వన్డేలో 10 వికెట్ల తేడాతో జింబాబ్వేను పాక్ చిత్తు చేసింది. 146 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని పాకిస్థాన్ ఓపెనర్లు సైమ్ అయూబ్, అబ్దుల్లా షఫీక్ ఊదిపాడేశారు. కేవలం 18.2 ఓవర్లలోనే వికెట్ నష్ట పోకుండా పాకిస్థాన్ లక్ష్యాన్ని ఛేదించింది. సైమ్ అయూబ్ విధ్వంసకర సెంచరీతో చెలరేగాడు. కేవలం 53 బంతుల్లోనే తన తొలి వన్డే సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. ఓవరాల్‌గా 62 బంతులు ఎదుర్కొన్న అయూబ్ 17 ఫోర్లు, 3 సిక్స్‌లతో 113 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతడితో పాటు, అబ్దుల్ షఫీక్ 32 పరుగులతో నాటౌట్‌గా రాణించాడు. అంతకు ముందు బ్యాటింగ్ చేసిన ఆతిథ్య జింబాబ్వే 32.3 ఓవర్లలో కేవలం 145 పరుగులకే ఆలౌట్ అయింది. జింబాబ్వే బ్యాటర్లలో డియాన్ మైర్‌స 33 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఇక పాక్ బౌలర్లలో స్పిన్నర్ అర్బర్ అహ్మద్ 4 వికెట్లతో సత్తా చాటగా, అఘా సల్మాన్ 3 వికెట్లు పడగొట్టాడు. ఇక ఇరు జట్ల మధ్య సిరీస్ డిసైడర్ ఇదే వేదికలో ఈ నెల 28న జరగనుంది.

# ఆర్థిక వృద్ధివైపే కేంద్రం ఫోకస్

**న్యూఢిల్లీ, నవంబరు 26:** భవిష్యత్తులో దేశ ఆర్థిక వృద్ధి పట్ల ఆశావహంగా కేంద్ర ఆర్థిక శాఖ ప్రకటించింది. అయితే అదే సమయంలో అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉందని స్పష్టం చేసింది. సరిపడా వర్షాలు, రిజర్వాయర్లలో మెరుగైన నీటి నిల్వలు, కనీస మద్దతు ధరలను (ఎంఎస్పీ) పెంచడం, ముడి సరుకుల లభ్యత ఇవన్నీ ఆర్థిక వృద్ధికి సానుకూల అంశాలు. ప్రస్తుతం కొన్ని ఆహార పదార్థాల ధరలు అధిక స్థాయిలో, మెరుగైన వ్యవసాయ ఉత్పాదకత వల్ల రానున్న రోజుల్లో ద్రవ్యోల్బణం దిగొస్తుంది. నవంబరు నెల ప్రారంభ ధోరణులు ఆహారధరలు మోస్తరు స్థాయికి చేరుతున్నట్టు సంకేతమిస్తున్నాయి. అయినప్పటికీ భౌగోళిక రాజకీయ పరిస్థితుల ప్రభావం దేశీయంగా ద్రవ్యోల్బణం, సరఫరా వ్యవస్థలపై కొనసాగుతుంది అని కేంద్ర ఆర్థిక వ్యవహారాల విభాగం విడుదల చేసిన నెలవారీ ఆర్థిక సమీక్ష నివేదిక. ఖరీఫ్ సీజన్‌లో పెద్ద ఎత్తున సాగుతో ఆహార ధరలు దిగొస్తాయన్న ఆశాభావం వ్యక్తం చేసింది. ఆర్థిక కార్యకలాపాలు వర్షాకాలంలో కొంత నిదానించాయి, తిరిగి అక్టోబర్‌లో కొన్ని సంకేతాలు వస్తున్నట్లు. గ్రామీణ, పట్టణ డిమాండ్‌తోపాటు, పీఎంఐ సూచీ, ఈ బిల్లుల జారీ గురించి సంకేతాలు ఉన్నాయి. సంఘటిత రంగంలో ఉద్యోగుల సంఖ్య విస్తరిస్తోందని, తయారీ రంగంలో చెప్పుకోతగ్గ మేర ఉపాధి అవకాశాలు ఏర్పడుతున్నట్లు ఆర్థిక శాఖ నివేదిక వెల్లడించింది. అభివృద్ధి చెందిన మార్కెట్లలో డిమాండ్ తగ్గడం వల్ల దేశ ఎగుమతులు పుంజుకునే విషయంలో సవాళ్లను ఎదుర్కోవడానికి అంచనా వేసింది. మరో వైపు రంగం ఊపందుకుంటున్నట్లు. ఇక 202425 ఆర్థిక సంవత్సరం తొలి ఐదు నెలల్లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో (ఎఫ్డీఐలు) చెప్పుకోదగ్గ వృద్ధి కనిపించలేదు. విదేశీ మారకం నిల్వలు ఈ యేడాది ఇప్పటి వరకు 64.8 బిలియన్ డాలర్ల మేర పెరిగినట్టు, చైనా అధిక వృద్ధి నమోదైనట్టు. అంతర్జాతీయంగా వడ్డీరేట్లు, కంపెనీల ఆదాయ వృద్ధి, విలువలు, భౌగోళిక రాజకీయ పరిణామాలు, ట్రంప్ ప్రభుత్వం విధాన పెట్టుబడులు తదుపరి విదేశీ పెట్టుబడుల రాకను ప్రభావితం చేస్తుంది. రష్యా-ఉక్రెయిన్ మధ్య రాజా ఉద్రిక్తతలతో ఫైనాన్షియల్ మార్కెట్లలో ఆందోళనకు దారితీసిందని, దీనితో భద్రత ఎక్కువ ఉండే సాధనాలైన యూఎస్ ట్రెజరీలు, బంగారానికి డిమాండ్ ఏర్పడినట్లు ఆర్థిక శాఖ నివేదిక పేర్కొంది. యూరప్, చైనాలో ఆర్థిక మందగమనం ప్రభావం అంతర్జాతీయ వృద్ధిపై కొనసాగుతుందని అంచనా వేసింది. అదే సమయంలో ఎస్ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి పని తీరును ప్రదర్శిస్తోంది.



# వొడాఫోన్ ఐడియా షేర్ల ర్యాలీ

**ముంబై, నవంబరు 26:** బిర్లాగ్రూప్ భాగస్వామ్యంతో ముందుకు సాగుతున్న భారతీయ టెలికాం దిగ్గజ ప్రైవేటు సంస్థ వొడాఫోన్ ఐడియా కంపెనీ షేర్లకు మళ్లీ మంచికాలం తిరిగి వచ్చింది. ఈ క్రమంలో మంగళవారం ఇంట్రాడేలో దేశీయంగా పెట్టుబడిదారులు ఈ పెన్నీ స్టాక్ కొనుగోలు చేసేందుకు భారీగా ఆసక్తి చూపించటం షేర్ ధరను అమాంతం పెంచేసింది. అయితే ఇక్కడ కంపెనీ షేర్ల ధర అమాంతంగా పెరగటానికి దారితీసిన పరిస్థితులను పరిశీలిస్తే, వొడాఫోన్ ఐడియా సంస్థ ప్రస్తుతం ప్రభుత్వానికి దాదాపు రూ.24,700 కోట్ల మేర బకాయిపడి ఉన్న సంగతి తెలిసిందే. వీటికి బ్యాంక్ గ్యారెంటీ లు ఉన్నప్పటికీ తాజాపరిణామాలతో బ్యాంక్‌గ్యారెంటీ అవసరం లేకుండా వెసులుబాటు దొరికింది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం భారతదేశంలోని ప్రైవేటు టెలికాం ఆపరేటర్లుగా ఉన్న ఎయిర్‌టెల్, వొడాఫోన్‌ఐడియాలు సంయుక్తంగా రూ.30,000 కోట్ల వరకు బ్యాంక్ గ్యారెంటీలను కలిగి ఉన్నాయి. ఈ నిర్ణయం 2021 క్యాబినెట్ సంస్కరణలను అనుసరించి వచ్చింది. పైగా ఇది భవిష్యత్తులో పొందిన



పరిశీలిస్తే, కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంగా ఉంది. టెలికాం ఆపరేటర్లు 2022కి ముందు కొనుగోలు చేసిన స్పెక్ట్రమ్‌పై బ్యాంక్ గ్యారెంటీలను రద్దు చేస్తూ మోదీ కేబినెట్ తాజాగా నిర్ణయం తీసుకుంది. వాస్తవానికి నష్టాలతో కొట్టుమిట్టాడుతున్న వొడాఫోన్ ఐడియా వంటి టెలికాం కంపెనీకి భారీగా ఊరటను అందించే అంశంగా చెప్పు కోవచ్చు. ఇక్కడ విఐకి వచ్చే ప్రయోజనాన్ని స్పెక్ట్రమ్‌పై బ్యాంక్ గ్యారెంటీల అవసరాన్ని తొలగించింది. ఇదే క్రమంలో పాత స్పెక్ట్రమ్‌చెల్లింపుల విషయంలో కూడా ఈ ఉపశమనాన్ని కేంద్రం విస్తరించడం టెలికాంరంగంలో ఆర్థిక ఒత్తిడిని తగ్గింటానికి దోహదపడుతుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే రంగంలో స్థిరత్వానికి దారితీస్తుందని, కేపిటల్ అవసరాల విషయంలో ఒత్తిడిని తగ్గిస్తుందని అంటున్నారు. ఇంట్రాడేలో వొడాఫోన్ ఐడియా కంపెనీ షేర్లు ఒకానొక సమయంలో ఎన్ఎస్ఈలో 18.79 శాతం పెరుగుదలతో రూ.8.28 రేటుకు చేరుకున్నాయి. ఇదేక్రమంలో మిగిలిన టెలికాంస్టాక్స్ కూడా స్వల్పంగా లాభపడ్డాయి. కేంద్ర కేబినెట్ బ్యాంక్ గ్యారెంటీల అవసరాన్ని తొలగించటంతో ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న విఐ కంపెనీకి బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి మరింతగా రుణాలు పొందటంలో దోహదపడుతుంది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 26:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు, వాణిజ్యపరమైన ఉద్రిక్తతల భయాలు దేశీయ మార్కెట్లపై ప్రభావం చూపాయి. తాను అధికారంలోకి రాగానే మెక్సికో, కెనడా, చైనా దిగుమతులపై సుంకాలు విధిస్తానని అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలుపొందిన ట్రంప్ పేర్కొనడం ఇందుకు కారణం. దీని వల్ల వాణిజ్య సంబంధాలపై ప్రభావం పడే అవకాశం ఉందన్న ఆందోళనలు ఇన్వెస్టర్లను కలవర పెట్టాయి. దీంతో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగడంతో సూచీలు నష్టపోయాయి. రోజంతా ఒడుదుడుకులు ఎదుర్కొంది. చివరికి సెన్సెక్స్ 105.79 పాయింట్లు క్షీణించి 80,004.06 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 27.40 పాయింట్ల నష్టంతో 24,194.50 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.33గా ఉంది.



అదానీ పోర్ట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, సన్‌ఫార్మా, ఎన్‌టిపిసి, మహీంద్రా అండ్ మహీంద్రా సూచీలు నష్టాల్లో ముగిసాయి. ఏసియన్ పెయింట్స్, ఇన్ఫోసిస్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టిసిఎస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 73 డాలర్ల వద్ద కొనసాగింది. బంగారం ఔన్సు 2629 డాలర్ల వద్ద ట్రేడయింది.

# భారత్‌లో ఆపిల్ రికార్డు

**న్యూఢిల్లీ, నవంబరు 26:** ఐఫోన్ తయారీ దిగ్గజం యాపిల్‌కు భారత్‌పై నమ్మకం పెరుగుతోంది. భారత దేశంలో ఐఫోన్ మొబైల్ ఉత్పత్తిలో ఆపిల్ కొత్త రికార్డును సృష్టించింది. ఆపిల్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఏడు నెలల్లో అంటే ఏప్రిల్, అక్టోబర్ 2024లో 10 బిలియన్ల కంటే ఎక్కువ విలువైన ఐఫోన్‌లు ఎగుమతి చేసినట్లు నివేదికలు చెబుతున్నాయి.పీఎల్ఐ పథకానికి ఈ స్మార్ట్‌ఫోన్ మరో మైలురాయి అని కేంద్ర ఎలక్ట్రానిక్స్,

భారతదేశంలో 10బిలియన్ కంటే ఎక్కువవిలువైన ఐఫోన్‌లను ఉత్పత్తి చేసింది. భారత్‌లో అసెంబ్లింగ్‌చేసే ఆపిల్ ఐఫోన్ల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. మోడీ ప్రభుత్వం ప్రొడక్షన్‌లింక్డ్ ఇన్సెంటివ్ పథకం కారణంగా భారత్‌లో ఐఫోన్ ఉత్పత్తి ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25 ఏడు నెలల్లో 10 బిలియన్లకు చేరుకుంది. గత ఆర్థిక సంవత్సరం 2023-24లో ఆపిల్ భారతదేశంలో 14 బిలియన్ల విలువైన ఐఫోన్‌లను ఉత్పత్తి చేసింది. వీటిలో




ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆపిల్‌ద్వారా 10బిలియన్ డాలర్ల ఐఫోన్ ఉత్పత్తిలో 7 బిలియన్ డాలర్లు ఎగుమతి చేసినట్లు చెప్పారు. భారతదేశం నుండి మొత్తం స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 7నెలల్లో 10.6బిలియన్లు దాటాయి. ఆపిల్ ఎకోసిస్టమ్ నాలుగేళ్లలో 1,75,000 కొత్త ప్రత్యక్ష ఉద్యోగాలను సృష్టించిందని, ఇందులో 72 శాతానికి పైగా మహిళలు ఉన్నారని మంత్రి వైష్ణవ్ అన్నారు.

# వాణిజ్యం

# ఎస్సార్ గ్రూప్ ఫౌండర్ శశి రూయా కన్నుమూత

**ముంబై, నవంబరు 26:** ఎస్సార్ గ్రూప్ సహ వ్యవస్థాపకులు శశికాంతం రూయా(81) వృద్ధాప్య కారణాలతో మంగళవారం మృతి చెందారు. ఆయన మృతిపట్ల ఎస్సార్ గ్రూప్ సంతాపం తెలియజేసింది. రూయా జీవిత కాలంలో లక్షల మందికి ఉపాధికల్పించి వారి జీవితాల్లో మార్పునకు కారణమయ్యారు. ఎన్నో దాతృత్వ కార్యక్రమాలు జరిగాయి. తన విన యం, ఆప్యాయతతో అసాధారణ నాయకుడిగా ఎదిగారు అని ఎస్సార్ గ్రూప్ ప్రకటన విడుదల చేసింది. 49 రుయా 1943లో జన్మించారు. మెకానికల్ ఇంజినీరింగ్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. తన సోదరుడు రవి రూయాతో కలిసి 1969లో ఎస్సార్‌గ్రూప్‌ను స్థాపించారు. ఈ గ్రూప్ ద్వారా వివిధ రంగాల్లో అందిస్తున్నారు. మొదట ఈ గ్రూప్ చేపట్టిన ప్రముఖ ప్రాజెక్టల్లో మద్రాస్ పోర్ట్ ట్రస్ట్ ఔటర్ బ్రేక్ వాటర్ నిర్మాణం ప్రధానమైంది. అప్పట్లో ఈప్రాజెక్ట్ విలువ రూ.2.5 కోట్లు. దీన్ని విజయవంతంగా పూర్తి చేయడంతో ఎస్సార్‌గ్రూప్‌నకు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. మొదట కన్స్ట్రక్షన్, ఇంజినీరింగ్‌పై దృష్టిసారించిన ఎస్సార్‌గ్రూప్ క్రమంగా వంతెనలు, ఆనకట్టలు, పవర్ ప్లాంట్లతో సహా ముఖ్యమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను చేపట్టారు. 1980 నాటికి ఇది చమురు, గ్యాస్ రిజర్వ్‌లను కొనుగోలు చేసి ఇంధన రంగంలో విస్తరించింది. 1990లో స్టీల్, టెలి కమ్యూనికేషన్స్ పట్టీకి అడుగుపెట్టింది. క్రమంగా ఎస్సార్ గ్రూప్ స్టీల్ ఇండస్ట్రీ, చమురు శుద్ధి కర్మాగారాన్ని అభివృద్ధిచేసింది. అప్పట్లో రెండో దేశంలో అతిపెద్ద టెలికాం ఆపరేటర్‌ను రూపొందించడానికి హచిసన్(హెచ్)తో భాగస్వామ్యంకుదుర్చుకుంది.తర్వాతికాలంలో టెలికాంవ్యాపారాన్ని విక్రయించింది. చమురు శుద్ధి కర్మాగారాన్ని రష్యాకు చెందిన రోస్నెఫ్ట్ ఆధ్వర్యంలో కన్సార్టియంకు



మళ్లించింది. శశి రూయా దేశీయంగా, అంతర్జాతీయంగా అనేకసంస్థల్లో కీలకపాత్ర పోషించారు. ఫెడరేషన్ ఆఫ్ఇండియన్ ఛాంబర్స్ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) మేనేజింగ్ కమిటీలో భాగమయ్యారు.ఇండోఎస్ జైంట్ బిజినెస్ కౌన్సిల్ చైర్మన్‌గా పనిచేశారు. ఇండియన్ నేషనల్ షిప్ ఓనర్స్ అసోసియేషన్ (ఐఎన్ఎస్ఏ)కు నాయకత్వం వహించారు.

# సురక్షా డయాగ్నొస్టిక్స్ ఐపిఒ

**ముంబై, నవంబరు 26:** కోల్‌కతా ప్రధాన కేంద్రంగా నడుస్తున్న డయాగ్నొస్టిక్ చైన్ సురక్షా డయాగ్నోస్టిక్స్ లిమిటెడ్ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ నవంబర్ 29 నుంచి ప్రారంభమై డిసెంబర్ 3న ముగియనుంది. యాంకర్ ఇన్వెస్టర్లకు 28నే విండో తెరుచుకోనుంది. మొత్తం రూ.846కోట్లు సమీకరించేందుకు ఉద్దేశించిన ఈ ఐపీఓలో భాగంగా ధరల శ్రేణిని రూ.420రూ.441గా నిర్ణయించారు. ఈ ఐపీఓ పూర్తి ఆఫర్ ఫర్ సెల్ పద్ధతిలో జరగనుంది. రూ.846.25 కోట్లు విలువైన 1.91కోట్ల ఈక్విటీ షేర్లను విక్రయించనున్నారు. ప్రమోటర్లు అయిన సోమ్ నాథ్ ఛటర్జీ, రీతూ మిత్తల్, సతీష్ కుమార్ వర్మతో పాటు ఇన్వెస్టర్లు ఆర్బీమెడ్ ఆసియా 2 మారిషస్ లిమిటెడ్, మున్నా లాల్ కేజీవాల్, సంతోష్ కుమార్ కేజీవాల్ తమ వాటాలను విక్రయించారు. తాజా షేర్లు జారీ చేయడం లేదు. అంటే నిధులు మొత్తం వాటాదారులకే వెళ్లనున్నాయి. ప్యాథాలజీ, రేడియాల టెజేస్టింగ్, మెడికల్ కన్సల్టేషన్ సేవలు అందించే సురక్షా డయాగ్నోస్టిక్స్ సంస్థ పశ్చిమ బెంగాల్, బీహార్, అస్సాం, మేఘాలయ రాష్ట్రాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. 8 వాటికెట్ టెలోరేటరీలు194 కస్టమర్ టచ్‌పాయింటు 48 డయాగ్నొస్టిక్ సెంటరు కలిగింది. 2024 ఆర్థిక సంవత్సరంలో 5.98 మిలియన్ టెస్టులు నిర్వహించింది. ఐపిఒలో భాగంగా 50శాతం షేర్లను




క్యూఐబిలకు, 35శాతం రిటైల్ ఇన్వెస్టర్లకు, 10శాతం నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు కేటాయించింది. డిసెంబరు 6న స్టాక్ ఎక్ఛేంజీల్లో లిస్ట్ కానుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.